सत्यमेव जयते

# 2022 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి

# రెవెన్యూ సెక్టారుపై

# భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

SUPREME AUDIT INSTITUTION OF INDIA

लोकहितार्थ सत्यनिष्ठा

Dedicated to Truth in Public Interest

## తెలంగాణ ప్రభుత్వం

***2024 లో నివేదిక సంఖ్య 2***

# 2022 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి

# రెవెన్యూ సెక్టారుపై

# భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

## తెలంగాణ ప్రభుత్వం

**2024లో నివేదిక సంఖ్య 2**

# విషయ సూచిక


| | సూచన | |
|---|---|---|
| | పేరా | పేజీ |
| *ముందుమాట* | | v |
| *అవలోకనం* | | vii-xi |
| **అధ్యాయం I - సాధారణ విషయాలు** | | |
| పరిచయం | 1.1 | 1 |
| ఆడిటీ సంస్థల వివరాలు | 1.2 | 1 |
| ఆడిట్ నిర్వహణాధికారాలు | 1.3 | 4 |
| ఆడిట్ ప్రణాళిక - నిర్వహణ | 1.4 | 4 |
| ఆడిట్‌లో కనుగొన్న అంశాలపై ప్రభుత్వం / శాఖల స్పందన | 1.5 | 5 |
| ఆడిట్ నివేదికల పై తదనంతర చర్యలు | 1.6 | 6 |
| ఈ నివేదికలోని అంశాలు | 1.7 | 6 |
| **అధ్యాయం II - విలువ ఆధారిత పన్ను, కేంద్ర అమ్మకపు పన్ను, వస్తు సేవల పన్ను** | | |
| పన్నుల విధానం అమలు | 2.1 | 9 |
| రాబడుల ధోరణి | 2.2 | 9 |
| వసూళ్ళ వ్యయం | 2.3 | 9 |
| ఆడిట్ ప్రభావం | 2.4 | 10 |
| అంతర్గత తనిఖీ పని తీరు | 2.5 | 10 |
| ఆడిట్ ఫలితాలు | 2.6 | 11 |
| ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ | 2.7 | 11 |
| విలువ ఆధారిత పన్ను తక్కువగా విధించడం / అసలు విధించకపోవడం | 2.8 | 13 |
| అంతర్రాష్ట్ర అమ్మకాలు | 2.9 | 18 |
| పనుల కాంట్రాక్టులపై వ్యాట్ | 2.10 | 21 |
| వ్యాట్ కింద జరిమానా, వడ్డీల విధింపు | 2.11 | 26 |
| నోటిఫైడ్ వస్తువులను సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించినపుడు జరిమానా విధించకపోవడం | 2.12 | 29 |
| వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) | 2.13 | 29 |

| | సూచన | |
|---|---|---|
| | పేరా | పేజీ |
| 'జీఎస్‌టీ చెల్లింపులు, రిటర్నుల దాఖలుపై వాణిజ్య పన్నుల శాఖ పర్యవేక్షణ' పై ప్రత్యేక నియమపాలన తనిఖీ (దశ-I) | 2.14 | 30 |
| **అధ్యాయం III - రాష్ట్ర అబ్కారీ సుంకాలు** | | |
| పన్నుల విధానం అమలు | 3.1 | 71 |
| రాబడుల ధోరణి | 3.2 | 71 |
| వసూళ్ళ వ్యయం | 3.3 | 72 |
| తనిఖీ ప్రభావం | 3.4 | 72 |
| ఆడిట్ ఫలితాలు | 3.5 | 73 |
| డిస్టిలరీ ఎక్సైజ్ పన్ను ఆలస్యంగా చెల్లించినందుకు జరిమానా విధించలేదు/తక్కువగా విధించారు | 3.6 | 73 |
| బార్ పునరుద్ధరణ రుసుము, బార్ ఎక్సైజ్ పన్ను ఆలస్యంగా చెల్లించినందుకు జరిమానా విధించ లేదు / తక్కువగా విధించారు | 3.7 | 74 |
| వార్షిక బార్ ఎక్సైజ్ పన్ను తక్కువగా విధించారు | 3.8 | 75 |
| ఎలైట్ బార్లపై వార్షిక ఎక్సైజ్ పన్ను, అదనపు ఎక్సైజ్ పన్ను తక్కువగా విధించారు | 3.9 | 75 |
| బార్ల ఎక్సైజ్ పన్ను ఆలస్యంగా చెల్లించినందుకు వడ్డీ విధించలేదు | 3.10 | 76 |
| **అధ్యాయం IV - స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు** | | |
| పన్నుల విధానం అమలు | 4.1 | 77 |
| రాబడుల ధోరణి | 4.2 | 77 |
| ఆడిట్ ప్రభావం | 4.3 | 78 |
| అంతర్గత తనిఖీ పనితీరు | 4.4 | 78 |
| ఆడిట్ ప్రక్రియ, ఆడిట్ ఫలితాలు | 4.5 | 78 |
| పలుభిన్న అంశాలు కలిగి ఉన్న దస్తావేజులపై సుంకాలు విధించకపోవడం | 4.6 | 79 |
| వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చిన తర్వాత వాటిపై సుంకాలు, రిజిస్ట్రేషన్ రుసుములు తక్కువగా విధించడం | 4.7 | 80 |
| రిజిస్టరైన దస్తావేజులలో ఆస్తుల విలువను తక్కువగా లెక్కించడంవల్ల/ విధించడంవల్ల, సుంకాలు, రిజిస్ట్రేషన్ రుసుములు తక్కువగా విధించడం | 4.8 | 81 |
| అభివృద్ధి ఒప్పందంతో కూడిన సాధారణ పవరు పట్టా దస్తావేజులపై సుంకాలు తక్కువగా విధించడం | 4.9 | 82 |

| | సూచన | |
|---|---|---|
| | పేరా | పేజీ |
| గ్రామీణ ఆస్తులకు సంబంధించి, మార్కెట్ విలువను తీసుకోకపోవడంవల్ల సుంకాలు తక్కువగా విధించడం | 4.10 | 83 |
| 'పారిపాసు' పద్ధతిలో రూపొందించిన దస్తావేజులపై రిజిస్ట్రేషన్ రుసుము తక్కువగా విధించడం | 4.11 | 83 |
| దస్తావేజులను తప్పుగా వర్గీకరించడంవల్ల రుసుములు తక్కువగా విధించడం | 4.12 | 84 |
| కౌలు దస్తావేజుల పై రుసుములు తక్కువగా విధించడం | 4.13 | 84 |
| **అధ్యాయం V - మోటారు వాహనాలపై పన్నులు** | | |
| పన్నుల విధానం అమలు | 5.1 | 87 |
| రాబడుల ధోరణి | 5.2 | 87 |
| వసూళ్ళ వ్యయం | 5.3 | 88 |
| ఆడిట్ ప్రభావం | 5.4 | 88 |
| అంతర్గత తనిఖీ పనితీరు | 5.5 | 88 |
| ఆడిట్ ప్రక్రియ, ఆడిట్ ఫలితాలు | 5.6 | 88 |
| 'రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు (సీఎఫ్ఎస్టీ)' పై నియమపాలన తనిఖీ | 5.7 | 89 |
| **అధ్యాయం VI- భూమి శిస్తు** | | |
| పన్నుల విధానం అమలు | 6.1 | 115 |
| రాబడుల ధోరణి | 6.2 | 115 |
| తనిఖీ ప్రభావం | 6.3 | 116 |
| ఆడిట్ ఫలితాలు | 6.4 | 116 |
| నివాస యూనిట్లతో కూడిన ప్రభుత్వ భూమి పై క్రమబద్ధీకరణ రుసుము తక్కువగా విధించడం | 6.5 | 117 |
| పట్టణ భూపరిమితి భూముల క్రమబద్ధీకరణపై క్రమబద్ధీకరణ రుసుమును తక్కువగా వసూలు చేయడం | 6.6 | 118 |
| మార్పిడి చేసినట్లుగా భావించిన వ్యవసాయ భూమిపై జరిమానా విధించకపోవడం | 6.7 | 118 |
| **అనుబంధాలు & పొడి అక్షరాల వివరణ** | | |
| అనుబంధాలు | | 121 |
| పొడి అక్షరాల వివరణ | | 138 |

# ముందుమాట

ఇది భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక. భారత రాజ్యాంగంలోని 151వ అధికరణాన్ని అనుసరించి రాష్ట్ర శాసనసభలలో ప్రవేశపెట్టడం కోసం తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించే నిమిత్తం 2022 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి ఈ నివేదికను రూపొందించడమైంది.

తెలంగాణ ప్రభుత్వంలో ఆదాయాన్ని సముపార్జించే ముఖ్యమైన ప్రభుత్వ శాఖల రాబడులపై నిర్వహించిన తనిఖీలో కనుగొన్న ముఖ్యమైన ఆడిట్ పరిశీలనలు ఈ నివేదికలో ఉన్నాయి.

2021-22 సంవత్సరంలో మచ్చుకు చేసిన తనిఖీలో కనుగొన్న అంశాలు, అంతకు ముందు సంవత్సరాల్లోనే ఆడిట్ దృష్టికి వచ్చి, గత నివేదికల్లో పొందుపరచని అంశాలూ ఈ నివేదికలో ఉన్నాయి. 2021-22 తరువాతి కాలానికి సంబంధించిన అంశాలను కూడా అవసరమైన చోట్ల చేర్చడమైంది.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిట్ ప్రమాణాలను అనుసరించి ఆడిట్ నిర్వహించడమైంది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

## అవలోకనం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని రెండు డిపార్ట్‌మెంట్‌లు (రెవెన్యూ, రవాణా) నిర్వహించే ఐదు ప్రధాన వసూళ్ళకు[1] చెందిన రికార్డులను మచ్చుకు తనిఖీ చేసిన వాటి నుండి రూపొందించిన ₹129.30 కోట్ల విలువ కలిగిన ముఖ్యమైన 24 నియమపాలన తనిఖీ పేరాలు ఈ నివేదికలో ఉన్నాయి.

ఈ నివేదికలో పొందుపరిచిన ముఖ్యమైన ఆడిట్ పరిశీలనలను కింద వివరించడమైంది.

### 1. విలువ ఆధారిత పన్ను, కేంద్ర అమ్మకపు పన్ను, వస్తు సేవల పన్ను

#### 1.1 నియమపాలన తనఖీ పేరాలు

- ఆరు సర్కిళ్ళకు చెందిన ఆరు మంది డీలర్లకు మొబైల్ ఫోన్ల అమ్మకాలపై 14.5 శాతం చొప్పున కాకుండా పన్ను మదింపు అధికారులు ఐదు శాతం చొప్పున పన్ను విధించారు. దీనివల్ల తక్కువగా విధించిన పన్ను ₹9.28 కోట్ల మేర ఉంది.

*(పేరా 2.8.2)*

- 12 సర్కిళ్ళకు చెందిన 22 మంది డీలర్ల విషయంలో, సీఎస్‌టీ చట్టం కింద పన్ను విధించదగిన టర్నోవరును, వ్యాట్ అసెస్‌మెంట్ ఉత్తర్వుల్లో చూపిన పన్ను విధించదగిన సీఎస్‌టీ టర్నోవర్లు /వ్యాట్ ప్రకారం సీఎస్‌టీ టర్నోవర్లు / సీఎస్‌టీ రిటర్ను, లెడ్జర్లు, లాభ నష్టాల పద్దుల కన్నా తక్కువగా లెక్కించారు. దీనివల్ల ₹7.75 కోట్ల పన్ను విధించలేదు/తక్కువగా విధించారు.

*(పేరా 2.9.3)*

- 22 సర్కిళ్ళకు చెందిన 35 మంది డీలర్లకు గానూ 27 మంది డీలర్లకు సంబంధించి పన్ను మదింపు అధికారులు చట్టంలో షెడ్యూల్- V / షెడ్యూల్ VI కు చెందిన వస్తువుల అంతర్రాష్ట్ర అమ్మకాలపై చట్టబద్దమైన ఫారాలు సమర్పించనపుడు, 14.5/20 శాతానికి బదులు ఐదు శాతం రేటు చొప్పున తక్కువ పన్ను విధించారు. మిగిలిన ఎనిమిది మంది డీలర్ల విషయంలో, ఐదు శాతం రేటు చొప్పున పన్ను విధించదగిన వస్తువులు ఐనప్పటికీ, వాటిని మినహాయించిన వస్తువులుగా పరిగణించి పన్ను ఏదీ విధించలేదు. దీని వల్ల ₹5.56 కోట్ల పన్ను విధించలేదు/తక్కువగా విధించారు.

*(పేరా 2.9.1)*

- 10 సర్కిళ్ళకు చెందిన 18 మంది డీలర్లకు సంబంధించి షెడ్యూల్ -IV, V లోని వస్తువుల అమ్మకాలు, రెస్టారెంట్, క్యాంటీను, బేకరీల వ్యాపారాలు చేస్తున్న డీలర్లకు 14.5 శాతం చొప్పున కాకుండ తక్కువ రేటు ఐదు శాతం చొప్పున పన్ను విధించారు. దీని వల్ల ₹5.10కోట్ల పన్ను తక్కువగా విధించారు.

*(పేరా 2.8.1)*

- రెండు సర్కిళ్ళకు చెందిన ముగ్గురు డీలర్ల విషయంలో ఫోన్ల అంతర్రాష్ట్ర అమ్మకాలపై, చట్టబద్ధ ఫారాలు సమర్పించనపుడు, పన్ను మదింపు అధికారులు 14.5 శాతం చొప్పన కాకుండా ఐదు శాతం చొప్పున తక్కువ పన్ను విధించారు. దీనివల్ల ₹3.33 కోట్ల పన్ను తక్కువగా విధించారు.

*(పేరా 2.9.2)*

[1] వాణిజ్య పన్నులు; రాష్ట్ర అబ్కారీ; స్టాంపు డ్యూటీ & రిజిస్ట్రేషన్ రుసుము; మోటారు వాహనాల పై పన్నులు; భూమి శిస్తు.

- 14 సర్కిళ్ళకు చెందిన 21 మంది డీలర్ల విషయంలో, పన్ను మదింపు అధికారులు మినహాయించిన అమ్మకాలు, అనుబంధ శాఖకు బదిలీలు/కన్సైన్‌మెంట్ అమ్మకాలపై ఐటీసీని సరిగా పరిమితం చేయలేదు. దీని వల్ల ₹1.23 కోట్ల ఐటీసీని ఎక్కువగా అనుమతించారు.

*(పేరా 2.7.1)*

- ఆరు సర్కిళ్ళకు చెందిన ఏడు మంది డీలర్ల పనుల కాంట్రాక్టు కింద పన్ను విధించదగిన టర్నోవరును పన్ను మదింపు అధికారులు తక్కువగా లెక్కకట్టడంవల్ల ₹1.16 కోట్ల పన్ను తక్కువగా విధించారు.

*(పేరా 2.10.2)*

- 25 సర్కిళ్ళలో 167 డీలర్లకు సంబంధించి చెల్లింపు గడువు తేదీ కంటే ఒక రోజు నుండి 2,868 రోజుల వరకు పన్నులు ఆలస్యంగా చెల్లించినందుకు పన్ను మదింపు అధికారులు ₹2.29 కోట్ల వడ్డీ, ₹1.58 కోట్ల జరిమానా విధించలేదు.

*(పేరా 2.11.1)*

- 25 సర్కిళ్ళలోని 37 డీలర్లకు సంబంధించి పన్ను మదింపు అధికారులు అవుట్‌పుట్ పన్నును తక్కువగా చూపడం/ఐటీసీని ఎక్కువగా క్లెయిం చేసినందుకు జరిమానా విధించ లేదు లేదా తక్కువగా విధించారు. దీనివల్ల ₹4.91 కోట్ల మేర జరిమానాలు విధించలేదు/తక్కువగా విధించారు.

*(పేరా 2.11.2)*

## 1.2 'జీఎస్‌టీ చెల్లింపులు, రిటర్నుల దాఖలుపై వాణిజ్య పన్నుల శాఖ పర్యవేక్షణ' పై ప్రత్యేక నియమపాలన తనిఖీ (దశ-I)

జీఎస్‌టీ చెల్లింపులు, రిటర్నుల దాఖలుపై డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణపై ప్రత్యేక నియమపాలన తనిఖీ (ఎస్‌ఎస్‌సీఏ)ని, రిటర్నుల దాఖలు, పన్ను చెల్లింపులు, నియమాలను ఎంతవరకు పాటిస్తున్నారు, డిపార్ట్‌మెంట్ ఇతర పర్యవేక్షణ విధులను పర్యవేక్షించడంలో సిస్టం సమర్థతను అంచనావేసే లక్ష్యంతో రిటర్నుల దాఖలులోని విభిన్నధోరణి, నిరంతర డేటా అసమానతల సందర్భంలో చేపట్టడమైంది.

ఈ ఎస్‌ఎస్‌సీఏని ప్రధానంగా డేటా విశ్లేషణ ఆధారంగా చేపట్టడమైంది. ఇది కొన్ని కేసులలో నష్ట భయం ఉన్న ప్రాంతాలు, రెడ్ ఫ్లాగ్‌లు, నియమ-ఆధారిత వ్యత్యాసాలు, 2017-18 సంవత్సరానికి దాఖలు చేసిన జీఎస్‌టీ రిటర్నులలో తార్కిక అసమానతలను ప్రధానంగా తెలియజేస్తుంది. ఎస్‌ఎస్‌సీఏ రెండు స్థాయిలలో, రాష్ట్రంలో అధికార పరిధి కలిగిన కార్యలయాల (సర్కిళ్ళు/ఎస్‌టీయూలు) పర్యవేక్షణ విధులను అంచనావేసింది. డేటా స్థాయిలో గ్లోబల్ డేటా ప్రశ్నలు, క్రియాత్మక స్థాయిలో సర్కిళ్ళు/ఎస్‌టీయూలు, జీఎస్‌టీ రిటర్నులు రెండింటిలోనూ లోతైన వివరణాత్మాక ఆడిట్ చేపట్టడమైంది. దీనిలో పన్ను చెల్లింపుదారుల రికార్డులను పొందడం జరిగింది. కాబట్టి 2017-18 సంవత్సరానికి సంబంధించిన జీఎస్‌టీ రిటర్నుల వివరణాత్మక ఆడిట్ కోసం తీసుకున్న ఆడిట్ నమూనాలో 15 సర్కిళ్ళు/ఎస్‌టీయూలు, గ్లోబల్ ప్రశ్నల ద్వారా ఎంపిక చేసిన 14 ప్రమాణాలలో 407 అధిక విలువ కలిగిన అసమానతలు, నష్ట భయ అంచనాపై ఎంపిక చేసిన 50 మంది పన్ను చెల్లింపుదారులు ఉన్నారు.

ఇంతేకాక, ఆడిట్ గుర్తించిన 407 అధిక విలువ డేటా అసమానతలకు గానూ, 283 కేసులలో డిపార్ట్‌మెంట్ స్పందించింది. వీటిలో 38.51 శాతంగా ఉన్న 109 కేసులు, ₹986.78 కోట్ల రెవెన్యూ ప్రభావం ఉన్న సరిపోలని, అసమానతలతో కూడిన స్పష్టమైన నియమపాలన లోపాలుగా రూపొందాయి. వడ్డీని తక్కువగా చెల్లించడం/అసలు చెల్లించకపోవడం, ఐటీసీలో అసమతుల్యత, సరిపోలని ఆర్‌సీఎం ఐటీసీని పొందడం, సరిపోలని ఐఎస్‌డీ క్రెడిట్ క్లెయిం, టర్నోవరును తప్పుగా ప్రకటించడం, తక్కువగా పన్ను చెల్లించడం వంటి వాటిలో సాపేక్షంగా అధిక సంఖ్యలో లోపాలను గుర్తించడమైంది. డేటా ఎంట్రీ తప్పుల వల్ల 41 కేసుల్లో (14.49 శాతం) అసమానతలు ఏర్పడగా, 101 కేసుల్లో (35.69 శాతం) డిపార్ట్‌మెంట్ ఇప్పటికే క్రియాశీలక చర్యలు చేపట్టింది/సరైన వివరణలు అందించారు.

జీఎస్‌టీ రిటర్నుల వివరణాత్మక ఆడిట్‌లో కూడా చెప్పుకోదగ్గ నియమపాలన వ్యత్యాసాలను గుర్తించడమైంది. ప్రారంభంలో, లాభ నష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ/ట్రయల్ బ్యాలన్స్, ఆదాయ వ్యయ పద్దులపై వివరణలు, వాణిజ్య పద్దు, ఆస్తుల షెడ్యూల్, విదేశీ మారక ద్రవ్యం ఏదైనా ఉంటే వెల్లడించడం, రుణగ్రస్తులు-రుణదాతల లెడ్జర్ కాపీలు, ఎంచుకున్న రెండు నెలల అమ్మకపు ఇన్వాయిస్‌లు/కొనుగోలు ఇన్వాయిస్‌లు, సంబంధిత పక్షం/విశిష్ట పక్షం లావాదేవీలు, డైరక్టర్ నివేదిక, ఆడిటర్ నివేదిక మొదలైన వాటిని నమూనాగా ఎంచుకున్న 50 మంది పన్ను చెల్లింపుదారులకు గానూ, 47 కేసులలో అందజేయలేదు. దీని ఫలితంగా ఆడిట్ పరిధి గణనీయంగా పరిమితమైపోయింది. ఈ కేసులు, వాడుకున్న ఐటీసీ, పన్ను చెల్లింపులలో గుర్తించిన అసమతుల్యతల కారణంగా ₹247.28 కోట్ల సంభావ్య ప్రమాదాన్ని సూచిస్తాయి.

పూర్తిగా లేదా పాక్షికంగా ఆడిట్ చేసిన 50 కేసులలో, ఆడిట్ ₹158.93 కోట్ల ఆదాయ ప్రభావం ఉన్న 141 అసమతుల్యతలతో కూడిన నియమపాలన లోపాలను గుర్తించింది. అర్హతలేని, నియమవిరుద్ధంగా ఐటీసీని వాడుకోవడం, వడ్డీ/జరిమానాను అసలు చెల్లించకపోవడం/తక్కువగా చెల్లించడం, ఆర్‌సీఎం కింద పన్నును తప్పుగా చెల్లించడం, చెల్లించని పన్ను బాధ్యత మొదలైనవి వాటికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.
నియమపాలన లోపాల గణనీయమైన రేటును పరిగణలోకి తీసుకుంటే, అవి కాలదోషం పట్టకముందే డిపార్ట్‌మెంట్ పరిష్కార చర్యలు చేపట్టాలి. వ్యవస్థాగత దృక్కోణంలో, డిపార్ట్‌మెంట్ రిటర్నుల దాఖలు, పన్ను చెల్లింపుదారుడు నియమాలను పాటించడం, పన్ను చెల్లింపులు, రిజిస్ట్రేషన్ల రద్దు, ఎగవేతదారుల నుండి రికవరీపై సమర్థవంతమైన పర్యవేక్షణను ఏర్పాటు చేయడానికి, నిర్వహించడానికి క్షేత్ర స్థాయి కార్యాలయాల్లో సంస్థాగత యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి. డిపార్ట్‌మెంట్ బ్యాక్-ఎండ్ అప్లికేషన్‌లో ధ్రువీకరణ నియంత్రణలు, ఎంఐఎస్ విశేషతలను త్వరితగతిన అమలు చేయాలి. పన్ను చెల్లింపుదారుడు నియమాలను పాటించడాన్ని మెరుగు పరచడానికి, రిటర్నుల పరిశీలనను సులభతరం చేయడానికి జీఎస్‌టీ రిటర్నులలో అదనపు ధ్రువీకరణ నియంత్రణలను ప్రవేశపెట్టడాన్ని కూడా డిపార్ట్‌మెంట్ పరిగణించవచ్చు.

*(పేరా 2.14)*

## 2. రాష్ట్ర అబ్కారీ సుంకాలు

- ఒక కార్యాలయంలో వార్షిక డిస్టిలరీ ఎక్సైజ్ పన్ను ఆలస్యంగా చెల్లించినందుకు ₹86.99 లక్షల మేర జరిమానా విధించలేదు లేదా తక్కువగా విధించారు.

*(పేరా 3.6)*

- ఆరు జిల్లా మద్య నిషేధం మరియు అబ్కారీ కార్యాలయాలలో 46 బార్లు, రెస్టారెంట్ల లైసెన్స్‌దారులు బార్ పునరుద్ధరణ రుసుము లేదా వార్షిక బార్ ఎక్సైజ్ పన్ను లేదా రెండూ ఆలస్యంగా చెల్లించినందుకు ₹71 లక్షల మేర జరిమానా విధించలేదు లేదా తక్కువగావిధించారు.

*(పేరా 3.7)*

- ఒక జిల్లా మద్య నిషేధం మరియు అబ్కారీ కార్యాలయానికి చెందిన రెండు కేసుల్లో ₹24 లక్షల మేర వార్షిక బార్ ఎక్సైజ్ పన్ను తక్కువగా విధించారు.

*(పేరా 3.8)*

## 3. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు

- 10 కార్యాలయాల్లో, అమ్మకపు దస్తావేజు, బహుమతి దస్తావేజు, అమ్మకపు ఒప్పందంతో కూడిన సాధారణ పవరు పట్టా, అభివృద్ధితో కూడిన సాధారణ పవరు పట్టాలకు చెందిన 13 రిజిస్టరైన దస్తావేజులలో పలు భిన్న అంశాలపై ₹8.89 కోట్ల మేర సుంకాలు విధించలేదు.

*(పేరా 4.6)*

- 20 కార్యాలయాల్లో, రిజిస్ట్రేషన్ అధికారులు, వ్యవసాయ భూములకు వర్తించే తక్కువ రేటును, రెవెన్యూ అధికారులు వ్యవసాయేతర అవసరాల కోసం అప్పటికే మార్పిడిని ఆమోదించిన భూమికి తీసుకున్నారు. దీనివల్ల ఆస్తుల విలువను తక్కువకు లెక్కకట్టడం, ఫలితంగా 44 రిజిస్టరైన దస్తావేజుల్లో ₹1.36 కోట్ల మేర స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము తక్కువగా విధించారు.

*(పేరా 4.7)*

- 12 కార్యాలయాల్లో, రిజిస్టరైన దస్తావేజులలో ఆస్తుల విలువను/పన్ను విధించవలసిన విలువను తక్కువకు లెక్కకట్టారు. దీనివల్ల, 22 రిజిస్టరైన దస్తావేజుల్లో ₹1.14 కోట్ల మేర సుంకాలు తక్కువగా విధించారు.

*(పేరా 4.8)*

- రెండు కార్యాలయాలలో, అభివృద్ధి ఒప్పందంతో కూడిన సాధారణ పవరు పట్టా (డీజీపీఏలు)లో విధించవలసిన సుంకాలను తక్కువకు లెక్కకట్టారు. దీనివల్ల, మూడు దస్తావేజుల్లో, ₹64.56 లక్షల మేర సుంకాలు తక్కువగా విధించారు.

*(పేరా 4.9)*

## 4. మోటారు వాహనాలపై పన్నులు

### 4.1 'రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు (సీఎఫ్ఎస్‌టీ)' పై నియమపాలన తనిఖీ

2000 సంవత్సరంలో రవాణాశాఖలో పౌరులకు స్నేహపూర్వరక సేవల (సీఎఫ్ఎస్‌టీ) ను (2013లో స్థాయిని పెంచారు) పూర్తి స్థాయి కంప్యూటరీకరణ ద్వారా ప్రధానంగా సేవలు పొందడం కోసం, పౌరులకు ఆన్‌లైన్ సౌలభ్యాన్ని కల్పించడం, డిపార్ట్‌మెంట్ అందించే సేవలలో సమర్థతను, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో ప్రారంభించారు.
సీఎఫ్ఎస్‌టీ తనిఖీలో, సమాచారాన్ని గ్రహించడంలో లోపాలు, సరిపోని నియంత్రణలు, రవాణాశాఖ అందించే సేవలకు సంబంధించి వ్యవస్థలో అంతర్నిర్మిత నిబంధనలు లేవని తెలిసింది. ఫలితంగా, లైఫ్ టాక్స్, త్రైమాసిక పన్ను తప్పు లెక్కింపులు, వాపసులు, వాహన యజమానులు ద్వైపాక్షిక పన్ను, గ్రీన్ టాక్స్ చెల్లించకపోవడం, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రావాణా సంస్థ స్థూల ట్రాఫిక్ ఆదాయాలపై పన్ను చెల్లించకపోవడంవల్ల ఆదాయంపై ప్రభావం ఏర్పడింది. వాహనాల యోగ్యతా ధ్రువపత్రాలను పునరుద్ధరణ చేయకపోవడం, రవాణా వాహనాల వేగాన్ని పరిమితం చేసే పరికరాలను ఏర్పాటు చేయకపోవడం వంటి సంఘటనలను కూడా గుర్తించడమైంది. ఇవి మోటారు వాహన ఇన్‌స్పెక్టర్లు సమర్థవంతంగా పర్యవేక్షించకపోవడం, రహదారి భద్రతకు సంబంధించి మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలను పాటించక పోవడాన్ని సూచిస్తాయి. రవాణేతర వాహనాల రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల పునరుద్ధరణ సకాలంలో జరగలేదు. వాహన కాలుష్యానికి సంబంధించిన క్లిష్టమైన వివరాలను గ్రహించకుండానే వాహనాలకు ఫిట్‌నెస్ ను మంజూరు చేసారు. సమాచారం గ్రహించడం, నియంత్రణలలో ఉన్నమొత్తం లోపాలు, మోటారు వాహనాల చట్టం, నియమావళిలోని నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడం, పాటించడం కోసం సీఎఫ్ఎస్‌టీలో అంతర్నిర్మిత నిబంధనలు లేకపోవడాన్ని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

ఆదాయంలో ఎక్కువ భాగం ఆన్‌లైన్ లో మీసేవ ద్వారా వసూలౌతున్నప్పటికీ, యూనిట్ కార్యాలయాలలో రీకన్సైలేషన్ నివేదికలు రూపొందకపోవడం, మీసేవ వసూళ్ళు, డిపార్ట్‌మెంట్ చెల్లింపుల మధ్య వ్యత్యాసాలు ఉండడంవల్ల, వసూళ్ళ రీకన్సైలేషన్ సమర్థవంతంగా లేదు. మీసేవా ఏజన్సీ, డిపార్ట్‌మెంట్‌ల మధ్య రెవెన్యూ వసూళ్ళను సకాలంలో రీకన్సైలేషన్ చేయకపోవడం వల్ల ఆర్థిక అవకతవకలు జరిగే ప్రమాదం ఉంది.

*(పేరా 5.7)*

## 5. భూమి శిస్తు

- ఐదు తహసిల్దారు కార్యాలయాల్లో, అనుభవంలో ఉన్న భూమి స్వభావాన్ని తప్పుగా వర్గీకరించడం, భూమి మార్కెట్ విలువను తప్పుగా తీసుకోవడం వల్ల క్రమబద్ధీకరణ రుసుమును తక్కువగా విధించారు దీనివల్ల 16 కేసుల్లో ₹3.22 కోట్ల మేర క్రమబద్ధీకరణ రుసుము తక్కువగా విధించారు.

*(పేరా 6.5)*

- ఒక తహసిల్దారు కార్యాలయంలో, రాయితీని తప్పుగా అనుమతించడం, అనుభవదారుల వద్ద ఉన్న భూమి విస్తీర్ణానికి రేటు తప్పుగా తీసుకోవడం వల్ల క్రమబద్ధీకరణ రుసుము తక్కువగా విధించారు. దీనివల్ల, ఏడు కేసుల్లో ₹14.72 లక్షల మేర క్రమబద్ధీకరణ రుసుము తక్కువగా వసూలైంది.

*(పేరా 6.6)*

# సాధారణ విషయాలు

## 1.1 పరిచయం

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీ&ఏజీ) నివేదికలో, రెండు డిపార్ట్‌మెంట్‌లు (రెవెన్యూ, రవాణా) నిర్వహించే ఐదు ప్రధాన ఆదాయాలపై 2021-22 సంవత్సరానికి సంబంధించి నియమపాలన తనిఖీలు చేపట్టినపుడు గమనించిన పరిశీలనలు ఉన్నాయి.

నియమపాలన తనిఖీ అంటే, ఆడిటీ కార్యాలయానికి చెందిన వ్యయం, వసూళ్ళు, ఆస్తులు, అప్పులకు సంబంధించిన లావాదేవీలను భారత రాజ్యాంగంలోని నిబంధనలు, అలాగే వర్తించే ఇతర చట్టాలు, నియమాలు, నిబంధనలు, సంబంధిత అధికారులు జారీచేసే వివిధ ఉత్తర్వులు, సూచనల ప్రకారం తనిఖీ చేపట్టి వాటి అమలుపై నివేదిక రూపొందించడం. నియమపాలన తనిఖీలో నియమాలు, నిబంధనలు, ఉత్తర్వులు, సూచనల చట్టబద్ధత, సమర్థత, పారదర్శకత, యోగ్యత, దూరదృష్టిలపై పరిశీలన కూడా ఉంటుంది. ఆడిట్‌లో కనుగొన్న ప్రధానమైన విషయాలను రాష్ట్ర శాసనసభల దృష్టికి తీసుకురావడం, ఈ నివేదిక ప్రాథమిక లక్ష్యం. రిపోర్టింగ్ కోసం తీసుకునే వస్తు విషయం స్థాయి, లావాదేవీల స్వభావం, పరిమాణం, విస్తృతిలకు తగినట్లుగా ఉండాలని ఆడిటింగ్ ప్రమాణాలు నిర్దేశిస్తున్నాయి. ఆడిట్‌లో కనుగొన్న విషయాలు, కార్యనిర్వాహకుడు దిద్దుబాటు చర్యలు తీసుకునే విధంగా, సంస్థ మెరుగైన ఆర్థిక నిర్వహణకు దారితీసే విధానాలు, సూచనలను రూపొందించే విధంగా ఉండి, తద్వారా, మెరుగైన పాలనకు దోహదపడాలి.

ఈ అధ్యాయంలో, ఆడిట్ ప్రణాళిక, పరిధిలను వివరించడంతో పాటు, గత తనిఖీ నివేదికలపై తీసుకున్న చర్యల సమాచారం కూడా ఉంది.

## 1.2 ఆడిటీ సంస్థల వివరాలు

డిపార్ట్‌మెంట్‌లకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు / ముఖ్య కార్యదర్శులు శాఖాధిపతులుగా ఉంటారు. వీరికి కమీషనర్లు, ఇతర కింది అధికారులు సహాయపడతారు. నివేదికలో తెలిపిన రెండు డిపార్ట్‌మెంట్‌ల కార్యకలాపాల గురించి ***అనుబంధం-1.1*** లో క్లుప్తంగా వివరించడమైంది

2021-22 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన పన్ను, పన్నేతర ఆదాయం, కేంద్ర ప్రభుత్వం పన్నుల ద్వారా పొందిన నికర ఆదాయంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా, రాష్ట్రానికి కేటాయించిన సుంకాలు, భారత ప్రభుత్వం నుండి అందుకున్న సహాయక గ్రాంట్లు, వీటికి సంబంధించి, అంతకుముందు నాలుగు సంవత్సరాల గణాంకాలను పట్టిక 1.1లో చూపడమైంది. 2021-22 సంవత్సరం బడ్జెట్ అంచనాలకు ప్రతిగా వాస్తవంగా వసూలైన ఆదాయం వివరాలు కూడా పట్టికలో చూపడమైంది.

**పట్టిక 1.1: రెవెన్యూ రాబడుల సరళి**

**(₹కోట్లలో)**


| క్రమ సంఖ్య | వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | బడ్జెట్ అంచనాలు 2021-22 |
|---|---|---|---|---|---|---|---|
| 1 | రాష్ట్ర ప్రభుత్వ సొంత రాబడులు | | | | | | |
| | పన్నుల రాబడి | 56,519.81 | 64,674.06 | 67,597.49 | 66,650.37 | 91,271.38 | 92,910.00 |
| | పన్నేతర రాబడి | 7,825.40 | 10,007.42 | 7,360.31 | 6,101.24 | 8,857.41 | 30,557.00 |
| | **మొత్తం** | 64,345.21 | 74,681.48 | 74,957.80 | 72,751.61 | 1,00,128.79 | 1,23,467.00 |
| 2 | భారత ప్రభుత్వం నుండి పొందిన రాబడులు | | | | | | |
| | కేంద్ర ప్రభుత్వ నికర పన్నులు, సుంకాల్లో వాటా | 16,420.08 | 18,560.88 | 15,987.59 | 12,691.62 | 18,720.54 | 13,990.00 |
| | సహాయక గ్రాంట్లు | 8,058.80 | 8,177.79 | 11,598.42 | 15,471.13 | 8,619.26 | 38,669.00 |
| | **మొత్తం** | **24,478.88** | **26,738.67** | **27,586.01** | **28,162.75** | **27,339.80** | **52,659.00** |

| క్రమ సంఖ్య | వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | బడ్జెట్ అంచనాలు 2021-22 |
|---|---|---|---|---|---|---|---|
| 3 | రాష్ట్ర ప్రభుత్వ మొత్తం రెవెన్యూ రాబడులు (1+2) | 88,824.09 | 1,01,420.15 | 1,02,543.81 | 1,00,914.36 | 1,27,468.59 | 1,76,126.00 |
| 4 | మొత్తం రెవెన్యూ రాబడుల్లో రాష్ట్ర ప్రభుత్వ సొంత రాబడుల శాతం | 72 | 74 | 73 | 72 | 79 | |

*మూలం: సంబంధిత సంవత్సరాలకు చెందిన తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక పద్దులు*

కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా, సహాయక గ్రాంట్లు ఆర్థిక సంఘం సిఫారసుల ఆధారంగా సమకూరుతాయి కాబట్టి, వీటిని మినహాయించి, వనరుల సమీకరణలో రాష్ట్ర పనితీరును పన్నుల రాబడి, పన్నేతర రాబడి పరంగా అంచనా వేయడం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వ పన్ను ఆదాయం గత సంవత్సరాలలో మిశ్రమ ధోరణిని ప్రదర్శిస్తూ 2018-19లో 14.43 శాతం, 2019-20లో 4.5 శాతం పెరిగి 2020-21లో 1.4 శాతం తగ్గుదల నమోదు చేసినట్లుగా పై పట్టికను బట్టి తెలుస్తుంది. ఐతే, 2021-22లో తిరిగి పన్ను ఆదాయం 37 శాతం పెరిగింది.



చార్టు 1.1 2021-22లో ఆదాయంలో అంశాలు (₹ కోట్లలో)

ఇదే విధంగా, పన్నేతర ఆదాయం, 2018-19లో (28 శాతం) పెరిగి, 2019-20లో (26 శాతం), 2020-21 (17 శాతం) తగ్గి, 2021-22లో (45 శాతం) తిరిగి పెరిగి మిశ్రమ ధోరణిని చూపించింది. రాష్ట్ర మొత్తం రాబడిలో రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన పన్ను, పన్నేతర ఆదాయ శాతం 2018-19లో 74 శాతం నుండి 2019-20లో 73 శాతానికి, 2020-21లో 72 శాతానికి తగ్గి 2021-22లో తిరిగి 79 శాతానికి పెరిగింది.

2021-22 సంవత్సరంలో రాష్ట్ర రెవెన్యూ రాబడుల స్వభావం, కూర్పులను **చార్ట్** 1.1 లో చూపడమైంది.

### 1.2.1 పన్ను ఆదాయం

2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో బడ్జెట్ అంచనాలతో పోలిస్తే పన్ను ఆదాయం, వసూలు వివరాలు పట్టిక 1.2 లో చూపడమైంది.


## పట్టిక 1.2: వసూలైన పన్ను ఆదాయం వివరాలు

(₹కోట్లలో)

| రెవెన్యూ పద్దు | బడ్జెట్ అంచనాలు / వాస్తవాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | 2020-21 సంవత్సరం కన్నా 2021-22 సంవత్సరంలో పెరుగుదల (+) / తగ్గుదల(-) శాతం |
|---|---|---|---|---|---|---|---|
| అమ్మకాలు, వర్తకం వగైరాలపై పన్నులు | బడ్జెట్ అంచనాలు | 46,500.00 | 25,942.00 | 21,972.00 | 26,400.00 | 26,500.00 | (+)0.38 |
| | వాస్తవాలు | 25,106.48 | 20,290.50 | 20,674.42 | 20,903.90 | 26,973.83 | (+)29.04 |
| రాష్ట్ర వస్తు సేవల పన్ను (ఎస్‌జీఎస్‌టీ) | బడ్జెట్ అంచనాలు | - | 26,040.00 | 25,817.00 | 27,600.00 | 31,000.00 | (+)12.32 |
| | వాస్తవాలు | 13,072.91 | 23,840.18 | 23,516.70 | 22,190.34 | 28,916.87 | (+)30.31 |
| రాష్ట్ర అబ్కారీ | బడ్జెట్ అంచనాలు | 9,000.00 | 10,600.00 | 10,901.00 | 16,000.00 | 17,000.00 | (+)6.25 |
| | వాస్తవాలు | 9,421.33 | 10,637.56 | 11,991.58 | 14,369.84 | 17,482.19 | (+)21.66 |
| స్టాంపులు, రిజిస్ట్రేషన్ రుసుములు | బడ్జెట్ అంచనాలు | 3,000.00 | 4,700.00 | 6,146.00 | 10,000.00 | 12,500.00 | (+)25.00 |
| | వాస్తవాలు | 4,202.46 | 5,344.04 | 6,671.05 | 5,243.28 | 12,372.73 | (+)135.97 |
| వాహనాలపై పన్నులు | బడ్జెట్ అంచనాలు | 3,000.00 | 3,950.00 | 3,714.00 | 4,300.00 | 5,000.00 | (+)16.28 |
| | వాస్తవాలు | 3,589.48 | 3,761.94 | 3,934.75 | 3,337.96 | 4,380.61 | (+)31.24 |
| భూమి శిస్తు | బడ్జెట్ అంచనాలు | 15.00 | 4.64 | 5.39 | 6.94 | 6.31 | (-)9.08 |
| | వాస్తవాలు | 4.12 | 0.42 | 0.99 | 0.50 | 0.26 | (-)47.60 |
| ఇతరాలు[2] | బడ్జెట్ అంచనాలు | 1,104.00 | 1,015.24 | 773.18 | 993.06 | 903.69 | (-)9.00 |
| | వాస్తవాలు | 1,123.03 | 799.42 | 808.00 | 604.55 | 1,144.89 | (+)89.38 |
| **మొత్తం** | **బడ్జెట్ అంచనాలు** | **62,619.00** | **72,251.88** | **69,328.57** | **85,300.00** | **92,910.00** | **(+)8.92** |
| | **వాస్తవాలు** | **56,519.81** | **64,674.06** | **67,597.49** | **66,650.37** | **91,271.38** | **(+)36.94** |

*మూలం: సంబంధిత సంవత్సరాలకు చెందిన తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్ అంచనాలు, ఆర్థిక పద్దులు*

చార్టు 1.2: 2021-22 లో పన్ను ఆదాయంలో అంశాలు (₹ కోట్లలో)




వాణిజ్య పన్ను కింద 2017-21 మధ్యగల నాలుగు సంవత్సరాల కాలంలో రాబడులు ప్రభుత్వ బడ్జెట్ అంచనాలతో (బీఈలు) సరిపోలడం లేదు. 2021-22 సంవత్సరంలో ఈ పద్దు కింద రాబడులు బడ్జెట్ అంచనాల కంటే ఎక్కువగా ఉన్నాయి. ఎస్‌జీఎస్‌టీ విషయంలో 2018-22 మధ్య నాలుగు సంవత్సరాల కాలంలో రాబడులు బడ్జెట్ అంచనాల కంటే తక్కువగా ఉన్నాయి. రాష్ట్ర అబ్కారీ ఆదాయం 2017-20 మధ్య మూడు సంవత్సరాలలో బడ్జెట్ అంచనాల కంటే ఎక్కువగా ఉంది. కానీ 2020-21 సంవత్సరంలో బడ్జెట్ అంచనాల కంటే స్వల్పంగా తక్కువగా ఉంది. 2021-22 సంవత్సరంలో తిరిగి బడ్జెట్ అంచనాల కంటే ఎక్కువగా ఉంది. 2017-20 మధ్య మూడు

[2] ఆదాయం & వ్యయాలపై ఇతర పన్నులు, ఎస్టేట్ సుంకం, వ్యవసాయ భూమి మినహా ఇతర స్థిరాస్తులపై పన్నులు, వస్తువులు, ప్రయాణికులపై పన్ను, విద్యుత్తు పై సుంకాలు పన్నులు, వస్తువులు, సేవల పై ఇతర పన్నులు, సుంకాలు ఇతరాలలో కలిసి ఉంటాయి.

సంవత్సరాల కాలంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ రుసుములపై ఆదాయం బడ్జెట్ అంచనాలకు మించి ఉండగా, 2020-21, 2021-22 సంవత్సరాలలో తగ్గింది. 2017-18, 2019-20 సంవత్సరాలలో వాహనాలపై పన్నుల ఆదాయం బడ్జెట్ అంచనాల కంటే ఎక్కువగా ఉంది. కానీ 2018-19, 2020-21, 2021-22 సంవత్సరాలలో తగ్గింది. 2017-22 మధ్య ఐదు సంవత్సరాల కాలంలో భూమి శిస్తు విషయంలో బడ్జెట్ అంచనాలకు ఆదాయానికి మధ్య చాలా ఎక్కువ వ్యత్యాసం ఉంది.

2021-22 సంవత్సరం పన్ను రాబడిలోని వివిధ అంశాలను **చార్ట్**-1.2 లో చూపడమైంది. 2021-22 సంవత్సరంలో రాష్ట్రం మొత్తం ఆదాయం[3]లో పన్నుల రాబడి[4] 72 శాతంగా ఉంది.

పన్ను ఆదాయం గత ఏడాది కన్నా 2021-22లో 37 శాతం పెరిగింది. అమ్మకాలు, వర్తకం మొదలైన వాటిపై పన్నులు, ఎస్‌జీఎస్‌టీ, రాష్ట్ర అబ్కారీ, స్టాంపు డ్యూటీ-రిజిస్ట్రేషన్ రుసుము, వాహనాలపై పన్నులు, ఇతరాలు పద్దుల కింద పన్ను రాబడిలో పెరుగుదల ఉంది. భూమి శిస్తు కింద రాబడి తగ్గింది.

అమ్మకాలు, వర్తకం మొదలైన వాటిపై పన్నుల కింద రాబడులలో పెరుగుదల రాష్ట్ర వాణిజ్య పన్ను చట్టం కింద రాబడుల వసూలు పెరగడంవల్ల, పన్నులో పెరుగుదల వల్ల ఎస్‌జీఎస్‌టీ కింద పెరుగుదల, ఎస్‌జీఎస్‌టీ, ఐజీఎస్‌టీలకు సంబంధించి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఒకదాని బదులు ఇంకోకటి వినియోగించడం, ఇతర రాబడులలో తగ్గుదలను, ఐజీఎస్‌టీ పన్ను అంశాన్ని ఎస్‌జీఎస్‌టీకి కేటయించడం, ఐజీఎస్‌టీ నుండి ముందస్తు కేటాయింపుల ద్వారా భర్తీ చేసారు. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు, స్ట్రక్చర్ రేట్లను పెంచడంతో పాటు సంవత్సరంలో రెండుసార్లు ఆస్తుల మార్కెట్ విలువలలో సవరణల కారణంగా స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములకు సంబంధించిన రాబడులు పెరిగాయి. రాష్ట్ర అబ్కారీ రాబడుల విషయానికి వస్తే, విదేశీ మద్యం, స్పిరిట్‌ల అమ్మకాలు పెరగడం, ఇతర రాబడుల వల్ల పెరిగింది. భూమి శిస్తు పై ఆదాయం బాగా తగ్గడానికి గల కారణాలు డిపార్ట్‌మెంట్ నుండి అందలేదు.

## 1.3 ఆడిట్ నిర్వహణాధికారాలు

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీఏజీ)కి భారత రాజ్యాంగం లోని 149, 151 అధికరణలు, సీఏజీ (విధులు, అధికారాలు, మరియు సర్వీసు నిబంధనలు) చట్టం, 1971 (డీపీసీ చట్టం) ద్వారా ఆడిట్ నిర్వహణాధికారాలు ప్రాప్తించాయి. ప్రభుత్వానికి రాబడిని సమకూర్చే డిపార్ట్‌మెంట్లను డీపీసీ చట్టంలోని సెక్షన్ 16 కింద సీఏజీ ఆడిట్ చేస్తారు.

## 1.4 ఆడిట్ ప్రణాళిక - నిర్వహణ

వసూలైన ఆదాయం, డిపార్ట్‌మెంట్‌లలోని అంతర్గత నియంత్రణలు, గతంలో గుర్తించిన ఆడిట్ పరిశీలనల ఆధారంగా వివిధ ప్రభుత్వ శాఖలలో నష్ట భయాన్ని అంచనా వేయడం ద్వారా, ఆడిట్ ప్రక్రియ మొదలౌతుంది. 2021-22 సంవత్సరంలో 317 కార్యాలయాలను ప్రణాళికలో చేర్చి 248 కార్యాలయాలను తనిఖీ చేయడమైంది.

ప్రతి కార్యాలయం తనిఖీ పూర్తి అయిన తరువాత, ఆడిట్‌లో కనుగొన్న అంశాలతో కూడిన ఇన్‌స్పెక్షన్ రిపోర్టులను (ఐఆర్‌లు) కార్యాలయాధిపతికి జారీ చేసి ఐఆర్ అందుకున్న తేది నుండి నెల రోజుల లోపుల సమాధానాలను సమర్పించమని కోరటం జరుగుతుంది. సమాధానాలు అందిన సందర్భాల్లో సంబంధిత ఆడిట్ అభ్యంతరాలను పరిష్కరించడం లేదా నియమాల పాటింపుకు సంబంధించి తదుపరి చర్యలను సూచించడం జరుగుతుంది. ఈ ఐఆర్‌లలో ఉన్న ముఖ్యమైన ఆడిట్ పరిశీలనలను ప్రభుత్వంలోని అత్యున్నత స్థాయి వారి దృష్టికి తీసుకెళ్ళాల్సిన వాటిని ఆడిట్ నివేదికలలో పొందుపరచే ప్రక్రియను చేపట్టడం జరుగుతుంది. ఈ తనిఖీ నివేదికలను రాష్ట్ర శాసన సభల్లో ప్రవేశపెట్టేందుకు వీలుగా భారత రాజ్యాంగంలోని 151 అధికరణం కింద తెలంగాణ గవర్నరుకు సమర్పించడం జరుగుతుంది.

[3] ₹1,27,468.59 కోట్లు.

[4] ₹91,271.28 కోట్లు.

## 1.5 ఆడిట్‌లో కనుగొన్న అంశాలపై ప్రభుత్వం / శాఖల స్పందన

### 1.5.1 గత ఇన్‌స్పెక్షన్ రిపోర్టులపై స్పందన

ఇన్‌స్పెక్షన్ రిపోర్టులలో (ఐఆర్‌లు) ఉన్న పరిశీలనలపై కార్యాలయాధిపతులు, ఉన్నతాధికారులు స్పందించి, తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. ఐఆర్‌లలో పొందుపరచిన ఆడిట్ పరిశీలనలపై, జిల్లా/రాష్ట్ర స్థాయిలో నిర్ణీత కాలంలో జరిగే సమావేశాలలో అకౌంటెంట్ జనరల్ కార్యాలయ అధికారులు సంబంధిత శాఖల అధికారులతో చర్చిస్తారు.

రెండు డిపార్ట్‌మెంట్‌లకు చెందిన ఐదు రెవెన్యూ రాబడు[5]లకు సంబంధించి 2021 డిసెంబరు వరకు జారీచేసిన ఐఆర్‌లను సమీక్షించినపుడు 2022 జూన్ చివరినాటికి ₹4,937.45 కోట్ల విలువ కలిగిన 1,583 ఐఆర్‌లకు సంబంధించిన 14,882 పేరాలు మిగిలి ఉన్నట్లు తెలిసింది (*అనుబంధం 1.2*). 2021-22లో జారీ చేసిన 181 ఐఆర్‌లకు సంబంధించి ఒక నెల లోపు కార్యాలయాల అధికారుల నుండి మొదటి ప్రత్యుత్తరాలు కూడా అందలేదు.

ఐఆర్‌లు, ఆడిట్ పేరాలపై చర్యలు తీసుకోకపోవడంవల్ల, ఈ నివేదికల్లో తెలియజేసిన ఆర్థిక అవకతవకలు తిరిగి జరగడానికి అవకాశమేర్పడుతుంది. ఇది పరిపాలనా ప్రక్రియలో అంతర్గత నియంత్రణలు బలహీనమవడానికి, అసమర్థ, నిష్ఫలమైన వస్తువులు / సేవలను అందించడానికి, మోసం, అవినీతి, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలగడానికి దారి తీస్తుంది.

*సిఫారసు:*

*ప్రభుత్వం ఆడిట్ పరిశీలనలపై తక్షణ, తగిన చర్యలు తీసుకునేలా చూడడమే కాక, నిర్దేశిత గడువులోపు ఐఆర్‌లు / పేరాలకు సమాధానాలు సమర్పించని వారిపై చర్యలు తీసుకోవాలి.*

### 1.5.2 డిపార్ట్‌మెంట్ ఆడిట్ కమిటీ మీటింగులు

ఐఆర్‌లు, పేరాలను త్వరగా పరిష్కరించడానికి, దీనికి సంబంధించిన ప్రగతిని పర్యవేక్షించడానికీ, ప్రభుత్వం ఆడిట్ కమిటీలను ఏర్పాటు చేయాలి. 2021-22 సంవత్సరంలో డిపార్ట్‌మెంట్‌లలో ఆడిట్ కమిటీ మీటింగులేవి జరగలేదు.

### 1.5.3 ఆడిట్ పరిశీలనలపై ప్రభుత్వ స్పందన

సీఏజీ నివేదికలో పొందుపరచాలని ప్రతిపాదించిన ముసాయిదా ఆడిట్ పేరాలపై, అవి అందుకున్న ఆరు వారాల్లోగా అన్ని ప్రభుత్వ శాఖలు తమ స్పందన తెలియజేయాలి[6]. ఆడిట్‌లో కనుగొన్న అంశాలపై దృష్టి సారించి, వారి స్పందనని ఆరు వారాల్లోగా పంపమని కోరుతూ 2022-23లో నియమపాలన తనిఖీకి సంబంధించిన 41 ముసాయిదా నియమపాలన పేరాలను[7] సంబంధిత శాఖల[8] ముఖ్య కార్యదర్శులు / కార్యదర్శులకు పంపడమైంది. ఈ పేరాలు సీఏజీ ఆడిట్ నివేదికలో ఉంటాయని, ఆ నివేదికని రాష్ట్ర శాసన సభల్లో ప్రవేశ పెడతారని, అందువల్ల ఆడిట్ పరిశీలనలపై వారి స్పందన / సమాధానాలను చేర్చుతామని వారి వ్యక్తిగత దృష్టికి తీసుకువెళ్ళడమైంది.

'రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు (సీఎఫ్ఎస్‌టీ)' పై నియమాపాలన తనిఖీ, 'జీఎస్‌టీ చెల్లింపులు, రిటర్నుల దాఖలుపై వాణిజ్య పన్నుల శాఖ పర్యవేక్షణ' పై ప్రత్యేక నియమపాలన తనిఖీ నివేదికలకు సంబంధించి డిపార్ట్‌మెంట్‌ల నుండి ప్రతిస్పందనలు అందుకోవడమైంది. సంబంధిత నివేదికలలో వాటిని సముచితంగా పొందుపరచడమైంది. ఐతే, మిగిలిన 39 ముసాయిదా నియమపాలన తనిఖీ పేరాల్లో దేనికీ ప్రభుత్వం/ డిపార్ట్‌మెంట్

[5] వాణిజ్య పన్నులు, భూమి శిస్తు, మద్య నిషేధం మరియు ఆబ్కారీ, రిజిస్ట్రేషన్ & స్టాంపులు, రవాణా.
[6] ఆర్థికశాఖ ఉత్తర్వుల పుస్తకంలోని పేరా 4.7 ప్రకారం.
[7] 39 ముసాయిదా పేరాలు, ఒక వివరణాత్మక నియమపాలన తనిఖీ, ఒక ప్రత్యేక నియమపాలన తనిఖీ.
[8] వాణిజ్య పన్నులు, భూమి శిస్తు, మద్య నిషేధం మరియు ఆబ్కారీ, రిజిస్ట్రేషన్ & స్టాంపులు, రవాణా.

నుండి ఎటువంటి స్పందన రాలేదు. ప్రభుత్వం/ డిపార్ట్‌మెంట్ నుంచి స్పందన రాలేదనే విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి కూడా **2023** మార్చిలో తీసుకొని వెళ్ళడమైంది.

## 1.6 ఆడిట్ నివేదికలపై తదనంతర చర్యలు

ఆడిట్ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టిన మూడు నెలలలోపు పరిపాలనా శాఖలు, ఆడిట్ నివేదిక[9]ల్లో పొందుపరచిన ఆడిట్ పేరాలు, సమీక్షలపై తీసుకున్న లేదా తీసుకోబోయే చర్యలను వివరిస్తూ వివరణాత్మక నివేదికలను సమర్పించాలి.

రెవెన్యూ సెక్టారుపై తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించి 2014-15 నుండి 2018-19 సంవత్సరాలకు చెందిన సీఏజీ ఆడిట్ నివేదికల్లో, నాలుగు[10] డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన 170 పేరాలు ఉన్నాయి. ఈ ఆడిట్ నివేదికలను 2016 మార్చి - 2021 మార్చి మధ్య కాలంలో రాష్ట్ర శాసన సభలో ప్రవేశ పెట్టడమైంది. 170 పేరాలకు గానూ, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖకు చెంది ఐదు పేరాలకు మాత్రమే వివరణాత్మక నివేదికలు అందాయి. 2014-15కు ముందు అంటే, 1996-97 నుండి 2013-14 సంవత్సరాలలో, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణాల ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించిన తనిఖీ నివేదికలలో, ప్రత్యేకించి తెలంగాణకు సంబంధించిన 82 పేరాలకుగాను, రెవెన్యూ (భూమి శిస్తు, రిజిస్ట్రేషన్ & స్టాంపులు) శాఖ నుండి **13** పేరాలకు వివరణాత్మక నివేదికలు అందలేదు **(2023 మే)**.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించి రెవెన్యూ సెక్టారుపై 1996-97 నుండి 2013-14 వ్యవధికి చెందిన సీఏజీ నివేదికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకూ సంబంధించిన 432 పేరాలు ఉన్నాయి. తొమ్మిది ప్రభుత్వ శాఖల[11] నుండి 188 పేరాలకు వివరణాత్మక నివేదికలు అందలేదు (2023 మే).

### 1.6.1 ప్రజాపద్దుల సంఘం (పీఏసీ) సిఫారసులకు ప్రభుత్వం స్పందన

ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) సిఫారసులు అందుకున్న ఆరు మాసాల్లోగా[12] వాటిపై తీసుకున్న చర్యల నివేదికలను (ఏటీఎన్‌లు) సంబంధిత శాఖలు సమర్పించాలి.

రెవెన్యూ సెక్టారు తనిఖీ నివేదికలకు సంబంధించి 2023 మే నాటికి 112 సిఫారసులపై తీసుకున్న చర్యల నివేదికలు అందవలసి ఉంది. ఇందులో 11 సిఫారసులు తెలంగాణ రాష్ట్రానికి చెందినవి కాగా, 101 సిఫారసులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రానికి చెందినవి.

## 1.7 ఈ నివేదికలోని అంశాలు

ఈ నివేదికలో 22 నియమపాలన తనిఖీ పేరాలు ఉన్నాయి. ఈ పేరాల మొత్తం ఆర్థిక ప్రభావం ₹80.23 కోట్లు. ఇంతేకాక ఈ నివేదికలో ₹49.07 కోట్ల ఆర్థిక ప్రభావం ఉన్న 'రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు' పై ఒక నియమపాలన తనిఖీ, ₹1,145.70 కోట్ల మేర నియమపాలన వ్యత్యాసాలు, రెడ్ ఫ్లాగ్‌లు కలిగి ఉన్న 'జీఎస్‌టీ చెల్లింపులు, రిటర్న్‌ల దాఖలుపై వాణిజ్య పన్నుల శాఖ పర్యవేక్షణ' పై ఒక ప్రత్యేక నియమపాలన తనిఖీ కూడా ఉన్నాయి.

---

[9] ఆర్థిక మరియు ప్రణాళికా శాఖ యూ.ఓ.నెం.23810-సి/200/పీఏసీ/93-2, తేది 1993 నవంబరు 03 ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.

[10] రెవెన్యూ (వాణిజ్య పన్నులు, మద్య నిషేధం మరియు ఆబ్కారీ, భూమి శిస్తు, రిజిస్ట్రేషన్ & స్టాంపులు, దేవాదాయం); రవాణా, ఇంధనం, పరిశ్రమలు మరియు వాణిజ్యం.

[11] వాణిజ్య పన్నులు, మద్య నిషేధం మరియు ఆబ్కారీ, భూమి శిస్తు, రవాణా, రిజిస్ట్రేషన్ & స్టాంపులు, పరిశ్రమలు మరియు వాణిజ్యం, దేవాదాయం, సహకారం, ఆర్థిక.

[12] ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ యూ.ఓ.నెం.1576-ఎ/32/పీఏసీ/95, తేది 1995 మే 17న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.

II నుండి VI వరకు గల అధ్యాయాలలో వీటి గురించి చర్చించడమైంది. ₹64.91కోట్ల విలువ కలిగిన ఆడిట్ పరిశీలనలను డిపార్ట్‌మెంట్‌లు/ప్రభుత్వం అంగీకరించాయి (2023 జూన్ వరకు). అంగీకరించిన ఆడిట్ పరిశీలనలకుగానూ, ఆడిట్ ప్రభావంతో డిపార్ట్‌మెంట్‌లు 2023 జూన్ వరకు ₹7.30 కోట్లు (11.25 శాతం) వసూలు చేసాయి.

అధ్యాయం II


# విలువ ఆధారిత పన్ను, కేంద్ర అమ్మకపు పన్ను, వస్తు సేవల పన్ను

పేజీలు 9 - 69

## 2.1 పన్నుల విధానం అమలు

తెలంగాణ ప్రభుత్వంలో ఆదాయాన్ని ఆర్జించే ముఖ్యమైన శాఖల్లో రాష్ట్ర పన్నుల శాఖ ఒకటి. ఈ శాఖ తెలంగాణ విలువ ఆధారిత పన్ను చట్టం 2005 (వ్యాట్ చట్టం), కేంద్ర అమ్మకపు పన్నుల చట్టం 1956 (సీఎస్‌టీ చట్టం), తెలంగాణ వినోదపు పన్ను చట్టం 1939, తెలంగాణ వృత్తులు, వ్యాపారాలు, ప్రత్యేక వృత్తులు, ఉద్యోగాలపై పన్ను చట్టం 1987 ఇంకా కొన్ని ఇతర చట్టాలను అమలు చేస్తూ వస్తు సేవలపై ఆదాయాన్ని వసూలు చేస్తుంది. 2017 జూలై 01 తేది నుంచి వస్తు, సేవల పన్ను చట్టం ప్రవేశ పెట్టిన తర్వాత రాష్ట్ర పన్నుల శాఖ, తెలంగాణ వస్తు సేవల పన్ను చట్టం 2017 (జీఎస్‌టీ చట్టం) ని అమలు చేస్తూ ఈ చట్టం కింద ఆదాయాన్ని వసూలు చేస్తుంది.

పటం-2.1 పర్యవేక్షణ వ్యవస్థ




## 2.2 రాబడుల ధోరణి

2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో రాష్ట్ర పన్నుల ఆదాయం (వ్యాట్, సీఎస్‌టీ, జీఎస్‌టీ), అదే కాలానికి సంబంధించిన మొత్తం పన్ను రాబడులను ఈ కింద పట్టిక 2.1లో వివరించడమైంది:

పట్టిక 2.1: రాష్ట్ర పన్ను రెవెన్యూ రాబడులు

(₹కోట్లలో)

| సంవత్సరం | బడ్జెట్ అంచనాలు | వాస్తవ రాబడులు | వ్యత్యాసం అధికం (+) / లోటు (-) | వ్యత్యాసం శాతం | రాష్ట్ర మొత్తం పన్ను రాబడులు | మొత్తం పన్ను రాబడులలో వాస్తవ వ్యాట్ / ఎస్‌జీఎస్‌టీ రాబడుల శాతం |
|---|---|---|---|---|---|---|
| 2017-18 | 46,500.00# | 38,179.39 | (-) 8,320.61 | (-) 17.89 | 56,519.81 | 67.55 |
| 2018-19 | 51,982.00 | 44,130.68 | (-) 7,851.32 | (-) 15.10 | 64,674.06 | 68.24 |
| 2019-20 | 47,789.00 | 44,191.12 | (-) 3,597.88 | (-) 7.53 | 67,597.49 | 65.37 |
| 2020-21 | 54,000.00 | 43,094.24 | (-) 10,905.76 | (-) 20.20 | 66,650.37 | 64.66 |
| 2021-22 | 57,500.00 | 55,890.70 | (-) 1,609.30 | (-) 2.80 | 91,271.38 | 61.24 |

*మూలం: ఆర్థిక పద్దులు*

*# జీఎస్‌టీని 2017 జూలై 01 నుండి అమలు చేసారు. అందువల్ల బడ్జెట్ అంచనాలు కేవలం వ్యాట్ & సీఎస్‌టీ పన్నులకు సంబంధించినవి. ఐతే, వాస్తవ రాబడుల్లో, వ్యాట్ & సీఎస్‌టీ, జీఎస్‌టీ కింద అమ్మకాలపై పన్నులు ఉంటాయి*

పైన చూపిన విధంగా, రాష్ట్ర మొత్తం పన్ను ఆదాయంలో వ్యాట్, సీఎస్‌టీ, జీఎస్‌టీ ఆదాయం 60 శాతానికి మించి ఉంది. 2017-22 కాలంలో, మొత్తం పన్ను రాబడులలో, ఈ పన్నులు 61 శాతం నుండి 68 శాతం మధ్య ఉన్నాయి.

## 2.3 వసూళ్ళ వ్యయం

2017-18 నుండి 2021-22 సంవత్సరాల మధ్య వాణిజ్య పన్నుల శాఖ స్థూల వసూళ్ళు, వసూళ్ళకై చేసిన ఖర్చు, స్థూల వసూళ్ళలో ఖర్చు శాతం వివరాలు ఈ కింద పట్టిక 2.2 లోచూపడమైంది:

పట్టిక 2.2: వసూళ్ళ వ్యయం

(₹కోట్లలో)

| రెవెన్యూ పద్దు | సంవత్సరం | స్థూల వసూళ్ళు | రెవెన్యూ వసూళ్ళపై చేసిన ఖర్చు | స్థూల వసూళ్ళలో వసూళ్ళ వ్యయం శాతం |
|---|---|---|---|---|
| వ్యాట్, సీఎస్‌టీ, జీఎస్‌టీ | 2017-18 | 38,179.39 | 217.47 | 0.57 |
| | 2018-19 | 44,130.68 | 196.21 | 0.44 |
| | 2019-20 | 44,191.12 | 208.16 | 0.47 |
| | 2020-21 | 43,094.24 | 216.15 | 0.50 |
| | 2021-22 | 55,890.70 | 251.36 | 0.45 |

2018-19 నుండి రెవెన్యూ వసూళ్ళపై చేసిన ఖర్చు స్థిరంగా పెరిగింది. ఐతే, 2017-18 నుండి 2021-22 వరకు స్థూల వసూళ్ళు, వ్యయ శాతాలలో పెద్ద హెచ్చు తగ్గులు లేవు.

## 2.4 ఆడిట్ ప్రభావం

గడచిన ఐదు సంవత్సరాలలో, పన్ను అసలు విధించకపోవడం/తక్కువగా విధించడం, పన్ను అసలు రాబట్టకపోవడం / తక్కువగా రాబట్టడం, పన్ను తక్కువగా అంచనావేయడం/రెవెన్యూ నష్టం, తప్పుగా మినహాయించడం, టర్నోవరును దాచడం / రహస్యంగా ఉంచడం, పన్ను రేట్లను తప్పుగా తీసుకోవడం, తప్పుగా లెక్కకట్టడం వంటి ₹1,825.12 కోట్ల రెవెన్యూ ప్రభావం ఉన్న 4,009 కేసులను గుర్తించడమైంది. వీటిలో, ₹223.11 కోట్ల ప్రభావం ఉన్న 704 కేసులను, డిపార్ట్‌మెంట్ / ప్రభుత్వం అంగీకరించి, ₹1.98 కోట్లను తిరిగి రాబట్టడమైంది. వివరాలు ఈ కింది పట్టికలో 2.3 లో చూపడమైంది.

పట్టిక 2.3: ఆడిట్ ప్రభావం

(₹కోట్లలో)

| సంవత్సరం | తనిఖీ చేసిన యూనిట్ల సంఖ్య | గుర్తించినవి | | అంగీకరించినవి | | తిరిగి వసూలు చేసినవి | |
|---|---|---|---|---|---|---|---|
| | | కేసుల సంఖ్య | కేసుల సంఖ్య | కేసుల సంఖ్య | కేసుల సంఖ్య | కేసుల సంఖ్య | కేసుల సంఖ్య |
| 2017-18 | 81 | 1,227 | 776.75 | 281 | 125.15 | 37 | 0.45 |
| 2018-19 | 73 | 1,084 | 538.93 | 278 | 75.02 | 28 | 0.37 |
| 2019-20 | 68 | 934 | 357.05 | 54 | 10.95 | 29 | 0.38 |
| 2020-21 | 8 | 52 | 2.98 | 49 | 6.76 | 24 | 0.45 |
| 2021-22 | 40 | 712 | 149.41 | 42 | 5.23 | 19 | 0.33 |
| మొత్తం | 270 | 4,009 | 1,825.12 | 704 | 223.11 | 137 | 1.98 |

2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో అంగీకరించిన కేసులకు సంబంధించి ₹223.11కోట్లకు గాను చాలా తక్కువగా ₹1.98 కోట్లు (0.89 శాతం) మాత్రమే డిపార్ట్‌మెంట్ వసూలు చేసింది.

## 2.5 అంతర్గత తనిఖీ పని తీరు

ఒక వ్యవస్థలోని నియంత్రణ బలహీనతలను గుర్తించడానికీ, నిరోధించడానికీ, ఆ వ్యవస్థ సరైన తీరుగానూ, ప్రభావవంతంగానూ పని చేస్తుందని నిర్ధారించుకోడానికీ అంతర్గత నియంత్రణ యంత్రాంగంలో అంతర్గత తనిఖీ ఒక ముఖ్య సాధనంగా పనిచేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం, సమయానుసారం జారీ చేసిన ఆదేశాల ప్రకారం, నియమితకాలంలో (కనీసం సంవత్సరానికి ఒకసారి) ప్రాంతీయ కార్యాలయాలు, జిల్లా కార్యాలయాలు, యూనిట్ కార్యాలయాలు మొదలైన వాటిలో వాణిజ్య పన్నుల కమీషనరు కార్యాలయంలోని అకౌంట్స్ విభాగం అంతర్గత తనిఖీ నిర్వహించి శాఖాధిపతికి నివేదికలను సమర్పించాలి. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో ఆర్థిక శాఖ ఆర్థిక జవాబుదారీతనం పై రూపొందించిన హ్యాండ్ బుక్ ప్రకారం, శాఖాధిపతి తన అధీనంలో ఉన్న నియంత్రణ అధికారులు లేదా యూనిట్ కార్యాలయాలు, కనీసం జిల్లా స్థాయి యూనిట్లలో వారు నిర్వహిస్తున్న అన్ని ఖాతాలను

తనిఖీ చేసేందుకు ప్రతి సంవత్సరం అంతర్గత తనిఖీ చేయాలి. దీని కోసం డిపార్ట్మెంట్ లో ప్రత్యేక అంతర్గత తనిఖీ యూనిట్లను ఏర్పాటు చేయాలి.

అంతర్గత తనిఖీ విభాగం ఈ శాఖలో లేదని వాణిజ్య పన్నుల శాఖ తెలిపింది. వాణిజ్య పన్నుల శాఖ పనితీరును అంచనా వేయడానికి, మెరుగు పరచడానికి కమీషనరు కార్యాలయంలో అంతర్గత తనిఖీ విభాగంను ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చని సిఫార్స్ చేయడమైంది.

## 2.6 ఆడిట్ ఫలితాలు

2021-22, సంవత్సరంలో వాణిజ్య పన్నుల శాఖలోని 40 కార్యాలయాలలోని వ్యాట్, సీఎస్టీ, జీఎస్టీలకు సంబంధించిన రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది. తనిఖీలో ₹149.41 కోట్ల ప్రమేయమున్న పన్నులను తక్కువగా అంచనా వేయడం, ఇతర అవకతవకలను గుర్తించడమైంది. వాటిని ఈ కింది విధంగా వర్గీకరించడమైంది.

**పట్టిక 2.4 : రెవెన్యూ రాబడులపై అంశాలవారీగా ఆడిట్ పరిశీలనలు**

**(₹కోట్లలో)**

| క్రమ సంఖ్య | క్యాటగిరి | ఆడిట్ పరిశీలనల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|
| 1 | పనుల కాంట్రాక్టులపై పన్నులు తక్కువ విధించడం | 17 | 15.90 |
| 2 | వడ్డీ, జరిమానా విధించకపోవడం/తక్కువగా విధించడం | 173 | 30.29 |
| 3 | ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ను ఎక్కువగా క్లెయిం చేయడం లేదా అనుమతించడం | 104 | 12.73 |
| 4 | వ్యాట్ చట్టం కింద పన్ను విధించకపోవడం / తక్కువగా విధించడం | 231 | 64.30 |
| 5 | కేంద్ర పన్నుల చట్టం (సీఎస్టీ) కింద పన్ను విధించకపోవడం / తక్కువగా విధించడం | 145 | 19.93 |
| 6 | ఇతర అవకతవకలు | 39 | 4.61 |
| 7 | వస్తు సేవల చట్టం (జీఎస్టీ) కింద గమనించినవి | 3 | 1.65 |
| | మొత్తం | 712 | 149.41 |

2021-22 కన్నా ముందు ఆడిట్ గుర్తించిన పన్ను తక్కువగా అంచనా వేయడం, ఇతర లోపాలతో కూడిన ₹5.23 కోట్ల ప్రమేయమున్న 42 కేసులను 2021-22లో డిపార్ట్మెంట్ అంగీకరించింది. 2021-22 సంవత్సరంలో 19 కేసులలో ₹0.33 కోట్లు వసూలు చేశారు.

చట్టాలు, నియమాలలోని నిబంధనలను అసెసింగ్ అధికారులు పాటించకపోవడంవల్ల పన్నులు విధించకపోవడం/తక్కువగా విధించడం, జరిమానా, వడ్డీ విధించకపోవడం వల్ల ₹53.63[1] కోట్ల ప్రమేయమున్న ముఖ్యమైన 407 కేసులను ఈ కింది పేరాలలో చర్చించడమైంది.

## 2.7 ఇన్పుట్ టాక్స్ క్రెడిట్

### 2.7.1 తప్పు పద్ధతిలో పరిమితి విధించడంవల్ల ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ను ఎక్కువగా అనుమతించడం

**తప్పు పద్ధతిలో ఇన్పుట్ టాక్స్ క్రెడిట్కు పరిమితి విధించడంవల్ల ₹1.23 కోట్ల మేర ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ని అధికంగా అనుమతించారు**

తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 (వ్యాట్ చట్టం) ప్రకారం:

1. మినహాయించిన వస్తువుల అమ్మకాలు, మినహాయించిన అమ్మకాలకు[2] ప్రతిగా పన్ను విధించదగిన వస్తువుల కొనుగోళ్ళపై ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటీసీ)ని అనుమతించకూడదు[3].

---

[1] ఈ మొత్తం లో 2021-22 (2018-19 నుండి 2020-21) కన్నా ముందరవి ఉన్నాయి.
[2] ప్రత్యేక ఆర్థిక మండళ్ళ (ఎస్ఈజెడ్ లు)కు అమ్మకాలు వంటివి.
[3] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 13(5). తెలంగాణ వ్యాట్ నియమావళి, 2005 లోని నియమం 20(7).

2. వ్యాట్ డీలరు వస్తువుల అమ్మకం/ అనుబంధ శాఖకు బదిలీ[4] చేసినపుడు:

(ఎ) ***14.5 శాతం వస్తువులు***: 14.5 శాతం కొనుగోళ్ళకు సంబంధించి 9.5 శాతం భాగంపై ఐటీసీని పూర్తిగా అనుమతించాలి. 14.5 శాతంలో మిగిలిన ఐదు శాతంపై సూత్రాన్ని[5] వర్తింప చేసి కొనుగోళ్ళను పరిమితం చేయాలి

(బి) ***5 శాతం వస్తువులు***: సూత్రాన్ని[6] వర్తింప చేసి ఐటీసీని పరిమితం చేయాలి.

3. వ్యాట్ డీలరు సాధారణ ఉత్పాదకాలను ఉపయోగించి పన్ను విధించదగిన అమ్మకాలు, మినహాయించిన అమ్మకాలు, ఇంకా మినహాయించిన లావాదేవీలు చేసినపుడు ఐటీసీని తగిన నిష్పత్తి[7] లో అనుమతించాలి.

2013-14 నుండి 2017-18[8] మధ్య కాలానికి చెందిన వ్యాట్ అసెస్మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2020 డిసెంబరు-2022 మార్చిల మధ్య). 14 సర్కిళ్ళకు[9] సంబంధించి 21 కేసుల్లో, మినహాయించిన అమ్మకాలు, అనుబంధ శాఖకు బదిలీ / అమ్మకాలపై ఐటీసీకి సరిగా పరిమితి విధించనందువల్ల ₹1.23 కోట్ల మేర ఐటీసీని అధికంగా అనుమతించారు.

**ఆరు** కేసుల్లో, పునర్విచారణ/అవసరమైన చర్యల కోసం దస్త్రాలను సంబంధిత సంయుక్త కమీషనర్లకు (జేసీ) (రాష్ట్ర పన్నులు) సమర్పించినట్లు, నలుగురు పన్ను మదింపు అధికారులు[10] (ఏఏలు) తెలిపారు. పునర్విచారణ కోసం దస్త్రాన్ని జేసీ(ఎస్టీ), సరూర్‌నగర్ డివిజన్ కి పంపుతామని మల్కాజ్‌గిరి- III, సహాయక కమీషనరు (రాష్ట్ర పన్ను) ఏసీ(ఎస్టీ) తెలిపారు. మూడు కేసుల్లో ఇద్దరు ఏఏలు[11] విషయాన్ని పరిశీలించిన తరువాత డీలర్లకు నోటీసులు జారీచేస్తామని, ఫలితాన్ని తెలియజేస్తామని తెలిపారు. పది కేసుల్లో ఆరుగురు ఏఏలు[12] విషయాన్ని పరిశీలించి సమాధానం తెలియజేస్తామని తెలిపారు. పునర్విచారణ కోసం అసెస్మెంట్‌ను జేసీ(ఎస్టీ) చార్మినార్ తీసుకుని, ఆడిట్ లేవనెత్తిన డిమాండు మొత్తాన్ని ధ్రువీకరిస్తూ ఉత్తర్వు జారీచేసినట్లుగా మెహదీపట్నం-I ఏసీ(ఎస్టీ) తెలిపారు. ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

ఐటీసీని తప్పుగా పరిమితం చేయడం/అసలు పరిమితం చేయకపోవడంపై సీఏజీ తనిఖీ నివేదికలలో పదే పదే నొక్కిచెప్పడం జరిగింది. ఈ లోపాలు పునరావృతం కావడాన్ని బట్టి చూస్తే తగినన్ని అంతర్గత నియంత్రణలు లేనట్లుగా తెలుస్తుంది.

### 2.7.2 ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను ఎక్కువగా / తప్పుగా అనుమతించడం

**₹13.36 లక్షల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ను ఎక్కువగా / తప్పుగా అనుమతించారు**

వ్యాట్ చట్టం[13] తెలంగాణ వ్యాట్ నియమావళి, 2005, (వ్యాట్ నియమావళి) లోని నియమం 17(2) (ఈ) ప్రకారం, కాంపోజిషన స్కీమ్[14] కింద పన్ను చెల్లింపును ఎంపిక చేసుకున్న ఎవరైనా వ్యాట్ డీలరు కొనుగోళ్ళపై ఐటీసీ క్లెయిం చేసేందుకు గానీ లేదా పన్ను ఇన్వాయిస్‌లు జారీచేసేందుకు గానీ అర్హత ఉండదు. వ్యాట్ చట్టంలోని

4 తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షను 13(6), తెలంగాణ వ్యాట్ నియమావళి, 2005 లోని నియమం 20(8).
5 ఎ*బి/సి, ఎ-సాధారణ ఉత్పాదకాల ప్రతి పన్ను రేటుకు ఇన్‌పుట్ పన్ను, బి-పన్ను పరిధిలోకి వచ్చే టర్నోవరు, సి-మొత్తం టర్నోవరు.
6 ఎ*బి/సి, ఎ-సాధారణ ఉత్పాదకాల ప్రతి పన్ను రేటుకు ఇన్‌పుట్ పన్ను, బి-పన్ను పరిధిలోకి వచ్చే టర్నోవరు, సి-మొత్తం టర్నోవరు.
7 తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షను 13(5)(6), తెలంగాణ వ్యాట్ నియమావళి, 2005 లోని నియమం 20(9).
8 2017 జూన్ వరకు.
9 ఏసీ (ఎస్టీ) – ఫతేనగర్, హైదర్‌నగర్-I, హైదర్‌నగర్-II, హైదర్‌నగర్-III, జీడిమెట్ల-I, జీడిమెట్ల-II, మాదాపూర్-I, మాదాపూర్- II, మల్కాజ్‌గిరి- I, మల్కాజ్‌గిరి- III, మెహదీపట్నం- I, ఎం.జీ.రోడ్-ఎస్.డీ.రోడ్, నాచారం-I, సరూర్‌నగర్- III.
10 ఏసీ(ఎస్టీ)లు -ఫతేనగర్, నాచారం-I, మల్కాజ్‌గిరి- I, సరూర్‌నగర్- III.
11 ఏసీ(ఎస్టీ)లు - జీడిమెట్ల-I, మాదాపూర్-I.
12 ఏసీ(ఎస్టీ)లు -హైదర్‌నగర్-I, హైదర్‌నగర్-II, హైదర్‌నగర్-III, జీడిమెట్ల-II, మాదాపూర్- II, ఎం.జీ.రోడ్-ఎస్.డీ.రోడ్.
13 తెలంగాణ వ్యాట్ చట్టం, 2005లోని సెక్షను 13(5)(ఎ).
14 తెలంగాణ వ్యాట్ చట్టం, 2005లోని సెక్షను 4(7)(బి).

సెక్షన్ 13(3), వ్యాట్ నియమావళిలోని నియమం 27(4) ప్రకారం, అసలు పన్ను ఇన్వాయిస్‌లపై మాత్రమే ఐటీసీని క్లెయిం చేయాలి.

2014-15 నుండి 2017-18[15] మధ్య కాలానికి చెందిన వ్యాట్ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2022 జనవరి -2022 మార్చిల మధ్య). మాదాపూర్- II సర్కిల్‌కు చెందిన ఒక కేసులో ఏఏ, కాంపోజిషన్ పద్ధతిలో పన్ను చెల్లించేందుకు ఎంపిక చేసుకున్న అమ్మకపు డీలరు జారీ చేసిన ఇన్వాయిస్‌ల ఆధారంగా ఐటీసీని తప్పుగా అనుమతించారు. రెండు సర్కిళ్ళకు[16] సంబంధించి వస్తువుల వ్యాపారం, పనుల కాంట్రాక్టులు చేపట్టే ఇద్దరు ఇతర డీలర్ల విషయంలో ఏఏలు కాంపోజిషన్ పథకం కింద పనుల కాంట్రాక్టులకు చెందిన టర్నోవరుపై ఐటీసీని అనుమింతించారు. దీని ఫలితంగా ₹13.36 లక్షల ఐటీసీని ఎక్కువగా/తప్పుగా అనుమతించారు.

పునర్విచారణ కోసం ఆడిట్ దస్త్రాన్ని జేసీ (ఎస్‌టీ), సరూర్‌నగర్ కు పంపినట్లుగా ఎసీ(ఎస్‌టీ) నాచారం-I తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించి సమాధానం తెలియజేస్తామని ఎసీ(ఎస్‌టీ), మాదాపూర్-II తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించిన తర్వాత డీలరుకు నోటీసు జారీచేస్తామని ఏసీ(ఎస్‌టీ) జీడిమెట్ల- I తెలిపారు.

ఈ విషయాన్ని 2023 జనవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.
ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను ఎక్కువగా / తప్పుగా అనుమతించడాన్ని సీఏజీ తనిఖీ నివేదికలలో పదే పదే నొక్కి చెప్పడం జరిగింది. ఈ లోపాలు పునరావృతం కావడం చూస్తే తగినన్ని అంతర్గత నియంత్రణలు లేనట్లుగా తెలుస్తుంది.

### 2.7.3 ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను ఎక్కువగా అనుమతించడం

**కొనుగోలు ధరకంటే తక్కువ ధరకు అమ్మిన వస్తువుల టర్నోవరుపై ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను పరిమితం చేయకపోవడంవల్ల ₹9.08 లక్షల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను ఎక్కువగా అనుమతించారు**

వ్యాట్ చట్టం లోని సెక్షన్ 13(1-ఎ) [17] ప్రకారం, వ్యాట్ డీలరు, వస్తువులను కొనుగోలు చేసిన ధర కంటే తక్కువ ధరకు అమ్మినట్లైతే ఐటీసీ మొత్తాన్ని అవుట్‌పుట్ పన్ను మొత్తానికి పరిమితం చేయాలి.

2016-17 సంవత్సరానికి చెందిన వ్యాట్ అసెస్‌మెంట్ల రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2021 జనవరి) ఏసీ(ఎస్‌టీ) మెహదీపట్నం-I సర్కిల్‌కు చెందిన ఒక కేసులో 2016 అక్టోబరు నుండి 2017 మార్చి వ్యవధికి చెందిన టర్నోవరుకు సంబంధించి అమ్మకపు ధర కొనుగోలు ధర కన్నా తక్కువగా ఉన్నప్పటికీ ఐటీసీని సంబంధిత అవుట్‌పుట్ టాక్స్‌కు పరిమితం చేయలేదు. దీని ఫలితంగా ₹9.08 లక్షల ఐటీసీని ఎక్కువగా అనుమతించారు.

పునర్విచారణ కోసం అసెస్‌మెంటు దస్త్రాన్ని జేసీ(ఎస్‌టీ), చార్మినార్‌కు సమర్పించినట్లుగా ఏఏ తెలిపారు.
ఈ విషయాన్ని 2022 డిసెంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

## 2.8 విలువ ఆధారిత పన్ను తక్కువగా విధించడం / అసలు విధించకపోవడం

### 2.8.1 పన్ను రేటును తప్పుగా తీసుకున్న కారణంగా పన్ను / తక్కువగా విధించడం

**పన్ను రేట్లను తప్పుగా వర్తింపజేయడంవల్ల ₹5.10 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు**

వ్యాట్ చట్టం[18] ప్రకారం, ప్రతి డీలరు చట్టంలోని III, IV, VI షెడ్యూళ్ళలో పేర్కొన్న రేట్ల ప్రకారం పన్ను పరిధిలోకి వచ్చే వస్తువుల అమ్మకాలపై పన్ను చెల్లించాలి. ఈ షెడ్యూళ్ళలో లేని వస్తువులు, షెడ్యూలు V కిందకు వస్తాయి.

[15] 2017 జూన్ వరకు.
[16] జీడిమెట్ల- I, నాచారం- I.
[17] 2015 లో చట్టం నెం.4 ద్వారా ప్రవేశపెట్టారు, 2016 సెప్టెంబరు 27 నుండి అమలులోకి వచ్చింది.

వీటిపై 14.5 శాతం పన్ను విధించాలి. ఇంతేకాక, ఫలహారశాలలు, మిఠాయి దుకాణాలు, క్లబ్బులు, తినుబండారాల కేంద్రాలలో అమ్మిన లేదా సరఫరా చేసిన ఆహారం, పానీయాలకు సంబంధించి వార్షిక టర్నోవరు ₹1.50 కోట్లు దాటిన ప్రతి వ్యాట్ డీలరుపై షెడ్యూలు-V[19]లో నిర్దేశించిన రేట్ల ప్రకారం పన్ను విధించాలి.

పది సర్కిళ్ళలో[20] 2011-12 నుండి 2017-18[21] మధ్య కాలానికి చెందిన, 18 మంది డీలర్ల వ్యాట్ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2018 ఆగస్టు-2022 మార్చి మధ్య) పన్ను తక్కువగా విధించినట్లు తెలిసింది వివరాలు ఈ కింద తెలపడమైంది:

i. 12 మంది డీలర్లుకు సంబంధించి యూపీవీసీ ప్రొఫైల్స్, పౌడర్ పూత పూసిన పెయింటింగ్, సిమెంటు నిల్వ ట్యాంకులు (తయారీ మరియు ఫ్యాబ్రికేషన్), క్రేన్లు, నీటి శుద్ధి పరికరం, పగిలిన గాజు, కలప, ప్లైఉడ్, లామినేట్లు, ప్రి-ఇంజినీరింగ్ నిర్మాణ ఉత్పత్తులు, చెక్క ఉత్పత్తులు, గ్లిజరిన్, స్టీలు నిర్మాణ ఆకృతులు మొదలైన ఉత్పత్తులపై 14.5 శాతం రేటు చొప్పున అధిక పన్ను విధించాల్సి ఉన్నప్పటికీ, ఐదు శాతం చొప్పున పన్ను విధించారు.

ii. ఆరుగురు హోటల్ డీలర్ల వార్షిక టర్నోవరు ₹1.50 కోట్ల కన్నా ఎక్కువ ఉన్నప్పటికీ, పన్ను విధించదగిన వస్తువులను 14.5 శాతానికి బదులుగా ఐదు శాతం చొప్పన విక్రయించారు.

పైన పేర్కొన్న కేసులలో ₹54.31 కోట్ల టర్నోవరుపై ₹5.10 కోట్ల పన్ను తక్కువగా విధించారు.

ఒక కేసులో అసెస్‌మెంట్‌ను సవరించామని, వసూలు కోసం చర్యలు చేపడతామని ఏసీ(ఎస్‌టీ) సరూర్‌నగర్- III తెలిపారు. మూడు కేసుల్లో ఇద్దరు ఏఏలు[22] పునర్విచారణ కోసం అసెస్‌మెంట్ దస్త్రాలను సంబంధిత జేసీ(ఎస్‌టీ) లకు సమర్పించినట్లుగా తెలిపారు. ఆరు కేసుల్లో, విషయాన్ని పరిశీలించిన తరువాత డీలర్లకు నోటీసులు జారీ చేస్తామని ఏసీ(ఎస్‌టీ), జీడిమెట్ల-I తెలిపారు. ఎనిమిది కేసుల్లో, విషయాన్ని పరిశీలించి సవివరమైన సమాధానం సమర్పిస్తామని ఆరుగురు ఏఏలు[23] హామీ ఇచ్చారు.

ఈ విషయాన్ని 2023 జనవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

పన్ను రేట్లను తప్పుగా వర్తింపచేయడం వల్ల పన్ను తక్కువగా విధించడాన్ని సీఏజీ తనిఖీ నివేదికలలో పదే పదే నొక్కి చెప్పటం జరిగింది. ఈ లోపాలు పునరావృతం కావడం చూస్తే, తగినన్ని అంతర్గత నియంత్రణలు లేనట్లుగా తెలుస్తుంది.

### 2.8.2 మొబైల్ ఫోన్లపై వ్యాట్ తక్కువగా విధించడం

**మొబైల్ ఫోన్లపై 14.5 శాతానికి బదులు ఐదు శాతం చొప్పున పన్ను విధించిన ఫలితంగా ₹9.28 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు**

వ్యాట్ చట్టం[24] ప్రకారం, ప్రతీ వ్యాట్ డీలరు షెడ్యూల్ V లో ఉన్న వస్తువుల అమ్మకాలపై 14.5 శాతం చొప్పున పన్ను చెల్లించాలి. 2013 మార్చి[25] లో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో మొబైల్ ఫోన్లను షెడ్యూల్ V లో చేర్చారు.

[18] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005లోని సెక్షను 4(3).
[19] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005లోని సెక్షను 4(9)(సి).
[20] ఏసీ(ఎస్‌టీ)లు – బషీర్‌బాగ్, నాంపల్లి, హైదర్‌నగర్- I, జీడిమెట్ల- I, మాదాపూర్- III, మహబూబ్‌నగర్, మెహదీపట్నం-I, మలక్‌పేట-I, నాచారం-I, సరూర్‌నగర్- III, తార్నాక-II.
[21] 2017 జూన్ వరకు.
[22] ఏసీ(ఎస్‌టీ)లు - మలక్‌పేట-I, నాచారం-I.
[23] ఏసీ(ఎస్‌టీ)లు – బషీర్‌బాగ్, నాంపల్లి, హైదర్‌నగర్- I, మాదాపూర్- III, మెహదీపట్నం- I, సరూర్‌నగర్- III, తార్నాక-II.
[24] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్4(3).
[25] (i) జీ.ఓ.ఎంఎస్.నెం.1615 రెవ్వెన్యూ (వాణిజ్య పన్నులు- II), శాఖ, 2005 ఆగష్టు 31 కింద షెడ్యూల్ IV, ఐదు శాతం చొప్పున, (ii) జీ ఓ ఎంఎస్ నెం 140 రెవ్వెన్యూ (వాణిజ్య పన్నులు- II), శాఖ, 2013 మార్చి 19 కింద షెడ్యూల్-V, 14.5 శాతం చొప్పన, (iii) జీ ఓ ఎంఎస్ నెం 186 రెవ్వెన్యూ (వాణిజ్య పన్నులు- II), శాఖ, 2016 జూలై 28 కింద షెడ్యూల్- IV, ఐదు శాతం చొప్పన.

అంతకుముందు, 2016 జూలై తర్వాత మొబైల్ ఫోన్లు షెడ్యూల్ IV లో ఉన్నాయి. వీటిపై ఐదు శాతం చొప్పున పన్ను విధించాలి. అంటే, 2013 ఏప్రిల్ 01 నుండి 2016 జూలై 27[26] మధ్య కాలంలో మొబైల్ ఫోన్ల అమ్మకాలపై 14.5 శాతం పన్ను విధించాలి.

2013 ఏప్రిల్ 01 నుండి 2016 జూలై 27 మధ్య కాలానికి చెందిన వ్యాట్ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2021 జూలై - 2022 మార్చి మధ్య). ఆరు సర్కిళ్ళ[27]లోని ఆరుగురు డీలర్లకు సంబంధించి మొబైల్ ఫోన్ల అమ్మకాలపై ఏఏలు 14.5 శాతానికి బదులు ఐదు శాతం చొప్పున పన్ను విధించినట్లుగా తెలిసింది. దీని ఫలితంగా ₹97.70 కోట్ల టర్నోవరుపై ₹9.28 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు.

ఒక కేసులో అసెస్‌మెంటును సవరించినట్లుగా ఏసీ(ఎస్‌టీ) మాదాపూర్- I తెలిపారు. ఐతే, ఇంకా వసూలు చేయవలసి ఉంది. ఒక కేసులో తదుపరి చర్య కోసం అసెస్‌మెంట్ దస్త్రాన్ని జేసీ(ఎస్‌టీ), హైదరాబాద్ (గ్రామీణ) డివిజన్‌కు పంపినట్లుగా ఏసీ(ఎస్‌టీ), మాదాపూర్ -IV తెలిపారు. వేరే కేసులో డీలరుకు నోటిసు జారీచేసినట్లుగా ఏసీ(ఎస్‌టీ) జగిత్యాల తెలిపారు. ఒక కేసులో పునర్విచారణ కోసం దస్త్రాన్ని జేసీ(ఎస్‌టీ) వరంగల్‌కు సమర్పిస్తామని ఏసీ(ఎస్‌టీ) వరంగల్ పట్టణ-I తెలిపారు. మిగిలిన ఇద్దరు ఏఏలు[28] ఈ విషయాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

ఈ విషయాన్ని 2022 నవంబరులో, ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

### 2.8.3 వ్యాట్ కింద తప్పుగా మినహాయించడం

**టర్నోవరును తప్పుగా మినహాయించడం వల్ల ₹36.52 లక్షల మేర పన్ను విధించలేదు**

వ్యాట్ చట్టం[29] ప్రకారం, ప్రతి డీలరు పన్ను విధించదగిన వస్తువుల అమ్మకాలపై చట్టంలోని III, IV, VI షెడ్యూళ్ళలో నిర్దేశించిన సంబంధిత రేట్ల ప్రకారం పన్ను చెల్లించాలి. చట్టంలోని షెడ్యూల్ I కింద కొన్ని వస్తువులను పన్ను విధింపు నుండి మినహాయించారు. ఈ షెడ్యూళ్ళలో లేని వస్తువులు, షెడ్యూలు V కిందకు వస్తాయి. వీటిపై 14.5 శాతం పన్ను విధించాలి. ఇంతేకాక, భారత సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు[30] ప్రకారం, 'వారంటీ వ్యవధిలో విడిభాగాల భర్తీ' కి డీలర్లు స్వీకరించిన మొత్తాలపై షెడ్యూల్ లో పేర్కొన్న వస్తువుల రేట్ల ప్రకారం పన్ను ఉంటుంది.

2013-14 నుండి 2017-18[31] మధ్య కాలానికి చెందిన వ్యాట్ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2017 జూలై, 2022 ఫిబ్రవరి మధ్య). ఆరు సర్కిళ్ళ[32]కు చెందిన ఆరుగురు డీలర్ల కేసులో అసెస్‌మెంట్లను ఖరారు చేసే సమయంలో షెడ్యూల్-IV/V కింద వర్గీకరించిన వస్తువులకు చెందిన టర్నోవరును ఏఏలు తప్పుగా మినహాయించారు. ఇవి ఐదు/14.5 శాతం చొప్పున పన్ను విధించదగిన కంప్యూటరు పెరిఫెరల్స్, కాటన్ పూతపూసిన వస్త్రం (రెగ్జిన్), ఎలక్ట్రానిక్ వస్తువుల అమ్మకాలపై వారంటి క్లెయింలు, మిరపకాయలు, ఆప్టికల్ ఫైబరు, గ్యాస్(వాణిజ్య) వంటి వస్తువులు. దీని ఫలితంగా ₹7.03 కోట్ల టర్నోవరుపై ₹36.52 లక్షల మేర పన్ను విధించలేదు.

---

26 మొబైల్ ఫోన్లను 2016 జూలైలో షెడ్యూల్ IV కింద చేర్చారు, వీటిపై ఐదు శాతం చొప్పున పన్ను విధించాలి.
27 ఏసీ(ఎస్‌టీ)లు - జగిత్యాల, మాదాపూర్-I, మాదాపుర్- IV, మంచిర్యాల, సరూర్‌నగర్- III, వరంగల్ (పట్టణ)- I.
28 ఏసీ(ఎస్‌టీ)లు - మంచిర్యాల, సరూర్‌నగర్- III.
29 తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్4 లోని సబ్-సెక్షన్(3)(5).
30 తేది 2004 జూలై 21 నాటి ఇక్రం ఖాన్ Vs సన్స్ ఉత్తర్ ప్రదేశ్ వ్యాపార పన్ను కమిషనరు కేసులో.
31 2017 జూన్ వరకు.
32 ఏసీ(ఎస్‌టీ)లు - హైదర్‌గూడ-అశోక్‌నగర్, గౌలిగూడ, ఉస్మాన్‌గంజ్, మాదాపూర్- III, మహబూబ్‌నగర్, మలక్‌పేట- II, సరూర్‌నగర్- III.

నాలుగు కేసుల్లో, నలుగురు ఏఏలు[33] విషయాన్ని పరిశీలించి సమాధానం సమర్పిస్తామని తెలిపారు. ఒక కేసులో, పునర్విచారణ కోసం అసెస్‌మెంట్ దస్త్రాన్ని సంబంధిత జేసీ(ఎస్‌టీ)కి సమర్పించినట్లుగా మలక్ పేట-II సర్కిల్ ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. ఒక కేసులో పన్ను విధిస్తూ సవరించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు, డెట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (డీఎంయూ)[34]లో నమోదు చేసినట్లుగా హైదరగూడా-అశోక్‌నగర్ సర్కిల్ ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. ఐతే, వసూలు పెండింగులో ఉంది.

ఈ విషయాన్ని 2023 జనవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

### 2.8.4 వస్తువులను ఉపయోగించే హక్కు బదిలీ ద్వారా వచ్చిన రాబడులపై వ్యాట్‌ని విధించలేదు/తక్కువగా విధించారు

**హక్కు బదిలీ ద్వారా అందిన రాబడులపై ₹86.18 లక్షల మేర వ్యాట్ విధించ లేదు లేదా తక్కువగా విధించారు**

వ్యాట్ చట్టం[35] ప్రకారం, ప్రతి వ్యాట్ డీలరు తన వ్యాపారంలో భాగంగా ఎవరైనా కౌలుదారు లేదా లైసెన్స్ పొందిన వ్యక్తికి నగదు ప్రతి ఫలానికి పన్ను విధించదగిన వస్తువులపై హక్కును బదిలీ చేసినపుడు అటువంటి వస్తువులకు వర్తించే రేట్ల ప్రకారం తాను తీసుకున్న మొత్తంపై పన్ను చెల్లించాలి.

2012-13 నుండి 2017-18[36] మధ్య కాలానికి చెందిన వ్యాట్ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2022 జనవరి, మార్చి మధ్య). రెండు సర్కిళ్ళ[37]కు సంబంధించిన మూడు కేసుల్లో వ్యాట్ అసెస్‌మెంట్లను ఖరారుచేసే సమయంలో వస్తువులను వినియోగించడానికి చేసిన హక్కుల బదిలీ (అద్దె ఆదాయం) ద్వారా డీలర్లు పొందిన ₹6.84 కోట్ల టర్నోవరుపై ఏఏలు పన్ను విధించలేదు లేదా తక్కువగా విధించారు. దీని ఫలితంగా ₹86.18 లక్షల మేర పన్ను విధించలేదు లేదా తక్కువగా విధించారు.

ఒక కేసులో డీలరుకు నోటీసు జారీ చేసినట్లుగా బోయినపల్లి-I ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. మిగిలిన రెండు కేసుల్లో ఈ విషయాన్ని పరిశీలిస్తామని మాదాపూర్- III ఏసీ(ఎస్‌టీ) తెలిపారు.

ఈ విషయాన్ని 2022 డిసెంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

### 2.8.5 తప్పు అంకెలను తీసుకోవడం/గణిత దోషాలు వల్ల పన్ను తక్కువగా విధించారు/ఐటీసీని ఎక్కువగా అనుమతించారు

**తప్పు అంకెలను తీసుకోవడం/గణిత దోషాల ఫలితంగా ₹0.87 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు/ఐటీసీని ఎక్కువగా అనుమతించారు**

వ్యాట్ చట్టం[38] ప్రకారం, గణన లోని ఖచ్చితత్వం, సరైన పన్ను రేటు వర్తింపు, క్లెయిం చేసిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్, అటువంటి పన్ను కాలానికి చెల్లించవలసిన పన్ను మొత్తం చెల్లింపులను పరిశీలించడం కోసం ప్రతి రిటర్నును తనిఖీ చేయాలి. అటువంటి తనిఖీలో ఏదైనా దోషాన్ని గుర్తిస్తే, నిర్దేశిత అధికారి, ఏదైనా తక్కువగా చెల్లించిన పన్ను లేదా ఏదైనా ఎక్కువగా క్లెయిం చేసిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ కోసం డిమాండు నోటీసు జారీచేయాలి. వ్యాట్ నియమావళిలోని నియమం 60 ప్రకారం, ఎవరైనా నిర్దేశిత అధికారి, అప్పిలేటు లేదా పునర్విచారణ చేసే అధికారి, రికార్డుల్లో గుర్తించిన ఏదైన రాత లేదా గణిత దోషాన్ని తాను జారీ చేసిన ఏదైనా ఉత్తర్వు తేది నుండి నాలుగు సంవత్సరాలలోపు ఏసమయంలోనైనా సరిదిద్దవచ్చు.

---
33 ఏసీ(ఎస్‌టీ)లు - గౌలిగూడ, ఉస్మాన్‌గంజ్, మాదాపూర్- III, మహబూబ్‌నగర్., సరూర్‌నగర్- III.
34 వసూళ్ళను గమనించడం కోసం నిర్వహించే డిపార్ట్‌మెంట్ వెబ్ పోర్టల్ (వ్యాటిస్) మాడ్యూల్.
35 వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షను 4(8).
36 2017 జూన్ వరకు.
37 ఏసీ(ఎస్‌టీ)లు - బోయినపల్లి- I మాదాపూర్- III.
38 తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షను 20(3).

2013-14 నుండి 2017-18 (2017 జూన్ వరకు) మధ్య కాలానికి చెందిన వ్యాట్, సీఎస్టీ అసెస్మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2018 అక్టోబరు-2022 మార్చి మధ్య). 13 కేసులలో, వ్యాట్ అసెస్మెంట్లను ఖరారు చేసే సమయంలో ఈ కింది కారణాల వల్ల ఏఏలు ₹86.68 లక్షల మేర పన్ను తక్కువ విధించారు. (i) డీలర్లు వాస్తవంగా చెల్లించిన పన్ను కన్నా ఎక్కువ పన్ను మొత్తం పరిగణలోకి తీసుకోవడం (నాలుగు కేసులు). (ii) గత సంవత్సరాల్లో అందుబాటులో ఉన్న క్రెడిట్ కన్నా ఎక్కువ వ్యాట్ క్రెడిట్ ను ముందుకు తీసుకునివెళ్ళడం (ఆరు కేసులు). (iii) నిర్దేశించిన రేట్ల వద్ద పన్నును తప్పుగా లెక్కించడం (మూడు కేసులు). ముగ్గురు ఇతర డీలర్లకు[39] సంబంధించి, సీఎస్టీ చెల్లింపు కోసం ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ను సర్దుబాటు చేయవలసి ఉన్నప్పటికీ ఐటీసీని అనుమతించారు. దీని ఫలితంగా ₹20.70 లక్షల మేర ఐటీసీని ఎక్కువగా అనుమతించారు. ఈ కేసులన్నిటిలో మొత్తం తక్కువగా విధించిన పన్ను, ఎక్కువగా అనుమతించిన ఐటీసీ ₹86.68 లక్షల మేర ఉంది.

ఐదు కేసుల్లో, ఐదుగురు ఏఏలు[40] ఈ విషయాన్ని పరిశీలించి సమాధానం తెలియజేస్తామని తెలిపారు. నాలుగు కేసుల్లో, నలుగురు ఏఏలు[41] పునర్విచారణ కోసం అసెస్మెంట్ దస్త్రాలను సంబంధిత జేసీ/డీసీ(ఎస్టీ)లకు సమర్పిస్తామని తెలిపారు. రెండు కేసుల్లో డీలర్లకు నోటీసులు జారీచేసామని బోయినపల్లి-I, నాచారం-I ఏసీ(ఎస్టీ)లు తెలిపారు. ఒక కేసులో, ₹0.52 లక్షల డిమాండును లేవనెత్తుతూ అసెస్మెంటును సవరించినట్లుగా ఫతేనగర్ ఏసీ(ఎస్టీ) తెలిపారు. ఐతే, ఇంకా వసూలు చేయవలసి ఉంది. ఒక కేసులో, డీలరు ₹1.02 లక్షలు చెల్లించినట్లుగా చార్మినార్ ఏసీ(ఎస్టీ) తెలిపారు. ఐతే, చెల్లింపుకు సంబంధించి రుజువును సమర్పించ లేదు. ఈ విషయాన్ని 2023 జనవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు .

### 2.8.6 పన్ను విధించదగిన టర్నోవరును తప్పుగా నిర్ధారించడం వల్ల పన్ను విధించలేదు లేదా తక్కువగా విధించారు

**లాభ నష్టాల పద్దులు, అసెస్మెంట్ల ఉత్తర్వుల మధ్య అమ్మకాల టర్నోవరులో వ్యత్యాసం వల్ల ₹13.06 లక్షల మేర పన్ను విధించలేదు లేదా తక్కువగా విధించారు**

తెలంగాణ వ్యాట్ చట్టం లోని సెక్షన్ 21(4) ప్రకారం, నిర్దిష్ట అదికారి తనకు అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా లేదా ఏదైనా ఇతర ఆధారంగా, ఎవరైనా వ్యాట్ డీలరు పద్దులను వివరంగా తనిఖీ చేయవచ్చు. అటువంటి తనిఖీ ఫలితంగా అసెస్మెంట్ చేయవలసిన అవసరం ఏర్పడినప్పుడు అసెస్మెంట్ చేయాల్సిన గడువు ముగిసిన నాలుగు సంవత్సరాల లోపు అసెస్మెంట్ పూర్తి చేయాలి.
వ్యాట్ నియమావళిలోని నియమం 25(10) ప్రకారం, వ్యాట్ డీలర్లు అందరూ ప్రతి ఆర్థిక సంవత్సరం చార్టెర్డ్ అకౌంటెంట్ ధ్రువీకరించిన ఉత్పత్తి లేదా వాణిజ్య పట్టికలు, లాభ నష్టాల పద్దులు, ఆస్తి అప్పుల పట్టిక, వార్షిక నివేదికలను తరువాత ఆర్థిక సంవత్సరం డిసెంబరు 31 లేదా ఆలోగా నిర్ణీత అధికారికి సమర్పించాలి. వ్యాట్ నియమావళి 2012 లోని పేరా 5.12 ప్రకారం, తనిఖీ అధికారి, డీలరు సమర్పించిన వ్యాట్ టర్నోవరును, ధ్రువీకరించిన వార్షిక లెక్కలతో సరిచూడాలి.
2013-14 నుండి 2016-17 మధ్య కాలానికి చెందిన వ్యాట్ అసెస్మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2021 డిసెంబరు-2022 మార్చి మధ్య). నాలుగు సర్కిళ్ళ[42]కు చెందిన ఆరు కేసుల్లో వ్యాట్ అసెస్మెంట్ ఉత్తర్వులు, లాభ నష్టాల పద్దుల మధ్య అమ్మకపు టర్నోవరులో వ్యత్యాసాలు ఉన్నట్లుగా గుర్తించడమైంది. వ్యాట్ అసెస్మెంట్ ఉత్తర్వుల్లో అసెస్ చేసిన అమ్మకపు టర్నోవరు కన్నా లాభ నష్టాల పద్దుల్లో చూపిన అమ్మకపు టర్నోవరు ఎక్కువగా ఉంది. దీని ఫలితంగా ₹2.28 కోట్ల టర్నోవరు వ్యత్యాసం పై ₹13.06 లక్షల మేర పన్ను విధించలేదు లేదా పన్ను తక్కువగా విధించారు.

[39] వీటి లో రెండు మునుపటి పరిశీలనలో చేర్చినవి ఒకే రకంగా ఉంటాయి.
[40] ఏసీ(ఎస్టీ)లు - హైదర్నగర్- I, జీడిమెట్ల- II, కీసర- II, మెదక్, మెహదీపట్నం- I.
[41] ఏసీ(ఎస్టీ)లు – బోయిన్పల్లి- II, జీడిమెట్ల- I, మలక్పేట- II, నల్గొండ- I.
[42] ఏసీ(ఎస్టీ)లు - జీడిమెట్ల- I, కరీంనగర్- II, మహబూబ్నగర్, మలక్పేట-I.

మూడు కేసుల్లో ఇద్దరు ఏఏలు[43], పునర్విచారణ కోసం దస్త్రాలను సంబంధిత జేసీ(ఎస్‌టీ)కు సమర్పించినట్లుగా తెలిపారు. ఒక కేసులో, డీలరుకు నోటీసు జారీచేసినట్లుగా మహబూబ్‌నగర్ ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. రెండు కేసుల్లో, ఇద్దరు ఏఏలు[44] ఈ విషయాన్ని పరిశీలించి సమాధానం సమర్పిస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

పన్ను విధించదగిన టర్నోవరును తప్పుగా నిర్ధారించడం వల్ల పన్ను విధించకపోవడం లేదా తక్కువగా విధించడాన్ని సీఏజీ తనిఖీ నివేదికల్లో పదే పదే ఎత్తి చూపడమైంది. ఇవే లోపాలు పునరావృతం కావడం, అంతర్గత తనిఖీలు చాలినంతగా లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 2.9 అంతర్రాష్ట్ర అమ్మకాలు

### 2.9.1 చట్టబద్ధమైన పత్రాలు జతచేయని అంతర్రాష్ట్ర అమ్మకాల టర్నోవరుపై పన్ను విధించకపోవడం / తక్కువగా విధించడం

**చట్ట బద్ధమైన ఫారాలు జతచేయని అంతర్రాష్ట్ర అమ్మకాల టర్నోవరుపై ₹5.56 కోట్ల పన్ను విధించలేదు /తక్కువగా విధించారు**

కేంద్ర అమ్మకపు పన్నుల చట్టం (సీఎస్‌టీ), సీఎస్‌టీ నియమావళి[45] ప్రకారం, 'సి-ఫారాలు' జతచేయని అంతర్రాష్ట్ర అమ్మకాలపై, ఆ రాష్ట్ర పరిధిలో అమ్మకపు పన్ను చట్టాల కింద, అటువంటి వస్తువుల అమ్మకాలు లేదా కొనుగోళ్ళకు వర్తించే రేట్ల ప్రకారం పన్ను విధించాలి. ఇంతేకాక, సీఎస్‌టీ చట్టం[46] ప్రకారం, ఒక డీలరు, ఎగుమతులు, అనుబంధ శాఖకు బదిలీలు, రవాణా సమయంలో జరిపిన అమ్మకాలకు మద్దతుగా అవసరమైన చట్టబద్ధ ఫారాలను సమర్పించకపోతే, వాటిని 'సి-ఫారాలు' జతచేయని అంతర్రాష్ట్ర అమ్మకాలుగా పరిగణించాలి.

2013-14 నుండి 2017-18[47] మధ్య కాలానికి చెందిన సీఎస్‌టీ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2020 అక్టోబరు -2022 మార్చి మధ్య). 22 సర్కిళ్ళకు[48] చెందిన 35 మంది డీలర్లలో, 27 మంది డీలర్లు చట్టంలోని షెడ్యూల్ V/ షెడ్యూల్ VI కు చెందిన వస్తువుల అంతర్రాష్ట్ర అమ్మకాలకు చట్టబద్ధ ఫారాలను సమర్పించలేదు. ఏఏలు 14.5/20 శాతానికి బదులు ఐదు శాతం చొప్పున పన్ను విధించారు. మిగిలిన ఎనిమిది మంది డీలర్ల విషయంలో, ఐదు శాతం చొప్పున పన్ను విధించదగిన వస్తువులు ఐనప్పటికీ వాటిని మినహాయించిన వస్తువులుగా పరిగణించి పన్ను విధించలేదు. దీని ఫలితంగా ₹76.23 కోట్ల టర్నోవరుపై ₹5.56 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు/అసలు విధించలేదు.

19 కేసుల్లో 12 మంది[49] ఏఏలు ఈ విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు. 13 కేసుల్లో పునర్విచారణ/తదుపరి చర్య కోసం దస్త్రాలను సంబంధిత జేసీల(ఎస్‌టీ)కు పంపినట్లు ఎనిమిది మంది ఏఏలు[50] తెలిపారు. ముగ్గురు డీలర్లకు సంబంధించి, డీలర్లకు నోటీసులు జారీ చేసినట్లుగా బోయినపల్లి-I, బోయినపల్లి-II ఏసీలు(ఎస్‌టీ) తెలిపారు.

ఈ విషయాన్ని 2023 జనవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

---

43 ఏసీ(ఎస్‌టీ)లు – మహబూబ్‌నగర్, మలక్‌పేట-I.

44 ఏసీ(ఎస్‌టీ) లు – జీడిమెట్ల- I, కరీంనగర్- II.

45 సీఎస్‌టీ చట్టం లోని సెక్షన్- 8, సీఎస్‌టీ నియమావళిలోని నియమం 12.

46 సీఎస్‌టీ చట్టం లోని సెక్షన్ 5, 6, 6ఎ.

47 2017 జూన్ వరకు.

48 ఏసీ(ఎస్‌టీ) లు - అబిడ్స్, బషీర్‌బాగ్-I, బోయినపల్లి-I, బోయినపల్లి -II, చార్మినార్, గౌలిగూడ-ఉస్మాన్‌గంజ్, హైదర్‌నగర్-II, జీడిమెట్ల-II, కీసర-II, మాదాపూర్-II, మలక్‌పేట-I, మలక్‌పేట-II, మంచిర్యాల, నాచారం-I, నల్గొండ-I, రాజేంద్రనగర్-I, రాజేంద్రనగర్ -II, సనతనగర్, సంగారెడ్డి-II, సరూర్‌నగర్-III, తార్నాక-II, వనస్థలిపురం-II.

49 ఏసీ(ఎస్‌టీ)లు- అబిడ్స్, చార్మినార్, హైదర్‌నగర్-II, జీడిమెట్ల-II, కీసర-II, మాదాపూర్-II, మంచిర్యాల, నల్గొండ-I, రాజేంద్రనగర్-I, రాజేంద్రనగర్ -II, సంగారెడ్డి -II తార్నాక -II (19 మంది డీలర్లు).

50 ఏసీ(ఎస్‌టీ)లు – బషీర్‌బాగ్ -I, గౌలిగూడ-ఉస్మాన్ గంజ్, మలక్‌పేట -I, మలక్‌పేట -II, నాచారం -I, సనతనగర్, సరూర్‌నగర్ -III, వనస్థలిపురం -II (13 మంది డీలర్లు).

చట్టబద్ధమైన ఫారాలు జతచేయని అంతర్రాష్ట్ర అమ్మకాలపై టర్నోవరు పన్ను విధించకపోవడం/తక్కువగా విధించడంపై సీఏజీ నివేదికల్లో పదే పదే ఎత్తి చూపడమైంది. ఇవే లోపాలు పునరావృతం కావడం అంతర్గత తనిఖీలు చాలినంతగా లేకపోవడాన్ని సూచిస్తుంది.

### 2.9.2 చట్టబద్ధమైన పత్రాలను జతచేయని మొబైల్ ఫోన్ల అంతర్రాష్ట్ర అమ్మకాల టర్నోవరుపై పన్ను తక్కువగా విధించడం

**చట్టబద్ధమైన పత్రాలు జతచేయని మొబైల్ ఫోన్ల అంతర్రాష్ట్ర అమ్మకాల టర్నోవరుపై ₹3.33 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు**

సీఎస్టీ చట్టం, సీఎస్టీ నియమావళి[51] ప్రకారం, ‘సి ఫారాలు’ జతచేయని అంతర్రాష్ట్ర అమ్మకాలపై ఆ రాష్ట్ర పరిధిలో అమ్మకపు పన్ను చట్టం కింద, అటువంటి వస్తువుల అమ్మకాలు లేదా కొనుగోళ్ళకు వర్తించే రేట్ల ప్రకారం పన్ను విధించాలి.

వ్యాట్ చట్టం[52] ప్రకారం, ప్రతి వ్యాట్ డీలర్లు చట్టంలోని షెడ్యూల్-V లో ఉన్న వస్తువుల అమ్మకాలపై 14.5 శాతం చొప్పున పన్ను చెల్లించాలి. 2013 మార్చిలో[53] జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో ‘మొబైల్ ఫోన్ల’ను షెడ్యూల్-V లో చేర్చారు. అంతకుముందు, 2016 జూలై తర్వాత మొబైల్ ఫోన్లు షెడ్యూల్-IV లో ఉన్నాయి. వీటిపై ఐదు శాతం చొప్పున పన్ను విధించాలి. అందువల్ల 2013 ఏప్రిల్ 01నుండి 2016 జూలై 27[54] మధ్య కాలంలో మొబైల్ ఫోన్ల అమ్మకాలపై 14.5 శాతం పన్ను విధించాలి.

2015-16 నుండి 2016-17 మధ్య కాలానికి చెందిన సీఎస్టీ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2021 ఆగస్టు - 2022 జనవరి మధ్య). రెండు సర్కిళ్ళకు[55] చెందిన ముగ్గురు డీలర్లకు సంబంధించి, చట్టబద్ధ ఫారాలు సమర్పించని మొబైల్ ఫోన్ల అంతర్రాష్ట్ర అమ్మకాలకు అసెసింగ్ అధికారులు 14.5 శాతానికి బదులు ఐదు శాతం చొప్పున పన్ను తక్కువ విధించినట్లుగా ఆడిట్ గుర్తించింది. దీని ఫలితంగా ₹35.07 కోట్ల టర్నోవరుపై ₹3.33 కోట్ల పన్ను తక్కువగా విధించారు.

ఒక కేసులో పునర్విచారణ కోసం దస్త్రాన్ని సరూర్‌నగర్ సంయుక్త కమీషనరు (ఎస్టీ)కి సమర్పించినట్లుగా మల్కాజ్ గిరి- II ఉప కమీషనరు (ఎస్టీ) తెలిపారు (2022 జూన్). రెండు కేసుల్లో, ఈ విషయాన్ని పరిశీలిస్తామని బషీర్ బాగ్-నాంపల్లి ఏసీ(ఎస్టీ) తెలిపారు (2022 జనవరి).

ఈ విషయాన్ని 2022 నవంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

### 2.9.3 సీఎస్టీ కింద పన్ను విధించదగిన టర్నోవరును తప్పుగా నిర్ధారించడం వల్ల పన్ను విధించకపోవడం/తక్కువగా విధించడం

**సీఎస్టీ అసెస్‌మెంట్ ఉత్తర్వులు, వ్యాట్ అసెస్‌మెంట్ ఉత్తర్వుల్లోని సీఎస్టీ టర్నోవరుకు మధ్య అమ్మకపు టర్నోవరులో వ్యత్యాసం వల్ల ₹7.75 కోట్ల పన్ను విధించ లేదు లేదా తక్కువగా విధించారు**

[51] సీఎస్టీ చట్టం 1956 లోని సెక్షన్- 8, సీఎస్టీ (ఆర్& టీ) నియమావళి,1957 లోని నియమం 12(1).
[52] వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 4(3).
[53] i). జీ.ఓ.ఎంఎస్.నెం.1615 రెవ్యెన్యూ (వాణాజ్య పన్నులు- II), శాఖ, 2005 ఆగష్టు 31 కింద షెడ్యూల్ IV, ఐదు శాతం చొప్పున,
ii). జీ.ఓ.ఎంఎస్.నెం.140 రెవ్యెన్యూ (వాణాజ్య పన్నులు- II), శాఖ, 2013 మార్చి 19 కింద షెడ్యూల్-V, 14.5 శాతం చొప్పన,
iii). జీ.ఓ.ఎంఎస్.నెం.186 రెవ్యెన్యూ (వాణిజ్య పన్నులు- II), శాఖ, 2016 జూలై 28 కింద షెడ్యూల్- IV, ఐదు శాతం చొప్పన.
[54] 2016 జూలై లో మొబైల్ ఫోన్లను షెడ్యూలు IV లో చేర్చారు, వీటిపై ఐదు శాతం చొప్పున పన్ను విధించాలి.
[55] ఏసీ(ఎస్టీ)లు – మల్కాజ్‌గిరి-II, బషీర్‌బాగ్-నాంపల్లి.

సీఎస్‌టీ చట్టం [56] ప్రకారం, రాష్ట్ర సాధారణ అమ్మకపు పన్ను చట్టం కింద పన్ను అసెస్ చేసే అధికారం ఉన్న అధికారులు, సీఎస్‌టీ చట్టం కింద కూడా పన్నును అసెస్ చేస్తారు. వ్యాట్ ఆడిట్ కరదీపిక 2012 లోని పేరా 5.12 ప్రకారం, తనిఖీ అధికారి వ్యాట్ / సీఎస్‌టీ రిటర్నులలో డీలరు సమర్పించిన వివరాలను పరిశీలించి, అదే వ్యవధికి చెందిన ధ్రువీకరించిన వార్షిక లెక్కలతో సరిచూడాలి.

సీఎస్‌టీ చట్టంలోని నిబంధనలు; సీఎస్‌టీ (ఆర్&టీ) నియమావళి, 1957 లోని నియమం 12 ప్రకారం, ఎవరైనా డీలరు, ఎగుమతులు, అనుబంధ శాఖకు బదిలీ, రవాణా సమయంలో జరిపిన అమ్మకాలకు మద్దతుగా అవసరమైన చట్టబద్ధ ఫారాలను సమర్పించకపోతే, ఆ లావాదేవీలను 'సి' ఫారాలు జతచేయని అంతర్రాష్ట్ర అమ్మకాలుగా పరిగణించి, ఆ వస్తువుల అమ్మకాలపై సంబంధిత రాష్ట్రంలో వర్తించే రేట్ల ప్రకారం పన్ను విధించాలి.

2013-14 నుండి 2017-18[57] మధ్య కాలానికి చెందిన 12 సర్కిళ్ళ[58] సీఎస్‌టీ దస్త్రాలను, వ్యాట్ రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2020 అక్టోబరు-2022 మార్చి మధ్య). 22 కేసులలో (డీలర్లు), వ్యాట్ / సీఎస్‌టీ రిటర్నులు, లెడ్జర్లు, లాభ నష్టాల పద్దుల ప్రకారం వ్యాట్ అసెస్‌మెంట్ ఉత్తర్వులు/సీఎస్‌టీ టర్నోవర్లలో పేర్కొన్న పన్ను విధించవలసిన సీఎస్‌టీ టర్నోవర్ల కన్నా సీఎస్‌టీ చట్టం కింద పన్ను విధించదగిన టర్నోవరును తక్కువగా నిర్ధారించారు. దీని ఫలితంగా తక్కువగా అసెస్ చేసిన ₹149.18 కోట్ల టర్నోవరుపై ₹7.75 కోట్ల మేర పన్ను విధించలేదు/తక్కువగా విధించారు.

ఒక కేసులో, పన్ను విధిస్తూ సీఎస్‌టీ అసెస్‌మెంట్‌ను సవరించినట్లుగా నాచారం-I, ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. ఐతే, పన్ను ఇంకా వసూలు చేయలేదు. ఆరు కేసుల్లో ముగ్గురు ఏఏలు[59] , పునర్విచారణ కోసం దస్త్రాలను సంబంధిత డివిజనల్ కార్యాలయాలకు సమర్పించామని తెలిపారు. రెండు కేసుల్లో ఇద్దరు ఏఏలు[60] సంబంధిత డీలర్లకు నోటీసులు జారీచేసినట్లుగా తెలిపారు. ఒక కేసులో, ఆడిట్ పరిశీలనలో స్థానిక అమ్మకాలను సీఎస్‌టీ అమ్మకాలుగా తీసుకున్నట్లుగా సనత్‌నగర్ ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. స్థానిక అమ్మకాలు కాక వ్యాట్ అసెస్‌మెంట్లలో చూపిన సీఎస్‌టీ అమ్మకాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవడం వల్ల ఏఏ సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.ఎనిమిది కేసుల్లో ఇద్దరు ఏఏలు,[61] ఈ విషయాన్ని పరిశీలించిన తర్వాత డీలర్లకు నోటిసులు జారీచేసి, ఫలితాన్ని తెలియజేస్తామని తెలిపారు. మిగిలిన నాలుగు కేసుల్లో, నలుగురు ఏఏలు[62] ఈ విషయాన్ని పరిశీలించి సమాధానం తెలియజేస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

### 2.9.4 సీఎస్‌టీ కింద ఆలస్యంగా పన్ను చెల్లించడంపై జరిమానా, వడ్డీలు విధించకపోవడం

**సీఎస్‌టీ కింద డీలర్లు పన్ను ఆలస్యంగా చెల్లించడంపై ₹4.53 లక్షల జరిమానా, ₹14.74 లక్షల వడ్డీ విధించలేదు**

ప్రతి వ్యాట్ డీలరు ప్రకటించిన పన్నును, పన్ను వ్యవధి[63] ముగిసిన 20 రోజుల్లోగా చెల్లించాలి. డీలరు పన్ను చెల్లించవలసిన నెలాఖరులోపు పన్ను చెల్లించకపోతే, చెల్లించవలసిన పన్ను[64] పై 10 శాతం జరిమానాతో పన్ను. చెల్లించాలి. ఐతే, డీలరు చెల్లించాల్సిన పన్ను లేదా జరిమానాను నిర్దేశించిన సమయంలోగా చెల్లించకపోతే,

[56] సీఎస్‌టీ చట్టం, 1956లోని సెక్షన్ 9(2).
[57] 2017 జూన్ వరకు.
[58] ఏసీ(ఎస్‌టీ)లు - బోయినపల్లి -I, బోయినపల్లి -II, చార్మినార్, హైదర్‌నగర్-II, జీడిమెట్ల-I, మాదాపూర్-II, మలక్‌పేట-I, మంచిర్యాల, నాచారం-I, సనత్‌నగర్, సంగారెడ్డి-II రాజేంద్రనగర్-I.
[59] ఏసీ(ఎస్‌టీ)లు - చార్మినార్, మలక్‌పేట-I నాచారం-I.
[60] ఏసీ(ఎస్‌టీ)లు - బోయినపల్లి -I, బోయినపల్లి -II.
[61] ఏసీ(ఎస్‌టీ)లు – జీడిమెట్ల-I, సంగారెడ్డి-II.
[62] ఏసీ(ఎస్‌టీ)లు – హైదర్ నగర్-II, మాదాపూర్-II, మంచిర్యాల, రాజేంద్రనగర్-I.
[63] తెలంగాణ వ్యాట్ నియమావళి, 2005 లోని నియమం 24(1) ప్రకారం, ప్రతి నెలను పన్ను వ్యవధిగా పరిగణిస్తారు.
[64] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 51(1).

అటువంటి పన్ను జరిమానాతో పాటు, అదనంగా నెలకు 1.25 శాతం చొప్పున ఆలస్యం[65] జరిగిన కాలానికి వడ్డీ చెల్లించాలి. ఈ నిబంధనలు, సీఎస్‌టీ చట్టం, సీఎస్‌టీ నియమావళి[66] పరంగా అంతర్రాష్ట్ర అమ్మకానికి సంబంధించి రిటర్న్ టాక్స్ చెల్లింపుకు కూడా వర్తిస్తాయి.

2014 జూన్ నుండి 2017 జూన్ మధ్య కాలానికి చెందిన 128 సీఎస్‌టీ చెల్లింపు రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2021 డిసెంబరు-2022 ఫిబ్రవరి మధ్య). మూడు కార్యాలయాల్లో[67] 15 మంది డీలర్లు 320 రోజుల నుండి 1,922 రోజుల ఆలస్యంతో పన్ను ఆలస్యంగా చెల్లించారు. ఐతే, ఈ కేసుల్లో ఏఏలు ₹14.74 లక్షల వడ్డీ, ₹4.53 లక్షల మేర జరిమానా విధించలేదు. వివరాలు ఈ కింది పట్టిక లో చూపడమైంది:

పట్టిక 2.5: ఆలస్య చెల్లింపుల వయస్సు వారీ విశ్లేషణ

**(₹ లక్షల్లో)**

| క్రమ. సంఖ్య. | ఆలస్యం జరిగిన రోజులు (నెల/సంవత్సరం) | పన్ను చెల్లింపు రికార్డుల సంఖ్య | విధించవలసిన వడ్డీ | విధించవలసిన జరిమానా | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | 320 నుండి 365 రోజులు (6 నెలలు పైబడి 1 సంవత్సరం వరకు) | 5 | 0.58 | 0.41 | 0.99 |
| 2 | 366 నుండి 730 రోజులు (1 సంవత్సరం పైబడి 2 సంవత్సరాల వరకు) | 45 | 5.48 | 2.42 | 7.90 |
| 3 | 731 నుండి 1,095 రోజులు (2 సంవత్సరాలు పైబడి 3 సంవత్సరాల వరకు) | 27 | 2.36 | 0.61 | 2.97 |
| 4 | 1,096 నుండి 1,460 రోజులు (3 సంవత్సరాలు పైబడి 4 సంవత్సరాల వరకు) | 37 | 4.44 | 0.84 | 5.28 |
| 5 | 1,461 నుండి 1,825 రోజులు (4 సంవత్సరాలు పైబడి 5 సంవత్సరాల వరకు) | 13 | 0.61 | 0.09 | 0.70 |
| 6 | 1,825 రోజులు (5 సంవత్సరాలు పైబడి 6 సంవత్సరాల వరకు) కన్నా ఎక్కువ | 1 | 1.27 | 0.16 | 1.43 |
| | మొత్తం | 128 | 14.74 | 4.53 | 19.27 |

ఈ విషయాన్ని పరిశీలించి ఫలితాన్ని తెలియజేస్తామని ఏఏలు[68] తెలిపారు.

ఈ విషయాన్ని 2022 డిసెంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

ఆలస్యంగా పన్నులు చెల్లించినందుకు జరిమానా, వడ్డీ విధించకపోవడంపై ఇంతకుమునుపు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదికలలో ఎత్తి చూపడమైంది. ఐతే లోపాలు పునరావృతం కావడం, అంతర్గత తనిఖీలు చాలినంతగా లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 2.10 పనుల కాంట్రాక్టులపై వ్యాట్

### 2.10.1 పనుల కాంట్రాక్టుల్లో ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను తప్పుగా అనుమతించడంవల్ల పన్ను తక్కువగా విధించడం

**పనుల కాంట్రాక్టర్లకు ఐటీసీని తప్పుగా అనుమతించడంవల్ల ₹93.55 లక్షల మేర పన్ను తక్కువ విధించారు**

వ్యాట్ చట్టం[69] ప్రకారం, వ్యాట్ డీలరు కాంపోజిషన్ కాని పద్ధతిలో పన్ను చెల్లిస్తే, సంబంధిత పన్నులో 75 శాతానికి ఐటీసీని పరిమితం చేస్తారు. ఇంతేకాక, తెలంగాణ వ్యాట్ నియమావళి లోని నియమం 17(1)(జి) ప్రకారం, వ్యాట్

[65] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 22 (2).
[66] సీఎస్‌టీ చట్టం లోని సెక్షన్ 9లోని సబ్-సెక్షన్ 2ఏ సీఎస్‌టీ నియమావళిలోని నియమం 14ఏ.
[67] ఏసీ(ఎస్‌టీ)లు - జీడిమెట్ల-I, కీసర-II మలక్‌పేట-II.
[68] ఏసీ(ఎస్‌టీ)లు - జీడిమెట్ల-I, కీసర-II మలక్‌పేట-II.
[69] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 4(7)(ఏ) 13(7).

డీలరు, పనిలో ఉపయోగించిన వస్తువుల సరైన విలువను లెక్కకట్టడం కోసం లెక్కలు నిర్వహించనప్పుడు, నిర్దేశించిన తగ్గింపులను అనుమతించిన తర్వాత, మొత్తం ప్రతిఫలంపై 14.5 శాతం పన్ను చెల్లించాలి. ఇంతేకాక, ఐటీసీ క్లెయిం చేయడానికి అర్హత ఉండదు.

2013-14 నుండి 2017-18[70] మధ్య కాలానికి చెందిన వ్యాట్ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2020 అక్టోబరు - 2022 జనవరి మధ్య). మూడు సర్కిళ్ళ[71] కు చెందిన ఆరు కేసులకు గాను, ఐదు కేసుల్లో ఏఏలు పద్దులు నిర్వహించని డీలర్లకు ఐటీసీని తప్పుగా అనుమతించారు. మిగిలిన ఒక కేసులో, ఏఏ కాంపోజిషన్‌కాని పద్ధతిలో పన్ను చెల్లించిన డీలరుకు 75 శాతం కాక 95 శాతం ఐటీసీని అనుమతించారు, ఐటీసీని తప్పుగా అనుమతించడంవల్ల, ₹93.55 లక్షల మేర పన్ను తక్కువగా విధించారు.

మూడు కేసుల్లో ఇద్దరు ఏఏలు[72] ఈ విషయాన్ని పరిశీలించి, సమాధానం సమర్పిస్తామని తెలిపారు. మూడు కేసుల్లో, డీలరుకు నోటీసు జారీచేసినప్పటికీ డీలరు నుండి ఎటువంటి ప్రతిస్పందన లేనట్లుగా మాదాపూర్--III, ఏసి/ఎస్‌టీ తెలుపారు. పునర్విచారణ కోసం దస్త్రాన్ని హైదరాబాద్ (గ్రామీణ) డీసీ/సీటీకి బదిలీ చేసినట్లుగా తెలిపారు.

ఈ విషయాన్ని 2022 డిసెంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

ఈ పరిశీలనను సీఏజీ తనిఖీ నివేదికలలో పదే పదే ఎత్తి చూపడమైంది. ఇది బలహీనమైన అంతర్గత తనిఖీలను సూచించడమే కాక, వ్యాట్ నియమాలను పాటించకపోవడాన్ని సూచిస్తుంది.

### 2.10.2 పనుల కాంట్రాక్ట్ కింద పన్ను విధించదగిన టర్నోవరును తప్పుగా లెక్కించడంవల్ల పన్ను తక్కువగా విధించడం

**పనుల కాంట్రాక్ట్ కింద పన్ను విధించదగిన టర్నోవరును తక్కువగా అసెస్ చేయడంవల్ల ₹1.16 కోట్ల పన్ను తక్కువగా విధించారు**

తెలంగాణ వ్యాట్ చట్టం[73], ప్రకారం, పనుల కాంట్రాక్టు చేపట్టే ప్రతి డీలరు, పనిలో ఉపయోగించిన వస్తువుల విలువపై, ఆ వస్తువులకు వర్తించే రేట్ల ప్రకారం పన్ను చెల్లించాలి. తెలంగాణ వ్యాట్ నియమావళి[74] ప్రకారం, మొత్తం టర్నోవరు నుండి కొన్ని తగ్గింపులను[75] అనుమతించి, కొనుగోలు చేసిన వస్తువుల నిష్పత్తిలో వాటికి వర్తించే రేట్ల ప్రకారం మిగిలిన టర్నోవరుపై పన్ను విధించాలి. అలా లెక్కించిన టర్నోవరు, కొనుగోలు విలువ కంటే తక్కువగా ఉండకూడదని కూడా నియమాలు[76] నిర్దేశిస్తున్నాయి.

2013-14 నుండి 2017-18[77] మధ్య కాలానికి చెందిన వ్యాట్ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2020 డిసెంబరు - 2022 ఫిబ్రవరి మధ్య). ఆరు సర్కిళ్ళకు[78] చెందిన ఏడుగురు డీలర్లకు సంబంధించి, కూలీలకు చెందిన స్థాపనా వ్యయం, కూలీలకు చెందిన లాభం, వస్తువుల కొనుగోలు నిష్పత్తి, టర్నోవరు మినహాయింపు వంటి వాటిని తప్పుగా లెక్కించడంవల్ల ఏఏలు పన్ను పరిధిలోకి వచ్చే టర్నోవరును తప్పుగా లెక్కించారు. పన్ను పరిధిలోకి వచ్చే టర్నోవరును తప్పుగా లెక్కించడంవల్ల ₹1.16 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు.

---

70 2017 జూన్ వరకు.
71 ఏసీ(ఎస్‌టీ)లు - మాదాపూర్-. II, మాదాపూర్-III, మారేడుపల్లి.
72 ఏసీ(ఎస్‌టీ)లు - మాదాపూర్-II, మారేడుపల్లి.
73 తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 4(7)(ఏ).
74 తెలంగాణ వ్యాట్ నియమావళి, 2005 లోని నియమం 17(1) (ఈ).
75 లేబర్ ఛార్జీలు, స్థాపనా ఛార్జీలు, కూలీలు, సేవలకు సంబంధించి అవే రకమైన ఇతర ఛార్జీలు, కాంట్రాక్టరు ఆర్జించిన లాభంలో కూలీలు, సేవల సరఫరాలకు సంబంధించినంత వరకు.
76 తెలంగాణ వ్యాట్ నియమావళి, 2005లోని నియమం 17(1)(డి) 17(1)(ఈ).
77 2017 జూన్ వరకు.
78 ఏసీ(ఎస్‌టీ)లు - జూబ్లిహిల్స్-II, మాదాపూర్-. II, మాదాపూర్-III, మెహదీపట్నం-I, ఎంజీ రోడ్ - ఎస్ డీరోడ్, తార్నాక- II.

ఒక కేసులో పునర్విచారణ కోసం అసెస్‌మెంట్ దస్త్రాన్ని సంబంధిత జేసీ(సీఎస్‌టీ)కి సమర్పించినట్లుగా జూబ్లీహిల్స్-II ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. ఒక కేసులో డీలరు కూలీ ఛార్జీల వివరాలు సమర్పించడంవల్ల చార్మినార్ జేసీ(ఎస్‌టీ) పన్ను విధించే ప్రతిపాదనను వెనక్కి తీసుకున్నట్లుగా మెహదీపట్నం-I ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. ఐతే, లాభాన్ని తప్పుగా లెక్కించడం, లేబర్ ఛార్జీలను ప్రోరేటా ప్రాతిపదికన తగ్గించడానికి బదులు, ఖర్చుల పూర్తి మినహాయింపును అనుమతించడంవల్ల, సమాధానం దీనికి పరిష్కారం చూపడంలేదు. నలుగురు ఏఏలు,[79] ఈ విషయాన్ని పరిశీలించి సమాధానం తెలియజేస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని 2023 జనవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

పనుల కాంట్రాక్టు కింద పన్ను పరిధిలోకి వచ్చే టర్నోవరును తప్పుగా లెక్కించడంపై సీఏజీ తనిఖీ నివేదికలలో పదే పదే ఎత్తి చూపడమైంది. ఈ లోపాలు పునరావృతం కావడం, సరిపోయినన్ని అంతర్గత నియంత్రణలు లేకపోవడాన్ని సూచిస్తుంది.

### 2.10.3 కాంపోజిషన్ పథకం కింద పనుల కాంట్రాక్టుపై పన్ను తక్కువగా విధించడం

**కాంపోజిషన్ పథకం కింద పనుల కాంట్రాక్టర్ల పన్ను పరిధిలోకి వచ్చే టర్నోవరును తప్పుగా లెక్కకట్టడంవల్ల ₹1.39 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు**

వ్యాట్ చట్టం[80], ప్రకారం, పనుల కాంట్రాక్టరు కాంపోజిషన్ పద్ధతిలో, మొత్తం ప్రతిఫలం పై ఐదు శాతం రేటు చొప్పున పన్ను చెల్లించేందుకు ఎంపిక చేసుకోవచ్చు. అంటే స్థూల ఆదాయంపై ఎటువంటి తగ్గింపులు లేకుండా పన్ను చెల్లించాలి. ఇంతేకాక, చట్టం, నియమావళి[81] లోని నిబంధనల ప్రకారం, రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్లు, ఇళ్ళు, భవనాలు లేదా వాణిజ్య సముదాయాలు నిర్మించి అమ్మే ఎవరైనా డీలర్లు, తీసుకున్న లేదా తీసుకోవలసిన ప్రతిఫలం లేదా మార్కెట్ విలువలలో[82] ఏది ఎక్కువైతే దానిపై కాంపోజిషన్ పద్ధతిలో 25 శాతం మీద ఐదు శాతం చొప్పున పన్ను చెల్లించేందుకు ఎంపిక చేసుకోవచ్చు. ఇంతేకాక, తేదీ 2017 జూన్ నాటి ప్రభుత్వ ఉత్తర్వుల[83] ప్రకారం 2017 జూన్ 30 వరకు వినియోగదారుల నుండి అందుకున్న బయానాలపై పనుల కాంట్రాక్టర్లు పన్ను చెల్లించవలసి ఉంటుంది.

2013-14 నుండి 2017-18[84] మధ్య కాలానికి చెందిన తొమ్మిది మంది పనుల కాంట్రాక్టర్ల వ్యాట్ అసెస్‌మెంట్ దస్త్రాలను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2020 డిసెంబరు-2022 ఫిబ్రవరి మధ్య). ఈ కాంట్రాక్టర్లు కాంపోజిషన్ కింద పన్ను చెల్లించేందుకు ఎంపిక చేసుకున్నారు. ఎనిమిది సర్కిళ్ళకు[85] చెందిన ఎనిమిది మంది కాంట్రాక్టర్లకు తగ్గింపుల[86] ను అనుమతించడం / లాభ నష్టాల పద్దుల్లో చూపిన దానికన్నా తక్కువ టర్నోవర్లను తీసుకోవడం / కొనుగోలుదారుల నుండి తీసుకున్న అడ్వాన్సులను పన్ను విధించదగిన టర్నోవరుగా పరిగణించకపోవడం/పన్ను చెల్లింపును తప్పుగా తీసుకోవడం వల్ల ఏఏలు పన్ను పరిధిలోకి వచ్చే టర్నోవరును తప్పుగా లెక్కించారు. ఒక కాంట్రాక్టరుకు సంబంధించి రాజేంద్రనగర్- II ఏసీ(ఎస్‌టీ), వ్యాటిస్ పోర్టల్ లోని పేమెంట్ స్టాటస్ రిపోర్ట్‌తో పోల్చి చూసినపుడు, అసెస్‌మెంట్‌లో చెల్లించిన పన్ను మొత్తాన్ని తప్పుగా తీసుకున్నారు. పన్ను పరిధిలోకి వచ్చే టర్నోవరును తప్పుగా లెక్కించడంవల్ల ₹1.39 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు.

[79] ఏసీ(ఎస్‌టీ)లు - మాదాపూర్-II, మాదాపూర్-III, ఎంజీ రోడ్-ఎస్ డీ రోడ్, తార్నాక-II.
[80] తేది 2011 సెప్టెంబరు 15న సవరించినట్లుగా తెలంగాణ వ్యాట్ చట్టం 2005లోని సెక్షన్ 4(7)(బి).
[81] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 4(7)(డి), తెలంగాణ వ్యాట్ నియమావళి, 2005 లోని నియమం 17(4).
[82] స్టాంపు డ్యూటీ కోసం నిర్ణయించిన.
[83] వ్యాట్ నియమావళిలోని నియమం 17లోని ఉపనియమం 4లోని క్లాజులు (ఈ)(ఐ) లను జీ.ఓ.ఎంఎస్.నెం.124, తేదీ 2017 జూన్ 30 ద్వారా తొలగించారు.
[84] 2017 జూన్ వరకు.
[85] ఎసీ(ఎస్‌టీ)లు – బషీర్‌బాగ్-I, హైదర్‌నగర్-I, జూబ్లీహిల్స్-II, మాదాపూర్-II, మాదాపూర్-III, మాదాపూర్-IV, మారేడుపల్లి, సరూర్‌నగర్-III.
[86] మరింత సెక్యూరిటీ డిపాజిట్, కన్సల్టెన్సీ, సెస్ వంటి వాటి కోసం.

ఏడు కేసుల్లో ఏడు మంది ఏఏలు[87] ఈ విషయాన్ని పరిశీలించి సమాధానం తెలియజేస్తామని తెలిపారు. ఒక కేసులో, పంజాగుట్ట జేసీ(ఎస్‌టీ) డీలరుకు నోటీసు జారీచేసినట్లుగా జూబ్లీహిల్స్- II ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. ఒక కేసులో, ఆధికార పరిధి మారడం వల్ల, పరిశీలనను వేరే సర్కిల్[88] కు బదిలీ చేసినట్లుగా బషీర్‌బాగ్- I ఏసీ(ఎస్‌టీ) తెలిపారు.

ఈ విషయాన్ని 2022 నవంబరు, 2023 జనవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

### 2.10.4 టీడీఎస్ ధ్రువపత్రాల రూపంలో చెల్లించినట్లుగా చూపిన పన్నును ఎక్కువగా తీసుకోవడంవల్ల పన్ను తక్కువగా విధించడం

**టీడీఎస్ ధ్రువపత్రాల రూపంలో చెల్లించినట్లుగా చూపిన పన్నును ఎక్కువగా తీసుకోవడంవల్ల ₹3.08 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు**

వ్యాట్ చట్టం లోని సెక్షన్ 22(3), ప్రభుత్వ అధికారులు[89] ప్రభుత్వం కోసం చేపట్టిన పనుల కాంట్రాక్టుకు సంబంధించి, డీలరుకు చెల్లించాల్సిన మొత్తాల నుండి మూలం వద్ద వ్యాట్‌ను మినహాయించేందుకు అనుమతిస్తుంది. ఇంతేకాక వ్యాట్ నియమావళి[90], ఆ విధంగా మినహాయించి రాష్ట్ర ప్రభుత్వానికి జమచేసిన మొత్తాన్ని పనుల కాంట్రాక్టు చేసిన డీలరు తరపున పన్ను చెల్లింపుగా అతనికి క్రెడిట్ ఇవ్వాలని నిర్దేశిస్తుంది. అలా మినహాయించిన మొత్తానికి సంబంధించిన కాలానికి కాంట్రాక్టుదారుడు అందచేసిన ధ్రువపత్రాన్ని సమర్పించినపుడు, ఆ డీలరుకు క్రెడిట్ఇవ్వాలి.

2014-15 నుండి 2017-18[91] మధ్య కాలానికి, సంబంధించి నాలుగు సర్కిళ్ళలో[92] నలుగురు డీలర్ల వ్యాట్ అసెస్‌మెంట్ దస్త్రాలను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2021 డిసెంబరు-2022 ఫిబ్రవరి మధ్య). వ్యాట్ అసెస్‌మెంట్లను ఖరారు చేసే సమయంలో డీలర్లు మూలం వద్ద ₹7.15 కోట్ల పన్ను చెల్లించినట్లుగా ఏఏలు తీసుకున్నారు. ఐతే, అసెస్‌మెంట్ దస్త్రాలలో ఉన్న ధ్రువపత్రాల ప్రకారం ఈ మొత్తం ₹4.07 కోట్లు మాత్రమే. దీని ఫలితంగా ₹3.08 కోట్ల మేర పన్ను తక్కువగా విధించారు.

ఒక కేసులో, పంజాగుట్ట జేసీ(ఎస్‌టీ) నోటీసు జారీచేసినట్లు, రివిజన్ ఉత్తర్వు జారీ చేసిన తర్వాత సమాధానం తెలియజేస్తామని జూబ్లిహిల్స్-II ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. మూడు కేసుల్లో ముగ్గురు ఏఏలు[93] ఈ విషయాన్ని పరిశీలించి సమాధానం తెలియజేస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని 2023 జనవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

### 2.10.5 సవివరమైన పద్దులు నిర్వహించని పనుల కాంట్రాక్టరుకు పన్ను విధించకపోవడం/ తక్కువగా విధించడం

**సవివరమైన పద్దులు నిర్వహించని పనుల కాంట్రాక్టర్ల టర్నోవరుపై ₹2.86 కోట్ల మేర పన్ను విధించలేదు/తక్కువగా విధించారు**

తెలంగాణ వ్యాట్ చట్టం (చట్టం)లోని సెక్షన్ 4(7)(ఏ), ప్రకారం, ప్రతి కాంట్రాక్టరు, పనిలో ఉపయోగించిన వస్తువుల విలువపై ఆ వస్తువులకు వర్తించే రేట్ల ప్రకారం పన్ను చెల్లించాలి. ఇంతేకాక, చట్టంలోని నిబంధనలు, తెలంగాణ వ్యాట్ నియమావళి లోని నియమం 17(1)(జి) ప్రకారం పనిలో ఉపయోగించిన వస్తువులకు సంబంధించి, వాటి

---

[87] ఏసీ(ఎస్‌టీ)లు - హైదర్‌నగర్-I, మాదాపూర్-II, మాదాపూర్-III, మాదాపూర్-IV, మారేడువల్లి, రాజేంద్రనగర్-II సరూర్‌నగర్-III (ఏడు మంది డీలర్లు).

[88] బషీర్‌బాగ్-నాంపల్లి.

[89] కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం, లేదా, కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పారిశ్రామిక, వాణిజ్య, వ్యాపార సంస్థ, స్థానిక సంస్థ లేదా చట్టబద్ధ సంస్థ లేదా కంపెనీల చట్టం, 1956 కింద రిజిస్టరైన కంపెనీ లేదా కమీషనరు ద్వారా నోటిఫై చేయబడిన వ్యక్తి.

[90] వ్యాట్ నియమావళి, 2005 లోని నియమం 18(2).

[91] 2017 జూన్ వరకు.

[92] ఏసీ(ఎస్‌టీ)లు - అబిడ్స్, మాదాపూర్-II, మలక్‌పేట-I జూబ్లీహిల్స్-II.

[93] ఏసీ(ఎస్‌టీ)లు - అబిడ్స్, మాదాపూర్-II, మలక్‌పేట-I.

సరైన విలువను లెక్కించడం కోసం లెక్కలు నిర్వహించనపుడు, చేపట్టిన పని స్వభావం ఆధారంగా, అటువంటి మినహాయింపులను శాతం[94] ప్రాతిపదికన అనుమతించిన తర్వాత, అందుకున్న లేదా అందుకోవాల్సిన మొత్తం ప్రతిఫలంపై షెడ్యూల్-V (14.5 శాతం)లో నిర్దేశించిన రేట్ల ప్రకారం డీలర్లు పన్ను చెల్లించాలి. వ్యాట్ చట్టం లోని సెక్షన్ 4(7)(బి), వ్యాట్ నియమావళి లోని నియమం 17(2)(సి) ప్రకారం, పనుల కాంట్రాక్టులు చేపట్టే ప్రతి డీలరు పని చేపట్టడానికి ముందు, పనుల కాంట్రాక్టు స్థూల ఆదాయం పై కాంపోజిషన్ కింద ఐదు శాతం చొప్పున పన్ను చెల్లించేందుకు ఎంపిక[95] చేసుకోవచ్చు.

2013-14 నుండి 2017-18 మధ్య కాలానికి, చెందిన వ్యాట్ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది. (2020 డిసెంబరు-2022 ఫిబ్రవరి మధ్య), తొమ్మిది సర్కిళ్ళకు[96] చెందిన 11 మంది డీలర్లకు సంబంధించి ఈ కింది విషయాలు తెలిసాయి:

i. ఐదు కేసుల్లో, పని మొదలు పెట్టిన తరువాత కాంపోజిషన్ కోసం ఎంచుకున్నా కూడా, డీలర్లకు ఏఏలు[97] ఐదు శాతం చొప్పున పన్ను విధించారు.

ii. రెండు కేసుల్లో, లాభ నష్టాల పద్దుల ప్రకారం పనుల కాంట్రాక్టు ఆదాయంతో సహా అమ్మకాల టర్నోవరు ఉన్నప్పటికీ, ఏఏలు[98], పనుల కాంట్రాక్టు ఆదాయాలపై పన్ను విధించలేదు లేదా తక్కువగా విధించారు.

iii. రెండు కేసుల్లో, సవివరమైన పద్దులు నిర్వహించని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల కింద అసెస్‌మెంట్ చేపట్టినప్పటికీ, ఏఏ[99] 14.5 శాతం చొప్పున కాక ఐదు శాతం చొప్పున పన్ను విధించారు.

iv. వేరే ఒక కేసులో, ఏఏ[100], పనుల కాంట్రాక్టు మొత్తం టర్నోవరు లోని 50 శాతం పై 14.5 శాతం చొప్పున పన్ను విధించారు. మిగిలిన 50 శాతం టర్నోవరును సర్వీసు టర్నోవరుగా పరిగణించి మినహాయింపును అనుమతించారు. ఇది, పని వారీ వివరాలు అందుబాటులో లేకపోవడాన్ని సూచిస్తుంది. అందువల్ల, టర్నోవరును నియమం 17(1)(జి)లోని నిబంధనల కింద అసెస్ చేసి, 100 శాతం టర్నోవరు పై 14.5 శాతం పన్ను విధించాలి.

v. మిగిలిన ఒక కేసులో, ఏఏ[101] ఎటువంటి వస్తువుల ప్రమేయం లేని పూర్తి లేబర్ ఆధారిత పని అనే కారణంతో, పనుల కాంట్రాక్టు ఆదాయంపై మినహాయింపును అనుమతించారు. ఐతే, ఈ పనిలో, సరఫరా, తయారుచేయడం, నిర్మాణాలను నిలబెట్టడం అనేవి ఉన్నాయి.

ఈ డీలర్లందరు పనుల కాంట్రాక్టర్లు అయిఉండి సవివరమైన పద్దులు నిర్వహించకపోవడం/సమర్పించకపోవడం వల్ల, మొత్తం టర్నోవరు ₹44.20 కోట్ల పై శాతాల వారీగా అనుమతించాల్సిన మినహాయింపులను అనుమతించిన తర్వాత 14.5 శాతం చొప్పున పన్ను విధించాలి. ఏఏలు ఆ విధంగా చేయకపోవడం వల్ల ₹2.86 కోట్ల పన్ను తక్కువగా విధించారు.

మూడు కేసుల్లో, ముగ్గురు ఏఏలు[102] అసెస్‌మెంట్ దస్త్రాలను పునర్విచారణ కోసం సంబంధిత జేసీ(ఎస్టీ)లకు సమర్పించామని/సమర్పిస్తామని తెలిపారు. రెండు కేసుల్లో డీలర్లకు నోటీసులు జారీ చేసామని/చేస్తామని

---

[94] పనుల కాంట్రాక్ట్ ఆదాయంలో 30 శాతం., పెయింటింగ్ పనుల ఆదాయంలో 20 శాతం వంటివి.
[95] ఫారం 250 లో.
[96] ఏసీ(ఎస్టీ)లు – బషీర్ బాగ్-I, బోయినపల్లి-II, జూబ్లీహిల్స్-II, మాదాపూర్-I, మాదాపూర్-II, మాదాపూర్-III, మల్కాజ్‌గిరి-II, మారేడుపల్లి, తార్నాక-II.
[97] ఏసీ(ఎస్టీ)లు – బషీర్‌బాగ్-I, బోయినపల్లి-II, మాదాపూర్-I, మల్కాజ్‌గిరి-II,తార్నాక-II.
[98] ఎసీ(ఎస్టీ)లు - మాదాపూర్-II, మరేడుపల్లి.
[99] ఎసీ(ఎస్టీ)లు - మాదాపూర్ -II, మాదాపూర్ -III.
[100] ఎసీ(ఎస్టీ) - మాదాపూర్ -III.
[101] ఏసీ(ఎస్టీ) - జూబ్లీహిల్స్-II.
[102] ఎసీ(ఎస్టీ)లు – బషీర్‌బాగ్-I, జూబ్లీహిల్స్ -II మల్కాజ్‌గిరి II.

బోయినపల్లి-II, మాదాపూర్- I ఏఏ (ఎస్‌టీ)లు తెలిపారు. ఐదు కేసుల్లో ముగ్గురు ఏఏలు[103] ఈ విషయాన్ని పరిశీలించి సమాధానం తెలియజేస్తామని తెలిపారు. ఒక కేసులో డీలరుకు నోటీసు జారీచేసినప్పటికీ డీలరు నుండి ఎటువంటి ప్రతిస్పందన లేనట్లుగా మాదాపూర్-III ఏసీ/ఎస్ టీ తెలిపారు.

ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

సవివరమైన పద్దులు నిర్వహించని పనుల కాంట్రాక్టర్లకు పన్ను విధించకపోవడం/తక్కువగా విధించడం పై సీఏజీ తనిఖీ నివేదికల్లో పదే పదే ఎత్తి చూపడమైంది. ఇవే లోపాలు పునరావృతం కావడం, తగినన్ని అంతర్గత నియంత్రణలు లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 2.11 వ్యాట్ కింద జరిమానా, వడ్డీల విధింపు

### 2.11.1 ఆలస్యంగా చెల్లించిన పన్నుపై జరిమానా, వడ్డీ విధించకపోవడం

**డీలర్లు ఆలస్యంగా చెల్లించిన పన్నుపై ₹1.58 కోట్ల జరిమానా, ₹2.29 కోట్ల వడ్డీ విధించలేదు**

ప్రతి వ్యాట్ డీలరు వ్యాట్-200 ఫారమ్‌లో చూపిన పన్నును, పన్ను వ్యవధి[104] ముగిసిన 20 రోజుల్లోగా చెల్లించాలి. డీలరు పన్ను చెల్లించవలసిన నెలాఖరులోపు పన్ను చెల్లించకపోతే, చెల్లించవలసిన పన్నుపై[105] 10 శాతం జరిమానాతో పన్ను చెల్లించాలి. ఐతే, డీలరు చెల్లించాల్సిన పన్నును నిర్దేశించిన సమయంలోగా చెల్లించకపోతే, అటువంటి పన్ను, జరిమానా మొత్తం తో పాటు ఆలస్యం[106] జరిగిన కాలానికి నెలకు 1.25 శాతం చొప్పున వడ్డీ చెల్లించాలి.

2012 అక్టోబరు నుండి 2020 సెప్టెంబరు మధ్య కాలానికి చెందిన వ్యాట్ చెల్లింపు రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2021 జనవరి - 2022 మార్చి మధ్య). 1,101 పన్ను చెల్లింపు రికార్డులకు సంబంధించి, 25 కార్యాలయాలకు[107] చెందిన 167 మంది డీలర్లు ఒక రోజు నుండి 2,868 రోజుల ఆలస్యంతో పన్ను చెల్లించినట్లు తెలిసింది. ఐతే, ఏఏలు ఆలస్య చెల్లంపులపై 167కు గానూ 165 డీలర్లకు జరిమానా, వడ్డీ రెండూ విధించలేదు. ఇద్దరు డీలర్లకు వడ్డీ మాత్రమే విధించారు. దీని ఫలితంగా ఈ కేసుల్లో ₹1.58 కోట్ల జరిమానా, ₹2.29 కోట్ల మేర వడ్డీ విధించలేదు. వివరాలు ఈ కింది పట్టిక 2.6లో చూపడమైంది:

**పట్టిక 2.6: ఆలస్యంగా చెల్లించిన పన్నుకు సంబంధించి సమయ విశ్లేషణ**

(₹కోట్లలో)

| ఆలస్యం | పన్ను చెల్లింపు రికార్డుల సంఖ్య | వడ్డీ | జరిమానా | మొత్తం |
|---|---|---|---|---|
| 6 నెలల వరకు | 310 | 0.19 | 0.80 | 0.99 |
| ఆరు నెలల పైబడి ఒక సంవత్సరం వరకు | 110 | 0.20 | 0.18 | 0.38 |
| ఒక సంవత్సరం పైబడి, రెండు సంవత్సరాల వరకు | 240 | 0.78 | 0.37 | 1.15 |
| రెండు సంవత్సరాల పైబడి, మూడు సంవత్సరాల వరకు | 240 | 0.57 | 0.15 | 0.72 |

[103] ఏసీ(ఎస్‌టీ)లు - మాదాపూర్-II, మరేడుపల్లి, తార్నాక-II.
[104] తెలంగాణ వ్యాట్ నియమావళి, 2005 లోని నియమం 24(1) ప్రకారం, ప్రతి నెలను పన్ను వ్యవధిగా పరిగణిస్తారు.
[105] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 51(1).
[106] తెలంగాణ వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 22 (2).
[107] ఏసీ(ఎస్‌టీ)లు,- అబిడ్స్, బషీర్ బాగ్-నాంపల్లి, బోయినపల్లి-I, చార్మినార్, హైదర్‌నగర్-III, జీడిమెట్ల-I, జీడిమెట్ల-II, కీసర-II, మాదాపూర్-II, మాదాపూర్-III, మాదాపూర్-IV, మహబూబ్‌నగర్, మలక్‌పేట-I, మలక్ పేట-II, మల్కాజ్‌గిరి-I, మల్కాజ్‌గిరి-II, మల్కాజ్ గిరి-III, మెహదీపట్నం-I, నాచారం-I, నల్గొండ-I, రాజేంద్రనగర్-I, రాజేంద్రనగర్-II, సంగారెడ్డి-II, సరూర్‌నగర్-II, వనస్థలిపురం-II.

| | | | | |
|---|---|---|---|---|
| ముడు సంవత్సరాల పైబడి, నాలుగు సంవత్సరాల వరకు | 130 | 0.27 | 0.05 | 0.32 |
| నాలుగు సంవత్సరాల పైబడి, ఐదు సంవత్సరాల వరకు | 53 | 0.15 | 0.02 | 0.17 |
| ఐదు సంవత్సరాల పైబడి, తొమ్మిది సంవత్సరాల వరకు | 18 | 0.13 | 0.01 | 0.14 |
| మొత్తం | 1,101 | 2.29 | 1.58 | 3.87 |

17 మంది ఏఏలు[108] ఈ విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ముగ్గురు ఏఏలు[109] జరిమానా, వడ్డీ వసూలు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఒక కేసులో పునర్విచారణ కోసం దస్త్రాన్ని సంబంధిత జేసీ(ఎస్టీ)కి సమర్పిస్తామని వరంగల్ పట్టణ- I ఏసీ(ఎస్టీ) తెలిపారు. ఇద్దరు ఏఏలు[110] నోటీసులు జారీచేసినట్లు, ఎనిమిది కేసుల్లో, నోటీసులు జారీచేసినట్లుగా మాదాపూర్- IV ఏసీ(ఎస్టీ) తెలిపారు. ముగ్గురు ఏఏలు[111], జరిమానా, వడ్డీ అసెస్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసినట్లు, రెండు కేసుల్లో, జరిమానా వసూలు ఉత్తర్వులు జారీ చేసినట్లుగా బోయినపల్లి-II ఏసీ(ఎస్టీ) తెలిపారు. ఐతే ఇంకా వసూలు చేయవలసిఉంది.

ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

ఆలస్యంగా చెల్లించిన పన్ను పై జరిమానా వడ్డీలు విధించకపోవడంపై సీఏజీ తనిఖీ నివేదికల్లో పదే పదే ఎత్తి చూపడమైంది. ఈ లోపాలు పునరావృతం కావడం, చాలినన్ని అంతర్గత తనిఖీలు లేకపోవడాన్ని సూచిస్తుంది.

### 2.11.2 పన్నులను తక్కువగా వెల్లడించడం/ఐటీసీ ఎక్కువగా క్లెయిం చేయడం/డీలరుగా నమోదు కాని సందర్భాల్లో జరిమానాలు విధించకపోవడం లేదా తక్కువ విధించడం

**పన్నులు తక్కువగా వెల్లడించిన / ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఎక్కువగా క్లెయిం/డీలరుగా నమోదు కాని సందర్భాల్లో ₹4.91 కోట్ల మేర జరిమానాలు విధించ లేదు లేదా తక్కువగా విధించారు**

వ్యాట్ చట్టం[112] ప్రకారం, డీలరు పన్ను తక్కువగా వెల్లడించినపుడు, తక్కువగా వెల్లడించిన పన్ను మొత్తం ఆధారంగా జరిమానా చెల్లించాలి. తక్కువగా వెల్లడించిన పన్ను, చెల్లించవలసిన పన్నులో 10 శాతం కన్నా తక్కువగా ఉంటే తక్కువగా వెల్లడించిన పన్నులో 10 శాతం జరిమానా, తక్కువగా వెల్లడించిన పన్ను చెల్లించవలసిన పన్ను లో 10 శాతం కన్నా ఎక్కువ ఉన్నపుడు తక్కువగా వెల్లడించిన పన్నులో 25 శాతం జరిమానాగా విధించాలి.

ఇంతేకాక, వ్యాట్ చట్టం[113] ప్రకారం, వ్యాపారం ప్రారంభించే ప్రతి డీలరు వరుసగా 12 నెలల టర్నోవరు ₹50 లక్షల కన్నా ఎక్కువగా ఉంటుందని అంచనా వేసినపుడు, వ్యాపారం ప్రారంభించడానికి ముందే వ్యాట్ డీలరుగా నమోదు కావలసి ఉంటుంది. ఐతే, డీలరు వ్యాట్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేయకపోతే, రిజిస్ట్రేషన్ అధికారి నమోదు చేసే తేదికి ముందు ఉన్న పన్ను బకాయిలో 25 శాతం జరిమానాగా చెల్లించాలి[114].

[108] ఏసీ(ఎస్టీ)లు - అబిడ్స్, బషీర్‌బాగ్-నాంపల్లి, చార్మినార్, హైదర్‌నగర్-III, జీడిమెట్ల-I, జీడిమెట్ల-II, కీసర-II, మాదాపూర్-II, మాదాపూర్-III, మహబూబ్‌నగర్, మలక్‌పేట-II, మల్కాజ్‌గిరి-II, నల్గొండ-I, రాజేంద్రనగర్-I, రాజేంద్రనగర్-II, సంగారెడ్డి-II సరూర్‌నగర్-II (130 మంది డీలర్లు).

[109] ఏసీ(ఎస్టీ)లు – మలక్‌పేట-I, మల్కాజ్‌గిరి-III, వనస్థలిపురం-II (తొమ్మిది మంది డీలర్లు).

[110] ఏసీ(ఎస్టీ)లు – బోయినపల్లి-I, నాచారం-I (ఎనిమిది డీలర్లు).

[111] మహబూబ్‌నగర్, మల్కాజ్‌గిరి-I, మెహదీపట్నం-I (17 మంది డీలర్లు).

[112] తెలంగాణ వ్యాట్ చట్టం 2005 లోని సెక్షన్ 53 (1).

[113] తెలంగాణ వ్యాట్ చట్టం 2005 లోని సెక్షన్ 17 (2).

[114] తెలంగాణ వ్యాట్ చట్టం 2005 లోని సెక్షన్ 49(2).

2013-14 నుండి 2017-18 (2017 జూన్ వరకు) మధ్య కాలానికి చెందిన వ్యాట్ అసెస్‌మెంట్లు, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2018 అక్టోబరు- 2022 ఫిబ్రవరి మధ్య). 25 సర్కిళ్ళకు[115] చెందిన 37 కేసులలో, ఈ కింది పట్టిక 2.7లో చూపిన విధంగా పన్ను విధింపులో లోపాలు గుర్తించడమైంది. డీలర్లు అవుట్‌పుట్ టాక్స్‌ను తక్కువగా ప్రకటించినపుడు/ఐటీసీని ఎక్కువగా క్లెయిం చేసినపుడు, ఏఏలు 15 కేసుల్లో జరిమానా విధించలేదు / 22 కేసుల్లో తక్కువగా విధించారు. ఇంతేకాక, రెండు కేసుల్లో గౌలిగూడ ఉస్మాన్‌గంజ్ ఏసీ(ఎస్‌టీ), నిర్దేశించిన టర్నోవరు పరిమితి మించినా కూడా వ్యాట్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోనందుకు జరిమానా విధించలేదు. దీని ఫలితంగా ₹4.91 కోట్ల మేర జరిమానా విధించలేదు. వివరాలు ఈ కింది పట్టిక 2.7లో చూపడమైంది.

**పట్టిక 2.7: తక్కువగా జరిమానా విధించిన / అసలు జరిమానా విధించని కేసులు**

(₹లక్షల్లో)

| లోపం స్వభావం | వ్యాట్ చట్టం ప్రకారం విధించవలసిన జరిమానా (%) | కేసుల సంఖ్య | జరిమానా విధించని/ తక్కువగా విధించిన మొత్తం | వాణిజ్య పన్నుల అధికారి అధికార పరిధి |
|---|---|---|---|---|
| తక్కువ పన్ను చెల్లింపు / ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) అధికంగా క్లెయిం చేయడం | 10 / 25 | 37 | 478.79 | ఏసీ(ఎస్‌టీ)లు- అబిడ్స్, బషీర్‌బాగ్-I, బషీర్‌బాగ్ - నాంపల్లి, బోయినపల్లి-II, ఫతేనగర్, గౌలిగూడ- ఉస్మాన్‌గంజ్, హైదర్‌నగర్-I, హైదర్‌నగర్- II, హైదర్‌నగర్-III, జీడిమెట్ల-I, కీసర-II , మాదాపూర్-I, మాదాపూర్-II, మల్కాజ్‌గిరి-I, మల్కాజ్‌గిరి-II, మల్కాజ్‌గిరి-III, మారేడుపల్లి, మెహదీపట్నం-I, రాజేంద్రనగర్-I, రాజేంద్రనగర్-II, రామ్‌గోపాల్‌పేట, రాణీగంజ్, సరూర్‌నగర్-II, సరూర్‌నగర్-III, తార్నాక-I, తార్నాక-II. |
| వ్యాట్ డీలరుగా నమోదు కాకపోవడం | 25 | 2 | 12.12 | ఏసీ(ఎస్‌టీ) - గౌలిగూడ- ఉస్మాన్‌గంజ్. |
| **మొత్తం** | | **39** | **490.91** | |

మూడు కేసుల్లో, ముగ్గురు ఏఏలు[116] జరిమానా ఉత్తర్వులు జారీ చేసినట్లుగా తెలిపారు.ఐతే జరిమానా ఇంకా వసూలు చేయవలసి ఉంది. రెండు కేసుల్లో ఇద్దరు ఏఏలు[117], జరిమానా విధించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఐదు కేసుల్లో, ఐదుగురు ఏఏలు[118] పునర్విచారణ కోసం దస్త్రాలను సంబంధిత జేసీ(ఎస్‌టీ)లకు సమర్పించినట్లుగా తెలిపారు. ఒక కేసులో సంబంధిత జేసీ(ఎస్‌టీ) డీలరుకు నోటీసు జారీచేసినట్లుగా మెహదీపట్నం-I ఏసీ(ఎస్‌టీ) తెలిపారు. 26 కేసుల్లో, 14 మంది ఏఏలు[119] ఈ విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు. రెండు కేసుల్లో, జరిమానా విధిస్తూ డీలర్లకు నోటీసులు జారీచేస్తామని గౌలిగూడ- ఉస్మాన్‌గంజ్ ఏసీ(ఎస్‌టీ) తెలిపారు.

ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

[115] ఏసీ(ఎస్‌టీ)లు - అబిడ్స్, బషీర్‌బాగ్-I, బషీర్‌బాగ్ - నాంపల్లి, బోయినపల్లి- II, ఫతేనగర్, గౌలిగూడ- ఉస్మాన్‌గంజ్ హైదర్‌నగర్- I, హైదర్‌నగర్- II, హైదర్‌నగర్- III, జీడిమెట్ల- I, కీసర-II, మాదాపూర్- I, మాదాపూర్- II, మల్కాజ్‌గిరి-I, మల్కాజ్‌గిరి-II, మల్కాజ్‌గిరి-III, మారేడుపల్లి, మెహదీపట్నం-I, రాజేంద్రనగర్- I, రాజేంద్రనగర్-II, రామ్‌గోపాల్‌పేట, రాణీగంజ్, సరూర్‌నగర్- II, సరూర్‌నగర్- III, తార్నాక-I, తార్నాక-II.

[116] ఏసీ(ఎస్‌టీ) - బోయినపల్లి-II, మాదాపూర్-I మల్కాజ్‌గిరి-I.

[117] ఏసీ(ఎస్‌టీ) - మల్కాజ్‌గిరి-II మల్కాజ్‌గిరి-III.

[118] ఏసీ(ఎస్‌టీ)- బషిర్‌బాగ్-I, ఫతేనగర్, గౌలిగూడ-ఉస్మాన్‌గంజ్ , మల్కాజ్‌గిరి-I, తార్నాక-I.

[119] ఏసీ(ఎస్‌టీ) - అబిడ్స్, బషీర్‌బాగ్-నాంపల్లి, హైదర్‌నగర్-I, హైదర్‌నగర్-II, హైదర్‌నగర్-III, జీడిమెట్ల-I, కీసర-II, మాదాపూర్-II, రాజేంద్రనగర్-I, రాజేంద్రనగర్-II, రామ్ గోపాల్‌పేట-రాణిగంజ్, సరూర్‌నగర్-II, సరూర్‌నగర్-III, తార్నాక-II.

## 2.12 నోటిఫైడ్ వస్తువులను సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించినప్పుడు జరిమానా విధించకపోవడం

**నోటిఫైడ్ వస్తువులను సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించినప్పుడు ₹53.09 లక్షల జరిమానా విధించలేదు**

తెలంగాణ స్థానిక ప్రాంతాల్లోకి వచ్చే వస్తువులపై ప్రవేశ పన్ను చట్టం 2001 లోని సెక్షన్ 3(2) ప్రకారం, ఎవరైనా డీలరు నోటిఫై చేసిన వస్తువులను ఇతర రాష్ట్రాల నుండి స్థానిక ప్రాంతాలకు[120] తిరిగి అమ్మడం కోసం లేదా ఆ వస్తువులను ఇతర వస్తువుల తయారీలో వినియోగించడం లేదా అంతర్రాష్ట్ర వాణిజ్యం కోసం దిగుమతి చేసుకున్నపుడు వాటిపై పన్ను మినహాయింపు ఉంటుంది. తిరిగి అమ్మకం లేదా ఉత్పాదకాలుగా కాక వేరే విధంగా డీలరు ఆ వస్తువులను ఉపయోగిస్తే డీలరు ఆ వస్తువులను సొంతానికి వాడుకున్నట్లుగా పన్ను మదింపు అధికారికి తెలియజేసి పన్ను చెల్లించాలి. ఈ విధంగా పన్ను చెల్లించక పోతే పై చట్టంలోని సెక్షన్3(3) కింద డీలరు చెల్లించవలసిన పన్ను మొత్తానికి సమానమైన జరిమానా తో పాటు పన్ను చెల్లించాలి.

2016 నవంబరు[121] నుండి 2017 జూన్ మధ్య కాలానికి చెందిన ప్రవేశ పన్ను అసెస్‌మెంట్లను, రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2020 నవంబరు- 2022 ఫిబ్రవరి మధ్య). ఎనిమిది సర్కిళ్ళకు[122] చెందిన 12 కేసులలో డీలర్లు నోటిఫైడ్ వస్తువులను తిరిగి అమ్మకం లేదా తిరిగి అమ్మడం కోసం వస్తువుల తయారీలో ఉత్పాదకాలుగా కాక ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించారు. వీటిని గుర్తించిన తర్వాత, ఏఏలు ₹53.09 లక్షల ప్రవేశ పన్ను మాత్రమే విధించారు. నిబంధనల ప్రకారం ₹53.09 లక్షల జరిమానా విధించలేదు.

తొమ్మిది కేసుల్లో, ఐదు మంది ఏఏలు[123] ఈ విషయాన్ని పరిశీలించి సమాధానం సమర్పిస్తామని తెలిపారు. రెండు కేసుల్లో, ఇద్దరు ఏఏలు[124], అవసరమైన చర్య కోసం అసెస్‌మెంట్ దస్త్రాలను సంబంధిత జేసీ(ఎస్‌టీ)కి సమర్పిస్తామని తెలిపారు. ఒక కేసులో డీలరుకు నోటిసు జారీచేసి, సమాధానం తెలియజేస్తామని మదాపూర్- IV ఏసీ(ఎస్‌టీ) తెలిపారు.

ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

## 2.13 వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ)

వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) 2017 జూలై 1 నుండి అమలు చేస్తున్నారు. రాష్ట్ర పరిధిలో జరిపే వస్తువులు లేదా సేవల సరఫరా పై జీఎస్‌టీ విధిస్తారు (మానవ వినియోగం కోసం వాడే మద్యం, ఐదు నిర్దిష్ట పెట్రోలియం ఉత్పత్తులను[125] మినహాయించి). కేంద్రం (సీజీఎస్‌టీ), రాష్ట్రాలు (ఎస్‌జీఎస్‌టీ) / కేంద్ర పాలిత ప్రాంతాలు (యూటీజీఎస్‌టీ) విడివిడిగా లేదా ఉమ్మడిగా జీఎస్‌టీని విధిస్తాయి. ఇంతేకాక, అంతర్రాష్ట్ర వస్తువులు లేదా సేవల సరఫరాపై (దిగుమతులతో సహా) ఏకీకృత జీఎస్‌టీ (ఐజీఎస్‌టీ) విధిస్తారు. ఐజీఎస్‌టీ విధింపుపై పార్లమెంటుకు విశిష్ట అధికారం వుంది.

టీవ్యాట్ చట్టంలోని నిబంధనలపై రాష్ట్ర ప్రభుత్వానికి నియంత్రణాధికారం ఉంది. ఐతే, జీఎస్‌టీకి సంబంధించిన విషయాలపై సిఫారసులు చేయడం కోసం కేంద్ర, రాష్ట్రాల ప్రాతినిధ్యంతో ఏర్పాటు చేసిన వస్తు సేవల పన్ను మండలి (జీఎస్‌టీసీ) సిఫారసుల ఆధారంగా జీఎస్‌టీ కి సంబంధించిన నిబంధనలను కేంద్ర, రాష్ట్రాలు నియంత్రిస్తాయి. జీఎస్‌టీలో వివిధ పన్నులను కలుపుతూ తెలంగాణ రాష్ట్ర వస్తు సేవల పన్ను (టీజీఎస్‌టీ) చట్టం –

120 "స్థానిక ప్రాంతం" అంటే స్థానిక సంస్థ అధికార పరిధిలోకి వచ్చే ప్రాంతం అంటే మునిసిపల్ కార్పోరేషన్/ మునిసిపాలిటీలు/ కంటోన్మెంట్ బోర్డులు/పంచాయితీలు మొదలైనవి.

121 2016 నవంబరు 11.

122 ఏసీ(ఎస్‌టీ) – బషీర్‌బాగ్-నాంపల్లి, చార్మినార్, మాదాపూర్-IV, మల్కాజ్‌గిరి-II, మల్కాజ్‌గిరి-III, రాజేంద్రనగర్-I, రాజేంద్రనగర్-II, వనస్థలిపురం-II.

123 ఏసీ(ఎస్‌టీ) – బషీర్‌బాగ్,-నాంపల్లి, చార్మినార్, రాజేంద్రనగర్-I, రాజేంద్రనగర్-II వనస్థలిపురం-II.

124 ఏసీ(ఎస్‌టీ) – మల్కాజ్‌గిరి-II మల్కాజ్‌గిరి-III.

125 పెట్రోలియం ఉత్పత్తులు, ముడి చమురు, హై స్పీడ్ డీజిల్, పెట్రోలు, విమానాల ఇంధనం, సహజ వాయువు.

2017ను, తెలంగాణ రాష్ట్ర వస్తు సేవల పన్ను నియమావళి - 2017ను రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసింది (2017 జూన్).

జీఎస్‌టీకి సంబంధించిన ఐటీ సేవలను అందించడం కోసం భారత ప్రభుత్వం వస్తు సేవల పన్ను నెట్‌వర్క్‌ను (జీఎస్‌టీఎన్) ఒక ప్రయివేటు కంపెనీగా ఏర్పాటు చేసింది. తరువాత, జీఎస్‌టీఎన్ బోర్డు 2022 జూన్ 30న జరిగిన తన 49వ బోర్డు సమావేశంలో జీఎస్‌టీఎన్‌ని ప్రభుత్వ కంపెనీగా మార్చడాన్ని ఆమోదించింది. రిజిస్ట్రేషన్, పన్ను చెల్లింపు, రిటర్న్లు దాఖలు చేయడం లాంటి బహిర్ముఖ ఐటీ సేవలను (ఫ్రంట్ ఎండ్ ఐటీ సర్వీసులు) పన్ను చెల్లింపు దారులకు జీఎస్‌టీఎన్ అందిస్తుంది. అంతర్గత ఐటీ సేవల (బ్యాక్ ఎండ్ ఐటీ సర్వీసులు) లో రిజిస్ట్రేషన్ ఆమోదం, పన్ను చెల్లింపు దారుల వివరాల వీక్షణం, రిఫండులకు సంబంధించిన ప్రక్రియలను చేపట్టడం, ఎంఐఎస్ రిపోర్టులు మొదలైనవి ఉన్నాయి. అవసరమైన ఐటీ సహాయ వ్యవస్థలు అందుబాటులో లేని రాష్ట్రాలకు అంతర్గత ఐటీ సేవలను జీఎస్‌టీఎన్ అభివృద్ధి చేసింది. తెలంగాణ రాష్ట్రంతో కలిపి ఈ రాష్ట్రాలను మోడల్-II రాష్ట్రాలుగా పరిగణించారు. అంతర్గత వ్యవస్థలను వాటంతట అవే అభివృద్ధి చేసుకున్న రాష్ట్రాలను మోడల్-I రాష్ట్రాలుగా పరిగణించారు. జీఎస్‌టీ వసూళ్ళ కంప్యూటరీకరణ (ఆటోమేషన్) పూర్తయిన దృష్ట్యా, శాంపిల్ పరిశీలన నుండి అన్ని లావాదేవీలనూ సమగ్ర తనిఖీ చేసేలా ఆడిట్ నిర్వహణలో పరివర్తన రావాలి. ఇందుకోసం, ఆడిట్‌కు జీఎస్‌టీ సమాచారాన్ని తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. జీఎస్‌టీ సమాచారాన్ని అందుబాటులో ఉంచమని వాణిజ్య శాఖ కమీషనరుకు మహాగణకులు (ఆడిట్) లేఖ వ్రాసారు (2018 మే, నవంబరు). సమాచారాన్ని అందుబాటులో ఉంచడంపై జీఎస్‌టీ అమలు మండలి (జీఎస్‌టీఐసీ) తీసుకున్న నిర్ణయం ఆధారంగా వాణిజ్య పన్నుల శాఖ బ్యాక్ ఎండ్ సిస్టంను అందుబాటులో ఉంచమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులకు లేఖలు వ్రాయడం జరిగింది (2020 అక్టోబరు). 2020 నవంబరులో తిరిగి గుర్తు చేయడమైంది. ఐతే, ఇప్పటి వరకు సమాచారాన్ని గ్రహించేందుకు అనుమతించలేదు (2023 ఫిబ్రవరి). ప్రత్యేక విషయంపై నియమపాలన తనిఖీల (ఎస్ఎస్‌సీఏలు) కోసం నియోగించిన ఆడిట్ అధికారులకు జీఎస్‌టీ పోర్టల్ లాగిన్‌ను వారి కార్యాలయంలో అందిస్తామని, వాణిజ్య పన్నుల కమీషనరు తెలిపారు (2021 జనవరి). అందువల్ల, దూరంగా ఉన్నప్పుడు అటువంటి అవకాశం ఇవ్వమని తెలిపారు. ఆ విధంగా, ఎస్ఎస్‌సీఏలను నిర్వహించడం కోసం జీఎస్‌టీ పోర్టల్‌కు సంబంధించి పరిమిత అనుమతి మాత్రమే ఇచ్చారు. జీఎస్‌టీ ఆదాయంపై తనిఖీ దానివరకే పరిమితం చేయడం జరిగింది.

## 2.14 'జీఎస్‌టీ చెల్లింపులు, రిటర్న్ల దాఖలుపై వాణిజ్య పన్నుల శాఖ పర్యవేక్షణ' పై ప్రత్యేక నియమపాలన తనిఖీ (దశ-I)

### 2.14.1 పరిచయం

కేంద్రం, రాష్ట్రాలు విధించి వసూలు చేసే వివిధ పన్నుల స్థానంలో వస్తు,సేవల పన్ను (జీఎస్‌టీ)ను ప్రవేశపెట్టారు. 01 జూలై 2017 నుండి అమలులోకి వచ్చిన జీఎస్‌టీ వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరాపై గమ్యం-ఆధారిత వినియోగ పన్ను, ప్రతీ విలువ జోడింపుపై విధిస్తారు. కేంద్రం, రాష్ట్రాలు ఏకకాలంలో ఉమ్మడి పన్ను ఆధారంగా జీఎస్‌టీని విధిస్తాయి. కేంద్ర జీఎస్‌టీ (సీజీఎస్‌టీ), రాష్ట్ర జీఎస్‌టీ (ఎస్‌జీఎస్‌టీ)/కేంద్రపాలిత ప్రాంత జీఎస్‌టీ (యూజీఎస్‌టీ)లను అయా రాష్ట్రాల లోపల సరఫరాలపై విధిస్తారు. ఏకీకృత జీఎస్‌టీ (ఐజీఎస్‌టీ)ని అంతర్రాష్ట్ర సరఫరాలపై విధిస్తారు.

తెలంగాణ జీఎస్‌టీ చట్టం 2017 (టీజీఎస్‌టీ చట్టం లేదా చట్టం)లోని సెక్షన్ 59, జీఎస్‌టీని స్వీయ-అంచనా-ఆధారిత పన్నుగా నిర్దేశించింది. దీని ద్వారా పన్ను బాధ్యతను లెక్కించడం, లెక్కించిన పన్నును చెల్లించడం, రిటర్న్లను దాఖలు చేయడం వంటి బాధ్యతలు పన్ను చెల్లింపుదారులపై ఉంటాయి. జీఎస్‌టీ రిటర్న్లను సాధారణ జీఎస్‌టీ పోర్టల్‌లో క్రమం తప్పకుండా ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి. లేని పక్షంలో జరిమానాలు చెల్లించవలసి ఉంటుంది. నిర్దిష్ట పన్ను వ్యవధిలో వ్యాపారానికి పన్ను బాధ్యత లేనప్పటికీ, తప్పనిసరిగా నిల్ రిటర్న్ను దాఖలు చేయాలి. ఇంతేకాక, చట్టంలోని సెక్షన్ 61, తెలంగాణ జీఎస్‌టీ నియమావళి, 2017 (టీజీఎస్‌టీ

నియమావళి)లోని నియమం 99 ప్రకారం, నిర్దిష్ట అధికారి, పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన రిటర్ను సంబంధిత వివరాలను పరిశీలించవచ్చు. పన్ను చెల్లింపుదారులకు వ్యత్యాసాలను తెలియజేయవచ్చు, వివరణ కోరవచ్చు.

ఈ కొత్త పన్ను విధానంలో పన్నును అమలు చేయడం కోసం ఊహించిన నియంత్రణ యంత్రాంగం, తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ (డిపార్ట్‌మెంట్) పర్యవేక్షణ యంత్రాంగాల ప్రాముఖ్యతలను పరిగణలోకి తీసుకుని ఈ ప్రత్యేక నియమపాలన తనిఖీ (ఎస్ఎస్‌సీఎ)ని చేపట్టడమైంది.

### 2.14.2 తనిఖీ లక్ష్యాలు

ఈ ఆడిట్ జీఎస్‌టీ విధానం కింద పన్ను అమలుకు సంబంధించి డిపార్ట్‌మెంట్ అవలంభించిన పద్ధతులు, విధానాల సమర్ధత, ప్రభావాలపై హామీని అందించడం కోసం చేపట్టడమైంది. 'జీఎస్‌టీ చెల్లింపులు, రిటర్ను దాఖలుపై డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణ' ఆడిట్, ఈ కింది ఆడిట్ లక్ష్యాలతో హామీని పొందడం కోసం చేపట్టడమైంది:

(i) పన్ను అమలును సమర్ధవంతంగా పరిశీలించేందుకు నియమాలు, విధానాలు రూపొందించారా, వాటిని పన్ను చెల్లింపుదారులు విధిగా పాటిస్తున్నారా;

(ii) సర్కిళ్ళ పరిశీలనా విధానాలు, అంతర్గత ఆడిట్, ఇతరత్రా అమలు చేసే విధులు తగినంతగా, ప్రభావవంతంగా ఉన్నాయా.

### 2.14.3 ఆడిట్ పద్ధతి, పరిధి

ఈ ఎస్ఎస్‌సీఎ ప్రధానంగా డేటా విశ్లేషణ ఆధారంగా నిర్వహించడమైంది. తనిఖీ 2017 జూలై నుండి 2018 మార్చి మధ్యకాలానికి సంబంధించి పన్ను అమలులో నష్టం కలగడానికి అవకాశమున్న పరిస్థితులను ప్రముఖంగా తీసుకోవడమైంది. డేటా విశ్లేషణ ద్వారా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్, పన్ను చెల్లింపు, రిజిస్ట్రేషన్, రిటర్ను దాఖలు డొమైన్‌లలో 14 వ్యత్యాసాలను గుర్తించడమైంది. ***పరిమిత తనిఖీ***[126] ద్వారా ఇటువంటి వ్యత్యాసాలను విచారించడమైంది. ఈ వ్యత్యాసాలను డిపార్ట్‌మెంట్‌లోని సంబంధిత అధికార డివిజన్లకు తెలియజేయడమైంది. గుర్తించిన వ్యత్యాసాలపై ఈ డివిజన్లు తీసుకున్న చర్యలను క్షేత్ర పర్యటనతో సంబంధం లేకుండా నిర్ధారించుకోవడమైంది. ఈ పరిమిత తనిఖీకి కొనసాగింపుగా, అధికార పరిధి కలిగిన క్షేత్ర కార్యాలయాలలో అందుబాటులో ఉన్న రికార్డుల పరిశీలన కోసం క్షేత్ర పర్యటనలతో కూడిన వివరణాత్మక ఆడిట్ ను చేపట్టడమైంది. పన్ను చెల్లింపుదారుల సమాచారం/డాక్యుమెంట్లను (అంటే, రిజిస్ట్రేషన్, పన్ను చెల్లింపు, రిటర్నులు, డిపార్ట్‌మెంట్ ఇతర విధులు) పరిశీలించడం కోసం సాధ్యమైనంత వరకు రిటర్నులు, సంబంధిత పత్రాలు, సమాచారాలను డిపార్ట్‌మెంట్ బ్యాక్-ఎండ్ సిస్టం ద్వారా పొందడం జరిగింది. ***వివరణాత్మక ఆడిట్ లో*** సంబంధిత క్షేత్ర కార్యాలయాల ద్వారా ఇన్వాయిస్‌ల వంటి సూక్ష్మ రికార్డులను పొందడం కూడా ఉంటుంది. ఇంతేకాక, రిటర్నుల పరిశీలన వంటి డిపార్ట్‌మెంట్ కార్యాలయాల పన్ను అమలు విధులను కూడా ఎంపిక చేసిన సర్కిళ్ళలో సమీక్షించడం జరిగింది.

డిపార్ట్‌మెంట్ ద్వారా రిటర్నుల పరిశీలన, పన్ను చెల్లింపుదారుల రికార్డుల తనిఖీపై సమీక్ష 2017 జూలై నుండి 2018 మార్చి కాలానికి సంబంధించి చేపట్టడమైంది. ఐతే ఎంపిక చేసిన సర్కిళ్ళ విధుల తనిఖీ 2017 జూలై నుండి 2021 మార్చి కాలానికి సంబంధించి చేపట్టడమైంది. ఎస్ఎస్‌సీఎ రాష్ట్ర పరిధిలో ఉన్న పన్ను చెల్లింపుదారులకు మాత్రమే వర్తిస్తుంది. క్షేత్ర స్థాయి తనిఖీ 2022 జూన్ నుండి 2022 ఆగస్టు వరకు నిర్వహించడమైంది.

ఈ ఎస్ఎస్‌సీఎ ప్రారంభ సమావేశం 2022 ఫిబ్రవరి 24న తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కమీషనరు, ఇతర అధికారులతో నిర్వహించడమైంది. దీనిలో ఆడిట్ లక్ష్యాలు, నమూనా, ఆడిట్ పరిధి, పద్ధతి గురించి చర్చించడమైంది. ఈ ఎస్ఎస్‌సీఎ పై ముసాయిదా నివేదికను డిపార్ట్‌మెంట్‌కు, ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి)

---

[126] పరిమిత ఆడిట్‌లో ఆర్థిక నివేదికలకు సంబంధించిన లెడ్జర్ పద్దులు, ఇన్వాయిస్‌లు, ఒప్పందాలు మొదలైన పన్ను చెల్లింపుదారుల ముఖ్యమైన రికార్డులను కోరడం కూడా ఉండదు.

పంపడమైంది. ఇప్పటి వరకు (2023 ఏప్రిల్) అందుకున్న సమాధానాలను సంబంధిత పేరాల్లో తగిన విధంగా పొందుపరచడమైంది. 2023 జూన్ 13న జరిగిన ముగింపు సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ కమీషనరుతో ఆడిట్‌లో కనుగొన్న విషయాలను చర్చించడమైంది.

### 2.14.4 ఆడిట్ నమూనా

ప్రణాళిక, సమర్థవంతమైన ఆడిట్ స్వభావం, పరిధిని నిర్ణయించడం కోసం డేటా ఆధారిత విధానాన్ని అనుసరించడమైంది. ఈ ఎస్ఎస్‌సీఎ కోసం ఎంచుకున్న నమూనా, క్షేత్ర పర్యటనలు లేని పరిమిత తనిఖీ కోసం చేసిన డేటా విశ్లేషణ ద్వారా గుర్తించిన వ్యత్యాసాల సముదాయాన్ని కలిగి ఉంటుంది; వివరణాత్మక తనిఖీ కోసం తీసుకున్న పన్ను చెల్లింపుదారుల నమూనాలో క్షేత్ర పర్యటనలు, డిపార్ట్‌మెంట్ కార్యాలయాల్లోని పన్ను చెల్లింపుదారుల రికార్డుల పరిశీలనలు ఉంటాయి; సర్కిళ్ళ నమూనాను సర్కిళ్ళ పన్ను అమలు విధులను అంచనావేయడం కోసం తీసుకోవడమైంది.

ఈ ఎస్ఎస్‌సీఎలో కింది విధంగా మూడు ప్రత్యేక భాగాలు ఉన్నాయి:

**(i) పార్ట్ I- సర్కిళ్ళు / వ్యూహాత్మక పన్ను చెల్లింపుదారుల యూనిట్ల (ఎస్‌టీయూలు) ఆడిట్**

సవివరమైన ఆడిట్ కోసం ఎంపిక చేసిన ఒకటి కంటే ఎక్కువ నమూనా కేసులపై అధికార పరిధి కలిగి ఉన్న 15 సర్కిళ్ళు/ఎస్‌టీయూలను వాటి పర్యవేక్షణ విధుల మూల్యాంకనం కోసం పరిగణించడమైంది.

**(ii) పార్ట్ II -పరిమిత తనిఖీ**

డిపార్ట్‌మెంట్ పరిశీలన విధానంలోని సమర్థత, ప్రభావాలను మూల్యాంకనం చేయడం కోసం డేటా విశ్లేషణ ద్వారా రిటర్నుల మధ్య అసమానతలు, అధిక-విలువ లేదా అధిక నష్ట భయ నియమ వ్యత్యాసాలను గుర్తించడం ద్వారా పరిమిత తనిఖీ కోసం నమూనాను ఎంపిక చేయడమైంది. తదనుగుణంగా, ఈ ఎస్ఎస్‌సీఎ కింద పరిమిత తనిఖీ కోసం 407 వ్యత్యాసాలను ఎంపిక చేయడమైంది.

**(iii) పార్ట్ III-వివరణాత్మక తనిఖీ**

పన్ను చెల్లింపుదారులు ఎంతమేరకు పన్ను బాధ్యతను పూర్తిచేసారో అంచనా వేయడం కోసం సర్కిళ్ళలోని పన్ను చెల్లింపుదారుల రికార్డులను పొందడం ద్వారా ఈ తనిఖీ చేపట్టడమైంది. ఐటీసీ క్లెయిం చేయడంలో అసమతుల్యత, చెల్లించని పన్ను బాధ్యత, మొత్తం టర్నోవరుతో మినహాయించిన టర్నోవరు వ్యత్యాసం, సక్రమంగా లేని ఐటీసి రివర్సల్ వంటి నష్ట భయ ప్రమాణాల ఆధారంగా వివరణాత్మక తనిఖీ కోసం పన్ను చెల్లంపుదారుల నమూనాను ఎంపిక చేయడమైంది. వివరణాత్మక తనిఖీ కోసం ఎంపిక చేసిన 50 మంది పన్ను చెల్లింపుదారుల[127]లో పెద్ద మధ్యస్థ, చిన్నశ్రేణి పన్ను చెల్లంపుదారులతో పాటు యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన పన్ను చెల్లింపుదారులు ఉన్నారు.

పరిమిత తనిఖీ, వివరణాత్మక తనిఖీ, ఈ ఎస్ఎస్‌సీఎ కోసం ఎంపిక చేసిన సర్కిళ్ళ తనిఖీల నమూనా వివరాలు ***అనుబంధం-2.1(ఎ)(బి)&(సి)*** లో ఇవ్వడమైంది.

### 2.14.5 ఆడిట్ ప్రమాణీకంగా తీసుకున్న అంశాలు

ఆడిట్ ప్రమాణాల మూలం సీజీఎస్‌టీ/ఎస్‌జీఎస్టీ చట్టం, ఐజీఎస్‌టీ చట్టం, వాటిని అనుసరించి రూపొందించిన నియమాలలోని నిబంధనలను కలిగి ఉంటుంది. ముఖ్యమైన నిబంధనలను ఈ కింది **పట్టికలో** ఇవ్వడమైంది.

[127] అధికార పరిధిలో విస్తృతంగా మారుతున్న పన్ను చెల్లింపుదారుల ఆర్థిక స్థితిని పరిగణలోకి తీసుకుని వర్గీకరణ కోసం ఏకరీతి పద్ధతిని కలిగి ఉండడం కోసం ఆర్థిక స్థితి ఆధారంగా పన్ను చెల్లింపుదారుల వర్గీకరణను పెద్ద, మధ్యస్థ, చిన్న పన్ను చెల్లింపుదారులగా తీసుకోవడమైంది. నష్ట భయం ఆధారంగా 60:30:10 నిష్పత్తిలో పెద్ద, మధ్యస్థ, చిన్న వర్గాల నుండి నమూనా పరిమాణం లో ఎనభై శాతం. ఎంపిక చేయడమైంది. నమూనా పరిమాణంలో మిగిలిన 20 శాతాన్ని, వర్గీకరించిన యాదృచ్ఛిక నమూనా ఆధారంగా ఎంపిక చేయడమైంది.

పట్టిక 2.8: ప్రామాణికాంశాల మూలం

| క్రమ సంఖ్య | విషయం | చట్టం, నియమాలు |
|---|---|---|
| 1 | విధింపు, వసూలు | టీజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్-9 |
| 2 | రివర్స్ ఛార్జ్ మెకానిజం | టీజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 9(3), ఐజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 5(3) |
| 3 | ఐటీసీని ఉపయోగించడం, వినియోగించడం | టీజీఎస్టీ చట్టం, 2017 లోని అధ్యాయం V కింద సెక్షన్లు 16 నుండి 21; టీజీఎస్టీ నియమావళి, 2017 లోని అధ్యాయం V కింద నియమాలు 36 నుండి 45 |
| 4 | రిజిస్ట్రేషన్లు | టీజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 22 నుండి 25 వరకు; టీజీఎస్టీ నియమావళి, 2017 లోని నియమాలు 8 నుండి 26 వరకు |
| 5 | సరఫరాలు | టీజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 7 నుండి 8 వరకు. చట్టంలోని షెడ్యూళ్ళు I, II III |
| 6 | సరఫరా స్థలం | ఐజీఎస్టీ చట్టం లోని సెక్షన్ 10 నుండి13 వరకు |
| 7 | సరఫరా సమయం | టీజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 12 నుండి 14 వరకు |
| 8 | సరఫరాల మూల్యాంకనం | టీజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 15; టీజీఎస్టీ నియమావళి, 2017 లోని నియమాలు 27 నుండి 34 వరకు |
| 9 | పన్ను చెల్లింపు | టీజీఎస్టీ చట్టం, 2017 లోని అధ్యాయం X కింద సెక్షన్లు 49 నుండి 53 వరకు; టీజీఎస్టీ నియమావళి, 2017 లోని అధ్యాయం IX కింద నియమాలు 85 నుండి 88ఎ వరకు |
| 10 | జీఎస్టీ రిటర్నుల దాఖలు | టీజీఎస్టీ చట్టం, 2017 లోని అధ్యాయం IX కింద సెక్షన్లు 37 నుండి 47 వరకు; టీజీఎస్టీ నియమావళి, 2017 లోని పార్ట్ బి అధ్యాయం VIII కింద నియమాలు 59 నుండి 68 వరకు, 80 నుండి 81 వరకు రిటర్నుల ఫార్మాట్‌ను నిర్దేశిస్తాయి |
| 11 | శూన్య విలువ సరఫరాలు | ఐజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 8 |
| 12 | విలువకట్టడం, ఆడిట్ విధులు | టీజీఎస్టీ చట్టం, 2017 లోని అధ్యాయం XII & XIII కింద సెక్షన్లు 61, 62, 65, 66; టీజీఎస్టీ నియమావళి, 2017 లోని అధ్యాయం XI కింద నియమాలు 99 నుండి 102 వరకు |

ఇంతేకాక, రిటర్నుల దాఖలుకు సంబంధించి పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ కేంద్ర మండలి (సీబీఐసీ)/రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్య పన్నుల శాఖ జారీ చేసిన ఉత్తర్వులు, సర్క్యులర్లు, వివిధ రిటర్నులను దాఖలు చేయడానికి గడువు తేదీలను తెలియజేయడం, రిటర్నులు దాఖలు చేయడానికి గడువు తేదీలను పొడిగించడం, వస్తువులు మరియు సేవలపై పన్ను రేట్లు, ఐటీసీని పొందడం మరియు ఉపయోగించడం, రిటర్నుల పరిశీలన మరియు పన్ను అమలును పర్యవేక్షించడం, రిటర్నుల దాఖలు, రిటర్నుల పరిశీలన, రిజిస్ట్రేషన్ల రద్దు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ అనలిటిక్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ (డీజీఏఆర్ఎం) రిపోర్టుల పరిశీలనలు మొదలైన వివిధ విషయాలకు సంబంధించిన వాటిపై డిపార్ట్‌మెంటు అధికారులకు సూచనలు కలిగి ఉన్న నిర్ణీత నిర్వహణ విధానాలు (ఎస్ఓపీ)లు కూడా ఆడిట్ ప్రమాణాలలో భాగంగా ఉంటాయి.

### ఆడిట్‌లో గుర్తించిన అంశాలు

### 2.14.6 రిటర్నుల దాఖలులో పొరపాట్లు

#### *2.14.6.1 రిటర్నుల దాఖలులో ధోరణులు*

రాష్ట్ర పరిధిలో రిటర్నుల ధోరణులను విశ్లేషించడం కోసం 2017-18 నుండి 2020-21 వరకూ గడువు తేదీలు, గడువు తేదీల తరువాత దాఖలు చేసిన జీఎస్టీఆర్ 1, జీఎస్టీఆర్ 3బి రిటర్నులకు సంబందించిన సమాచారాన్ని అందజేయమని డిపార్ట్‌మెంటును అభ్యర్థించడమైనది (2023 ఏప్రిల్). ఐతే, సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

### 2.14.6.2 రిటర్నుల సమర్పణపై పర్యవేక్షణ యంత్రాంగం లోని లోపాలు

నమూనాగా తీసుకున్న 15 సర్కిళ్ళు/ఎస్‌టీయూలకు గాను సికిందరాబాదు ఎస్‌టీయూ-1 లో రిటర్ను దాఖలుపై పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఆడిట్ పరిశీలించలేకపోయింది. సర్కిల్ స్థాయిలో అటువంటి రిపోర్టింగ్ యంత్రాంగం అందుబాటులో లేదని ఆడిట్‌కు రికార్డులు లేదా డేటాను అందజేయలేదు. ఈ సమాచారం/డేటాను రాష్ట్ర పన్నుల కమీషనురు నుండి పొందవచ్చునని తెలిపారు. ఈ విషయాన్ని తెలంగాణ వాణిజ్య పన్నుల కమీషనరుకు తెలియజేసినప్పటికీ (2022 జూలై) 2023 ఏప్రిల్ నాటికి తదుపరి సమాచారం/డేటా ఏదీ అందలేదు.

10[128] సర్కిళ్ళు/ఎస్‌టీయూలలో రిటర్నులు సమర్పించని వారి నుండి డిమాండు వసూలు చేసేందుకు పర్యవేక్షణ యంత్రాంగం లోపించింది. వీటిపై, ఉత్తమ తీర్పు పన్ను మదింపు కింద ఏఎస్ఎంటీ-13[129] ప్రక్రియ ప్రారంభించారు. ఏఎస్ఎంటీ-13 లో ఉన్న మొత్తం ₹439.66 కోట్లు కాగా, ₹38.63 కోట్లు వసూలు అయింది. ₹401.03 కోట్లు మొత్తం వసూలు కావలసి ఉంది.

### 2.14.6.3 రిటర్నులు ఆలస్యంగా దాఖలు చేసినవారు, దాఖలు చేయని వారిపై చర్యలు తీసుకోకపోవడం

**ఎ. రాష్ట్ర స్థాయిలో మొత్తం స్థితి**

రాష్ట్ర స్థాయిలో పరిస్థితిని విశ్లేషించడం కోసం 2017-18 నుండి 2020-21 కాలవ్యవధికి చెందిన గుర్తించిన ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేసిన వారి సంఖ్య, జీఎస్‌టీఆర్-3ఏ[130] జారీ చేసిన కేసుల సంఖ్య, జీఎస్‌టీఆర్-3ఏ అనుసరించి రిటర్నులు దాఖలు చేసిన సంఖ్య, డిపార్ట్‌మెంట్ ఉత్తమ తీర్పు పన్ను మదింపు (ఏఎస్ఎంటీ-13) చేపట్టిన కేసులు, వాటిపై చేపట్టిన తదనంతర చర్యలతోపాటు రిటర్నులు సమర్పించని వివరాలు మొదలైన వాటిపై సమాచారం సమర్పించమని డిపార్ట్‌మెంట్‌ను 2023 ఏప్రిల్ లో కోరడమైంది. ఐతే, సమాచారం సమర్పించలేదు (2023 ఏప్రిల్).

**బి. సర్కిల్ ఆడిట్ ఫలితాలు**

టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 46, టీజీఎస్‌టీ నియమావళిలోని నియమం 68, పన్ను చెల్లింపుదారుడు గడువు తేదీలోపు రిటర్నును దాఖలు చేయడంలో విఫలమైతే, 15 రోజుల్లోగా రిటర్నును దాఖలు చేయమని ఫారమ్ జీఎస్‌టీఆర్-3ఎ లో నోటీసు జారీచేయాలని నిర్దేశిస్తాయి. అటువంటి నోటీసు అందుకున్న తర్వాత కూడా పన్ను చెల్లింపుదారు రిటర్నులను దాఖలు చేయడంలో విఫలమైతే, సంబంధిత అధికారులు అందుబాటులో ఉన్న లేదా సేకరించిన అన్ని సంబంధిత అంశాలను పరిగణలోకి తీసుకుని ఆ వ్యక్తి పన్ను బాధ్యతను, వారి తీర్పు మేరకు పన్ను అంచనావేసి ఫారమ్ ఏఎస్ఎంటీ-13లో అసెస్‌మెంట్ ఉత్తరును జారీచేయవచ్చు. రిటర్నులను దాఖలు చేయడం, పన్ను చెల్లింపుకు సంబంధించిన అంశం. రెండు చర్యలకు గడువు తేదీ ఒక్కటే. రిటర్ను దాఖలు చేయనివారి విషయంలో పన్ను/జరిమానా చెల్లించక పోవడమనే ప్రమాదాన్ని ఇది సూచిస్తుంది.

**(i) రిటర్ను దాఖలు చేయని వారి స్థితి**

సర్కిల్ పనితీరు తనిఖీ సమయంలో, నమూనాగా తీసుకున్న 15 సర్కిళ్ళు/ఎస్‌టీయూలకు గానూ 10[131] లో 2017-18 నుండి 2020-21 మధ్య కాలంలో ఆలస్యంగా దాఖలు చేసిన / అసలు దాఖలు చేయని 18,922 కేసులను గుర్తించడమైంది.

---

[128] అబిడ్స్ ఎస్‌టీయూ-1, అబిడ్స్ ఎస్‌టీయూ-2, బేగంపేట, ముషీరాబాద్, హైదరాబాద్ (గ్రామీణ) ఎస్‌టీయూ-1, హైదరాబాద్ ఎస్‌టీయూ-2 జూబ్లిహిల్స్-1, జూబ్లిహిల్స్-2, పంజాగుట్ట ఎస్‌టీయూ-1, పంజాగుట్ట ఎస్‌టీయూ-2.

[129] పన్ను చెల్లింపుదారులు జీఎస్‌టీఆర్-3ఎ నోటీసులకు స్పందించని సందర్భాల్లో ఉత్తమ తీర్పు పన్ను మదింపు ఉత్తర్వు అమలుచేస్తారు.

[130] జీఎస్‌టీ రిటర్నులు దాఖలు చేయని ఎగవేతదారులకు జారీచేసే నోటీసు.

[131] అబిడ్స్ ఎస్‌టీయూ-1, అబిడ్స్ ఎస్‌టీయూ-2, బేగంపేట, ముషీరాబాద్, హైదరాబాద్ (గ్రామీణ) ఎస్‌టీయూ-1, హైదరాబాద్ ఎస్‌టీయూ-2, జూబ్లిహిల్స్-1, జూబ్లిహిల్స్-2, పంజాగుట్ట ఎస్‌టీయూ-1, పంజాగుట్ట ఎస్‌టీయూ-2.

సర్కిళ్ళు అందించిన సమాచారం ప్రకారం, మూడు సర్కిళ్ళ[132]లో అసలు దాఖలు చేయని/ఆలస్యంగా దాఖలు చేసినవారు లేరు. సికిందరాబాదు ఎస్‌టీయూ-1, అవసరమైన సమాచారం అందించలేదు, అవసరమైన సమాచారాన్ని వాణిజ్య పన్నుల కమీషనరు కార్యాలయం నుండి పొందాలని తెలిపారు. రిటర్ను దాఖలు చేయని వారికి సంబంధించి అధికారి లాగిన్‌లో ఎటువంటి సమాచారం అందుబాటులో లేదని నారాయణగూడ-ఎంజె మార్కెట్ సర్కిల్ తెలిపింది.

ఈ పది సర్కిళ్ళలో మొత్తం 18,922 రిటర్ను దాఖలు చేయని కేసులను గుర్తించినప్పటికీ, 18,070 కేసుల్లో మాత్రమే ఫారమ్ జీఎస్‌టీఆర్-3ఎలో నోటీసులు జారీచేసారు. మిగిలిన 852 కేసుల్లో (4.5 శాతం) నోటీసులు జారీచేయలేదు. ఈ 852 కేసుల్లో సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఫారమ్ జీఎస్‌టీఆర్-3ఎ లో నోటీసులు జారీచేసిన 18,070 కేసులకు గానూ 8,732 కేసుల్లో (48.32 శాతం) మాత్రమే పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేసారు. మిగిలిన 9,338 కేసుల్లో (51.68 శాతం) ఫారమ్ జీఎస్‌టీఆర్-3ఎ నోటీసులు జారీచేసినప్పటికీ పన్ను చెల్లింపుదారులు సరైన రిటర్నులను దాఖలు చేయలేదు.

**(ii) అధికారి లాగిన్‌లో రిటర్ను ఎగవేతదారుల సమాచారం అందుబాటులో లేకపోవడం**

రిటర్ను దాఖలు చేయని వారి సమాచారం సమర్పించమని కోరినప్పుడు (2022 జూన్) జీఎస్‌టీ పోర్టల్ నుండి ఫారమ్ జీఎస్‌టీఆర్-3ఎలో రిటర్ను సమర్పించని వారి కోసం నోటిసులు రూపొందించి, రిటర్ను ఎగవేతదారులుగా పన్ను చెల్లింపుదారులకు తెలియజేసినట్లు నారాయణగూడ ఎంజే మార్కెట్ సహాయ కమీషనరు (ఎసీ) తదనుగుణంగా పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేసిన తరువాత సిస్టమ్ నుండి నోటిసులు తొలగించినట్లుగా తెలిపారు. రిటర్ను ఎగవేతదారుల ఆలస్య రుసుము వసూలుకు సంబంధించి అధికారి లాగిన్‌లో ఎటువంటి సమాచారం అందుబాటులో లేనందున రిటర్ను ఎగవేతదారులకు సంబంధించి సర్కిల్ కార్యాలయం ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టలేదని కూడా సహాయ కమీషనరు తెలిపారు.

ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో డిపార్ట్‌మెంట్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు (2023 ఏప్రిల్).

**(iii) బకాయిలు వసూలు చేయడానికి తగినన్ని ప్రయత్నాలు చేయకపోవడం**

సెక్షన్ 78 ప్రకారం, ఈ చట్టం కింద ఆమోదించిన ఉత్తర్వును అనుసరించి పన్ను విధించదగిన వ్యక్తి చెల్లించాల్సిన ఏదైనా మొత్తాన్ని, ఆ వ్యక్తి, అటువంటి ఉత్తర్వు జారీచేసిన తేదీ నుండి మూడు నెలల వ్యవధిలోగా చెల్లించాలి. అలా చెల్లించకపోతే వసూలు చర్యలు ప్రారంభమౌతాయి. ప్రభుత్వ ప్రయోజనాల దృష్ట్యా కొన్ని ప్రత్యేక పరిస్థితులలో కాలవ్యవధి మూడు నెలల కంటే తక్కువగా ఉండవచ్చు.

2017-18 నుండి 2020-21 మధ్య 10 సర్కిళ్ళ పరిధి లో 9,338 కేసుల్లో జీఎస్‌టీఆర్-3ఎ నోటిసులు జారీ చేసినప్పటికీ, 397 కేసుల్లో మాత్రమే ఏఎస్ఎంటీ-13 కింద మదింపు ఉత్తర్వులు జారీచేసారు. పన్ను చెల్లింపుదారులు నిర్ణీత సమయంలో తమ రిటర్నులను దాఖలు చేయనప్పటికీ 8,941 కేసుల్లో (96 శాతం) నోటిసులు జారీ చేయలేదు.

ఏడు సర్కిళ్ళ[133] పరిధిలో ₹439.66 కోట్ల మొత్తానికి ఏఎస్ఎంటీ 13 జారీచేసిన 397 కేసులకు గానూ, 339 కేసుల్లో పన్ను చెల్లింపుదారులు రిటర్నులు దాఖలు చేయడం, వడ్డీ, జరిమానా చెల్లించిన తరువాత పన్ను అధికారులు తదుపరి చర్యలను ఉపసంహరించుకున్నారు. ఐతే, మిగిలిన 58 కేసులకు సంబంధించి తీసుకున్న చర్యల వివరాలను డిపార్ట్‌మెంట్ సమర్పించలేదు. మదింపు చేసిన మొత్తం ₹439.66 కోట్లకు గాను, ₹38.63 కోట్లు వసూలు చేసారు. మిగిలిన మొత్తం ₹401.03 కోట్లు వసూలు చేయలేదు.

[132] బేగంపేట ఎస్‌టీయూ-1, బేగంపేట ఎస్‌టీయూ-2, మాదాపూర్-3 సర్కిల్.

[133] అబిడ్స్ ఎస్‌టీయూ-1, అబిడ్స్ ఎస్‌టీయూ-2, ముషీరాబాద్, జూబ్లిహిల్స్-1, జూబ్లిహిల్స్-2, హైదరాబాద్ (గ్రామీణ) ఎస్‌టీయూ-2, హైదరాబాద్ (గ్రామీణ) ఎస్‌టీయూ-3.

**రెండు కేసుల గురించి ఈ దిగువ చర్చించడమైంది:**

- పంజాగుట్ట డివిజన్ పరిధిలోని జూబ్లీహిల్స్-1 సర్కిల్ లో 58 కేసుల్లో ఏఎస్ఎంటీ-13 జారీ చేసినప్పటికీ, పన్ను చెల్లింపుదారులు పన్ను చెల్లించనప్పటికీ డీఆర్సీ-07[134] జారీ చేయలేదని, వసూలు చర్యలు ప్రారంభించలేదని ఆడిట్ గమనించింది. ఈ కేసుల్లో మొత్తం నగదు విలువ ₹42.42 కోట్లు.
- పంజాగుట్ట డివిజన్ పరిధిలోని జూబ్లీహిల్స్-2 సర్కిల్ లో, ఏఎస్ఎంటీ-13 ఉపసంహరించుకున్న 287 కేసుల్లో, మదింపు చేసిన ₹385.41 కోట్ల పన్నుకు గాను ₹34.45 కోట్లు వసూలు అయ్యాయి. మిగిలిన మొత్తం ₹350.96 కోట్ల వసూలు పెండింగ్‌లో ఉన్నట్లుగా ఆడిట్ గమనించింది.

ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో డిపార్ట్‌మెంట్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు (2023 ఏప్రిల్).

### *2.14.6.4* రిటర్నుల పరిశీలనను ప్రారంభించకపోవడం

**ఎ. రాష్ట్ర స్థాయిలో మొత్తం స్థితి**

రాష్ట్ర స్థాయిలో రిటర్నుల పరిశీలన వేగం, తదుపరి చర్యలను పరిశీలించడం కోసం 2017-18 నుండి 2020-21 వ్యవధికి సంబంధించి పరిశీలించాల్సిన మొత్తం రిటర్నుల సంఖ్య, వాస్తవంగా పరిశీలించిన రిటర్నుల సంఖ్య, ఏఎస్ఎంటీ-10/ఎస్‌సీఎన్ (డీఆర్సీ-1) జారీచేసిన కేసుల సంఖ్య, పన్ను చెల్లింపుదారులు అంగీకరించిన వ్యత్యాసాల కేసులు మొదలైన వాటికి సంబంధించిన సమాచారాన్ని అందించమని డిపార్ట్‌మెంట్‌ను అభ్యర్థించడం జరిగింది (2023 ఏప్రిల్). ఐతే సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

**బి. సర్కిల్ ఆడిట్ ఫలితాలు**

టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 61, టీజీఎస్‌టీ నియమావళిలోని నియమం 99, సంబంధిత అధికారి రిటర్నును, రిటర్నులోని ఖచ్చితత్వాన్ని పరిశీలించడం కోసం పన్ను చెల్లింపుదారుడు సమర్పించిన సంబంధిత పరిశీలన వివరాలను పరిశీలించవచ్చు. ఏవైనా వ్యత్యాసాలు గుర్తిస్తే, అతనికి ఫారమ్ జీఎస్‌టీ ఏఎస్ఎంటీ-10[135]లో సూచించిన విధంగా తెలియజేసి దానికి వివరణ కోరవచ్చని నిర్దేశిస్తుంది. నిర్ణీత వ్యవధిలోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోయినా, లేదా, పన్ను చెల్లింపుదారు వ్యత్యాసాలను అంగీకరించిన తరువాత, వ్యత్యాసాన్ని అంగీకరించిన నెలలో రిటర్నులో దిద్దుబాటు చర్యతీసుకోవడంలో విఫలమైతే, సంబంధిత అధికారి డీఆర్సీ-01[136] జారీ చేయడం, తదుపరి తదనంతర చర్య చేపట్టడం ద్వారా తగిన చర్యను తీసుకోవచ్చు. ఐతే, ఆడిట్ ఈ కింద వాటిని గమనించింది:

**(i) పరిశీలన కోసం ఎస్ఓపీ**

చట్టంలోని సెక్షన్ 61 ప్రకారం, పరిశీలన విధానం ఒకే విధంగా ఉండేటట్లు, ప్రక్రియను ప్రామాణీకరించడానికి డిపార్ట్‌మెంట్ రిటర్నుల పరిశీలనపై సవివరమైన మార్గదర్శకాలు/ఎస్ఓపీ జారీ చేసినట్టుగా తెలియరాలేదు. ఎస్ఓపీ కాపీని అందజేయమని రాష్ట్ర పన్నుల కమీషనరును అభ్యర్థించడమైంది (2022 నవంబరు). తిరిగి 2023 ఏప్రిల్‌లో గుర్తుజేయడమైంది. సమాధానం అందలేదు (2023 ఏప్రిల్).

---

[134] ఏఎస్ఎంటీ-13 అనంతరణ పరిణామాల డిమాండ్ ఉత్తర్వు సారాంశం.

[135] వ్యత్యాసాన్ని పన్ను చెల్లింపుదారునికి తెలియజేస్తూ, దానికి అతని వివరణకోరతూ చట్టంలోని సెక్షన్ 61లోని నిబంధనలకు అనుగుణంగా నియమం 99కింద ఏఎస్ఎంటీ-10ని జారీచేస్తారు.

[136] డీఆర్సీ01 అనేది పన్ను, ఇతర బకాయిలను పేర్కొంటూ నియమం142 కింద జారీచేసే షోకాజ్ నోటీసు సారాంశం.

**(ii) ఫారమ్ జీఎస్టీ ఏఎస్ఎంటీ-10 జారీ చేయకపోవడం**

నమూనాగా తీసుకున్న 15[137] కార్యాలయాలకు గానూ 14 కార్యాలయాలలో మొత్తం 23,092 మంది పన్ను చెల్లింపుదారులకు గానూ 7,674 మంది పన్ను చెల్లింపుదారుల (33శాతం) రిటర్నులను పరిశీలించి 1,272 మంది పన్ను చెల్లింపుదారులకు జీఎస్టీ ఏఎస్ఎంటీ-10 జారీ చేసి వ్యత్యాసాలను తెలియజేస్తూ వారి వివరణ కోరారు. అంతేకాక, ప్రక్రియ ప్రకారం ఈ 1,272 మంది పన్ను చెల్లింపుదారులకు డీఆర్సీ-01 నోటీసు కూడా జారీచేసారు. ఐతే, మిగిలిన 6,402 మంది పన్ను చెల్లింపుదారులకు గానూ, 6,229 పన్ను చెల్లంపుదారులకు ఏఎస్ఎంటీ-10 జారీ చేయకుండానే వ్యత్యాసాలు తెలియజేసి, వారి వివరణలను కోరుతూ నేరుగా డీఆర్సీ-01 కింద నోటీసు జారీ చేసారు. మిగిలిన కేసుల్లో (173), ఏఎస్ఎంటీ-10 లేదా డీఆర్సీ-01 జారీచేయలేదు.

**(iii) ఎస్సీఎన్ లలో జారీచేసిన డిమాండు వసూలు స్థితి**

నమూనాగా ఎంచుకున్న 14 కార్యాలయాల్లోని సమాచారాన్ని బట్టి, టీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 73 కింద డీఆర్సీ-01లో 7,501(1,272+6,229) మంది పన్ను చెల్లింపుదారులకు షోకాజ్ నోటీసులు (ఎస్సీఎన్లు)[138] జారీచేసినట్లుగా గుర్తించడమైంది. ఈ ఎస్సీఎన్‌ల మొత్తం విలువ ₹1,573.90 కోట్లు కాగా, ₹63.67 కోట్లు (నాలుగు శాతం) మేర మాత్రమే 684 పన్ను చెల్లింపుదారుల నుండి వసూలు చేసారు (అనుబంధం-3). మిగిలిన 6,817 మంది పన్ను చెల్లింపుదారులకు సంబంధించి అందుకున్న సమాధానాలు, వాటిపై తీసుకున్న చర్యల వివరాలు సమర్పించలేదు. ఇంతేకాక, ఏ కేసులోనూ, సెక్షన్ 73 కింద డీఆర్సీ-07లో తుది అంచనా ఉత్తర్వును జారీచేయలేదు.

**(iv) ఐజీఎస్టీ అంశాన్ని ఎస్సీఎన్ లలో చేర్చకపోవడం**

ఏకీకృత వస్తు సేవల పన్ను (ఐజీఎస్టీ) చట్టం, 2017లోని సెక్షన్ 5 ప్రకారం, మానవ వినియోగం కోసం ఆల్కాహాల్ కలిగిన మద్యం సరఫరా మినహా అన్ని అంతర్రాష్ట్ర వస్తువులు లేదా సేవల లేదా రెండింటి సరఫరాలపై ఐజీఎస్టీ విధించాలి. టీజీఎస్టీ చట్టంలోని సెక్షన్ 15 కింద లెక్కించిన విలువపై, అటువంటి రేట్ల ప్రకారం, కౌన్సిల్ సిఫార్సులపై ప్రభుత్వం ప్రకటించిన విధంగా 40 శాతానికి మించకుండా, నిర్దేశించిన విధంగా వసూలు చేయాలి. పన్ను విధించదగిన వ్యక్తి చెల్లించాలి. ఎస్జీఎస్టీ చట్టం కింద నియమితులైన అధికారులు ఈ చట్టం కోసం సంబంధిత అధికారులుగా అధికారం కలిగి ఉంటారని ఐజీఎస్టీ చట్టం, 2017లోని సెక్షన్-4 నిర్దేశిస్తుంది.
ఐతే, పన్ను చెల్లింపుదారులు ఐజీఎస్టీ చెల్లించాల్సిన బాధ్యత ఉన్న సందర్భాల్లో కూడా ఐజీఎస్టీ అంశాన్ని ఎస్సీఎన్‌లో చేర్చలేదని ఆడిట్ గమనించింది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్ దృష్టికి తీసుకొని వెళ్ళినపుడు, మూడు కార్యాలయాలు[139], కేవలం సీజీఎస్టీ, ఎస్జీఎస్టీ అంశాలను మాత్రమే ఎస్సీఎన్‌లో చేర్చినట్లు, కానీ ఐజీఎస్టీ అంశాన్ని చేర్చలేదని తెలిపారు. విధి విధానాల వివరాలను తమ కమీషనరేట్ సమర్పించాలని సికిందరాబాద్ డీసీ, ఎస్టీయూ-1 తెలిపారు.

ఈ విషయన్ని 2023 ఫిబ్రవరిలో డిపార్ట్‌మెంట్‌కు ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు (2023 ఏప్రిల్).

*సిఫారసు 1:*

***పన్ను తక్కువగా చెల్లించినందుకు, అసలు చెల్లించనందుకు జారీ చేసే షోకాజ్ నోటీసులలో ఎస్జీఎస్టీ/సీజీఎస్టీ అంశాలతో పాటు ఐజీఎస్టీ అంశాన్ని కూడా చేపట్టాలి, చేర్చాలి.***

137 సికిందరాబాద్ ఎస్టీయూ–1 సర్కిల్ రిపోర్ట్ చేసే యంత్రాంగం లేదని తెలిపారు.
138 పన్ను చెల్లించనపుడు లేదా తక్కువగా చెల్లించినపుడు లేదా తప్పుగా వాపసు చేసినపుడు లేదా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తప్పుగా వాడుకున్నపుడు లేదా మోసం లేదా ఏదైనా ఉద్దేశపుర్వకంగా తప్పుగా పేర్కొనడం లేదా వాస్తవాలను అణిచివేయడం కాకుండా ఇతర కారణలవల్ల ఉపయోగించినపుడు.
139 బేగంపేట ఎస్టీయూ-1, బేగంపేట ఎస్టీయూ-2, బేగంపేట సర్కిల్.

### 2.14.6.5 పన్ను అధికారులచే ఆడిట్/అంతర్గత ఆడిట్

టీజీఎస్‌టీ చట్టం, 2017లోని సెక్షన్ 65 ప్రకారం, కమీషనరు లేదా వారిచే అధికారం పొందిన ఏ అధికారి అయినా, సాధారణ లేదా నిర్దిష్ట ఉత్తర్వు ద్వారా, ఎవరైనా రిజిస్టరైన వ్యక్తి రిటర్నులను నిర్దేశించినటువంటి వ్యవధికి, అటువంటి ఆవృతంలో, అటువంటి పద్ధతిలో ఆడిట్ చేయవచ్చు. టీజీఎస్‌టీ చట్టం 2017లోని సెక్షన్ 2(13) ప్రకారం, ప్రకటించిన టర్నోవరు, చెల్లించిన పన్నులు, క్లెయిం చేసిన వాపసు, వినియోగించుకున్న ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్, ఈ చట్టంలోని నిబంధనలు వాటిని అనుసరించి రూపొందించిన నియమాలను పాటించడం సరిగా ఉందా అనేది పరిశీలించడం కోసం, ఈ చట్టం లేదా దానిని అనుసరించి రూపొందించిన నియమాలు, లేదా ప్రస్తుతం అమలులో ఉన్న మరేదైనా ఇతర చట్టం ప్రకారం, రిజిస్టరైన వ్యక్తి నిర్వహించే లేదా సమర్పించిన రికార్డులు, రిటర్నులు, ఇతర పత్రాల పరిశీలనను "ఆడిట్"గా నిర్వచించడమైంది.

డిపార్ట్‌మెంట్ చేపట్టిన ఆడిట్‌ల ప్రభావశీలతను విశ్లేషించడం కోసం 2017-18 నుండి 2020-21 వ్యవధికి చెందిన మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్య, ఆడిట్‌కు ఎంపికైన మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్య, పూర్తి చేసిన ఆడిట్‌ల వాస్తవ సంఖ్య, లోపాలు కనబడిన కేసుల సంఖ్య, లోపాలలో ఉన్న మొత్తం విలువ, వసూలైన మొత్తం మొదలైన వాటి వివరాలను సమర్పించమని 2023 ఏప్రిల్ లో డిపార్ట్‌మెంట్‌ను అభ్యర్థించడమైంది. ఐతే, సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

### 2.14.6.6 డీజీఏఆర్ఎం నివేదికలపై చర్య

2017-18 నుండి 2020-21 వ్యవధికి చెందిన డైరక్టరేట్ జనరల్ ఆఫ్ అనలిటిక్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ (డీజీఏఆర్ఎం) / ఇతర డిపార్ట్‌మెంట్‌లు లేదా సంస్థల నుండి అందుకున్న నివేదికలు / బిజినెస్ ఇంటెలిజెన్స్ మరియు ఫ్రాడ్ అనలిటిక్స్ రిపోర్టులు ఇంకా అందుకున్న నివేదికలను పరిశీలించిన ఫలితాలపై తీసుకున్న తదుపరి చర్యలను విశ్లేషించడం కోసం సమాచారాన్ని సమర్పించమని 2023 ఏప్రిల్‌లో డిపార్ట్‌మెంట్‌ను కోరడమైంది. ఐతే, 2023 ఏప్రిల్ నాటికి సమాచారం అందలేదు.

### 2.14.6.7 జీఎస్‌టీ రిటర్నులలో అసమానతలు-పరిమిత ఆడిట్

జీఎస్‌టీఎన్ లో అందుబాటులో ఉన్న 2017-18కి సంబంధించిన జీఎస్‌టీ రిటర్నుల డేటాను ఆడిట్ విశ్లేషించింది. పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన జీఎస్‌టీ రిటర్నుల మధ్య నియమ-ఆధారిత వ్యత్యాసాలు, తార్కిక అసమానతలను 14 ప్రమాణాల సమూహంగా గుర్తించడమైంది. వీటిని రెండు డొమైన్ లుగా వర్గీకరించవచ్చు - ఐటీసీ, పన్ను చెల్లింపులు.

నిర్దేశించిన 13 జీఎస్‌టీ రిటర్ను[140]లకు గానూ, ఈ కింది ప్రాథమిక రిటర్నులు సాధారణ పన్ను చెల్లింపుదారులకు వర్తిస్తాయి. వీటిని జీఎస్‌టీ రిటర్నులు/డేటా మధ్య వ్యత్యాసాలు, అసమానతలు, అసమతుల్యతలను గుర్తించడం కోసం పరిగణించారు:

- జీఎస్‌టీఆర్-1: వస్తువులు, సేవలు లేదా రెండింటి బాహ్య సరఫరాలు చేసే సాధారణ, మామూలుగా రిజిస్టరైన పన్ను చెల్లింపుదారులు సమర్పించే నెలవారీ రిటర్ను. దీనిలో వస్తువులు, సేవల బాహ్య సరఫరాల వివరాలు ఉంటాయి.
- జీఎస్‌టీఆర్-3బి: బాహ్య సరఫరాలు, క్లెయిం చేసిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌తో పాటు పన్ను చెల్లింపుదారులు చెల్లించిన పన్నుకు సంబంధించిన నెలవారీ సంగ్రహ రిటర్ను. దీనిని చట్టంలోని సెక్షన్ 39(1)లో పేర్కొన్న

[140] జీఎస్‌టీఆర్-1, జీఎస్‌టీఆర్-3బి, జీఎస్‌టీఆర్-4 (కాంపోజిషన్ పథకం కింద పన్ను చెల్లింపుదారులు), జీఎస్‌టీఆర్-5 (పన్ను పరిధిలోకి వచ్చే ప్రవాసి వ్యక్తి), జీఎస్‌టీఆర్-5ఎ (ఓఐడీఏఆర్ సేవ అందించే ప్రవాసి), జీఎస్‌టీఆర్-6 (ఇన్‌పుట్ సేవల పంపిణీదారుడు), జీఎస్‌టీఆర్-7 (టీడీఎస్‌ను తగ్గించే పన్ను చెల్లింపుదారులు), జీఎస్‌టీఆర్-8 (ఈ-కామర్స్ ఆపరేటర్), జీఎస్‌టీఆర్-9 (వార్షిక రిటర్న్), జీఎస్‌టీఆర్-10 (తుది రిటర్న్), జీఎస్‌టీఆర్-11(యూఐఎన్ కలిగి ఉండి వాపసు క్లెయిమ్ చేస్తున్న వ్యక్తి), సీఎంపీ-08, ఐటీసీ-04 (జాబ్ వర్కర్ కు/నుండి పంపిన/స్వీకరించిన వస్తువుల వివరాల గురించి యజమాని/జాబ్ వర్కర్ దాఖలు చేయవలసిన నివేదిక).

వారు మినహా పన్ను చెల్లింపుదారులందరూ దాఖలు చేయాలి. ఇది ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జరులో క్రెడిట్, డెబిట్లను, ఎలక్ట్రానిక్ నగదు లెడ్జరులో డెబిట్‌లను నింపే రిటర్ను.

- జీఎస్‌టీఆర్ 6: ఇన్‌పుట్ సేవల పంపిణీదారుల నెలవారీ రిటర్ను. దీనిలో వారు పంపిణీ చేసిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్, అంతర్గత సరఫరాల వివరాలు ఉంటాయి.
- జీఎస్‌టీఆర్ 8: జీఎస్‌టీ కింద టీసీఎస్ (మూలం వద్ద వసూలు చేసిన పన్ను) మినహాయించాల్సిన అవసరం ఉన్న ఈ-కామర్స్ నిర్వహించేవారు దాఖలు చేయవలసిన నెలవారీ రిటర్ను. దీనిని 2018 అక్టోబరులో ప్రవేశపెట్టారు.
- జీఎస్‌టీఆర్-9: ఇన్‌పుట్ సేవల పంపిణీదారు (ఐఎస్‌డీ), మూలం వద్ద పన్ను తగ్గించేవారు/మూలం వద్ద పన్ను వసూలు చేసేవారు, మామూలు పన్ను విధించదగిన వ్యక్తి, ప్రవాస పన్ను చెల్లింపుదారులు కాకుండా రిజిస్టరైన వ్యక్తులందరూ దాఖలు చేయవలసిన వార్షిక రిటర్ను. ఈ పత్రంలో మొత్తం సంవత్సరంలో వివిధ పన్ను పద్దుల (సీజీఎస్‌టీ, ఎస్‌జీఎస్‌టీ, ఐజీఎస్‌టీ) కింద చేసిన, స్వీకరించిన అన్ని సరఫరాలతోపాటు టర్నోవరు, వాటి ఆడిట్ వివరాలు ఉంటాయి.
- జీఎస్‌టీఆర్-9సి: ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో ఐదు కోట్ల కంటే ఎక్కువ టర్నోవరు కలిగిన పన్ను చెల్లింపుదారులందరి కోసం ఉన్న వార్షిక ఆడిట్ ఫారమ్. ఇది ప్రాథమికంగా జీఎస్‌టీఆర్-9 లో దాఖలు చేసిన వార్షిక రిటర్నులు, పన్ను చెల్లింపుదారుల ఆడిట్ చేసిన వార్షిక ఆర్థిక నివేదికల మధ్య రికన్సైలేషన్ ప్రకటన.
- జీఎస్‌టీఆర్-2ఎ: గ్రహీత చేసిన అంతర్గత సరఫరాల కోసం సిస్టమ్ రూపొందించిన ప్రకటన. ఇందులో వారు ఫారమ్ జీఎస్‌టీఆర్-1/5 లో ప్రకటించిన విధంగా సరఫరాదారులతో చేసిన అన్ని బి2బి లావాదేవీల వివరాలు, జీఎస్‌టీఆర్-6 నుండి ఐఎస్‌డీ వివరాలు, జీఎస్‌టీఆర్-7, జీఎస్‌టీఆర్-8 నుండి వరుసగా, వ్యాపారంలో ఎదుటివ్యక్తి, భారతీయ కస్టమ్స్‌కు చెందిన ఐసీఈజీఏటీఈ పోర్టల్ నుండి అందుకున్న బిల్ ఆఫ్ ఎంట్రి పై విదేశాల నుండి దిగుమతి చేసుకున్న వస్తువుల వివరాలు ఉంటాయి.

గుర్తించిన 14 ప్రమాణాలపై తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ అధికార పరిధికి సంబంధించిన డేటా విశ్లేషణ, గమనించిన వ్యత్యాసాలు/ వైరుధ్యాలను ఈ కింది పట్టిక లో చూపడమైంది.

**పట్టిక 2.9: సమాచార విశ్లేషణ సారాంశం**

(₹కోట్లలో)

| క్రమ సంఖ్య | ప్రమాణం | ఉపయోగించిన అల్గోరిథం | 407 కు గాను వ్యత్యాసాల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|---|
| 1. | జీఎస్‌టీఆర్ 2ఎ, జీఎస్‌టీఆర్ 3బి మధ్య ఐటీసీలో అసమతుల్యత | అన్ని సవరణలతో జీఎస్‌టీఆర్-2ఎ ప్రకారం అందుబాటులో ఉన్న ఐటీసీని, పట్టిక 4బి(2) లో రివర్స్ చేసిన దానిని పరిగణలోకి తీసుకోకుండా, కానీ జీఎస్‌టీఆర్-9లోని పట్టిక-8సి నుండి తదుపరి సంవత్సరం 2018-19లో ఉపయోగించుకున్న ఐటీసీని కలిపి, జీఎస్‌టీఆర్-3బి లోని పట్టిక -4ఎ(5) (దేశీయ సరఫరాలపై జమఅయిన) లో ఉపయోగించుకున్న ఐటీసీతో పోల్చడమైంది. | 50 | 279.69 |
| 2. | ఆర్సీఎంపై ఐటీసీ అసమతుల్యత | జీఎస్‌టీఆర్-3బి లోని పట్టిక-3.1(డి)లోని ఆర్‌సీఎం చెల్లింపులను, జీఎస్‌టీఆర్-9 లోని పట్టికలు 6సి, 6డి & 6ఎఫ్ లో | 50 | 44.57 |

| | | | | |
|---|---|---|---|---|
| | | ఉపయోగించుకున్న ఐటీసీతో పోల్చడమైంది. జీఎస్‌టీఆర్-9 అందుబాటులో లేని సందర్భాల్లో పరిశీలనను జీఎస్‌టీఆర్-3బి కి, పట్టిక-4ఎ(2)&4ఎ(3) లో ఉపయోగించుకున్న ఐటీసీ నుండి పట్టిక-3.1(డి)లో చెల్లించిన పన్నును పరిమితం చేయడమైంది. | | |
| 3. | వార్షిక రిటర్న్లు, ఆర్థిక నివేదికల మధ్య టర్నోవరు లో అసమతుల్యత (ఫారమ్ 9సీ లోని పట్టిక 5 ఆర్) | జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 4జి (చెల్లించవలసిన పన్ను) లోని ఆర్‌సీఎం చెల్లింపులను, జీఎస్‌టీఆర్-9, పట్టికలు 6సి, 6డి, & 6ఎఫ్ లో ఉపయోగించుకున్న ఐటీసీతో పోల్చడమైంది. జీఎస్‌టీఆర్-9 అందుబాటులో లేని సందర్భాల్లో, జీఎస్‌టీఆర్-3బి పట్టిక-3.1(డి)లోని ఆర్‌సీఎం చెల్లింపులను జీఎస్‌టీఆర్-3బి పట్టిక-4(ఎ)(2), 4ఎ(3)తో పోల్చడమైంది. | 15 | 2.71 |
| 4. | వార్షిక రిటర్న్లు, ఆర్థిక నివేదికల మధ్య పన్ను విధించదగిన టర్నోవరు లో అసమతుల్యత (ఫారమ్ 9సీ లోని పట్టిక 7జి) | జీఎస్‌టీఆర్-9సి, పట్టిక-5ఆర్ లో ఋణాత్మక సంఖ్య, సరిపోలకపోవడానికి పట్టిక-6లో అందించిన కారణాల పరిశీలన. | 50 | 3,476.09 |
| 5. | వార్షిక రిటర్న్లు, పద్దుల పుస్తకాల మధ్య చెల్లించిన పన్నులో అసమతుల్యత (ఫారమ్ 9సీ లోని పట్టిక 9ఆర్) | జీఎస్‌టీఆర్-9సి, పట్టిక-7జి లో ఋణాత్మక సంఖ్య, సరిపోలకపోవడానికి పట్టిక-8లో అందించిన కారణాల పరిశీలన. | 29 | 600.20 |
| 6. | జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 9ఆర్‌లో రీకన్సైల్ చేయని పన్ను విధించదగిన టర్నోవరు. | జీఎస్‌టీఆర్-9సి , పట్టిక-9ఆర్ లో ఋణాత్మక సంఖ్య, సరిపోలకపోవడానికి పట్టిక-10లో అందించిన కారణాల పరిశీలన. | 50 | 1,030.43 |
| 7. | వార్షిక రిటర్న్లు, ఆర్థిక నివేదికల మధ్య పొందిన ఐటీసీలో అసమతుల్యత (ఫారమ్ 9సీ లోని పట్టిక 12 ఎఫ్) | జీఎస్‌టీఆర్-9సి, పట్టిక-12ఎఫ్ లో ధనాత్మక సంఖ్య, సరిపోలకపోవడానికి పట్టిక-13లో అందించిన కారణాల పరిశీలన. | 25 | 7,589.25 |
| 8. | వార్షిక రిటర్న్లలో ప్రకటించిన ఐటీసీతో ఆర్థిక నివేదికలోని ఖర్చుల మధ్య రికన్సైలేషన్ (ఫారమ్ 9సీ లోని పట్టిక 14టీ). | జీఎస్‌టీఆర్-9సి, పట్టిక-14టీ లో ధనాత్మక సంఖ్య, సరిపోలకపోవడానికి పట్టిక-15లో అందించిన కారణాల పరిశీలన. | 25 | 1313.90 |
| 9. | జీఎస్‌టీఆర్ 3బి దాఖలు చేయని సందర్భాలు, కానీ, జీఎస్‌టీఆర్ 1 లేదా జీఎస్‌టీఆర్ 2ఏ అందుబాటులో ఉండడం. | పన్ను చెల్లింపుదారులు జీఎస్‌టీఆర్-3బి ని దాఖలు చేయలేదు కానీ జీఎస్‌టీఆర్-1 ని దాఖలు చేసారు లేదా జీఎస్‌టీఆర్-2ఎ అందుబాటులో ఉంది. ఇది పన్ను చెల్లింపుదారులు పన్ను చెల్లించకుండా వ్యాపారాన్ని నిర్వహించడాన్ని సూచిస్తుంది. | 25 | 1.97 |
| 10. | చెల్లించని పన్ను బాధ్యత | జీఎస్‌టీఆర్-1 (పట్టికలు 4 నుండి 11 వరకు), జీఎస్‌టీఆర్-9 (పట్టికలు-4ఎన్, 10&11) మధ్య ఎక్కువ పన్ను బాధ్యతను | 25 | 167.40 |

| | | | | |
|---|---|---|---|---|
| | | జీఎస్‌టీఆర్ 3బి పట్టికలు 3.1(ఎ) & 3.1(బి) లోని పన్ను చెల్లింపు వివరాలతో పోల్చడమైంది. జీఎస్‌టీఆర్-9 అందుబాటులో లేని సందర్భాల్లో జీఎస్‌టీఆర్ 3బి లో చెల్లించిన పన్నును జీఎస్‌టీఆర్-1 బాధ్యతతో పోల్చడమైంది. జీఎస్‌టీఆర్-1, 9 లో ప్రకటించిన సవరణలు, ముందస్తు సర్దుబాట్లను పరిగణలోకి తీసుకోవడమైంది. | | |
| 11. | ఆలస్యమైన చెల్లింపులపై వడ్డీ తక్కువగా చెల్లించడం | జీఎస్‌టీఆర్-3బి లో ప్రకటించిన వడ్డీతో పోలిస్తే, జీఎస్‌టీఆర్-3బి ఆలస్యంగా దాఖలు చేయడంపై పన్ను చెల్లింపులో నగదు భాగంపై 18 శాతం చొప్పన వడ్డీ లెక్కిస్తారు. | 25 | 9.93 |
| 12 | కాంపోజిషన్ పన్ను చెల్లింపుదారులు కూడా ఈ-కామర్స్ సౌకర్యాన్ని పొందడం | టీసీఎస్ నిబంధనలు అమలులోకి వచ్చిన 2018 అక్టోబరు 01 నుండి ఇ-కామర్స్ జీఎస్‌టీఆర్-8 అమలులోకి వచ్చింది. జీఎస్‌టీఆర్-8 లో జీఎస్‌టీఐఎన్‌లు ప్రకటించారు, వీరు కూడా జీఎస్‌టీఆర్-4 ని కాంపోజిషన్ పథకం కింద దాఖలు చేస్తున్నారు. | 10 | 0 |
| 13 | ఐఎస్‌డీ క్రెడిట్ | జీఎస్‌టీఆర్-9, పట్టిక-6జి లేదా జీఎస్‌టీఆర్-3బి, పట్టిక 4(ఎ)(4)లో బదిలీ చేసిన ఐఎస్‌డీని, గ్రహీత జీఎస్‌టీఐఎన్‌ల జీఎస్‌టీఆర్-6లోని పట్టిక-5ఎ, పట్టిక 8ఎ, పట్టిక-9ఎ మొత్తంతో పోల్చడమైంది. | 25 | 20.80 |
| 14. | ఐఎస్‌డీ రివర్సల్ | గ్రహీతల జీఎస్‌టీఆర్-9లోని పట్టిక - 7బి/7హెచ్‌లలో వారి జీఎస్‌టీఆర్-6లోని పట్టిక-8ఎ (రుణాత్మక సంఖ్యలు మాత్రమే), పట్టిక-9ఎ (రుణాత్మక సంఖ్యలు మాత్రమే) రిటర్నుల మొత్తంతో పోల్చడమైంది. | 3 | 0.01 |
| **మొత్తం** | | | **407** | **14,536.95** |

***డిపార్ట్‌మెంట్ సమాధానం ఇవ్వకపోవడం***

ఆడిట్ 2017-18 సంవత్సరానికి 14 ప్రమాణాలలో ప్రతిదానిలో ముఖ్యమైన వ్యత్యాసాలు/అసమానతల నుండి 407 నమూనా కేసులను ఎంపిక చేసింది. పన్ను చెల్లింపుదారుల రికార్డులను తదుపరి పరిశీలన చేయకుండానే 2022 మార్చి-ఏప్రిల్ మధ్య ఆడిట్ ప్రశ్నలను సంబంధిత డివిజన్లకు జారీచేయడమైంది. ఈ కేసులలో ఆడిట్ తనిఖీని గుర్తించిన వ్యత్యాసాలు/అసమానతలపై డిపార్ట్‌మెంట్ చర్యను పరిశీలించడానికి పరిమితం చేయడమైంది.

డిపార్ట్‌మెంట్‌కు తెలియజేసిన 124 అసమానతలపై 2023 ఏప్రిల్ నాటికి తొలి ప్రతిస్పందన ఇంకా అందలేదు. ఇవి కింది పట్టిక లో చూపిన విధంగా ₹1,568.81 కోట్ల మేర ప్రధానంగా నష్టానికి గురయ్యేవాటిని సూచిస్తాయి:

పట్టిక 2.10: సమాధానం అందనివి

(₹కోట్లలో)

| ఆడిట్ గుర్తించింది | నమూనా | | డిపార్ట్‌మెంట్ సమాధానం అందుకోనివి | | శాతం | |
|---|---|---|---|---|---|---|
| | సంఖ్య | సరిపోలని మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం |
| జీఎస్‌టీఆర్-2ఎ, జీఎస్‌టీఆర్-3బి మధ్య ఐటీసీ అసమతుల్యత | 50 | 279.69 | 11 | 62.95 | 22.0 | 22.5 |
| ఆర్ సీఎం కింద ఐటీసీ అసమతుల్యత | 50 | 44.57 | 20 | 10.23 | 40.0 | 23.0 |
| చెల్లించకుండా ఆర్‌సీఎం కింద ఐటీసీ అసమతుల్యత | 15 | 2.71 | 4 | 0.74 | 26.7 | 27.3 |
| వార్షిక రిటర్ను, ఆర్థిక నివేదికల మధ్య టర్నోవరులో అసమతుల్యత (ఫారమ్ జీఎస్‌టీఆర్-9సీ లోని పట్టిక 5ఆర్). | 50 | 3,476.09 | 14 | 663.54 | 28.0 | 19.1 |
| వార్షిక రటర్ను, ఆర్థిక నివేదికల మధ్య టర్నోవరులో అసమతుల్యత (ఫారమ్ జీఎస్‌టీఆర్ 9సీ లోని పట్టిక 7జి) | 29 | 600.20 | 8 | 218.35 | 27.6 | 36.4 |
| ఖాతాల పుస్తకాలు, వార్షిక రిటర్నుల మధ్య చెల్లించిన పన్నులో అసమతుల్యత (ఫారమ్ జీఎస్‌టీఆర్-9సీ లోని పట్టిక 9ఆర్) | 50 | 1,030.43 | 20 | 26.96 | 40.0 | 2.6 |
| వార్షిక రిటర్ను, ఆర్థిక నివేదికల మధ్య ఉపయోగించుకున్న ఐటీసీలో అసమతుల్యత (ఫారమ్ జీఎస్‌టీఆర్-9సీ లోని పట్టిక 12ఎఫ్) | 25 | 7,589.25 | 7 | 49.15 | 28.0 | 0.6 |
| ఆర్థిక నివేదికలోని ఖర్చులతో వార్షిక రిటర్నులో చూపిన ఐటీసీ మధ్య రికన్సైలేషన్ (ఫారమ్ జీఎస్‌టీఆర్-9సీ లోని పట్టిక 14టీ) | 25 | 1,313.90 | 7 | 488.02 | 28.0 | 37.1 |
| జీఎస్‌టీఆర్ 3బి దాఖలు చేయని సందర్భాలు, కానీ, జీఎస్‌టీఆర్-1 లేదా జీఎస్‌టీఆర్-2ఎ అందుబాటులో ఉండడం. | 25 | 1.97 | 5 | 0.23 | 20.0 | 11.7 |
| చెల్లించని పన్ను బాధ్యత-జీఎస్‌టీఆర్-1 బాధ్యత, జీఎస్‌టీఆర్-9/జీఎస్‌టీఆర్ 3బి చెల్లింపులతో పోల్చడం | 25 | 167.40 | 8 | 38.09 | 32.0 | 22.8 |
| వడ్డీ తక్కువగా చెల్లించడం | 25 | 9.93 | 7 | 4.10 | 28.0 | 41.3 |
| కాంపోజిషన్ పన్ను చెల్లింపుదారులు ఈ-కామర్స్ సౌకర్యం కూడా పొందడం. | 10 | - | 2 | - | 20.0 | - |
| ఐఎస్‌డీ క్రెడిట్ ను ఎక్కువగా క్లెయిం చేయడం | 25 | 20.80 | 9 | 6.44 | 36.0 | 31.0 |
| ఐఎస్‌డీ క్రెడిట్ ను తక్కువగా రివర్స్ చేయడం | 3 | 0.01 | 2 | 0.01 | 66.7 | 100.0 |
| **మొత్తం** | **407** | **14,536.95** | **124** | **1,568.81** | **30.47** | **10.79** |

తదుపరి పేరాలలో తెలిపిన విధంగా, అసమానతలను నియమపాలన వ్యత్యాసాలుగా మార్చే మొత్తం పద్ధతి ప్రధానం అని పరిగణిస్తే, డిపార్ట్‌మెంట్ ఈ కేసులను ముందుగా పరిశీలించడాన్ని వేగవంతం చేయవలసిన అవసరం ఉంది.

### పట్టిక 2.11: ప్రతిస్పందన ఇంకా అందని సగటు విలువ పరంగా మొదటి పది కేసులు

(₹కోట్లలో)

| క్రమ సంఖ్య | జీఎస్టీఐఎన్ | పన్ను చెల్లింపుదారు పేరు | డివిజను/సర్కిల్ | వ్యత్యాసం | అసమతుల్యత మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | 3XXXXXXXXXXXXXజెడ్ | తోషిబా ట్రాన్స్ మిషన్ & డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (ఇండియా) ప్రయివేటు లిమిటెడ్ | హైదరాబాదు (గ్రామీణ) హైదరాబాదు (గ్రామీణ) ఎస్ టీయూ-3 | వార్షిక రిటర్నులో ప్రకటించిన ఐటీసీతో ఆర్థిక నివేదికలోని ఖర్చుల మధ్య రికన్సైలేషన్ (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 14టీ) | 228.94 |
| 2 | 3XXXXXXXXXXXXX5 | భారత్ డైనమిక్స్ లిమిటెడ్ | చార్మినార్ చార్మినార్ ఎస్టీయూ-2 | వార్షిక రిటర్ను, ఆర్థిక నివేదికల మధ్య టర్నోవరు సరిపోలకపోవడం (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 5ఆర్) | 124.44 |
| 3 | 3XXXXXXXXXXXXXవై | రాయల్ ఓక్ ఇన్ కార్పొరేషన్ ప్రయివేటు లిమిటెడ్ | హైదరాబాద్ (గ్రామీణ) హైదర్ నగర్ -III | వార్షిక రిటర్ను, ఆర్థిక నివేదికల మధ్య టర్నోవరు సరిపోలకపోవడం (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 5ఆర్) | 123.85 |
| 4 | 3XXXXXXXXXXXXXఎల్ | ప్రజయ్ ప్రోపర్టీస్ ప్రయివేటు లిమిటెడ్ | అబిడ్స్, నారాయణగుడా-ఎంజె మార్కెట్ | వార్షిక రిటర్ను, ఆర్థిక నివేదికల మధ్య టర్నోవరు సరిపోలకపోవడం (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 5ఆర్) | 118.58 |
| 5 | 3XXXXXXXXXXXXX9 | టారస్ వాల్యూ, స్టీల్ & పైప్స్ ప్రయివేటు లిమిటెడ్ | హైదరాబాద్ (గ్రామీణ) హైదరాబాద్ (గ్రామీణ) ఎస్ టీయూ-2 | వార్షిక రిటర్నులో ప్రకటించిన ఐటీసీతో ఆర్థిక నివేదికలోని ఖర్చుల మధ్య రికన్సైలేషన్ (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 14టీ) | 100.49 |
| 6 | 3XXXXXXXXXXXXX2 | ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ | ఆదిలాబాద్ ఆదిలాబాద్ ఎస్టీయూ | వార్షిక రిటర్నులో ప్రకటించిన ఐటీసీతో ఆర్థిక నివేదికలోని ఖర్చుల మధ్య రికన్సైలేషన్ (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 14టీ) | 76.92 |
| 7 | 3XXXXXXXXXXXXXడబ్ల్యూ | హైదరాబాద్ రేస్ క్లబ్ | చార్మినార్ చార్మినార్ ఎస్టీయూ-1 | వార్షిక రిటర్ను, ఆర్థిక నివేదికల మధ్య పన్ను విధించదగిన టర్నోవరు సరిపోలకపోవడం (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 7జీ). | 66.53 |
| 8 | 3XXXXXXXXXXXXXఎల్ | నాగార్జున మిల్క్ ప్రొడక్ట్స్ పెద్ద పాపయ్యపల్లి | కరీంనగర్ సిరిసిల్ల | వార్షిక రిటర్ను, ఆర్థిక నివేదికల మధ్య పన్ను విధించదగిన టర్నోవరు సరిపోలకపోవడం (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 7జీ). | 53.05 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 9 | 3XXXXXXXXXXXXXXఐ | సావిత్రి స్టీల్స్ అండ్ రీరోలింగ్స్ ప్రయివేటు లిమిటెడ్ | చార్మినార్ చార్మినార్ ఎస్టీయూ-2 | వార్షిక రిటర్న్లు, ఆర్థిక నివేదికల మధ్య టర్నోవరు సరిపోలకపోవడం (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 5ఆర్) | 47.54 |
| 10 | 3XXXXXXXXXXXXXXయు | ఆంధ్రా బ్యాంకు | అబిడ్స్ అబిడ్స్ ఎస్టీయూ-1 | వార్షిక రిటర్న్లు, ఆర్థిక నివేదికల మధ్య పన్ను విధించదగిన టర్నోవరు సరిపోలకపోవడం (ఫారమ్ జీఎస్టీఆర్-9సీ లోని పట్టిక 7జీ). | 39.81 |

*సిఫారసు 2:*

**తమ ప్రతిస్పందన తెలియజేయని ఆడిట్ గుర్తించిన అసమానతలు, వ్యత్యాసాలపై డిపార్ట్‌మెంట్ అత్యవసరంగా చర్యలు చేపట్టవచ్చు. వీటి ఫలితాలను ఆడిట్‌కు తెలియజేయవచ్చు.**

### 2.14.6.8 పరిమిత తనిఖీ ఫలితాలు

**(ఎ) వ్యత్యాంశాల సారాంశం**

జారీచేసిన 407 ఆడిట్ ప్రశ్నలకు గానూ 283 ప్రశ్నలకు డిపార్ట్‌మెంట్ నుండి అందుకున్న ప్రతిస్పందనల ఆధారంగా, 14 ప్రమాణాలలో ప్రతి ఒక్క దానిని ఎంతవరకు నియమపాలన వ్యత్యాసాలుగా మార్చారో వాటిని ***అనుబంధం 2.2*** లో చూపడమైంది.

**పరిమిత తనిఖీ సారాంశం**

109 కేసులలో (***అనుబంధం 2.2*** లోని నిలువు వరుస లు 10,12,14,16,18) చట్టంలోని నిబంధనల నుండి వ్యత్యాసాలను ఆడిట్ గుర్తించింది. వీటిలో పన్ను తక్కువగా విధించడం, అసమతుల్యంగా ఐటీసిని క్లెయిం చేయడం, టర్నోవర్ సరిపోలకపోవడం మొదలైన వాటిలో ₹986.78 కోట్ల (***అనుబంధం 2.2*** లోని నిలువు వరుసలు 11, 13, 15, 17, 19) విలువకలిగిన 283 అసమానతలు/అసమతుల్యతలతో 38.51 శాతంగా ఉన్నాయి. వాటికి డిపార్ట్‌మెంట్ సమాధానాలు తెలిపింది. తక్కువగా చెల్లించిన/అసలు చెల్లించని వడ్డీ, ఐటీసీలో అసమతుల్యత, ఆర్‌సీఎం ఐటీసీని పొందడం లో అసమతుల్యత, ఐఎస్‌డీ క్రెడిట్‌ను క్లెయిం చేయడంలో అసమతుల్యత, తప్పుగా టర్నోవరును ప్రకటించడం, తక్కువగా పన్ను చెల్లింపులు చేయడం వంటి నష్ట భయ ప్రమాణాలతో తులనాత్మకంగా ఎక్కువగా ఉండే వ్యత్యాసాలను గుర్తించడమైనది.

50శాతంగా ఉన్న 142 కేసులలో (***అనుబంధం 2.2*** లోని నిలువు వరుసలు 4,6,8) డిపార్ట్‌మెంట్ సమాధానం ఆడిట్ కు అంగీకరయోగ్యంగా ఉంది. 41 (***అనుబంధం 2.2*** లోని నిలువు వరుస 4) కేసులలో పన్ను చెల్లింపుదారుల డేటా ఎంట్రి లోపాలు ఉన్నాయి. 14 కేసుల్లో (***అనుబంధం 2.2*** లోని నిలువు వరుస 6) డిపార్ట్‌మెంట్ చురుగ్గా చర్యలు చేపట్టింది. 87 కేసుల్లో (***అనుబంధం 2.2*** లోని నిలువు వరుస 8) సరైన వివరణలు ఉన్నాయి.

0.7 శాతంగా ఉన్న రెండు కేసుల్లో (***అనుబంధం 2.2*** లోని నిలువు వరుస 24) ₹1.01 కోట్ల విలువ కలిగి మౌలికమైన వ్యత్యాసాన్ని పరిశీలిస్తున్నట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది. 10.60 శాతంగా ఉన్న మిగిలిన 30 కేసుల్లో (***అనుబంధం 2.2*** లోని నిలువు వరుస 22), ఆడిట్ లేవనెత్తిన వ్యత్యాసాలను డిపార్ట్‌మెంట్ అంగీకరించనప్పటికీ, వారి వాదనకు సాక్ష్యం చూపలేదు. అందువల్ల అది ఆడిట్ పరిశీలనకు అనుకూలంగా లేదు.

ప్రతి ఒక్క ప్రమాణానికి సంబంధించి ఒక అత్యధిక విలువ కేసు గురించి ఈ కింద చర్చించడమైంది:

***(i) ప్రమాణం - జీఎస్టీఆర్-2ఎ, జీఎస్టీఆర్-3బిల మధ్య ఐటీసీ అసమతుల్యత***

జీఎస్టీఆర్-2ఎ అనేది కొనుగోలు సంబంధిత డైనమిక్ పన్ను రిటర్ను. ఇది జీఎస్టీ పోర్టల్ ద్వారా స్వయంచాలకంగా రూపొందుతుంది. ఐతే, జీఎస్టీఆర్-3బి అనేది నెలవారీ రిటర్ను. దీనిలో పన్ను చెల్లింపుదారుడు స్వయంగా ప్రకటించే, బాహ్య సరఫరాల సారాంశం, ప్రకటించిన ఐటీసీ, చెల్లించిన పన్ను ఉంటాయి.

ఐటీసీ వినియోగంలోని వాస్తవికతను విశ్లేషించడం కోసం, 2017-18 సంవత్సరానికి సంబంధించిన జీఎస్టీఆర్-3బి, జీఎస్టీఆర్-2ఎ ల నుండి సంబంధిత డేటాను గ్రహించడమైంది. సరఫరాదారుల వివరాల ప్రకారం చెల్లించిన ఐటీసీని పన్ను చెల్లింపుదారుడు వాడుకున్న ఐటీసీ క్రెడిట్ తో సరిపోల్చడమైంది. జీఎస్టీఆర్ 2ఎ ప్రకారం అందుబాటులో ఉన్న ఐటీసీ ఇంకా దాని అన్ని సవరణలతో, రివర్సల్ పట్టిక 4బి(2)[141] ని మినహాయించి, తదుపరి సంవత్సరం 2018-19 లో జీఎస్టీఆర్ 9 లోని 8సి పట్టికలో వాడుకున్న ఐటీసీని కలిసి, జీఎస్టీఆర్ 3బి లోని పట్టిక 4ఎ(5)[142] లో చూపిన వాడుకున్న ఐటీసీని పోల్చడం దీనికి అనుసరించిన పద్ధతి.

సరూర్‌నగర్ ఎస్‌టీయూ-2 పరిధిలో ఉన్న బ్రహ్మోస్ ఎయిరోస్పేస్ ప్రయివేటు లిమిటెడ్ విషయంలో, జీఎస్టీఆర్ 2ఎ ప్రకారం ₹113.14 కోట్ల ఐటీసీ అందుబాటులో ఉండగా, జీఎస్టీఆర్ 3బి లోని పట్టిక 4ఎ లో చూపిన వాడుకున్న ఐటీసీ ₹136.85 కోట్లు (తదుపరి సంవత్సరం 2018-19 జీఎస్టీఆర్ 9లోని పట్టిక 8సి లో వాడుకున్న ₹22.27 కోట్ల ఐటీసీతో కలిపి). దీని ఫలితంగా వాడుకున్న ₹ 23.71 కోట్ల ఐటీసీ మొత్తం సరిపోలడం లేదు. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) లో తెలపడమైంది సమాధానం అందలేదు (2023 ఏప్రిల్).

***(ii) ప్రమాణం - ఆర్ సీఎం పై ఐటీసీ అసమతుల్యత***

టీజీఎస్టీ చట్టం, 2017లోని సెక్షన్ 9(3) లేదా సెక్షన్ 9(4), ఐజీఎస్టీ చట్టం, 2017 లోని సెక్షన్ 5 లోని సబ్ సెక్షన్(3) లేదా సబ్-సెక్షన్(4) ప్రకారం, వ్యతిరేక వ్యయ విధానం కింద, కొన్ని రకాలైన సరుకులు లేదా సేవలు లేదా రెండింటికి సంబంధించి పన్ను చెల్లించే బాధ్యత సరఫరాదారు లేదా అందజేసే వారిపై కాక సరఫరా చేసిన సరుకులు లేదా సేవలు అందుకున్న వారిపై ఉంటుంది.

జీఎస్టీఆర్ 9 అనేది సెజ్ యూనిట్లు, సెజ్ డెవలపర్ తో సహా సాధారణ పన్ను చెల్లింపుగారులుగా నమోదైన పన్ను చెల్లింపుదారులు ప్రతి ఆర్థిక సంవత్సరానికి ఒకసారి దాఖలు చేసే వార్షిక రిటర్ను. పన్ను చెల్లింపుదారులు కొనుగోళ్ళు, అమ్మకాలు, ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ లేదా క్లెయిం చేసిన రిఫండు లేదా కల్పించిన డిమాండు మొదలైన వివరాలను అందించవలసి ఉంటుంది.

2017-18 సంవత్సరానికి వ్యతిరేక వ్యయ విధానం (ఆర్‌సీఎం) కింద చెల్లించిన పన్నుపై పొందిన ఐటీసీలోని వాస్తవికతను విశ్లేషించడం కోసం, జీఎస్టీఆర్ 3బి, వార్షిక రిటర్ను జీఎస్టీఆర్ 9కి చెందిన డేటాసెట్ లను, ఆర్‌సీఎం పై పొందిన ఐటీసీని చెల్లించిన పన్ను మేరకు పరిమితం చేసారా అనే దానిని పరిశీలించడం కోసం సరిపోల్చడమైంది. దీనిలో అనుసరించిన పద్ధతి జీఎస్టీఆర్ 3బి లోని పట్టిక3.1(డి)[143] లోని ఆర్ సీఎం చెల్లింపులను జీఎస్టీఆర్ 9 లోని పట్టికలు 6సి[144], 6డి[145], 6ఎఫ్[146] లలో పొందిన ఐటీసీతో పోల్చడం. జీఎస్టీఆర్ 9 అందుబాటులో లేని కేసుల్లో, జీఎస్టీఆర్ 3బి పరిశీలనకు పరిమితం చేయడమైంది. ఇందులో జీఎస్టీఆర్ 3బి

---

[141] రద్దు చేసిన ఇతర ఐటీసీ.
[142] అర్హత కలిగిన అన్ని ఇతర ఐటీసీ.
[143] లోపలికి సరఫరాలు (రివర్స్ ఛార్జి చేయవలసినవి).
[144] రిజిస్టరు కాని వ్యక్తుల నుండి అందుకున్న రివర్స్ ఛార్జి చేయవలసిన లోపలికి సరఫరాలు.
[145] రిజిస్టరైన వ్యక్తుల నుండి అందకున్న రివర్స్ ఛార్జి చేయవలసిన లోపలికి సరఫరాలు.
[146] సేవల దిగుమతి.

లోని పట్టిక 3.1(డి) కింద చెల్లించిన పన్నును జీఎస్టీఆర్ 3బి లోని పట్టికలు 4ఎ(2)[147], 4ఎ(3)[148] కింద వాడుకున్న ఐటీసీతో పోల్చిచూడడమైంది.

మరేడుపల్లి సర్కిల్ పరిధిలో ఉన్న కల్పన్ కుమార్ చీటి విషయంలో, జీఎస్టీఆర్ 3బిలోని పట్టిక 3.1(డి)లో ఉన్న వ్యతిరేక వ్యయం కింద లోపలికి సరఫరాలపై పన్ను బాధ్యతను ఏమీ లేదుగా చూపి, జీఎస్టీఆర్ 3బి లోని పట్టికలు 4ఎ(2) &(3)లో వాడుకున్న ఐటీసీని ₹4.61 కోట్లుగా చూపారు. దీని ఫలితంగా వాడుకున్న ఐటీసీ ₹4.61 కోట్లు సరిపోలడం లేదు. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. డీఆర్సీ-01 నోటీసును 2022 ఏప్రిల్ లో, డిమాండును నిర్ధారిస్తూ డీఆర్సీ-07 ఉత్తర్వును 2022 జూలైలో జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). దీని తదుపరి సమాధానం అందలేదు (2023 ఏప్రిల్).

*(iii)* *ప్రమాణం -పన్ను చెల్లించకుండా ఆర్ సీఎంపై ఐటీసీ అసమతుల్యత*

2017-18 సంవత్సరానికి చెల్లించాల్సిన పన్ను బాధ్యతను పరిష్కరించకుండా ఆర్సీఎం కింద వాడుకున్న ఐటీసీని లేదా, మరో విధంగా, ఆర్సీఎం కింద తక్కువగా చెల్లించిన పన్నును, ఆర్సీఎం కింద చేపట్టిన చర్యలు/లావాదేవీలపై పన్ను పూర్తిగా చెల్లించారా అనేదానిని పరిశీంచడం కోసం జీఎస్టీఆర్ 3బి, జీఎస్టీఆర్ 9 వార్షిక రిటర్నుకు సంబంధించిన డేటాసెట్ లను పోల్చిచూడడం ద్వారా విశ్లేషించడమైంది. జీఎస్టీఆర్ 9 దాఖలు చేసిన కేసులలో, పట్టిక 4జి[149] లోని ఆర్సీఎం చెల్లింపులను పట్టిక 6సి, 6డి, 6ఎఫ్ లో వాడుకున్న ఐటీసీతో పోల్చిచూడడమైంది. జీఎస్టీఆర్ 9 అందుబాటులో లేని సందర్భాలలో, జీఎస్టీఆర్ 3బి పట్టిక 3.1(డి)[150] లోని ఆర్సీఎం చెల్లింపులతో జీఎస్టీఆర్ 3బి 4(ఎ)(2)[151], 4ఎ(3)[152] సరిపోల్చడమైంది.

వనస్థలిపురం-2 సర్కిల్ పరిధిలో ఉన్న యునైటెడ్ ఇంజనీరింగ్ సిస్టమ్స్ విషయంలో, జీఎస్టీఆర్ 3బి పట్టిక 3.1(డి) లోని ఆర్సీఎం చెల్లింపులు ₹77,372/- కాగా జీఎస్టీఆర్ 3బి లోని పట్టిక 4(ఎ)(2), 4ఎ(3)లో వాడుకున్న ఐటీసీ ₹20.02 లక్షలుగా ఉంది. దీని ఫలితంగా ₹19.24 లక్షల పన్ను చెల్లించకుండానే ఆర్సీఎం పై వాడుకున్న ఐటీసీ అసమతుల్యత ఉంది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. వ్యత్యాసానికిగల కారణాలను తెలపమని కోరుతూ డీఆర్సీ-01ను 2023 ఏప్రిల్ లో జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలియజేసింది (2023 ఏప్రిల్). ఈ విషయంలో మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

*(iv)* *ప్రమాణం - ఐఎస్ డీ క్రెడిట్ పై గ్రహీత వాడుకున్న ఐటీసీలో అసమతుల్యత*

ఇన్‌పుట్ సేవల పంపిణీదారుడు (ఐఎస్డీ) బదిలీ చేసిన దానికంటే పన్ను చెల్లింపుదారుడు వాడుకున్న ఐటీసీ అధికంగా ఉందో లేదో విశ్లేషించడం కోసం, పన్ను చెల్లింపుదారుల రిటర్నులలో ప్రకటించినట్లుగా వాడుకున్న ఐటీసీని వారి జీఎస్టీఆర్ 6లో ఐఎస్డీ బదిలీ చేసిన ఐటీసీతో పోల్చడం జరుగుతుంది. రాష్ట్ర అధికార పరిధిలో ఉన్న గ్రహీత పన్ను చెల్లింపుదారుల జీఎస్టీఆర్-9లోని పట్టిక 6జి[153] లేదా జీఎస్టీఆర్-3బిలోని పట్టిక4(ఎ)(4)[154] లను సంబంధిత ఐఎస్డీ జీఎస్టీఆర్ 6 లోని పట్టిక 5ఎ[155], పట్టిక 8ఎ[156], పట్టిక 9ఎ[157] లలోని మొత్తాలతో పోల్చిచూడడం దీనికి అనుసరించిన పద్ధతి.

---

[147] సేవల దిగుమతి.
[148] లోపలికి సరఫరాలు (రివర్స్ ఛార్జి చేయవలసినవి).
[149] రివర్స్ ఛార్జి ప్రాతిపదికన పన్ను చెల్లించాల్సిన లోపలికి సరఫరాలు.
[150] లోపలికి సరఫరాలు (రివర్స్ ఛార్జి చేయవలసినవి).
[151] సేవల దిగుమతి.
[152] వస్తువులు, సేవల దిగుమతి కాకుండా రివర్స్ ఛార్జి చేయవలసిన లోపలకి సరఫరాలు.
[153] ఐఎస్డీ నుండి పొందిన ఐటీసీ.
[154] ఐఎస్డీ నుండి పొందిన లోపలికి సరఫరాలు.
[155] పన్ను వ్యవధికి అర్హత కలిగిన ఐటీసీ మొత్తాల పంపిణీ.
[156] తిరిగి క్లెయిం చేసిన, పంపిణీ చేసిన ఐటీసీలో అసమతుల్యత.
[157] తప్పు గ్రహీతకు పంపిణీ చేసిన ఐటీసీని పునఃపంపిణీ చేయడం.

రాజేంద్రనగర్-1 సర్కిల్ పరిధిలో ఉన్న ఎలి లిల్లీ అండ్ కంపెనీ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ విషయంలో, జీఎస్‌టీఆర్ 9 లోని పట్టిక 6జి లో వాడుకున్న ఐటీసీ ₹1.51 కోట్లు కాగా, జీఎస్‌టీఆర్ 6లోని పట్టిక (5ఎ+8ఎ+9ఎ) లో ఐఎస్‌డీ బదిలీ చేసిన ఐటీసీ ₹0.87 కోట్లుగా ఉన్నట్లు ఆడిట్ గమనించింది. దీని ఫలితంగా ఐఎస్‌డీ బదిలీ చేసిన ₹0.64 కోట్ల ఐటీసీ వాడకంలో అసమతుల్యత ఉంది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) లో తెలియజేయడమైంది. పన్ను చెలింపుదారుడు సమాధానం సమర్పించగానే అవసరమైన చర్య చేపడతామని డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్).

***(v) ప్రమాణం - ఫారమ్ జీఎస్‌టీఆర్ 9సి లోని పట్టిక 14టి లో రీకన్సైల్ చేయని ఐటీసీ***

ఫారమ్ జీఎస్‌టీఆర్ 9సి లోని పట్టిక 14, వార్షిక రిటర్న్ (జీఎస్‌టీఆర్ 9) లో ప్రకటించిన ఐటీసీని తనిఖీ చేసిన వార్షిక ఆర్థిక నివేదిక లేదా పద్దుల పుస్తకాల ప్రకారం ఉన్న ఖర్చులపై వాడుకున్న ఐటీసీతో రీకన్సైల్ చేస్తుంది. ఈ ఫారమ్ లోని అడ్డు వరుస 14టీ రీకన్సైల్ చేయని ఐటీసీతో పనిచేస్తుంది.

సీజీఎస్‌టీ/ఎస్‌జీఎస్‌టీ నియమావళిలోని నియమం 80(3) ప్రకారం, 2017-18 సంవత్సరానికి ఫారం జీఎస్‌టీఆర్ 9సి లో పన్ను చెల్లింపుదారుడు సమర్పించిన ధ్రువీకరించిన రీకన్సైలేషన్ నివేదికను, వార్షిక రిటర్న్‌లో ప్రకటించిన ఐటీసీతో ఆర్థిక నివేదికలలో చూపిన ఖర్చులకు గుర్తించిన అసమత్యలత పరిమాణాన్ని సమీక్షించడం కోసం, డేటా స్థాయిలో విశ్లేషించడమైంది.

బేగంపేట ఎస్‌టీయూ-2 పరిధిలో ఉన్న ఇండస్ టవర్స్ లిమిటెడ్ విషయంలో జీఎస్‌టీఆర్ 9సి లోని పట్టిక 14టిలో చూపిన రీకన్సైల్ చేయని ₹41.68 కోట్ల ఐటీసీని అంటే, ఆర్థిక నివేదికలో తెలిపిన ఖర్చుల ఆధారంగా అర్హత ఉన్న ఐటీసీ కన్నా ఎక్కువ ఐటీసీని జీఎస్టీ రిటర్న్‌ల్లో పొందారు. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి)లో తెలపడమైంది. ఫారమ్ డీఆర్‌సీ-01లో నోటీసు జారీచేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్), ఈ విషయంలో తదుపరి సమాధానం అందలేదు (2023 ఏప్రిల్).

***(vi) ప్రమాణం - ఫారమ్ జీఎస్‌టీఆర్ -9సి లోని పట్టిక 12ఎఫ్ లోని రికన్సైల్ చేయని ఐటీసీ***

ఫారమ్ జీఎస్‌టీఆర్ 9సి లోని పట్టిక 12, ఆడిట్ చేసిన వార్షిక ఆర్థిక నివేదిక లేదా పద్దుల పుస్తకాల ప్రకారం వాడుకున్న ఐటీసీతో వార్షిక రిటర్న్ (జీఎస్‌టీఆర్ 9) లో ప్రకటించిన ఐటీసీని రీకన్సైల్ చేస్తుంది. ఈ ఫారమ్ లోని అడ్డు వరుస 12ఎఫ్ రికన్సైల్ చేయని ఐటీసీతో వ్యవహరిస్తుంది.

సీజీఎస్‌టీ/ఎస్‌జీఎస్‌టీ నియమావళిలోని నియమం 80(3) ప్రకారం అవసరమైన, 2017-18 సంవత్సరానికి ఫారం జీఎస్‌టీఆర్ 9సి లో పన్ను చెల్లింపుదారుడు సమర్పించిన ధ్రువీకరించిన రీకన్సైలేషన్ నివేదికను డేటాస్థాయిలో విశ్లేషించడమైంది. ఈ విశ్లేషణ, ఆర్థిక నివేదికలతో వార్షిక రిటర్న్‌లో ప్రకటించిన ఐటీసీలో ఎంతమేర గుర్తించిన అసమతుల్యత ఉందో సమీక్షించడం కోసం చేపట్టడమైంది.

బేగంపేట ఎస్‌టీయూ-1 పరిధిలో ఉన్న డెల్ ఇంటర్నెషనల్ సర్వీసెస్ విషయంలో జీఎస్‌టీఆర్ 9సి లోని పట్టిక 12ఎఫ్ లో ప్రకటించిన రీకన్సైల్ చేయని ₹ 2.88 కోట్ల ఐటీసీ. ఇది ఆర్థిక నివేదికల ఆధారంగా అర్హత ఉన్న ఐటీసీ కన్నా ఎక్కువ జీఎస్‌టీ రిటర్న్‌ల్లో వాడుకున్న ఐటీసీ. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. డీఆర్‌సీ-01 ను జారీచేసినట్లుగా (2022 ఏప్రిల్) డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

***(vii) ప్రమాణం - జీఎస్‌టీఆర్-9సీ లోని పట్టిక 5ఆర్ లో రీకన్సైల్ చేయని టర్నోవరు***

జీఎస్‌టీఆర్ 9సి లోని పట్టిక 5 అనేది, ఆడిట్ చేసిన వార్షిక ఆర్థిక నివేదికలోని ప్రకటించిన టర్నోవరుతో వార్షిక టర్నోవరు (జీఎస్‌టీఆర్ 9)లో ప్రకటించిన టర్నోవరును రీకన్సైల్ చేయడం. ఈ పట్టిక లోని 5ఆర్ నిలువు వరుస ,

జీఎస్‌టీఆర్-9 వార్షిక రిటర్ను, అవసరమైన సర్దుబాట్లు చేసిన తరువాత ఆ సంవత్సరం ఆర్థిక నివేదికలో ప్రకటించిన రికన్సైల్ చేయని టర్నోవరును గ్రహిస్తుంది.

సీజీఎస్‌టీ/ఎస్‌జీఎస్‌టీ నియమావళిలోని నియమం 80(3) ప్రకారం, పన్ను చెల్లింపుదారుడు 2017-18 సంవత్సరానికి జీఎస్‌టీఆర్-9సిలో సమర్పించిన ధ్రువీకరించిన రీకన్సైలేషన్ నివేదికను, ఆర్థిక నివేదికలతో, వార్షిక రిటర్నులో ప్రకటించిన టర్నోవరులో ఎంతమేర గుర్తించిన అసమతుల్యత ఉందో సమీక్షించడం కోసం డేటాస్థాయిలో విశ్లేషించడం జరిగింది. జీఎస్‌టీఆర్ 9లో ప్రకటించిన టర్నోవరు ఆర్థిక నివేదికల్లో చూపిన దానికన్నా తక్కువగా ఉన్నపుడు, రీకన్సైల్ చేయని మొత్తం, సరఫరాలను చూపకపోవడం, తక్కువగా చూపడం, వదిలివేయడం, చూపడంలో తప్పులను సూచిస్తుంది. దీని ఫలితంగా పన్ను ఎగవేయడానికి లేదా తక్కువ చెల్లింపుకు దారితీస్తుంది. ఇది పన్ను విధించదగిన మినహాయించిన సరఫరాలు రెండింటిని చూపని సందర్భం కూడా కావచ్చు.

మాదాపూర్-4 సర్కిల్ పరిధిలోని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్‌కు సంబంధించి, జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 5ఆర్ లో చూపిన రీకన్సైల్ చేయని ₹339.03 కోట్ల టర్నోవరుపై ఆడిట్ పరిశీలనను డిపార్ట్‌మెంట్ (2022 మార్చి)కు, రాష్ట్ర ప్రభుత్వానికి పంపడమైంది (2023 ఫిబ్రవరి). దీనిపై నోటిసు జారీచేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

***(viii) ప్రమాణం - జీఎస్‌టీఆర్ -9సి లోని పట్టిక 7 జి లో రీకన్సైల్ చేయని పన్ను విధించదగిన టర్నోవరు***

జీఎస్‌టీఆర్ 9సి లోని పట్టిక 7 అనేది, పన్ను విధించదగిన టర్నోవరు రీకన్సైలేషన్. ఈ పట్టికలోని 7జి విలువ వరుస, జీఎస్‌టీఆర్ 9 వార్షిక రిటర్ను, అవసరమైన సర్దుబాట్లు చేసిన తరువాత ఆ సంవత్సరం ఆర్థిక నివేదికలలో ప్రకటించిన దాని మధ్య రికన్సైల్ చేయని పన్ను విధించదగిన టర్నోవరును గ్రహిస్తుంది.

సీజీఎస్‌టీ/ఎస్‌జీఎస్‌టీ నియమావళిలోని నియమం 80(3) ప్రకారం పన్ను చెల్లింపుదారుడు 2017-18 సంవత్సరానికి జీఎస్‌టీఆర్ 9సి లో సమర్పించిన ధ్రువీకరించిన రీకన్సైలేషన్ నివేదికను, ఆర్థిక నివేదికలతో, వార్షిక రిటర్నులో ప్రకటించిన టర్నోవరులో ఎంతమేర గుర్తించిన అసమతుల్యత ఉందో సమీక్షంచడం కోసం డేటా స్థాయిలో విశ్లేషించడం జరిగింది. జీఎస్‌టీఆర్ 9లో ప్రకటించిన టర్నోవరు ఆర్థిక నివేదికల్లో చూపిన దానికన్నా తక్కువగా ఉన్నపుడు రీకన్సైల్ చేయని మొత్తం, సరఫరాలను చూపకపోవడం, తక్కువగా చూపడం, వదిలివేయడం, చూపడంలో తప్పులను సూచిస్తుంది. ఇది పన్ను విధించదగిన, మినహాయించిన సరఫరాలు రెండింటిని చూపకపోవడంవల్ల కూడా కావచ్చు.

మహబూబ్‌నగర్ సర్కిల్ పరిధిలోని ఉత్తర ఎంటర్‌ప్రైజెస్ హెచ్‌పీసీకి సంబంధించి, జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక7జి లో పన్ను చెల్లించవలసిన టర్నోవరు ₹13.91 కోట్లు చెల్లించక పోవడంపై ఆడిట్ పరిశీలనను డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. ఫారమ్ డీఆర్‌సీ-01 లో నోటిసును జారీచేసినట్లు, పన్ను చెల్లింపుదారుని నుండి సమాధానం అందగానే తెలియజేస్తామని డిపార్ట్‌మెంట్ (2023 ఏప్రిల్) తెలిపింది. మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

***(ix) ప్రమాణం - జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 9ఆర్ లో రీకన్సైల్ చేయని పన్ను బాధ్యత***

సీజీఎస్‌టీ/ఎస్‌జీఎస్‌టీ నియమావళి లోని నియమం 80(3) ప్రకారం, పన్ను చెల్లింపుదారుడు 2017-18 సంవత్సరానికి జీఎస్‌టీఆర్-9సి లో సమర్పించిన ధ్రువీకరించిన రీకన్సైలేషన్ నివేదికను, వార్షిక రిటర్ను, పద్దుల పుస్తకాలకు మధ్య చెల్లించిన పన్నులో ఎంతమేర గుర్తించిన అమసతుల్యత ఉందో సమీక్షించడం కోసం డేటాస్థాయిలో విశ్లేషించడం జరిగింది. ఫారమ్ 9సి లోని పట్టిక 9, రేటు వారీగా టర్నోవరును విభజించి జీఎస్‌టీఆర్-9 వార్షిక రిటర్న్ ప్రకారం చెల్లించిన పన్నుతో పోల్చడం ద్వారా చెల్లించిన పన్నును రీకన్సైల్ చేస్తుంది. రీకన్సైల్ చేయని మొత్తాలు, తప్పుడు రేట్లలో పన్ను విధించడం, పన్ను విధించదగిన టర్నోవరును మినహాయించినట్లుగా తప్పుగా చూపడం లేదా అటుది ఇటుగా లేదా సీజీఎస్‌టీ/ ఎస్‌జీఎస్‌టీ/ఐజీఎస్‌టీను తప్పుగా విధించడం సంభవించినట్లుగా చూపవచ్చు. తదుపరి సంవత్సరం 2018 ఏప్రిల్ నుండి సెప్టెంబరు వరకు జరిపిన లావాదేవీలు

అంటే ప్రకటించిన సరఫరాలు/పన్నులను 2017-18లో సవరణల ద్వారా తగ్గించిన సందర్భాలు కూడా ఉండవచ్చు. పర్యవసాన వడ్డీ చెల్లింపులు-తక్కువ చెల్లింపులు, తప్పుడు పద్దుల కింద చెల్లింపులు రెండూ-కూడా ఈవిషయంలో పరిశీలించాల్సిన అవసరం ఉంది.

కరీంనగర్-I సర్కిల్ పరిధిలోని తిరుపతి తులసిగారి కాంట్రాక్టరుకు చెందిన కేసులో, జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక-9ఆర్ లో ప్రకటించిన రీకన్సైల్ చేయని పన్ను చెల్లింపు మొత్తం ₹0.61 కోట్ల గురించి డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. డీఆర్‌సీ-01 లో నోటీసు 2022 ఏప్రిల్ లో జారీచేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

### *(x) ప్రమాణం - చెల్లించని పన్ను బాధ్యత*

జీఎస్‌టీఆర్ 1, వస్తువులు లేదా సేవల బాహ్య సరఫరాల నెలవారీ వివరాలు తెలుపుతుంది. ఈ వివరాలను కూడా పన్ను చెల్లింపుదారుడు అంచనావేసి వార్షిక రిటర్ను జీఎస్‌టీఆర్ 9 లోని సంబంధిత వరుసలలో పేర్కొంటారు. ఇంతేకాక, దీనిపై పన్ను విధించదగిన విలువ, చెల్లించిన పన్ను కూడా జీఎస్‌టీఆర్3బి లో చూపుతారు.

చెల్లించిన పన్ను బాధ్యతను విశ్లేషించడం కోసం, 2017-18 సంవత్సరానికి చెందిన సంబంధిత డేటాను జీఎస్‌టీఆర్ 1, జీఎస్‌టీఆర్ 9 నుండి సంగ్రహించి ఈ రిటర్నులలో చెల్లించవలసిన పన్నును, జీఎస్‌టీఆర్ 9లో పన్ను చెల్లించినట్లుగా చూపిన దానితో పోల్చి చూడడమైంది. జీఎస్‌టీఆర్ 9 అందుబాటులో లేనప్పుడు, జీఎస్‌టీఆర్ 1, జీఎస్‌టీఆర్ 3బి మధ్య చెల్లించాల్సిన పన్నును పోల్చిచూడడమైంది. ఈ విషయమై, జీఎస్‌టీఆర్ 1, 9 లలో ప్రకటించిన సవరణలు, ముందస్తు సర్దుబాట్లను కూడా పరిగణించడమైంది.

అల్గారిథం కోసం, జీఎస్‌టీఆర్ 1లోని పట్టికలు 4 నుండి 11, జీఎస్‌టీఆర్ 9 లోని పట్టిక 4ఎన్, 10, 11లను పరిగణించడమైంది. తక్కువగా చెల్లించిన పన్నును గుర్తించడం కోసం, జీఎస్‌టీఆర్ 1, జీఎస్‌టీఆర్ 9, మధ్య పన్ను బాధ్యత ఎక్కువగా ఉన్నదానితో జీఎస్‌టీఆర్ 9 లోని పట్టికలు 9,14లలో ప్రకటించిన చెల్లించిన పన్నుతో పోల్చిచూడడమైంది. జీఎస్‌టీఆర్ 3బి విషయానికి వస్తే, పట్టికలు 3.1(ఎ)[158], 3.1(బి)[159] లను పరిగణించడమైంది.

సరూర్‌నగర ఎస్‌టీయూ-1 పరిధిలోని ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ విషయంలో, జీఎస్‌టీఆర్ 9లోని పట్టికలు 4ఎన్, 10, 11 లలో చెల్లించవలసిన పన్నును ₹224.33 కోట్లుగా చూపగా, జీఎస్‌టీఆర్ 9లోని పట్టికలు 9,14 లలో చెల్లించిన పన్నును ₹212.85 కోట్లుగా ప్రకటించారు. దీని ఫలితంగా చెల్లించవలసిన పన్ను, జీఎస్‌టీఆర్ 9 ప్రకారం చెల్లించిన పన్ను మధ్య మొత్తం ₹11.48 కోట్లు పన్ను బాధ్యతలో అసమతుల్యత ఏర్పడింది. ఈ విషయన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. ఫారం డీఆర్‌సీ-01లో పన్ను చెల్లింపుదారునికి నోటీసు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

### *(xi) ప్రమాణం - వడ్డీ తక్కువగా చెల్లించడం*

చట్టంలోని సెక్షన్ 50 ప్రకారం, ఈ చట్టం లేదా దాని కింద రూపొందించిన నిబంధనల ప్రకారం పన్ను చెల్లించాల్సిన బాధ్యత ఉన్న ప్రతి వ్యక్తి నిర్దేశించిన వ్యవధిలోపు పన్ను లేదా దానిలో ఏదైనా భాగాన్ని ప్రభుత్వానికి చెల్లించడంలో విఫలమైతే, పన్ను లేదా దానిలో ఏదైనా భాగం చెల్లించకుండా మిగిలిపోయిన ఆ కాలానికి తెలియజేసిన రేటు ప్రకారం వడ్డీ చెల్లించాలి.

జీఎస్‌టీఆర్ 3బి లో ఉన్న పన్ను చెల్లించిన వివరాలు, జీఎస్‌టీఆర్ 3బి దాఖలు చేసిన తేదీలను ఉపయోగించి, 2017-18లో పన్ను చెల్లింపులో ఆలస్యం కారణంగా ఎంతమేర వడ్డీ తక్కువగా చెల్లించారనే దానిని

[158] పన్ను విధించదగిన వెలుపలికి సరఫరాలు (సున్నారేటు, ఏమిలేని రేటు, మినహాయించినవి కాకుండా).
[159] పన్ను విధించదగిన వెలుపలికి సరఫరాలు (సున్నారేటు).

గుర్తించడమైంది. చెల్లించాల్సిన వడ్డీని లెక్కించడం కోసం నికర పన్ను బాధ్యతను (నగదు భాగం) మాత్రమే పరిగణించారు.

బషీర్ బాగ్-1 సర్కిల్ పరిధిలోని ఎనలాజిక్స్ టెక్ ఇండియ లిమిటెడ్ విషయంలో, 2017 జూలై నుండి 2018 మార్చి నెలలకు సంబంధించిన రిటర్నుల్లో (జీఎస్‌టీఆర్ 3బి) ₹3.96 కోట్ల పన్ను బాధ్యత ఉండగా వాటిని 2018 ఆగస్టు, 2019 ఫిబ్రవరిల మధ్య దాఖలు చేసినట్లుగా ఆడిట్ గుర్తించింది. ఇది ₹60 లక్షల వడ్డీ తక్కువ చెల్లింపుకు దారితీసింది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైనది. ఆడిట్ గుర్తించిన తరువాత, మొత్తం వడ్డీ బాధ్యత ₹60 లక్షలకు గానూ ₹25 లక్షలను పన్ను చెల్లింపుదారుని నుండి వసూలు చేసినట్లు (2022 ఆగస్టు, 2023 జనవరి, మార్చి), పన్ను చెల్లింపుదారుడు మిగిలిన మొత్తం చెల్లించేందుకు వాగ్దానం చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

*(xii) ప్రమాణం - జీఎస్‌టీఆర్ 1 లేదా జీఎస్‌టీఆర్ 2ఎ అందుబాటులో ఉన్నప్పటికీ జీఎస్‌టీఆర్ 3బి దాఖలు చేయని సందర్భాలు*

జీఎస్‌టీఆర్ 3బి రిటర్న్ ద్వారా పన్ను చెల్లించడం, ఐటీసీని వాడుకోవడం జరుగుతుంది. జీఎస్‌టీఆర్ 1, 2ఎ అందుబాటులో ఉండి, జీఎస్‌టీఆర్3బి ని దాఖలు చేయకపోవడం, పన్ను చెల్లింపుదారులు ఆ వ్యవధిలో వ్యాపారం చేసినా కూడా పన్ను చెల్లించకపోవడాన్ని సూచిస్తుంది. ఇది ఐటీసీని సక్రమంగా ముందుకు తీసుకుపోకపోవడం కూడా అయిఉండవచ్చు. అందువల్ల, డేటా స్థాయిలో, జీఎస్‌టీఆర్ 3బి దాఖలు చేయని, జీఎస్‌టీఆర్ 1 దాఖలు చేసిన లేదా జీఎస్‌టీఆర్ 2ఎ అందుబాటులో ఉన్న పన్ను చెల్లింపుదారులను గుర్తించేందుకు ప్రయత్నించడమైంది.

మాదాపూర్-1 సర్కిల్ పరిధిలో ఉన్న సాయి బాలాజి హౌసింగ్ ప్రైయివేటు లిమిటెడ్ ₹18.30 లక్షల పన్ను బాధ్యత కలిగిన జీఎస్‌టీఆర్-1ని దాఖలు చేసింది. పన్ను చెల్లింపుదారుని జీఎస్‌టీఆర్ 2ఎ కూడా అందుబాటులో ఉంది. ఐతే, పన్ను చెల్లుంపుదారుడు 2017-18 సంవత్సరానికి జీఎస్‌టీఆర్ 3బిని దాఖలు చేయలేదు. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. 2022 ఏప్రిల్ లో పన్ను చెల్లింపుదారునికి డీఆర్ సీ-01 లో నోటీసు జారీచేసినట్లుగా డిపార్ట్‌మెంట్ (2022 మే) తెలిపింది. మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

**(బి) కారణ కారకాల విశ్లేషణ**

నమూనాగా తీసుకున్న 407 డేటా వ్యత్యాసాలు/వైరుధ్యాలకు గానూ 283 కేసులలో డిపార్ట్‌మెంట్ ప్రతిస్పందనను పరిగణలోకి తీసుకున్నప్పుడు, డేటా వ్యత్యాసాలు/వైరుధ్యాలకు కారణమైన అంశాలు ఈ కింది విధంగా ఉన్నాయి:

(ఎ) **జీఎస్‌టీ చట్టం, నియమాల నుండి వ్యత్యాసాలు:** పైన చూపిన 283 వ్యత్యాసాలకు గానూ, ₹729.85 కోట్ల పన్ను బాధ్యత (ఐటీసీ, పన్ను బాధ్యత టర్నోవరులలో అసమతుల్యతలతో కలిపి) కలిగిన 97 కేసుల్లో ఆడిట్ పరిశీలనలను డిపార్ట్‌మెంట్ అంగీకరించింది లేదా సరిచూడడం ప్రారంభించింది. ఈ కేసులకు గానూ, డిపార్ట్‌మెంట్ ఆరు కేసుల్లో ₹1.54 కోట్లు వసూలు చెసింది, 49 కేసుల్లో ₹219.07 కోట్లకు ఎస్‌సీఎన్ జారీ చేసింది, 12 కేసుల్లో ₹9.41 కోట్లకు ఫారమ్ ఏఎస్ఎంటీ-10లో వ్యత్యాసాలను పన్ను చెల్లింపుదారులకు తెలియజేస్తూ నోటీసు జారీ చేసింది. ₹499.49 కోట్ల ప్రభావం ఉన్న 30 కేసుల్లో సంబంధిత పన్ను చెల్లంపుదారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం చేసింది.

**అంగీకరించిన మొదటి ఐదు కేసులను కింద తెలపడమైంది:**

i. పంజాగుట్ట ఎస్‌టీయూ-1, పంజాగుట్ట డివిజన్ పరిధిలోని జియోమి టెక్నాలజి ఇండియా ప్రయివేటు లిమిటెడ్ విషయంలో జీఎస్‌టీఆర్ 3బి, జీఎస్‌టీఆర్ 2ఎల మధ్య ₹17.84 కోట్ల మేర ఐటీసీలో అసమతుల్యత

గుర్తించడమైంది. ఈ విషయాన్ని 2022 మార్చిలో డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయడమైంది. పన్ను చెల్లింపుదారునికి నోటీసు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 ఏప్రిల్).

ii. బేగంపేట ఎస్‌టీయూ-2, బేగంపేట డివిజన్ పరిధిలోని మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్ విషయంలో జీఎస్‌టీఆర్ 3బి, జీఎస్‌టీఆర్ 2ఎ ల మధ్య ₹11.89 కోట్ల మేర ఐటీసీలో అసమతుల్యతను గుర్తించడమైంది. ఈ విషయాన్ని 2022 మార్చిలో డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయడమైంది. పన్ను చెల్లింపుదారునికి డీఆర్‌సీ-01లో నోటీసు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 ఏప్రిల్).

iii. బేగంపేట ఎస్‌టీయూ-1, బేగంపేట డివిజన్ పరిధిలోని బయోకాన్ లిమిటెడ్ విషయంలో జీఎస్‌టీఆర్ 3బి, జీఎస్‌టీఆర్ 2ఎ ల మధ్య ₹8.96 కోట్ల మేర ఐటీసీలో అసమతుల్యత గుర్తించడమైంది. ఈ విషయాన్ని 2022 మార్చిలో డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయడమైంది. పన్ను చెల్లింపుదారునికి నోటీసు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 ఏప్రిల్).

iv. మరేడుపల్లి సర్కిల్ పరిధిలో ఉన్న కల్పన్ కుమార్ చీటి విషయంలో వ్యతిరేక వ్యయం కింద లోపలికి సరఫరాలపై పన్ను బాధ్యతను 'ఏమీ లేదు'గా చూపి, ఆర్‌సీఎం పై వాడుకున్న ఐటీసీని ₹4.61 కోట్లుగా చూపారు. దీని ఫలితంగా ఆర్‌సీఎం పై వాడుకున్న ఐటీసీలో ₹4.61 కోట్లు అసమతుల్యత ఉంది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి) తెలియజేయడమైంది. డీఆర్‌సీ-01 నోటీసును 2022 ఏప్రిల్‌లో, డీఆర్‌సీ-07 ఉత్తర్వును 2022 జూలైలో జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్).

v. నల్గొండ-1 సర్కిల్, నల్గొండ డివిజన్ పరిధిలోని విగ్నేశ్వర సిమెంట్ ఏజన్సీస్ విషయంలో వార్షిక రిటర్ను, ఆర్థిక నివేదికల మధ్య ఉపయోగించుకున్న ఐటీసీలో ₹2.28 కోట్ల మేర అసమతుల్యత (ఫారమ్ జీఎస్‌టీఆర్-9సీ లోని పట్టిక 12ఎఫ్) గుర్తించడమైంది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి) తెలియజేయడమైంది. పన్ను చెల్లింపుదారునికి డీఆర్‌సీ-01 లో నోటీసు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్).

ఈ కేసులన్నింటిలో ప్రభుత్వం నుండి సమాధానం అందలేదు (2023 ఏప్రిల్).

**డిపార్ట్‌మెంట్ సమాధానం ఆడిట్‌కు అంగీకారయోగ్యంగా లేని కేసులు**

నియమాలు పాటించక పోవడానికి సంబంధించి 283 కేసులకు గాను, ₹257.27 కోట్ల విలువకలిగిన (సరిపోలని వాటితో కలిపి) 12 కేసుల్లో ఆడిట్ పరిశీలనలను డిపార్ట్‌మెంట్ వాదించింది. ఈ కేసుల్లో, డిపార్ట్‌మెంట్ ఆడిట్ పరిశీలనలను ఒప్పుకోకపోవడం లేదా ఆడిట్ పరిశీలనలపై స్పష్టంగా వ్యాఖ్యానించకుండా పన్ను చెల్లింపుదారుల వివరణలను ఆడిట్‌కు పంపింది.

**ఉదాహరణగా తీసుకున్న ఐదు కేసులను ఈ కింద ఇవ్వడమైంది:**

(i) అబిడ్స్ ఎస్‌టీయూ-2 పరిధిలోని బివిఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రయివేటు లిమిటెడ్ 2017-18 సంవత్సరానికి జీఎస్‌టీఆర్ 1 ప్రకారం ప్రకటించిన పన్ను బాధ్యత ₹30.29 కోట్లు ఉండగా, జీఎస్‌టీఆర్ 9లోని పట్టికలు 9,14 లలో పన్ను చెల్లించినట్లుగా ప్రకటించిన మొత్తం ₹19.93 కోట్లుగా ఉంది. దీని ఫలితంగా చెల్లించవలసిన పన్ను, చెల్లించిన పన్నుల మధ్య పన్ను బాధ్యతలో మొత్తం ₹10.36 కోట్ల వ్యత్యాసం ఉంది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. అసలు పన్ను బాధ్యత ₹19.93 కోట్లు అని, పన్ను చెల్లింపుదారుడు ఆమొత్తాన్ని చెల్లించినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). ఐతే, జీఎస్‌టీఎన్ పోర్టల్ నుండి గ్రహించిన డేటా ప్రకారం పన్ను బాధ్యత ₹30.29 కోట్లుగా ఉండడంవల్ల చెల్లించని పన్ను బాధ్యత మొత్తం ₹10.36 కోట్లు. మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్)).

(ii) జూబ్లిహిల్స్-1 పరిధిలోని హెచ్‌ఈఎస్ ఇన్‌ఫ్రా (జేవీ) కేసులో జీఎస్‌టీఆర్ 9 ప్రకారం చెల్లించాల్సిన పన్ను (₹8.10 కోట్లు), చెల్లించిన పన్ను (₹4.71కోట్లు) మధ్య పన్ను బాధ్యతలో ₹3.39 కోట్ల మొత్తం

వ్యత్యాసం ఉంది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. 2017-18కి సంబధించిన ఐటీసీని 2022 జనవరిలో క్లెయిం చేస్తూ ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జరుకు డెబిట్ చేయడం ద్వారా 2022 ఫిబ్రవరి నాటి డీఆర్‌సీ-03 ద్వారా పన్ను చెల్లింపుదారుడు ₹3.39 కోట్ల పన్ను బాధ్యతను చెల్లించినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). ఐతే, 2018 డిసెంబరు 31 నాటి సీబీఐసీ ఉత్తర్వు నెం.02/2018 ప్రకారం, 2017-18కి సంబంధించిన ఐటీసీని 2019 మార్చి వరకు మాత్రమే క్లెయిం చేయడానికి అనుమతించారు. అందువల్ల, 2017-18కి సంబంధించిన ఐటీసీని 2022 జనవరిలో అనుమతించడం సరైనది కాదు, కాబట్టి వర్తించే వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసి ఉంటుంది. మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

(iii) ఎంజీరోడ్- ఎస్‌డీరోడ్ సర్కిల్ పరిధిలోని హై గ్రో కెమికల్స్ ఫార్మ్‌టెక్ విషయంలో, జీఎస్‌టీఆర్ 9సి లోని పట్టిక 12ఎఫ్ లో ప్రకటించిన ₹2.57 కోట్ల రీకన్సైల్ చేయని ఐటీసీ, ఆర్థిక నివేదికల ఆధారంగా అర్హత ఉన్న ఐటీసి కన్నా అధికంగా జీఎస్‌టీ రిటర్నుల్లో ఐటీసీని వాడుకున్నారు. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. పరివర్తన క్లెయిం క్రెడిట్, 2017-18 సంవత్సరం జీఎస్‌టీఆర్-9 పట్టికలో తగ్గించడంవల్ల రీకన్సైల్ చేయని ఐటీసీ ఏర్పడిందని డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). ఐతే, జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 12 గణాంకాలన్నింటినీ గ్రహించడంవల్ల సమాధానం ఆమోదయోగ్యంగా లేదు. పద్దుల పుస్తకాల ప్రకారం అర్హత కలిగిన నికర ఐటీసీ ₹4.45 కోట్లు మాత్రమే, ఐతే జీఎస్‌టీఆర్-9లో ₹7.02 కోట్ల ఐటీసీని వాడుకున్నారు. దీని ఫలితంగా రికన్సైల్ చేయని ₹2.57 కోట్ల ఐటీసీ వచ్చింది.

(iv) జూబ్లిహిల్స్-1 సర్కిల్ పరిధిలోని అపోలో మెడ్‌స్కిల్స్ లిమిటెడ్ విషయంలో జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 9ఆర్ లో ప్రకటించిన రీకన్సైల్ చేయకుండా చెల్లించిన పన్ను ₹8.45 కోట్ల మొత్తం గురించి డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేడమైంది. ఐతే, జీఎస్‌టీఆర్-9 ప్రకారం వాస్తవంగా పన్ను బాధ్యత ₹84.47 లక్షలు ఉండగా చార్టెడ్ అకౌంటెంట్ చేసిన డేటా ఎంట్రీ తప్పిదం కారణంగా జీఎస్‌టీఆర్-9సి లో పన్ను బాధ్యతను తప్పుగా ₹8.45 కోట్లుగా తీసుకున్నారు. అందువల్ల ₹84.47 లక్షల అసలు బాధ్యతకు బదులు ₹8.45 కోట్ల రీకన్సైల్ చేయని పన్నును డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయడమైంది. దీనికి సమాధానంగా డిపార్ట్‌మెంట్ పన్ను చెల్లింపుదారుని సమాధానం అందజేసింది (2023 ఏప్రిల్). అందులో మినహాయించిన సరఫరాలను ప్రకటిస్తూ జీఎస్‌టీఆర్-3బి ని సరిగా దాఖలు చేసినట్లు, కానీ మినహాయించిన సరఫరాలను పన్ను పరిధిలోకి వచ్చే సరఫరాలుగా చేయడంవల్ల జీఎస్‌టీఆర్-9 దాఖలు చేసే సమయంలో తప్పు జరిగినట్లుగా తెలిపారు. జీఎస్‌టీఆర్-9 ప్రకారం పన్ను బాధ్యత ₹84.47 లక్షలు కాగా ఇందులో ₹18.53 లక్షలు (₹0.48 లక్షలు జీఎస్‌టీఆర్-3బి ద్వారా, ₹18.05 లక్షలు డీఆర్‌సీ-03 ద్వారా) మాత్రమే చెల్లించి ₹65.94 లక్షల పన్ను బాధ్యతను చెల్లించలేదు. మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

(v) వరంగల్(పట్టణ)-3 సర్కిల్ పరిధిలో ఉన్న హసన్ ఆలీ మర్చంట్ కేసులో జీఎస్‌టీఆర్ 3బి పట్టిక 3.1(డి) లో రివర్స్ ఛార్జి కింద లోపలికి సరఫరాలపై పన్ను బాధ్యత ఏమి లేదుగా చూపి, జీఎస్‌టీఆర్ 3బి లోని పట్టిక 4ఎ(2) & (3)లో వాడుకున్న ఐటీసీని ₹38.09 లక్షలుగా చూపినట్లు ఆడిట్ గుర్తించింది. దీని ఫలితంగా వాడుకున్న ఐటీసీలో ₹38.09 లక్షల అసమతుల్యత ఏర్పడింది. ఇది డిపార్ట్‌మెంట్‌కు (2022 మార్చి), రాష్ట్ర ప్రభుత్వానికి (2023 ఫిబ్రవరి) తెలియజేయడమైంది. డీలరు జీఎస్‌టీ రిటర్నులు దాఖలు చేయడంలో తప్పులు చేసినట్లు, 2017-18 సంవత్సరంలో ఐజీఎస్‌టీపై తప్పుగా క్లెయిం చేసిన ₹50.78 లక్షల ఐటీసీని డీఆర్‌సీ-03 ద్వారా డీలరు చెల్లించినట్లు, తప్పులను ఒప్పుకుంటూ డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). ఆడిట్ ఎత్తి చూపిన అధిక ఐటీసీ జీఎస్‌టీఆర్ -3బి లో పట్టిక 4ఎ(3)లో ఆర్‌సీఎం కింద క్లెయిం చేసిన ఐటీసీకి సంబంధించింది, ఐతే, డిపార్ట్‌మెంట్ సమాధానం ప్రకారం ఐజీఎస్‌టీ పై తప్పుగా క్లెయిం చేసిన ఐటీసీని పన్ను చెల్లింపుదారుడు రద్దుచేసినందువల్ల సమాధానం ఆమోదయోగ్యంగా లేదు.

ఐతే, ఐజీఎస్‌టీ కింద జీఎస్‌టీఆర్ 3బి లోని పట్టిక 4(ఎ)3ను ప్రస్తావించలేదు లేదా ప్రతిస్పందనగా ఎటువంటి సహాయక పత్రాన్ని అందజేయలేదు. మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

(బి) **పన్ను చెల్లింపుదారుల డేటా ఎంట్రీ దోషాలు:** డిపార్ట్‌మెంట్ నుండి అందుకున్న మొత్తం సమాధానాలలో 14.49 శాతం (41 కేసులు) డేటా ఎంట్రీ దోషాలు కాగా, ఆడిట్ ఆమోదించిన డిపార్ట్‌మెంట్ సమాధానాలు 28.87 శాతం ఉన్నాయి. ఈ డేటా ఎంట్రీ దోషాలు వల్ల రెవెన్యూపై ఏవిధమైన ప్రభావం లేదు. సిస్టమ్ అటువంటి డేటా ఎంట్రీ దోషాలను అనుమతించింది, సరైన ధ్రువీకరణ నియంత్రణలతో వీటిని నివారించవచ్చు. డేటా ఎంట్రీ దోషాలలో చాలావరకు ఆర్‌సీఎం, ఐఎస్‌డీ, టర్నోవరు, పన్ను విధించదగిన టర్నోవరు, చెల్లించిన పన్ను (జీఎస్‌టీఆర్-9సి లో చూపినది) వంటి వాటికి సంబంధించినవి.

**కొన్ని కేసుల గురించి ఈ దిగువ చర్చించడమైంది:**

1. పంజాగుట్ట ఎస్‌టీయూ-1 సర్కిల్ పరిధిలోని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ కు చెందిన వార్షిక రిటర్న్, ఆర్థిక నివేదికల (ఫారమ్ జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 12ఎఫ్) మధ్య వాడుకున్న ఐటీసీలో ₹7,468.27 కోట్ల అసమతుల్యత ఉంది. దీనికి సంబంధించి జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 6బి లోని ఐజీఎస్‌టీ గణాంకాలలో అచ్చు దోషం కారణంగా వ్యత్యాసం ఏర్పడినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). 2017-18లో జీఎస్‌టీఆర్ 3బి లో ప్రకటించిన ఐజీఎస్‌టీపై ఐటీసీ ₹75.43 కోట్లు ఐనప్పటికీ, పన్ను చెల్లింపుదారు జీఎస్‌టీఆర్ -9 లోని పట్టిక 6బి లోని ఐజీఎస్‌టీ పై ఐటీసీ ని ₹7,543కోట్లుగా తప్పుగా చూపారు. సిస్టమ్ అటువంటి డేటా ఎంట్రీ దోషాలను అనుమతిస్తుంది. సరైన ధ్రువీకరణ నియంత్రణలతో వీటిని నివారించవచ్చు.

2. విద్యానగర్ సర్కిల్ పరిధిలోని బయోన్ థెరప్యూటిక్స్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ కు చెందిన పద్దుల పుస్తకాలు, వార్షిక నివేదికలు (ఫారమ్ జీఎస్‌టీఆర్ -9సి లోని పట్టిక 9ఆర్) మధ్య చెల్లించిన పన్నులో అసమతుల్యంగా ఉన్న ₹790.32 కోట్ల వ్యత్యాసం ఉంది. అది అచ్చు తప్పుగా డిపార్ట్‌మెంట్ పేర్కొన్నది. (2023 ఏప్రిల్) 2017-18లో జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 5ఎన్ ప్రకారం ఐజీఎస్‌టీ పన్ను బాధ్యత “₹79.11 లక్షలు” ఉండగా, పన్ను చెల్లింపుదారుడు జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 9లో దానిని “₹791.11కోట్లు” గా తప్పుగా చూపారు.

3. కోదాడ సర్కిల్, నల్గొండ డివిజన్ పరిధిలోని శ్రీనివాసరావు రామినేని/ఆమినేని ట్రాన్స్పోర్ట్‌కు చెందిన వార్షిక రిటర్న్, ఆర్థిక నివేదికల (ఫారమ్ జీఎస్‌టీఆర్ -9సి లోని పట్టిక 9ఆర్) మధ్య టర్నోవరులో అసమతుల్యంగా ఉన్న ₹19.41 కోట్ల వ్యత్యాసాన్ని గుర్తించి 2022 మార్చిలో డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయడమైంది. పన్ను చెల్లింపుదారుడు రోడ్డు రవాణా వ్యాపారం చేస్తున్నట్లు, 2017-18 ఆర్థిక సంవత్సరంలో రవాణా వ్యాపార పన్ను బాధ్యతను చెల్లించడం కోసం రివర్స్ ఛార్జి మెకానిజంను ఎంచుకున్నట్లు, అందువల్ల, జీఎస్‌టీని సేవలు అందించే వారికి మినహాయించి సేవలు పొందేవారికి పన్ను విధించ వలసి ఉంటుందని డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). ఐతే పన్ను చెల్లింపుదారుడు జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక7డి లో సరిగ్గా సూచించినప్పటికి జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 5సిలో ₹19.41 కోట్ల రివర్స్ ఛార్జి టర్నోవరును చూపడం మర్చిపోయారు.

4. కీసర-II సర్కిల్, సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని లైఫ్ స్పైన్ మెడికల్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ కు చెందిన వార్షిక రిటర్న్, ఆర్థిక నివేదికల (ఫారమ్ జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 7జి) మధ్య పన్ను విధించదగిన టర్నోవరులో అసమతుల్యంగా ఉన్న ₹17.85 కోట్ల వ్యత్యాసాన్ని గుర్తించి 2022 మార్చిలో డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయడమైంది. రీకన్సైల్ చేయని టర్నోవరు, శూన్య/మినహాయించిన టర్నోవరుకు సంబంధించదని, దీనిని జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 5జిలో సరిగ్గా సూచించినప్పటికీ, జీఎస్‌టీఆర్-9సి దాఖలు చేసే సమయంలో, జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 7సి (~7బి) కి బదులు పట్టిక 7జి లో తప్పుగా నమోదు చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్).

5. కీసర -I సర్కిల్, సరూర్‌నగర్ డివిజన పరిధిలోని నరేందర్ రెడ్డి దాసరి విషయంలో, చెల్లించని పన్ను బాధ్యతగా గుర్తించిన ₹9.84 కోట్ల మొత్తం వ్యత్యాసం, అంటే జీఎస్‌టీఆర్-1 పన్ను బాధ్యతను జీఎస్‌టీఆర్-

9/జీఎస్‌టీఆర్-3బి తో పోల్చడం. ఈ విషయాన్ని 2022 మార్చిలో డిపార్ట్‌మెంట్‌కు తెలియజేయడమైంది. ఐజీఎస్‌టీ అంశంలో జీఎస్‌టీఆర్-9 దాఖలు చేస్తున్నప్పుడు అనుకోకుండా అచ్చు తప్పు/రాత తప్పు సంభవించిందని డిపార్ట్‌మెంట్ 2023 ఏప్రిల్‌లో తెలిపింది. జీఎస్‌టీఆర్-3బి లోని పట్టిక 3 ప్రకారం ఐజీఎస్‌టీ పన్ను బాధ్యత ₹99.55లక్షల ఉండగా, దీనిని అనుకోకుండా జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 4బి లో ₹9.95 కోట్లు గా సూచించారు.

| |
|---|
| *సిఫారసు 3:*<br>***డేటా ఎంట్రీ లోపాలను అరికట్టడానికి, పన్ను చెల్లింపుదారు నియమాలను పాటించడాన్ని మెరుగు పరచడానికి, మెరుగైన పరిశీలనను కల్పించడానికి జీఎస్‌టీ రిటర్నులలో ధ్రువీకరణ నియంత్రణలను ప్రవేశపెట్టడాన్ని డిపార్ట్‌మెంట్ పరిగణించవచ్చు.*** |

### *2.14.6.9* జీఎస్‌టీ రిటర్నుల సవివరమైన తనిఖీ

స్వీయ-పన్ను అంచనా విధానంలో చట్టంలోని నియమాలను అనుసరించాల్సిన బాధ్యత పన్ను చెల్లింపుదారునిపై ఉంటుంది. పర్యవేక్షణ చేయడానికి, సమర్థవంతమైన పన్ను పరిపాలన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం, నిర్వహించడం డిపార్ట్‌మెంట్ బాధ్యత. పరిమిత స్థాయి వనరులతో, సమర్థవంతమైన పన్ను పరిపాలన కోసం, చట్టానికి అనుగుణంగా ఉండేలా, ఆదాయసేకరణ కోసం, సమర్థవంతమైన పాలనా యంత్రాంగం అత్యావశ్యకం. ఐటీ ఆధారిత పన్ను పాలన విధానం, విచక్షణ లేని పాలనా విధానాన్ని కొనసాగించడానికి, నియమాలను పాటించేటట్లు చేయడం కోసం లక్ష్య విధానం వీలుకల్పిస్తుంది.

బాహ్య ఆడిట్ దృక్కోణం నుండి, ఆడిట్ డేటా-ఆధారిత నష్ట భయ-ఆధారిత విధానంపై కూడా దృష్టి పెట్టింది. అందువల్ల, పాన్-ఇండియా డేటా విశ్లేషణ ద్వారా జీఎస్‌టీ రిటర్నులలో అసమానతలు/వ్యత్యాసాలను గుర్తించడమే కాకుండా, ఈ సమీక్షలో భాగంగా జీఎస్‌టీ రిటర్నుల వివరణాత్మక ఆడిట్ కూడా నిర్వహించడమైంది. సమీక్షలోని ఈ భాగం కోసం 50 మంది పన్ను చెల్లింపుదారులను నష్టభయ-ఆధారిత నమూనాకు ఎంపిక చేయడమైంది. జీఎస్‌టీఆర్-9సి లో భాగంగా పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన జీఎస్‌టీ రిటర్నులు, ఆర్థిక నివేదికలు, నష్టం కలగడానికి అవకాశం ఉన్న అంశాలు, అసమానతలు/వ్యత్యాసాలు, రెడ్ ఫ్లాగ్ లను గుర్తించడానికి బ్యాక్-ఎండ్ సిస్టమ్ లో అందుబాటులో ఉన్న ఇతర రికార్డుల డెస్క్ సమీక్షను మొదట నిర్వహించడం, దీని కోసం అనుసరించిన పద్ధతి. తెలంగాణ, హైదరాబాదులోని అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) కార్యాలయంలో డెస్క్ సమీక్ష నిర్వహించడమైంది. డెస్క్ సమీక్ష ఫలితాల ఆధారంగా, గుర్తించిన నష్టాలకు కారణమయ్యే కారకాలను గుర్తించడానికి, పన్ను చెల్లింపుదారులు నియమాలను పాటించడాన్ని అంచానా వేయడం కోసం ఆర్థిక లెడ్జర్లు, ఇన్వాయిస్‌లు మొదలైన పన్ను చెల్లింపుదారుల సంబంధిత ప్రాథమిక రికార్డులను సంబంధిత క్షేత్ర కార్యాలయాల ద్వారా అభ్యర్థించి తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ, హైదరాబాదుకు చెందిన కార్యాలయాలలో వివరణాత్మక తనిఖీ నిర్వహించడమైంది.

ముందు పేరాలలో పేర్కొన్నట్లుగా, సమగ్రమైన ఆడిట్ లో, నష్ట భయం ఉన్న అంశాలు, రెడ్ ఫ్లాగ్ లను గుర్తించడానికి, జీఎస్‌టీ రిటర్నులు, ఇతర ప్రాథమిక రికార్డుల డెస్క్ సమీక్ష ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు ఏమేరకు నియమాలను పాటించింది, తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ, హైదరాబాదుకు చెందిన కార్యాలయాలు తీసుకున్న చర్యలను గుర్తించడం కోసం క్షేత్ర తనిఖీ చేపట్టడమైంది. వివిధ దశల్లో పన్ను చెల్లింపుదారులు నియమాలకు కట్టుబడి ఉండకపోవడంవల్ల, దాఖలు చేసిన రిటర్నుల్లోని యధార్థత, ఐటీసీ వాడకం, పన్ను చెల్లింపులపై ప్రభావం చూపుతుంది. అందువల్ల ఆడిట్ ఫలితాలను (ఎ) రిటర్నులు (బి) ఐటీసీ వినియోగం (సి) పన్ను బాధ్యత చెల్లింపులుగా ఈ కింద వర్గీకరించడమైంది.

**పరిధి పరిమితి (రికార్డులు సమర్పించకపోవడం)**

అధికారపరిధి వారీగా సమర్పించని రికార్డులను ఈ కింది పట్టిక లో చూపడమైంది.

### పట్టిక 2.12: సమర్పించని రికార్డులు

(₹కోట్లలో)

| డివిజన్ | సర్కిల్ | నమూనా | సమర్పించనివి | |
|---|---|---|---|---|
| | | పన్ను చెల్లింపుదారుల సంఖ్య | పన్ను చెల్లింపుదారుల సంఖ్య | ఐటీసీ/పన్ను బాధ్యతలో అసమతుల్యత |
| అబిడ్స్ | అబిడ్స్ ఎస్టీయూ-1 | 2 | 2 | 20.32 |
| | అబిడ్స్ ఎస్టీయూ -2 | 2 | 2 | 46.23 |
| | నారాయణగూడా - ఎంజేమార్కెట్ | 4 | 4 | 2.38 |
| బేగంపేట | బేగంపేట | 4 | 4 | 11.84 |
| | బేగంపేట ఎస్టీయూ-1 | 1 | 1 | 19.56 |
| | బేగంపేట ఎస్టీయూ-2 | 3 | 3 | 11.15 |
| హైదరాబాద్ (గ్రామీణ) | హైదరాబాద్ (గ్రామీణ) ఎస్టీయూ-2 | 4 | 4 | 55.34 |
| | హైదరాబాద్ (గ్రామీణ) ఎస్టీయూ-3 | 3 | 3 | 9.65 |
| | మాదాపూర్-3 | 4 | 4 | 10.05 |
| పంజాగుట్ట | జూబ్లిహిల్స్ - 1 | 4 | 4 | 12.41 |
| | జూబ్లిహిల్స్ - 2 | 3 | 3 | 4.42 |
| | పంజాగుట్ట ఎస్టీయూ- - 1 | 5 | 5 | 38.61 |
| | పంజాగుట్ట ఎస్టీయూ- 2 | 3 | 3 | 0.00 |
| సికిందరాబాద్ | సికిందరాబాద్ ఎస్టీయూ-1 | 5 | 5 | 5.32 |
| | ముషీరాబాద్ | 3 | 0 | 0.00 |
| మొత్తం | | 50 | 47 | 247.28 |

నమూనా పరిమాణం లో 94 శాతం రికార్డులను సమర్పించలేదు. నష్టం సంభవించే అవకాశమున్న ₹247.28 కోట్లపై పరిశీలన చేయలేదు. ఈ కేసులలో లాభ నష్టాల పద్దు, సంస్థ ఆస్తి అప్పుల పట్టిక/ట్రయల్ బ్యాలెన్స్, ఆదాయ, వ్యయాల పద్దుల వివరణలు, వర్తకపు ఖాతా, ఆస్తుల షెడ్యూల్, విదేశీ మారకద్రవ్యం ఏదైనా ఉంటే దానిని వెల్లడించడం, రుణ గ్రస్తులు, రుణదాతల లెడ్జర్ కాపీలు, ఎంచుకున్న రెండు నెలల విక్రయ ఇన్వాయిస్‌లు/కొనుగోలు ఇన్వాయిస్‌లు, సంబంధిత పార్టీ/ప్రత్యేక పార్టీ లావాదేవీలు, డైరక్టర్ నివేదిక &ఆడిటర్ నివేదిక మొదలైనవి సమర్పించలేదు. అందువల్ల తనిఖీ నిర్వహించలేదు. రికార్డులు సమర్పించని మొదటి పది కేసులు కింద ఇవ్వడమైంది.

### పట్టిక 2.13: రికార్డులు సమర్పించని మొదటి పది కేసులు

(₹కోట్లలో)

| క్రమ సంఖ్య | జీఎస్టీఐఎన్ | పన్ను చెల్లింపుదారు పేరు | అధికార పరిధి కలిగిన కార్యాలయం | అసమతుల్యత (ఐటీసీ, పన్ను బాధ్యత) |
|---|---|---|---|---|
| 1 | 3XXXXXXXXXXXXXక్యూ | టాటా కమ్యూనికేషన్స్ | హైదరాబాద్ (గ్రామీణ) ఎస్టీయూ -2 | 48.43 |
| 2 | 3XXXXXXXXXXXXXఎం | భారత్ సంచార నిగమ్ లిమిటెడ్ | అబిడ్స్ ఎస్టీయూ -2 | 36.09 |
| 3 | 3XXXXXXXXXXXXXఎల్ | సుశీ ఇన్ఫ్రా & మైనింగ్ లిమిటెడ్ | పంజాగుట్ట ఎస్టీయూ - 1 | 27.19 |
| 4 | 3XXXXXXXXXXXXXఎల్ | కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ | బేగంపేట ఎస్టీయూ -1 | 19.56 |
| 5 | 3XXXXXXXXXXXXXయూ | ఆంధ్రా బ్యాంకు | అబిడ్స్ ఎస్టీయూ -1 | 13.92 |
| 6 | 3XXXXXXXXXXXXXయూ | టాటా టెలీసర్వీసెస్ | అబిడ్స్ ఎస్టీయూ -2 | 10.14 |

| | | | | |
|---|---|---|---|---|
| 7 | 3XXXXXXXXXXXXX1 | క్లౌడ్4సి సర్వీసెస్ | హైదరాబాద్ (గ్రామీణ) ఎస్‌టీయూ -3 | 9.65 |
| 8 | 3XXXXXXXXXXXXXజెడ్ | రిమిని స్ట్రీట్ ఇండియా ఆపరేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ | మాదాపూర్ -3 | 9.50 |
| 9 | 3XXXXXXXXXXXXXఒ | ఇన్రిథమ్ ఎనర్జీ ప్రయివేటు లిమిటెడ్ | జూబ్లిహిల్స్ - 1 | 7.68 |
| 10 | 3XXXXXXXXXXXXXజెడ్ | ఐవీఆర్ సిఎల్ | అబిడ్స్ ఎస్‌టీయూ-1 | 6.40 |

## (ఎ) రిటర్నులు

నమూనాగా ఎంచుకున్న 50 మంది పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన రిటర్నుల వివరణాత్మక తనిఖీలో పన్ను చెల్లింపుదారులు వడ్డీ/ఆలస్య రుసుము/జరిమానా చెల్లింపులు చేయకపోవడం, డేటా దోషాలు ఉన్నట్లుగా వెల్లడయ్యింది. వాటిని కింద ఇవ్వడమైంది:

### (ఎ) పన్ను చెల్లింపుదారులు వడ్డీ చెల్లించకపోవడం

తనిఖీ చేసిన 50 కేసులలో 48 శాతంగా ఉన్న 24 కేసులలో, పన్ను చెల్లింపుదారులు తమ రిటర్నులను ఆలస్యంగా దాఖలు చేయడం లేదా ఐటీసీ క్రెడిట్లను తప్పుగా ఎక్కువగా వాడుకుని వాటిని తిరిగి వెనుకకు చెల్లించినా ₹89.79 లక్షల వడ్డీ మొత్తాన్ని చెల్లించలేదని ఆడిట్ గుర్తించింది.

**ఈ వర్గం కింద గుర్తించిన మొదటి మూడు అవకతవకల వివరాలను ఈ దిగువన ఇవ్వడమైంది:**

(i) సికిందరాబాద్ సర్కిల్, ఎస్టీయూ -1, పరిధిలోని స్వామి యార్డ్స్ 2017 సెప్టెంబరు నుండి 2017 నవంబరు, 2018 జనవరి నుండి 2018 ఫిబ్రవరి వరకు రిటర్నులను వరుసగా 2018 సెప్టెంబరు, 2018 అక్టోబరు లో ఆలస్యంగా దాఖలు చేసారు. ఎలక్ట్రానిక్ నగదు లెడ్జర్ లో డెబిట్ చేయడం ద్వారా ఈ రిటర్నులలోని పన్ను బకాయిలను చెల్లించింది. ఐతే వడ్డీ మొత్తం ₹12.32 లక్షలు చెల్లించలేదు. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, ఆలస్య చెల్లింపులపై ₹12.32 లక్షల వడ్డీ బాధ్యత కోసం 2023 ఏప్రిల్ లో పన్ను చెల్లింపుదారునికి డీఆర్‌సి-07ను జారీచేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్).

(ii) జూబ్లిహిల్స్-I సర్కిల్ పరిధిలోని కళ్యాణ్‌రామ్ నందమూరి 2017 జూలై నుండి 2017 అక్టోబరు వరకు, 2018 ఫిబ్రవరి నుండి 2018 మార్చి వరకు రిటర్నులను ఆలస్యంగా 2017 డిసెంబరు, 2018 ఏప్రిల్, 2018 జూలైలో దాఖలు చేసి, ఎలక్ట్రానిక్ నగదు లెడ్జర్‌లో డెబిట్ చేయడం ద్వారా ఈ రిటర్నులలోని పన్ను బకాయిలను చెల్లించారు. ఐతే, వడ్డీ మొత్తం ₹11.53 లక్షలు చెల్లించలేదు. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు పన్ను చెల్లింపుదారుడు వడ్డీ లెక్కకట్టి రీకన్సైల్ చేసే ప్రక్రియలో ఉన్నట్లు, దీనిపై సమాచారాన్ని అందజేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్).

(iii) బేగంపేట ఎస్టీయూ-1 పరిధిలోని కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ లిమిటెడ్ 2017 ఆగస్టు నుండి 2017 అక్టోబరు వరకు రిటర్నులను దాఖలు చేసి, ఈ రిటర్నులపై పన్ను బకాయిలను 2017 డిసెంబరులో ఎలక్ట్రానిక్ నగదు లెడ్జరుకు డెబిట్ చేయడం ద్వారా చెల్లించింది. ఐతే, ₹10.11 లక్షల వడ్డీ మొత్తాన్ని చెల్లించలేదు. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, జీఎస్‌టీఎన్, ఇ-వే బిల్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న డైనమిక్ సమాచారం ఆధారంగా 2021 నవంబరులోనే పన్ను చెల్లింపుదారునికి డీఆర్ సి-01లో షోకాజ్ నోటీసు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 జూలై). ఐతే ఆడిట్ అభ్యంతరం తెలిపిన మొత్తాన్ని అలా జారీ చేసిన షోకాజ్ నోటీసులో పొందు పరచలేదు.

### (బి) పన్ను చెల్లింపుదారులు ఆలస్యరుసుము/జరిమానా చెల్లించకపోవడం

టీజీఎస్‌టీ చట్టం 2017 లోని సెక్షన్ 47 (2) ప్రకారం, పన్ను చెల్లింపుదారుడు వార్షిక రిటర్ను (జీఎస్‌టీఆర్-9) ని గడువు తేదీ లోగా దాఖలు చేయకపోతే, ఆలా దాఖలు చేయకపోవడం కొనసాగిన ప్రతి రోజుకు అతను/ఆమె

ఎస్‌జీఎస్‌టీ, సీజీఎస్‌టీ ఒక్కొక్క దానిపై వందరూపాయల ఆలస్య రుసుము చెల్లించవలసి ఉంటుంది. అలా చెల్లించే మొత్తం రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలో అతని టర్నోవరులో గరిష్ఠంగా 0.25 శాతంతో లెక్కించిన మొత్తానికి లోబడి ఉంటుంది. వంద రూపాయల ఆలస్య రుసుము చెల్లించడానికి సీజీఎస్‌టీ చట్టంలో ఇదే విధమైన నిబంధన ఉంది. ఆ విధంగా, పన్ను చెల్లింపుదారుడు ఆలస్యమైన ప్రతి రోజుకు రెండు వందల రూపాయల ఆలస్య రుసుమును (టీజీఎస్‌టీకి ₹100, సీజీఎస్‌టీకి ₹100) చెల్లించవలసి ఉంటుంది 2017-18 సంవత్సరానికి వార్షిక రిటర్నను దాఖలు చేయడానికి గడువు తేదీ 2020 ఫిబ్రవరి 7.

టీజీఎస్‌టీ చట్టం 2017లోని సెక్షన్ 125 ప్రకారం, పన్ను చెల్లింపుదారుడు ఈ చట్టంలోని ఏవైనా నిబంధనలు లేదా దాని కింద రుపొందించిన ఏవైనా నియమాలను ఉల్లంఘించినపుడు, దానికి ఈ చట్టంలో ప్రత్యేకంగా జరిమానా విధించడానికి లేనపుడు, అతను ₹25,000/- వరకు జరిమానా చెల్లించాలి. జరిమానా చెల్లించడానికి సీజీఎస్‌టీలో ఇదే విధమైన నిబంధన ఉంది. ఆ విధంగా పన్ను చెల్లంపుదారుడు ₹50,000 జరిమానా చెల్లించాలి (టీజీఎస్‌టీ కింద ₹25,000/-, సీజీఎస్‌టీ కింద ₹25,000/-). ఇంతేకాక, టీజీఎస్‌టీ నియమావళి 2017లోని నియమం 80(3) ప్రకారం, మొత్తం టర్నోవరు ₹ రెండు కోట్ల కంటే ఎక్కవ ఉన్న ప్రతి రిజిస్టరైన వ్యక్తి జీఎస్‌టీఆర్-9సి ఫారమ్ లో వార్షిక రీకన్సీలియేషన్ నివేదిక దాఖలు చేయాలి. 2017-18 సంవత్సరానికి జీఎస్‌టీఆర్-9సి ని దాఖలు చేయడానికి గడువు తేదీ 2020 ఫిబ్రవరి 7.

తనిఖీ చేసిన 50 కేసులకు గానూ 38 శాతంగా ఉన్న 19 కేసుల్లో, పన్ను చెల్లింపుదారులు తమ వార్షిక రిటర్న్లను ఆలస్యంగా దాఖలు చేసారు లేదా వార్షిక రిటర్న్ ను దాఖలు చేయలేదు. ఐతే, జరిమానా/ఆలస్య రుసుము చెల్లింపుల మొత్తం ₹18.56 లక్షల వరకు చెల్లించలేదు.

**ఈ వర్గంలో గుర్తించిన మొదటి రెండు కేసులను ఈ కింద ఇవ్వడమైంది:**

(i) బేగంపేట సర్కిల్ పరిధిలోని వజ్రం కన్‌స్ట్రక్షన్స్ ప్రయివేటు లిమిటెడ్, 2020 ఫిబ్రవరి 7 (గడువు తేదీ) నాటికి దాఖలు చేయవలసిన జీఎస్‌టీఆర్-9ని 2023 మార్చి 31 వరకు దాఖలు చేయలేదు. ఐతే, ఆలస్య రుసుము మొత్తం ₹2,29,600/- (2023 మార్చి 31 వరకు 1,148 రోజులకు ప్రతి రోజుకు ₹100 చొప్పున సిజీఎస్‌టీకి ₹1,14,800/- ఎస్‌జీఎసీటీకి ₹1,14,800/-) గడువు తేదీలోగా జీఎస్‌టీఆర్-9 ని దాఖలు చేయనందుకు వారు చెల్లించలేదు. ఈ విషయం ప్రస్తావించినపుడు, పన్ను చెల్లింపుదారునికి నోటిసు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 జూలై).

(ii) జూబ్లిహిల్స్-1 పరిధిలోని ఇన్రిథమ్ ఎనర్జీ ప్రయివేటు లిమిటెడ్, 2020 ఫిబ్రవరి 7 నాటికి దాఖలు చేయవలసిన జీఎస్‌టీఆర్-9సి రిటర్నుని ఆలస్యంగా 2020 ఆగస్టు 27న దాఖలు చేసింది. ఐతే, 202 రోజుల ఆలస్యంగా జీఎస్‌టీఆర్-9సి దాఖలు చేసినందుకు ₹50,000/- జరిమానా (సీజీఎస్‌టీ- ₹25,000/-, ఎస్‌జీఎస్‌టీ ₹25,000/-) చెల్లించలేదు. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు (2022 జూలై) జారీచేసిన నోటీసుకు స్పందిస్తూ పన్ను చెల్లింపుదారుడు ₹50,000/- జరిమానా చెల్లించేందుకు అంగీకరించినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్).

*సిఫారసు 4:*

*పన్ను చెల్లింపుదారులు సకాలంలో రిటర్న్లను దాఖలు చేసేలా, ఆలస్యమైన చెల్లింపులకు జరిమానాలు/వడ్డీలు వసూలుచేసేలా కఠినమైన నియంత్రణలను ఏర్పాటు చేయాలి.*

**(సి) డేటా ఎంట్రీ దోషాలు**

తనిఖీ చేసిన కేసుల్లో ఎనిమిది శాతంగా ఉన్న నాలుగు కేసుల్లో పన్ను చెల్లింపుదారులు జీఎస్‌టీ రిటర్న్ లు దాఖలు చేస్తున్నప్పుడు ఈ కింద వివరించినట్లుగా డేటా ఎంట్రి తప్పులు జరిగినట్లుగా ఆడిట్ గమనించింది. జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 8సి కింద వాడుకున్న ఐటీసీలో వ్యత్యాసం, జీఎస్‌టీఆర్-3బి లో పన్ను విధించదగిన మొత్తాల్లో

వ్యత్యాసాలు వంటి వాటిలో లోపాలు ప్రధానంగా ఉన్నాయి. ఈ వర్గంలో కింద డేటా ఎంట్రీ లోపాలను ఆడిట్ గుర్తించింది.

**పట్టిక 2.14: డేటా ఎంట్రీ లోపాల కేసులు**

| క్రమ సంఖ్య | జీఎస్‌టీఐఎన్ సంఖ్య | సర్కిల్ | చేసిన డేటా ఎంట్రీ తప్పు |
|---|---|---|---|
| 1 | 3XXXXXXXXXXXXXఎఫ్ | జూబ్లిహిల్స్-2 | జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 8సి కింద 'సున్నా'కు బదులు ₹73,87,249/- నమోదుచేసారు. |
| 2 | 3XXXXXXXXXXXXX9 | సికిందరాబాద్ ఎస్టేయూ-1 | జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 8సి కింద ₹4,38,94,494 కు బదులు ₹6,94,35,161 నమోదుచేసారు. |
| 3 | 3XXXXXXXXXXXXXటి | సికిందరాబాద్ ఎస్టేయూ-1 | జీఎస్‌టీఆర్-3బి లో "అన్ని ఇతర ఐటీసీ"(పట్టిక 4ఎ(5)) కింద "ఆర్ సిఎం పై ఐటీసీ" (పట్టిక 4 ఎ (3)) కింద ₹ 25,41,312/-మొత్తాన్ని నమోదుచేసారు. |
| 4 | 3XXXXXXXXXXXXXఎన్ | మాదాపూర్-3 | 2017 సెప్టెంబరులో జీఎస్‌టీఆర్-3బి లో టర్నోవరును ₹139056,30,90,562.71/- గా తప్పుగా నివేదించారు. |

**ఒక కేసు గురించి ఈ కింద ఉదహరించడమైంది:**

జూబ్లిహిల్స్-2 సర్కిల్ పరిధిలోని ప్రైడ్ పాయింట్ కన్ స్ట్రక్షన్స్ ప్రయివేటు లిమిటెడ్ 2017-18 సంవత్సరంలో జీఎస్‌టీఆర్ -9సి లోని పట్టిక 8(బి)(సి) ప్రకారం వాడుకున్న మొత్తం ఐటీసీ ₹1.48కోట్ల ఐతే జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 8 (ప్రకారం) వాడుకున్న ఐటీసీ ₹63.13 లక్షలు మాత్రమే. దీనివల్ల, జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 8డి ₹84.62 లక్షల ఐటీసీని అదనపు క్లెయింగా చూపుతుంది. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, పన్ను చెల్లింపుదారుడు జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 8సి కింద "సున్నా"కు బదులు ₹73.87లక్షల ని తప్పుగా నమోదుచేసినట్లు, అందువల్ల పట్టిక 8బి+8సి కింద మొత్తం ₹73.87లక్షలు అని, కానీ ₹1.48కోట్ల కాదు అని డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). ఆ అదనపు క్లెయిం ₹10.74 లక్షలు (₹73.87 లక్షల నుండి ₹63.13 లక్షలు తీసివేయగా) కూడా పన్ను చెల్లింపుదారుడు 2019 మార్చి నెలకు చెందిన జీఎస్‌టీఆర్-3బి రిటర్నులో రద్దు చేయడం ద్వారా సరిదిద్ది నట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది. దీనిని ఆడిట్ పరిశీలించి సరైనదని గుర్తించింది.

**రిటర్నుల సమీక్ష సందర్భంగా ఆడిట్‌లో ఐటీసీకి సంబంధించి కింద అసమానతలు గమనించడమైంది. ఐతే, తదుపరి పరిశీలన కోసం ప్రాథమిక రికార్డులను ఆడిట్‌కు అందుబాటులో ఉంచలేదు.**

## (బి) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ వినియోగం

ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటీసీ) అంటే, వ్యాపార పురోగతిలో ఉపయోగించే వస్తువులు మరియు /లేదా సేవల కొనుగోలుపై పన్ను విధించదగిన వ్యక్తి చెల్లించే వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ). పన్నుల పర్యవసాన ప్రభావాన్ని నివారించడానికి, ఇన్‌పుట్ సరఫరాలపై చెల్లించిన పన్నుల క్రెడిట్, బాహ్య సరఫరాలపై పన్నుల చెల్లింపుకు బదులుగా ఉపయోగించవచ్చు.

టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్లు 16, 17 లు ఐటీసీని పొందేందుకు గల అర్హత, షరతులను తెలియజేస్తాయి. టీజీఎస్‌టీ నియమావళిలోని నియమాలు 36 నుండి 45 వరకు ఐటీసీని పొందడం, తిరిగి మార్చడం కోసం విధానాలను తెలియజేస్తాయి. టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 16 (2) ప్రకారం, రిజిస్టరైన పన్ను చెల్లింపుదారు పన్ను ఇన్వాయిస్‌ను కలిగిఉండి, అటువంటి సరఫరాకు సంబంధించి వసూలు చేసిన పన్నును సరఫరాదారుడు వాస్తవంగా ప్రభుత్వానికి చెల్లించినపుడు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ కి అర్హత ఉంటుంది.

*i. జీఎస్‌టీఆర్ 3బి, జీఎస్‌టీఆర్ -2ఎ ల ప్రకారం క్లెయిం చేసిన ఐటీసీ సరిపోలకపోవడం*

టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 39(1) ప్రకారం, రిజిస్టరైన ప్రతివ్యక్తి, లోపలికి ఇంకా బాహ్య సరఫరాలు, పొందిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటీసీ), చెల్లించాల్సిన పన్ను, చెల్లించిన పన్ను నిర్దేశించిన ఇతర వివరాలను జీఎస్‌టీఆర్

3బి లో ప్రతినెల ఎలక్ట్రానిక్ పద్ధతిలో, అటువంటి క్యాలెండర్ నెల లేదా దానిలో కొంత భాగానికి తర్వాత వచ్చే నెల 20వ రోజున లేదా అంతకు ముందు దాఖలు చేయాలి. టీజీఎస్టీ నియమావళిలోని నియమం 59(3) ప్రకారం, సరఫరాదారు అందించిన బాహ్య సరఫరాల వివరాలను, సరఫరాదారు జీఎస్టీఆర్-1 దాఖలుకు గడువు తేదీ ముగిసిన తర్వాత, సంబంధిత రిజిస్టరైన వ్యక్తులకు (గ్రహీతలు) జీఎస్టీఆర్-2ఎ లో (తనంతట తానే రూపుదిద్దుకొనే రిటర్ను) ఎలక్ట్రానిక్ పద్ధతిలో అందుబాటులో ఉంచాలి.

ఐటీసీ వినియోగంలోని వాస్తవికతను విశ్లేషించడం కోసం, 2017-18 సంవత్సరానికి సంబంధించిన సంబంధిత డేటాను జీఎస్టీఆర్-3బి, జీఎస్టీఆర్-2ఎ నుండి గ్రహించి, జీఎస్టీఆర్-3బి ప్రకారం పన్ను చెల్లింపుదారులు (గ్రహీతలు) వాడుకున్న ఐటీసీ క్రెడిట్ ను జీఎస్టీఆర్-2ఎ ప్రకారం సరఫరాదారుల ఐటీసీతో సరిపోల్చడమైంది.

నమూనాగా ఎంచుకున్న 50 మంది పన్ను చెల్లింపుదారుల రిటర్నుల పరిశీలనలో, 30 మంది పన్ను చెల్లింపుదారులకు సంబంధించి, జీఎస్టీఆర్-3బి, జీఎస్టీఆర్-2ఎ ల మధ్య వాడుకున్న ₹49.24 కోట్ల ఐటీసీ సరిపోలడం లేదని ఆడిట్ గుర్తించింది.

**ఉదాహరణగా తీసుకున్న ఒక కేసును ఈ కింద ఇవ్వడమైంది:**

బేగంపేట ఎస్టీయూ-1 పరిధిలోని కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ లిమిటెడ్ 2017-18 సంవత్సరానికి జీఎస్టీఆర్-3బి లో ₹24.05కోట్ల ఐటీసిని క్లెయిం చేసింది. ఐతే జీఎస్టీఆర్ -2ఎ ప్రకారం ₹19.14 కోట్ల ఐటీసీ మాత్రమే అందుబాటులో ఉంది. ఫలితంగా ₹4.91 కోట్ల ఐటీసీ క్లెయిం సరిపోలడం లేదు. ఈ విషయాన్ని ప్రస్తావించిపుడు, ఆడిట్ గమనించక మందే, జీఎస్టీఎన్, ఇ-వేబిల్లు పోర్టల్‌లో అందుబాటులో ఉన్న డైనమిక్ సమాచారం ఆధారంగా పన్ను చెల్లింపుదారులకు డీఆర్సీ-01లో షోకాజ్ నోటీసు జారీచేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 ఆగస్టు). ఐతే, పన్ను చెల్పింపుదారునికి అలా జారీ చేసిన షోకాజ్ నోటీసులో ఆడిట్ అభ్యంతరం తెలిపిన మొత్తాన్ని చూపలేదు. దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

### *ii. జీఎస్టీఆర్ -9 లోని పట్టికలు 8(బి) &(సి), 8 (ఎ) ప్రకారం ఐటీసీ క్లెయిం సరిపోలకపోవడం*

జీఎస్టీఆర్-9 (వార్షిక రిటర్ను) లోని పట్టిక 8(ఎ), జీఎస్టీఆర్-9 దాఖలు చేసే తేదీ నాటికి జీఎస్టీఆర్-2ఎ (లోపలికి సరఫరాలు) లో తనంతట తానే రూపుదిద్దుకునే సంఖ్యను సూచిస్తుంది. జీఎస్టీఆర్-9లోని పట్టిక 8(బి), ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీఆర్-3(బి) (నెలవారీ రిటర్న్) ప్రకారం వాడుకున్న ఐటీసీ మొత్తాన్ని గ్రహిస్తుంది. జీఎస్టీఆర్-9 లోని పట్టిక 8సి, ఆర్థిక సంవత్సరంలో అందుకున్న లోపలికి సరఫరాలపై ఐటీసీని, కానీ, నిర్దిష్ట వ్యవధి వరకు తదుపరి ఆర్థిక సంవత్సరంలో వాడుకున్న దానిని సూచిస్తుంది. జీఎస్టీఆర్-9లోని పట్టిక 8(ఎ)లో అందుబాటులో ఉన్న ఐటీసీ, క్లెయిం చేసిన ఐటీసీ మొత్తం కన్నా ఎక్కువ లేదా సమానంగా ఉండాలి, అంటే జీఎస్టీఆర్-9 లోని పట్టికలు 8బి, 8సి ల మొత్తం. అందువల్ల పట్టిక 8డి (పట్టిక 8ఎ-8బి-8సి) ఋణాత్మక సంఖ్య ఐటీసీని ఎక్కువగా క్లెయిం చేసినట్లు తెలుపుతుంది.

నమూనాగా తీసుకున్న 50 మంది పన్ను చెల్లింపుదారుల రిటర్నులను పరిశీలించినపుడు, 19 మంది పన్ను చెల్లింపుదారులకు సంబంధించి జీఎస్టీఆర్-9 లోని పట్టిక 8(బి)&(సి) ప్రకారం వాడుకున్న ఐటీసీ మొత్తం జీఎస్టీఆర్-9 లోని పట్టిక8(ఎ) ప్రకారం అర్హత ఉన్న ఐటీసీతో సరిపోలడం లేదని ఆడిట్ గుర్తించింది. ఈ సరిపోలని మొత్తం ₹37.09 కోట్లుగా ఉంది.

**ఉదాహరణగా తీసుకున్న ఒక కేసు గురించి ఈ కింద ఇవ్వడమైంది:**

పంజాగుట్ట ఎస్టీయూ-1 పరిధిలోని లలిత జ్యువెలరీ మార్ట్ ప్రయివేటు లిమిటెడ్ 2017-18 సంవత్సరానికి జీఎస్టీఆర్-9 లోని పట్టిక 8(బి) &(సి) ప్రకారం ₹56.61 కోట్ల ఐటీసీ మొత్తాన్ని వాడుకున్నారు. ఐతే, జీఎస్టీఆర్-9 లోని పట్టిక 8(ఎ) ప్రకారం అందుబాటులో ఉన్న ఐటీసీ మొత్తం ₹41.22కోట్ల మాత్రమే. ఫలితంగా ₹15.39 కోట్ల (జీఎస్టీఆర్ 9 లోని పట్టిక 8డి) ఐటీసీని అధికంగా క్లెయిం చేసారు. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, ఈ విషయాన్ని అప్పటికే గుర్తించినట్లు, ఆడిట్ ప్రస్తావించడానికి ముందే డీఆర్సీ-01లో షోకాజ్ నోటీసు జారీ

చేసినట్లుగా డిపార్ట్మెంట్ తెలిపింది (2022 జూలై). ఐతే, డిపార్ట్మెంట్ అందించిన వివరాల ప్రకారం, పన్ను చెల్లింపుదారుడు అదనంగా క్లెయిం చేసిన ₹15.39కోట్ల మొత్తానికి గానూ ₹14.85 కోట్లు రద్దు చేసారు. మిగిలిన రద్దుచేసిన మొత్తం ₹53.52లక్షలను ఋజువు చేసే పత్రాలు డిపార్ట్మెంట్ అందజేయలేదు. ఈ విషయంలో మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

### *iii. జీఎస్‌టీఆర్-3బి, జీఎస్‌టీఆర్-9 ప్రకారం ఐటీసీ క్లెయిం సరిపోలకపోవడం*

జీఎస్‌టీఆర్-3బి (నెలవారీ రిటర్న్) లోని పట్టిక 4ఎ, పన్ను చెల్లింపుదారుడు వాడుకున్న ఐటీసీని గ్రహిస్తుంది. జీఎస్‌టీఆర్-9 (వార్షిక రిటర్ను) లోని పట్టిక 6ఎ, 2017-18లో మొత్తం తొమ్మిది నెలల్లో వాడుకున్న మొత్తం ఐటీసీని గ్రహిస్తుంది. ఇది జీఎస్‌టీఆర్-3బి లోని పట్టిక 4ఎ ద్వారా పొందుతారు. జీఎస్‌టీఆర్ 9 (వార్షిక రిటర్ను) లోని పట్టిక 6బి నుండి 6హెచ్ వరకు ఇన్‌పుట్‌లు, ఇన్‌పుట్ సేవలు, వివిధ వర్గాల కింద క్యాపిటల్ వస్తువులు అంటే రివర్స్ ఛార్జి మెకానిజం, వస్తువులు, సేవల దిగుమతి, ఇన్‌పుట్ సేవ పంపిణీదారు, ఏదైనా ఐటీసీ తిరిగి పొందినట్లయితే వాటికి సంబంధించి అర్హత ఉన్న ఐటీసీ వివరాలను అందిస్తుంది. జీఎస్‌టీఆర్-3బి లోని పట్టిక 6జే, జీఎస్‌టీఆర్-9 ని దాఖలు చేసే సమయంలో పన్ను చెల్లింపుదారు ప్రకటించిన విధంగా 6ఎ, 6బి నుండి 6హెచ్ మధ్య వ్యత్యాసాన్ని సూచిస్తుంది. అందువల్ల, జీఎస్‌టీఆర్-3బి లోని పట్టిక 4ఎ, జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 6ఎ తో ఇంకా జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 6బి నుండి 6హెచ్ వరకు ఉన్న మొత్తంతో సరిపోలాలి.

నమూనాగా ఎంచుకున్న 50 మంది పన్ను చెల్లింపుదారుల రిటర్నులను పరిశీలించినపుడు, ఈ కింది ఇద్దరు పన్ను చెల్లింపుదారులకు సంబంధించి జీఎస్‌టీఆర్-3బి లోని పట్టిక 4ఎ ప్రకారం వాడుకున్న ఐటీసీ మొత్తం జీఎస్‌టీఆర్-9 (పట్టిక 6బి నుండి 6 హెచ్) లో ప్రకటించిన ఐటీసీతో సరిపోలడం లేదని ఆడిట్ గుర్తించింది. ఈ సరిపోలని మొత్తం ₹4.50 కోట్లుగా ఉంది.

**ఒక కేసు గురించి ఈ కింద ఉదహరించడమైంది:**

బేగంపేట ఎస్‌టీయూ -1 పరిధిలోని కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ లిమిటెడ్ జీఎస్‌టీఆర్ -3బి లో పట్టిక 4ఎ (ఆర్9 పట్టిక 6ఎ) ప్రకారం ₹22.94 కోట్ల విలువైన ఐటీసీని వాడుకున్నది. ఐతే, జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 6బి నుండి 6హెచ్ (వస్తువుల దిగుమతులపై ఐటీసీ, ఆర్ సీఎంపై ఐటీసీ తో కలిపి) లో ₹18.69 కోట్ల విలువైన ఐటీసీని ప్రకటించారు. ఫలితంగా, జీఎస్‌టీఆర్-3బి (ఆర్9 పట్టిక 6జె) లో ఐటీసీ క్లెయిం ₹4.24 కోట్లు సరిపోలడం లేదు. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, జీఎస్‌టీఎన్ లో అందుబాటులో ఉన్న డైనమిక్ సమాచారం, ఇ-వే బిల్ పోర్టల్ ఆధారంగా పన్ను చెల్లింపుదారునికి డీఆర్‌సీ-01లో షోకాజ్ నోటీసు జారీ చేసినట్లుగా డిపార్ట్మెంట్ తెలిపింది (2022 జూలై). ఐతే, ఆడిట్ అభ్యంతరం తెలిపిన మొత్తం పన్ను చెల్లింపుదారునికి జారీచేసిన షోకాజ్ నోటీసులో చేర్చలేదు. దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

### *iv. ఐటీసీని రద్దు చేయకపోవడం/తక్కువగా రద్దు చేయడం*

టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 17 లోని సబ్ సెక్షన్2, టీజీఎస్‌టీ నియమావళిలోని నియమాలు 42, 43 ప్రకారం, రిజిస్టరైన వ్యక్తి వస్తువులు లేదా సేవలు లేదా రెండింటిని పాక్షికంగా శూన్య రేటున చేసిన సరఫరాలతో పాటు పన్ను విధించదగిన సరఫరాలు చేయడం, పాక్షికంగా మినహాయించిన సరఫరాలు చేసినపుడు, పైన తెలిపిన శూన్య రేటున చేసిన సరఫరాలతో పాటు పన్ను విధించదగిన సరఫరాలకు ఆపాదించదగిన ఇన్‌పుట్ టాక్స్‌ను, ఆ క్రెడిట్ మొత్తానికి

పరిమితం చేయాలి. ఇన్‌పుట్‌లు లేదా ఇన్‌పుట్ సేవలకు సంబంధించి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ని నిర్ణయించే విధానం[160], దానిని రద్దు చేయడం గురించి పైన తెలిపిన నియమం 42లో నిర్దేశించారు.

నమూనాగా తీసుకున్న 50 కేసులకు గానూ 14 కేసుల్లో పన్ను చెల్లింపుదారులు నియమాలు 42, 43 లను తప్పుగా వర్తింపచేయడంవల్ల ₹19.89 కోట్ల ఐటీసీని రద్దు చేయకపోవడం లేదా తక్కువగా రద్దు చేయడం చేసినట్లుగా ఆడిట్ గుర్తించింది.

**ఉదాహరణగా తీసుకున్న రెండు కేసులను ఈ కింద చూపడమైంది:**

(i) బేగంపేట, ఎస్‌టీయూ-2 సర్కిల్‌లోని మహీంద్రా లాజిస్టిక్స్ 2017-18 సంవత్సరం మొత్తం సరఫరాలు ₹147.72కోట్లు కాగా దీనిలో మినహాయించిన సరఫరాలు/శూన్య రేటున చేసిన సరఫరాలు ₹62.64 కోట్లు (42.41 శాతం) ఉన్నాయి. 2017-18 సంవత్సరానికి సాధారణ ఐటీసీ మొత్తం ₹6.44 కోట్లు కాగా, అందులో ₹2.73కోట్లు (@ 42.41 శాతం) రద్దు చేయాల్సిన అవసరం ఉంది ఐతే, ₹2.21లక్షల మొత్తం మాత్రమే రద్దు చేసి మిగిలిన ₹2.71 కోట్ల మొత్తాన్ని వదిలివేసారు. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, జీఎస్‌టీఎన్, ఇ-వే బిల్ పోర్టల్ లో అందుబాటులో ఉన్న డైనమిక్ సమాచారం మేరకు పన్ను చెల్లింపుదారునికి అప్పటికే డీఆర్‌సీ-01లో షోకాజ్ నోటిసు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 జూలై). ఐతే, ఆడిట్ అభ్యంతరం తెలిపిన మొత్తం ₹2.71కోట్లు (ఇందులో ఐజీఎస్‌టీ భాగం కూడా ఉంది) కాగా, ఐటీసీలోని ఐజీఎస్‌టీ భాగాన్ని పరిగణలోకి తీసుకోకుండా కేవలం ₹1.98కోట్లకు షోకాజ్ నోటిసును జారీ చేసారు. దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

(ii) బేగంపేట ఎస్‌టీయూ-1 సర్కిల్ పరిధిలోని కనెక్ట్ బిజినెస్ సోల్యూషన్స్ లిమిటెడ్ 2017-18 సంవత్సరం మొత్తం సరఫరాలు ₹182.60 కోట్లు కాగా, దీనిలో మినహాయించిన సరఫరాలు / శూన్య రేటున చేసిన సరఫరాలు ₹10.68 కోట్లు (5.85 శాతం) ఉన్నాయి. 2017-18 సంవత్సరానికి సాధారణ ఐటీసీ మొత్తం ₹19.81కోట్లు కాగా, అందులో ₹1.15కోట్లు (@5.81 శాతం) రద్దు చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, జీఎస్‌టీఎన్, ఇ-వే పోర్టల్ లో అందుబాటులో ఉన్న డైనమిక్ సమాచారం మేరకు చెల్లింపుదారునికి డీఆర్‌సీ-01లో షోకాజ్ నోటిసు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 జూలై). ఐతే, ఆడిట్ అభ్యంతరం తెలిపిన మొత్తం ₹1.15కోట్లు (దీనిలో ఐజీఎస్‌టీ భాగం కూడా ఉంది) కాగా, షోకాజ్ నోటీసు ₹23.94లక్షలకు మాత్రమే జారీ చేసారు. దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

**v.** ***ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ కు సంబంధించి ఇతర పరిశీలనలు***

*ఎ.* *ఆర్‌సీఎం కింద పన్ను బాధ్యత చెల్లింపు లేకుండా 'సేవల దిగుమతుల' పై తప్పుగా ఐటీసీ అనుమతించడం*

ఐజీఎస్‌టీ చట్టం 2017 లోని సెక్షన్ 2(11), 2017 జూన్ 28 తేదీ నాటి నోటిఫికేషన్ నెం.10/2017-ఐటీ(ఆర్) ప్రకారం, 'సేవల దిగుమతుల' పై పన్నును, నగదు ప్రాతిపదికన రివర్స్ ఛార్జి మెకానిజమ్ (ఆర్ సీఎం) ద్వారా చెల్లించాలి. హైదరాబాద్ (గ్రామీణ), ఎస్‌టీయూ-3 పరిధిలోని క్లౌడ్ 4సి సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ 2017

[160] సాధారణ క్రెడిట్‌ను 'సి' గా సూచిస్తారు. సి=టి-(టి1+టి2+టి3+టి4)గా లెక్కిస్తారు. ఇందులో 'టి', ఒక పన్ను వ్యవధిలో ఇన్‌పుట్‌లు, ఇన్‌పుట్ సేవలపై మొత్తం ఇన్‌పుట్ పన్నును తెలుపుతుంది. వ్యాపారం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా ఉపయోగించే ఇన్‌పుట్‌లు, ఇన్‌పుట్ సేవలకు 'టి'నుండి ఆపాదించిన ఇన్‌పుట్ పన్ను మొత్తాన్ని 'టి1' తెలుపుతుంది. మినహాయించిన సరఫరాలు చేపట్టడానికి ప్రత్యేకంగా ఉపయోగించే ఇన్‌పుట్‌లు, ఇన్‌పుట్ సేవలకు 'టి' నుండి ఆపాదించిన ఇన్‌పుట్ పన్ను మొత్తాన్ని 'టి2' తెలుపుతుంది. సెక్షన్17లోని సబ్-సెక్షన్(5) కింద క్రెడిట్ అందుబాటులో లేని ఇన్‌పుట్‌లు, ఇన్‌పుట్ సేవలకు సంబందించి 'టి' లోని ఇన్‌పుట్ పన్ను మొత్తాన్ని 'టి3' తెలుపుతుంది. 'టి4' మినహాయించినవి కాకుండా సున్నా రేటు సరఫరాలతో సహా ఇతర సరఫరాలను ప్రభావితం చేయడానికి ప్రత్యేకంగా ఉపయోగించడం కోసం ఉద్దేశించిన ఇన్‌పుట్‌లు, ఇన్‌పుట్ సేవలకు ఆపాదించదగిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ మొత్తాన్ని తెలుపుతుంది. మినహాయించిన సరఫరాలకు ఆపాదించదగిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ మొత్తాన్ని 'డి' గా సుచిస్తారు. డి=(ఇ÷ఎఫ్)xసి గా లెక్కిస్తారు. ఇందులో 'ఇ' అంటే పన్ను వ్యవధిలో మినహాయించిన సరఫరాల మొత్తం విలువ. 'ఎఫ్' అంటే పన్ను వ్యవధిలో రిజస్టరైన వ్యక్తికి సంబంధించి రాష్ట్రంలోని మొత్తం టర్నోవర్.

డిసెంబరు నెలకు సంబంధించి జీఎస్‌టీఆర్-3బి ప్రకారం, పన్ను చెల్లింపుదారుడు ఆర్ సీఎం ద్వారా పన్ను బాధ్యతలు చెల్లించకుండా సేవల దిగుమతిపై ₹24.62 లక్షల ఐటీసీని క్లెయిం చేసారు.

ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు (2022 జూన్), పన్ను వ్యత్యాసాన్ని పన్ను చెల్లింపుదారుని దృష్టికి తీసుకువెళతామని, పన్ను చెల్లింపుదారుని నుండి సమాధానం అందిన తర్వాత, దానిని ఆడిట్‌కు అందజేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 జూలై). దానిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

*బి.* *వస్తువుల దిగుమతి పై ఐటీసీని తప్పుగా క్లెయిం చేయడం*

హైదరాబాద్ (గ్రామీణ), ఎస్‌టీయూ-3 పరిధిలోని క్లౌడ్ 4సి సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ కేసులో, జీఎస్‌టీఆర్-3బి లోని పట్టిక 4(ఎ) (i) లో పన్ను చెల్లింపుదారుడు వస్తువుల దిగుమతులకు సంబంధించి ₹1.32 కోట్ల ఐటీసీని క్లెయిం చేసినట్లుగా ఆడిట్ గమనించింది. ఐతే, 2017-18 సంవత్సరం జీఎస్‌టీఆర్-9సి, జీఎస్‌టీఆర్-9 ప్రకారం 2017-18 సంవత్సరం వస్తువుల దిగుమతులు శూన్యంగా ఉన్నాయి.

ఈ వ్యత్యాసాన్ని దృష్టికి తీసుకొనివచ్చినపుడు (2022 జూన్), పన్ను వ్యత్యాసాన్ని పన్ను చెల్లింపుదారుల దృష్టికి తీసుకొని వెళతామని పన్ను చెల్లింపుదారుని సమాధానం అందిన తర్వాత సమాధానం తెలియజేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది (2022 జూలై). దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

సి. *అధికంగా క్లెయిం చేసిన పరివర్తన జమ*

చట్టంలోని సెక్షన్ 140(1) లోని నిబంధనల ప్రకారం, రిజిస్టరైన వ్యక్తి, చట్టం అమల్లోకి వచ్చిన తేదీకి ముందరి తేదీతో అంతమయ్యే కాలవ్యవధికి సంబంధించి అమల్లో ఉన్న చట్టం కింద రిటర్నులో చూపిన సెన్‌వ్యాట్ / వ్యాట్ మొత్తాన్ని తన ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జర్ లోకి తీసుకొని వెళ్ళవచ్చు. సెక్షన్ 10 కింద పన్ను చెల్లించే ఐచ్ఛికాన్ని ఎంపిక చేసుకున్న వ్యక్తికి ఇది వర్తించదు.

హైదరాబాదు (గ్రామీణ), ఎస్‌టీయూ-3 సర్కిల్ పరిధిలోని రావగో షా పాలిమర్స్ ప్రయివేటు లిమిటెడ్ జీఎస్‌టీఆర్ -9లో ₹22.33 లక్షల పరివర్తన జమ మొత్తాన్ని ప్రకటించింది. ఐతే, పన్ను చెల్లంపుదారు ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జర్ లో ₹44.66 లక్షల మొత్తాన్ని క్రెడిట్ చేసారు. దీని ఫలితంగా ₹22.33 లక్షలు అదనంగా క్రెడిట్ అయింది. దీనిని వడ్డీతో పాటు తిరిగి చెల్లించాలి. ఈ విషయాన్ని 2022 జూలై ప్రస్తావించడమైంది. డిపార్ట్‌మెంట్ సమాధానం అందలేదు (2023 ఏప్రిల్).

## (సి) పన్ను బాధ్యత పూర్తి చేయడం

జీఎస్‌టీ విధించదగిన సందర్భం - వస్తువులు మరియు/లేదా సేవల సరఫరా చేయడం. జీఎస్‌టీ చట్టం లోని సెక్షన్9 ప్రకారం పన్ను విధిస్తారు. ఈ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం, నిర్ణయించిన విలువపై 20 శాతం మించకుండా ప్రతి చట్టం అంటే సీజీఎస్‌టీ చట్టం, ఎస్‌జీఎస్‌టీ చట్టం కింద నిర్ణయించిన రేట్ల ప్రకారం, అన్ని అంతర్-రాష్ట్ర వస్తువులు లేదా సరఫరాలు లేదా రెండింటిపై కేంద్ర/రాష్ట్ర వస్తు సేవల పన్ను అనే పన్నును విధించి వసూలు చేసేందుకు అధికారం ఉంటుంది. మానవ వినియోగం కోసం వాడే ఆల్కాహాలుకి ఇది వర్తించదు. ఐజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం వస్తువులు, సేవలు అంతర్రాష్ట్ర సరఫరాలపై ఐజీఎస్‌టీ విధించి వసూలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ చట్టం కింద గరిష్టంగా 40 శాతం రేటు వరకు పన్ను ఉంటుంది.

వస్తు సేవల పన్ను (రాష్ట్రాలకు పరిహారం) చట్టం, 2017 లోని సెక్షన్ 8 ప్రకారం, చట్టంలోని షెడ్యూల్ జాబితాలో ఉన్న పొగాకు ఉత్పత్తులు, సోడా పానీయాలు, సిగరెట్లు, వాహనాలు మొదలైన వస్తువులు, సేవలు లేదా రెండింటికి సంబంధించి రాష్ట్రంలో, రాష్ట్రాల మధ్య జరిపిన అన్ని సరఫరాల పై సెస్ విధిస్తారు. టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 9(4), ఐజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్లు 5(3), 5(4) ప్రకారం, నిర్దిష్ట వస్తువులు లేదా సేవలపై రివర్స్ ఛార్జి విధింపు ఉంటుంది. ఇందులో సరఫరాదారు బదులు గ్రహీత పన్ను చెల్లించవలసి ఉంటుంది.

రిటర్నుల సమీక్ష సమయంలో, పన్ను బాధ్యతలలో ఈ కింది అసమానతలను ఆడిట్‌లో గమనించడమైంది. ఐతే, మరింత పరిశీలన కోసం ప్రాథమిక రికార్డులను అందుబాటులో ఉంచలేదు.

*i. జీఎస్‌టీఆర్ -1 ప్రకారం పన్ను బాధ్యత, జీఎస్‌టీఆర్-3బి/జీఎస్‌టీఆర్-9 ప్రకారం చెల్లించిన పన్ను మధ్య వ్యత్యాసం*

జీఎస్‌టీఆర్ -1 (సరఫరాదారు నెలవారీ బాహ్య సరఫరాలు), జీఎస్‌టీఆర్-9 (సరఫరాదారు వార్షిక రిటర్న్) మధ్య చెల్లించని పన్ను బాధ్యతను విశ్లేషించడానికి, 2017-18 సంవత్సరానికి (2017 జూలై నుండి 2018 మార్చి) వరకు సంబంధిత సమాచారాన్ని సేకరించి, సవరణలు, ముందస్తు సర్దుబాట్లను పరిగణలోకి తీసుకున్న తర్వాత, జీఎస్‌టీఆర్ -1 ప్రకారం చెల్లించవలసిన పన్నును అదే పన్ను చెల్లింపుదారుని జీఎస్‌టీఆర్ -9 ప్రకారం చెల్లించిన పన్ను మొత్తంతో పోల్చడం జరిగింది.

15 సర్కిళ్ళు/ఎస్‌టీయూలు[161] అధికార పరిధిలో నమూనాగా తీసుకున్న 50 మంది పన్ను చెల్లింపుదారుల రిటర్నులకు గాను 29 మంది పన్ను చెల్లింపుదారులకు సంబంధించి పరిశీలించినపుడు, జీఎస్‌టీఆర్-1, జీఎస్‌టీఆర్-9ల మధ్య ₹44.89 కోట్ల చెల్లించని పన్ను బాధ్యతలో తేడాను ఆడిట్ గుర్తించింది .

**ఒక కేసు గురించి ఈ కింద ఉదహరించడమైంది:**

జూబ్లిహిల్స్-2 సర్కిల్ పరిధిలోని ఇండియన్ ఇమ్యునలాజికల్స్ లిమిటెడ్, 2017 జూలై నుండి 2018 మార్చి వరకు జీఎస్‌టీఆర్-1 ప్రకారం పన్ను బాధ్యత ₹12.49కోట్లు కాగా జీఎస్‌టీఆర్-3బి ప్రకారం 2017-18 సంవత్సరంలో ₹12.31కోట్లు మాత్రమే పన్ను చెల్లించారు. దీని ఫలితంగా చెల్లించని పన్ను బాధ్యతలో ₹18 లక్షల తేడా వచ్చింది. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, జీఎస్‌టీఆర్ పోర్టల్, జీఎస్‌టీఆర్-1 ప్రకారం పన్ను బాధ్యత ₹12.37కోట్లు అని, ఇందులో ఆర్‌సీఎం టర్నోవర్ ₹8.12లక్షలు కలిసి ఉందని డిపార్ట్‌మెంట్ తెలిపింది (2023 ఏప్రిల్). ఇంతేకాక, జీఎస్‌టీఆర్-9 ప్రకారం ₹12.23కోట్ల (ఆర్‌సీఎం మినహాయించి) పన్ను చెల్లించినట్లు, 2021 మార్చిలో డీఆర్‌సీ-03 ద్వారా మిగిలిన పన్ను ₹5.95లక్షల చెల్లించినట్లు, అందుచేత చెల్లించవలసిన పన్నులో వ్యత్యాసం లేదని కూడా తెలిపారు. పన్ను బాధ్యతలో వ్యత్యాసం ఉండడంవల్ల, జీఎస్‌టీఆర్-1 పన్ను బాధ్యత వివరాలను జూబిహిల్స్ 2 సర్కిల్ అందజేయడమైంది అందువల్ల సమాధానం అంగీకారయోగ్యంగా లేదు. డీఆర్‌సీ-03 ద్వారా చెల్లించిన ₹5.95లక్షల అదనపు మొత్తాన్ని పరిగణలోకి తీసుకున్నప్పటికీ, నికరంగా చెల్లించని పన్ను బాధ్యత ₹11.17 లక్షలు ఉంది. దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

***ii. జీఎస్‌టీఆర్-9సి, జీఎస్‌టీఆర్-9 మధ్య పన్ను చెల్లింపులో అసమతుల్యత***

టీజీఎస్‌టీ నియమావళిలోని నియమం 80(2) ప్రకారం, ఆర్థిక సంవత్సరంలో మొత్తం టర్నోవర్ ₹ రెండు కోట్లకు మించి ఉన్న ప్రతి రిజిస్టరైన వ్యక్తి తన ఖాతాలను ఆడిట్ చేయించాలి. ఆడిట్ చేసిన వార్షిక లెక్కలు, రీకన్సైలేషన్ నివేదికలను ఫారమ్ జీఎస్‌టీఆర్-9సి లో ఎలక్ట్రానిక్ రూపంలో, కామన్ పోర్టల్ ద్వారా నేరుగా లేదా కమీషనరు నోటిఫై చేసిన సేవా కేంద్రం ద్వారా సరిగా ధ్రువీకరించాలి.

జీఎస్‌టీఆర్-9సి జీఎస్‌టీఆర్-9 (వార్షిక రిటర్ను) ల మధ్య పన్ను చెల్లింపుల అసమతుల్యతను విశ్లేషించడం కోసం 2017-18 సంవత్సరానికి సంబంధించిన సంబంధిత డేటా (2017 జూలై నుండి 2018 మార్చి వరకు) గ్రహించడమైంది. జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 9(క్యూ) ప్రకారం చెల్లించిన పన్నుతో అదే పన్ను చెల్లింపుదారుని జీఎస్‌టీఆర్-9 లోని పట్టిక 9 ప్రకారం చెల్లించిన పన్ను మొత్తంతో సరిపోల్చడమైంది.

పన్ను బాధ్యత, చెల్లింపుల రీకన్సైలేషన్ కోసం, జీఎస్‌టీఆర్-9లో ప్రకటించిన విధంగా చెల్లించిన మొత్తం పన్నును జీఎస్‌టీఆర్-9సిలోని పట్టిక 9క్యూ నివేదిస్తుంది.

[161] అబిడ్స్ ఎస్‌టీయూ-1, అబిడ్స్ ఎస్‌టీయూ-2, బేగంపేట, బేగంపేట ఎస్‌టీయూ-1, బేగంపేట ఎస్‌టీయూ-2, హైదరాబాద్ (గ్రామీణ) ఎస్‌టీయూ-2, హైదరాబాద్ (గ్రామీణ) ఎస్‌టీయూ-3, జూబ్లిహిల్స్-1, జూబ్లిహిల్స్-2, మాదాపూర్-3, ముషీరాబాద్, నారాయణగుడా-ఎంజే మార్కెట్, పంజాగుట్ట ఎస్‌టీయూ-1, పంజాగుట్ట ఎస్‌టీయూ-2, సికిందరాబాద్ ఎస్‌టీయూ-1.

నమూనాగా ఎంచుకున్న 50 మంది పన్ను చెల్లింపుదారుల రిటర్న్ లను పరిశీలించినపుడు, ఒక పన్ను చెల్లింపుదారుకు సంబంధించి జీఎస్‌టీఆర్-9సి, జీఎస్‌టీఆర్-9 ల మధ్య పన్ను చెల్లింపులో 0.44 కోట్ల అసమతుల్యత ఉన్నట్లుగా ఆడిట్ గుర్తించింది (2022 జూన్-2022 జూలై). హైదరాబాదు రూరల్ ఎస్‌టీఓ-2 పరిధిలోని ఒక పన్ను చెల్లింపుదారుడు అవంతి వేర్ హౌసింగ్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ చెల్లించిన పన్ను మొత్తం (జీఎస్‌టీఆర్ 9లోని పట్టిక 9, పట్టిక 14ల మొత్తం) ₹8.50 కోట్లు కాగా దానిని జీఎస్‌టీఆర్-9సి లోని పట్టిక 9క్యూ (జీఎస్‌టీఆర్-9 వార్షిక రిటర్నులో ప్రకటించినట్లుగా చెల్లించిన మొత్తం) కింద ₹8.94 కోట్లుగా చూపారు. దీని ఫలితంగా రీకన్సైల్ చేయని చెల్లించిన పన్ను మొత్తం ₹0.44 కోట్లుగా ఉంది. ఈ విషయాన్ని ప్రస్తావించినపుడు, ఈ విషయాన్ని పరిశీలిస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది. మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

*సిఫారసు 5:*

***డిపార్ట్‌మెంట్ ఈ నివేదికలో ప్రస్తావించిన అన్ని నియమపాలన వ్యత్యాస కేసులు కాలదోషం పట్టకముందే పరిష్కార చర్యలను ప్రారంభించవచ్చు. ఇవే వ్యత్యాసాలు ఉండే అవకాశాన్ని తోసి పుచ్చడం కోసం అన్ని ఇతర కేసులను సమీక్షించాలి.***

### 2.14.7 ఇతర పర్యవేక్షణ విధులు

డిపార్ట్‌మెంట్‌లోని క్షేత్ర కార్యాలయాల పాత్ర, రిటర్న్‌ల దాఖలు, పన్ను బాధ్యత చెల్లింపు, ఇతర నియమపాలనకి సంబంధించి పన్ను చెల్లింపుదారుడు అనుసరించే విధంగా పర్యవేక్షించడం. సర్కిల్‌లు ఈ విషయంలో, ఆలస్యంగా దాఖలు చేసినవారు, దాఖలు చేయని వారిపై చర్యలను ప్రారంభించడం, రిటర్న్ లను పరిశీలించడం, రిజిస్ట్రేషన్లను రద్దు చేయడం వంటి విస్తృతమైన విధులను కలిగి ఉన్నాయి.

రిటర్న్ దాఖలు, ఆలస్యంగా దాఖలు చేసిన/అసలు దాఖలు చేయని వారిపై చర్యలు, డీజీఏఆర్ఎం నివేదికలను అమలు చేయడంకు సంబంధించిన పర్యవేక్షణ విధుల గురించి ఈ నివేదికలోని మునపటి విభాగాలలో చర్చించడమైంది. ఈ విభాగంలో రిజిస్ట్రేషన్ల రద్దుపై ఆడిట్ ఫలితాలను ప్రముఖంగా చర్చించడమైంది.

టీజీఎస్‌టీ చట్టం 2017లోని సెక్షన్ 29, టీజీఎస్‌టీ నియమావళిలోని నియమం 20 ప్రకారం, వ్యాపారాన్ని మూసివేయడం, రిజిస్ట్రేషన్ కోసం టర్నోవర్ పరిమితి తక్కువగా ఉండడం, వ్యాపారం బదిలీ/విలీనం/కలిసిపోవడం, పాన్ మార్పు, నిర్ణీత వ్యవధిలోపు వ్యాపారాన్ని ప్రారంభించక పోవడం, యజమాని మరణం వంటి కొన్ని సందర్భాల్లో పన్ను చెల్లింపుదారు రిజిస్ట్రేషన్ రద్దు చేయడానికి అనుమతిస్తుంది. రిజిస్ట్రేషన్ రద్దు కోసం దరఖాస్తు చేసుకునే పన్ను చెల్లింపుదారుడు జీఎస్‌టీ సాధారణ పోర్టల్ లో ఆర్ఈజీ-16లో "రద్దుకు అవకాశమేర్పడిన చర్య సంభవించిన" 30 రోజుల వ్యవధిలో దరఖాస్తు చేయాలి.

టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 29(2), పన్ను చెల్లింపుదారు చట్టాలు లేదా నిబంధనలను ఉల్లంఘించడం, కాంపోజిషన్ పన్ను చెల్లింపుదారులు వరుసగా మూడు పన్ను కాలాలు రిటర్న్‌లు దాఖలు చేయకపోవడం, సాధారణ పన్ను చెల్లింపుదారులు వరుస గా ఆరు నెలల కాలానికి రిటర్న్‌లు దాఖలు చేయకపోవడం, రిజిస్టరైన వ్యక్తులు రిజిస్ట్రేషన్ తేదీ నుండి ఆరు నెలలలోపు వ్యాపారాన్ని ప్రారంభించకపోవడం, మోసం, ఉద్దేశపూర్వకంగా తప్పుగా పేర్కొనడం లేదా వాస్తవాలను అణిచివేయడం ద్వారా రిజిస్ట్రేషన్ పొందడం వంటి కారణాలతో పన్ను చెల్లింపుదారుల రిజిస్ట్రేషన్ ను పన్ను అధికారులు తమంతట తామే రద్దు చేయడానికి అనుమతిస్తుంది.

టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం, (ఎ) ఇన్‌పుట్ సేవల పంపిణిదారు (ఐఎస్‌డీ) లేదా ఒక ప్రవాసి పన్ను విధించదగిన వ్యక్తి లేదా (బి) కాంపోజిషన్ ప్రకారం పన్ను విధించదగిన వ్యక్తి (సెక్షన్ 10) లేదా (సి) సెక్షన్ 51 కింద పన్ను చెల్లించే వ్యక్తులు-మూలం వద్ద పన్ను వసూలు (టీసీఎస్) లేదా సెక్షన్ 52 కింద పన్ను చెల్లించే వ్యక్తులు-మూలంవద్ద పన్ను మినహాయించడం (టీడీఎస్), కాకుండా రిజిస్ట్రేషన్ రద్దు చేయబడిన ప్రతి రిజిస్టరైన వ్యక్తి, రద్దు చేసిన తేదీ లేదా రద్దు ఉత్తర్వు తేదీ ఏది తర్వాత అయితే ఆతేదీ నుండి మూడు నెలలలోపు జీఎస్‌టీఆర్-10లో తుది రిటర్న్ దాఖలు చేయాలి. తుది రిటర్న్ ఉద్దేశ్యం పన్ను చెల్లింపుదారుడు బాకీ ఉన్న పన్ను బాధ్యతను చెల్లించేలా

చేయడం. జీఎస్‌టీఆర్-10 దాఖలు చేయని పక్షంలో, ఏదైనా రిటర్న్‌ను దాఖలు చేయనందుకు అనుసరించే అదే విధానాన్ని పన్ను అధికారి అనుసరించాలి.

రిజిస్ట్రేషన్ రద్దు కర్తవ్యాన్ని మూల్యాంకనం చేయడం కోసం ఆడిట్ 15 సర్కిల్ కార్యాలయాలను నమూనాగా ఎంపిక చేసింది. క్షేత్ర కార్యాలయాలు అందించిన సమాచారం ప్రకారం, తొమ్మిది సర్కిల్ లు /ఎస్‌టీయూ[162]లలో ఎలాంటి రద్దులు లేవు. సికిందరాబాద్ డివిజన్ లోని ముషీరాబాద్ సర్కిల్ అవసరమైన సమాచారాన్ని అందించలేదు, బేగంపేట సర్కిల్ తగినంత సమాచారం అందించలేదు. ఆడిట్ నాలుగు సర్కిళ్ళ[163]లో రిజిస్ట్రేషన్ రద్దులో వివిధ లోపాలను గమనించింది. వాటి గురించి కింద ఇవ్వడమైంది:

### *2.14.7.1 పన్ను చెల్లింపుదారుల దరఖాస్తుల ఆధారంగా రిజిస్ట్రేషన్ రద్దు చేయడంలో జాప్యం*

టీజీఎస్‌టీ నియమావళిలోని నియమం 22(3) ప్రకారం, తన రిజిస్ట్రేషన్ రద్దు (ఆర్ఈజీ-16) కోసం దరఖాస్తు సమర్పించిన వ్యక్తి. ఇకపై రిజిస్టరైన వ్యక్తి కాడు. సంబంధిత అధికారి అతను నిర్ణయించిన తేదీ నుండి రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి, పన్ను విధించదగిన వ్యక్తికి తెలియజేయాలి. ఏవైనా పన్ను బకాయిలు, వడ్డీ లేదా జరిమానాతో సహా సెక్షన్ 29 లోని సబ్ సెక్షన్ (5) కింద చెల్లించాల్సిన మొత్తం చెల్లించమని ఆదేశిస్తారు. దీని ప్రకారం, ఆర్ఈజీ-19లో రద్దు ఉత్తర్వును దరఖాస్తు (పన్ను చెల్లింపుదారుల అభ్యర్థన) తేదీ నుండి 30 రోజుల్లోపు జారీ చేయాలి. ఏ సందర్భంలోనూ రద్దు అమల్లోకి వచ్చే తేదీ, దరఖాస్తు తేదీ కన్నా ముందు తేదీగా ఉండకూడదు.

2017-18 నుండి 2020-21, మధ్య కాలంలో రిజిస్ట్రేషన్ రద్దు కోసం మొత్తం 1,341 దరఖాస్తులు అందుకున్నారు. వీటిలో, 18 రిజిస్ట్రేషన్‌లు రద్దు చేసి, ఫారం జీఎస్‌టీ ఆర్ఈజీ-19 జారీ చేసారు. ఐతే, టీజీఎస్‌టీ నియమావళి, 2017లోని నియమం 22(3)ని ఉల్లంఘిస్తూ 1,323 కేసులలో రద్దు ప్రక్రియ ఇంకా పెండింగ్‌లోనే ఉంది (2023 ఏప్రిల్).

రిజిస్ట్రేషన్లు రద్దు చేయక పోవడానికి/రద్దు చేయడంలో జాప్యానికి గల కారణాలను తెలియజేయలేదు. ఇదే విధంగా, రిజిస్ట్రేషన్ల రద్దు చేసిన పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన ఐటీసీ వసూలు వివరాలు, వసూలు చేయవలసిన పన్ను బాధ్యత వివరాలు కూడా ఆడిట్ కు అందజేయలేదు.

**కొన్ని కేసుల వివరాలు:**

(i) పంజాగుట్ట డివిజన్ లోని జూబ్లిహిల్స్-2 సర్కిల్ లో రిజిస్ట్రేషన్ రద్దు కోసం మొత్తం 290 దరఖాస్తులు అందుకున్నారు. ఐతే ఈ కేసులలో దేనిలోనూ రద్దు చేసినట్లుగా ఫారం ఆర్ఈజీ-19 జారీ చేయలేదు.

(ii) అబిడ్స్ డివిజన్ లోని నారాయణగూడ-ఎంజే మార్కెట్ సర్కిల్‌లో రిజిస్ట్రేషన్ రద్దు కోసం మొత్తం 71 దరఖాస్తులు అందుకున్నారు. ఐతే, 18 కేసులలో మాత్రమే రద్దుకు బదులుగా ఆర్ఈజీ-19, జారీచేసారు. మిగిలిన 53 కేసులలో దీనిని జారీ చేయలేదు.

### *2.14.7.2 తమంతట తాముగా రద్దు చేయడం కోసం నిర్దేశించిన విధానాన్ని పాటించకపోవడం*

నాలుగు సర్కిళ్ళ[164]లో 2017-18 నుండి 2020-21 సంవత్సరాలలో తమంతట తాముగా 2,818 రిజిస్ట్రేషన్లు రద్దు చేయడం కోసం సర్కిల్ అధికారులు చర్యలు ప్రారంభించారు. వీటిలో 2,812 పన్ను చెల్లింపుదారులకు ఫారమ్ ఆర్ఈజీ-17లో నోటీసు జారీ చేసారు. మిగిలిన ఆరుగురు పన్ను చెల్లింపుదారులకు ఆర్ఈజీ-17 జారీ చేయలేదు. ఎస్‌సీఎన్‌లు/ఆర్ఈజీ-17 జారీచేసిన 2,812 కేసులకు గానూ 53 కేసుల్లో చర్యలు నిలిపివేసి, 2,025 కేసుల్లో రిజిస్ట్రేషన్లు రద్దుచేసారు. మిగిలిన 734 కేసుల్లో చర్యలు చేపట్టలేదు.

---

[162] అబిడ్స్ ఎస్‌టీయూ-1, అబిడ్స్ ఎస్‌టీయూ-2, బేగంపేట ఎస్‌టీయూ-1, బేగంపేట ఎస్‌టీయూ-2, హైదరాబాద్ (గ్రామీణ) ఎస్‌టీయూ-2, హైదరాబాద్ (గ్రామీణ) ఎస్‌టీయూ-3, పంజగుట్ట ఎస్‌టీయూ-1, పంజగుట్ట ఎస్‌టీయూ-2, సికందరాబాద్ ఎస్‌టీయూ-1.

[163] జూబ్లిహిల్స్-1, జూబ్లిహిల్స్-2, మాదాపూర్-III, నారాయణగూడా-ఎంజే మార్కెట్.

[164] జూబ్లిహిల్స్-1, జూబ్లిహిల్స్-2, మాదాపూర్-III, నారాయణగూడా-ఎంజే మార్కెట్.

ఉదాహరణ కేసులను ఈ కింద ఇవ్వడమైంది:

(i) పంజాగుట్ట డివిజన్ లోని జూబ్లీహిల్స్-2 సర్కిల్‌లో, 2018-19 నుండి 2020-21 సంవత్సరాల్లో 1,383 రిజిస్ట్రేషన్లను తమంతట తామే రద్దు చేయడం కోసం చర్యలు ప్రారంభించి 1,380 మంది పన్ను చెల్లింపుదారులకు ఆర్ఈజీ-17 జారీ చేసారు. మూడు కేసుల్లో ఆర్ఈజీ 17 జారీచేయలేదు. తమంతట తామే రిజిస్ట్రేషన్లు రద్దు చేయడం కోసం ఫారమ్ జీఎస్‌టీఆర్‌జీ-17లో ఎస్‌సీఎన్‌లు జారీ చేసిన 1,380 మంది పన్ను చెల్లింపుదారులకు గానూ, తమంతట తామే 664 రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, మిగిలిన 716 కేసుల్లో ఎటువంటి చర్య చేపట్టలేదు.

(ii) పంజాగుట్ట డివిజన్ లోని జూబ్లీహిల్స్-1 సర్కిల్ లో 2018-19 నుండి 2020-21 సంవత్సరాల్లో ఫారమ్ జీఎస్‌టీ ఆర్ఈజీ-17లో రిజిస్ట్రేషన్లను తమంతట తామే రద్దు చేయడం కోసం మొత్తం 865 మంది పన్ను చెల్లింపుదారులకు ఎస్‌సీఎన్ లను జారీ చేసారు. అందులో 53 మంది పన్ను చెల్లింపుదారులకు జీఎస్‌టీ ఆర్ఈజీ-20 జారీ చేసి చర్యలను నిలిపివేసారు. మిగిలిన 812 మంది పన్ను చెల్లింపుదారులకు గానూ, 794 రిజిస్ట్రేషన్లను తమంతట తామే రద్దు చేసారు. 18 కేసులు మిగిలిఉన్నాయి.

(iii) జూబ్లీహిల్స్-2 సర్కిల్ పరిధిలోని ఒక పన్ను చెల్లింపుదారుడు ఆరు నెలల పాటు నిరంతరాయంగా ఎలాంటి రిటర్న్ దాఖలు చేయలేదు. మొదట రిటర్న్ అంటే ఆగస్టు 2017 నాటి జీఎస్‌టీఆర్-3బిని 2018 డిసెంబరు 01న (15 నెలల ఆలస్యంతో) దాఖలు చేసారు. ఐతే, ఆ పన్ను చెల్లింపుదారుని రిజిస్ట్రేషన్ రద్దు చేయలేదు.

### *2.14.7.3 జీఎస్‌టీఆర్ 10 దాఖలు చేయకపోవడం పై తగినన్ని చర్యలు లేకపోవడం*

చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం, రద్దు అమల్లోకి వచ్చిన తేదీ లేదా రద్దు ఉత్తర్వు తేదీ ఏది తర్వాత అయితే ఆ తేదీ నుండి మూడు నెలల లోగా జీఎస్‌టీఆర్-10 తుది రిటర్న్ దాఖలు చేయాలి. నోటిఫికేషన్ నెం.58/2018-కేంద్ర పన్ను తేదీ 2018 అక్టోబరు 26 ప్రకారం, 2018 సెప్టెంబరు 30 లేదా ఆలోగా రిజిస్ట్రేషన్ రద్దు అయిన పన్ను చెల్లింపుదారులు జీఎస్‌టీఆర్-10ని దాఖలు చేయడానికి చివరి తేదీని 2018 డిసెంబరు 31 వరకు పొడిగించారు.

టీజీఎస్‌టీ చట్టం 2017లోని నియమం 68 ప్రకారం, 2019 డిసెంబరు 24 నాటి సర్క్యులర్ నెం.129/48/2019-జీఎస్‌టీలో నిర్దేశించిన ప్రకారం, జీఎస్‌టీఆర్-10 దాఖలు చేయనపుడు పన్ను చెల్లింపుదారునికి జీఎస్‌టీఆర్-3ఎ జారీ చేయాలి. నోటీసు అందుకున్న 15 రోజులలోపు పన్ను చెల్లింపుదారుడు తుది రిటర్న్ ను దాఖలు చేయకపోతే, అప్పుడు సెక్షన్ 29లోని సబ్-సెక్షన్(5) కింద (అంటే, ఇన్‌పుట్‌లకు సమానమైన ఐటీసీ డెబిట్, స్టాక్ లేదా క్యాపిటల్ వస్తువులలో అసంపూర్తిగా ఉన్న, మొత్తం పూర్తైన వాటిలో ఉన్న ఇన్‌పుట్‌లు లేదా అటువంటి వస్తువులపై చెల్లించవలసిన అవుట్‌పుట్ టాక్స్ ఏది ఎక్కువైతే అది) పన్ను చెల్లింపుదారుల పన్ను బాధ్యతను నిర్ణయించడానికి టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 62, టీజీఎస్‌టీ నియమావళిలోని నియమం 100 కింద ఫారమ్ ఏఎస్ఎంటీ-13 లో ఒక అసెస్‌మెంట్ ఉత్తర్వును జారీ చేయాలి. ఏఎస్ఎంటీ-13 ఉత్తర్వు జారీ చేసిన నాటి నుండి 30 రోజులలోపు పన్ను చెల్లింపుదారుడు తుది రిటర్న్‌ను దాఖలు చేస్తే, ఆ ఉత్తర్వును ఉపసంహరించుకున్నట్లుగా పరిగణిస్తారు. ఐతే, వడ్డీ, ఆలస్యరుసుము చెల్లించవలసిన బాధ్యత ఉంటుంది. ఏఎస్ఎంటీ-13 ఉత్తర్వు జారీ చేసిన నాటి నుండి 30 రోజుల చట్ట బద్ధమైన వ్యవధిలో పేర్కొన్న రిటర్న్ దాఖలు చేయకపోతే, సంబంధిత అధికారి టీజీఎస్‌టీ చట్టంలోని సెక్షన్ 78 కింద చర్యలు, సెక్షన్ 79 కింద రికవరీని ప్రారంభించవచ్చు.

నాలుగు సర్కిళ్ళ[165]లో 1,893 కేసుల్లో జీఎస్‌టీఆర్-10 దాఖలు చేయడంలో నియమాపాలన లోపాలను ఆడిట్ గమనించింది.

మొత్తం 1,893[166] రిజిస్ట్రేషన్లు రద్దు చేసినప్పటికీ, 95 మంది పన్ను చెల్లింపుదారులు మాత్రమే ఫారమ్ జీఎస్‌టీఆర్-10 దాఖలు చేసారు. మిగిలిన 1,798 కేసుల్లో (95 శాతం) దాఖలు చేయలేదు. క్షేత్రస్థాయి కార్యాలయాలు

[165] జూబ్లీహిల్స్-1, జూబ్లీహిల్స్-2, మాదాపూర్-III, నారాయణగూడా-ఎంజే మార్కెట్.

[166] 1893 = పన్ను చెల్లింపుదారుల దరఖాస్తులపై రద్దు చేసినవి 18 + తమంతటతామే రద్దుచేసినవి 2025 - తిరిగి పునరుద్ధరించినవి 150.

అందచేసిన సమాచారం ప్రకారం, ఈ 1,798 మంది పన్ను చెల్లింపుదారులకు సంబంధించి ఫారమ్ జీఎస్‌టీఆర్-3ఎ లో నోటీసులు జారీ చేయడంతో పాటు పైన పేర్కొన్న నిబంధనల కింద తమ వివేచన ఆధారంగా ఈ పన్ను చెల్లింపుదారుల పన్ను బాధ్యతను అంచనావేయడం కోసం ఎటువంటి చర్య తీసుకోలేదని తెలుస్తుంది. ఈ పరిశీలనలపై మరింత సమాచారం అందలేదు.

**ఒక కేసు గురించి ఈ కింద ఇవ్వడమైంది:**

హైదరాబాద్ (గ్రామీణ) డివిజన్ లోని మాదాపూర్-3 సర్కిల్ లో 2019-20, 2020-21 సంవత్సరాలలో రద్దు చేసిన 567 కేసులకు గానూ, 2022 జూలై నాటికి ఏ ఒక్క పన్ను చెల్లింపుదారుడు. జీఎస్‌టీఆర్-10 దాఖలు చేయలేదు. దీనిపై మరింత సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

### *2.14.7.4 సామర్థ్యం పెంచుకొనే ప్రయత్నాలు*

డిపార్ట్‌మెంట్‌లోని అన్ని స్థాయిలలోని అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయడం కోసం సామర్థ్యం పెంచుకోవలసిన అవసరం ఉంది. డిపార్ట్‌మెంట్, వారి అధికారులు, సిబ్బంది నైపుణ్యాన్ని పెంపొందించు కోవడానికి, కొత్త పన్ను సంస్కరణల్లో వారి పరిజ్ఞానాన్ని మెరుగు పరచడానికి, ఆదాయాన్ని వృద్ధి చేయడానికి జీఎస్‌టీపై వివిధ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. డిపార్ట్‌మెంట్ 2017-18 నుండి 2021-22 సంవత్సరాలల్లో జీఎస్‌టీపై అందించిన శిక్షణా కార్యక్రమాల వివరాలను అందజేయమని డిపార్ట్‌మెంట్‌ను కోరడమైంది (2023 ఏప్రిల్). ఐతే, సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

### *2.14.7.5 మానవ వనరుల ప్రణాళిక, వినియోగం*

డిపార్ట్‌మెంట్ సమర్థవంతంగా పనిచేయడం కోసం, దాని లక్ష్యాలను చేరుకోవడానికి సరైన మానవ వనరుల ప్రణాళిక, దాని సరైన వినియోగం అవసరం. మానవ వనరులు చాలినంతగా ఉన్నాయా, వాటి వినియోగం అనే వాటిని విశ్లేషించడం కోసం 2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో డిపార్ట్‌మెంట్‌లో మంజూరైన, పని చేస్తున్న వారి వివరాలను సమర్పించమని డిపార్ట్‌మెంట్‌ను కోరడమైంది (2023 ఏప్రిల్). ఐతే, సమాచారం అందలేదు (2023 ఏప్రిల్).

*సిఫారసు 6:*

*క్షేత్ర స్థాయి కార్యాలయాల్లో పర్యవేక్షణ యంత్రాంగాన్ని డిపార్ట్‌మెంట్ పటిష్టపరిచి, రిజిస్ట్రేషన్ల రద్దు, షోకాజ్ నోటీసుల జారీ, రికవరీ ప్రక్రియలలో తగిన శ్రద్ధ వహించేలా చూసుకోవచ్చు.*

### 2.14.8 సారాంశం

జీఎస్‌టీ చెల్లింపులు, రిటర్న్ దాఖలుపై డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణపై ప్రత్యేక నియమపాలన తనిఖీ (ఎస్ఎస్‌సీఎ)ని, రిటర్నుల దాఖలు, పన్ను చెల్లింపులు, నియమాలను ఎంతవరకు పాటిస్తున్నారు, డిపార్ట్‌మెంట్ ఇతర పర్యవేక్షణ విధులను పర్యవేక్షించడంలో సిస్టం సమర్థతను అంచనావేసే లక్ష్యంతో రిటర్న్ దాఖలులోని విభిన్నధోరణి, నిరంతర డేటా అసమానతల సందర్భంలో చేపట్టడమైంది.

ఈ ఎస్ఎస్‌సీఎని ప్రధానంగా డేటా విశ్లేషణ ఆధారంగా చేపట్టడమైంది. ఇది కొన్ని కేసులలో నష్ట భయం ఉన్న ప్రాంతాలు, రెడ్ ఫ్లాగ్‌లు, నియమ-ఆధారిత వ్యత్యాసాలు, 2017-18 సంవత్సరానికి దాఖలు చేసిన జీఎస్‌టీ రిటర్న్‌లలో తార్కిక అసమానతలను ప్రధానంగా తెలియజేస్తుంది. ఎస్ఎస్‌సీఎ రెండు స్థాయిలలో, రాష్ట్రంలో అధికార పరిధి కలిగిన కార్యలయాల (సర్కిళ్ళు/ఎస్‌టీయూలు) పర్యవేక్షణ విధులను అంచనావేసింది. డేటా స్థాయిలో గ్లోబల్ డేటా ప్రశ్నలు, క్రియాత్మక స్థాయిలో సర్కిళ్ళు/ఎస్‌టీయూలు, జీఎస్‌టీ రిటర్న్‌లు రెండింటిలోనూ లోతైన వివరణాత్మక ఆడిట్ చేపట్టడమైంది. దీనిలో పన్ను చెల్లింపుదారుల రికార్డులను పొందడం జరిగింది. కాబట్టి 2017-18 సంవత్సరానికి సంబంధించిన జీఎస్‌టీ రిటర్న్‌ల వివరణాత్మక ఆడిట్ కోసం తీసుకున్న ఆడిట్

నమూనాలో 15 సర్కిళ్ళు/ఎస్టీయూలు, గ్లోబల్ ప్రశ్నల ద్వారా ఎంపిక చేసిన 14 ప్రమాణాలలో 407 అధిక విలువ కలిగిన అసమానతలు, నష్ట భయ అంచనాపై ఎంపిక చేసిన 50 మంది పన్ను చెల్లింపుదారులు ఉన్నారు.

ఇంతేకాక, ఆడిట్ గుర్తించిన 407 అధిక విలువ డేటా అసమానతలకు గానూ, 283 కేసులలో డిపార్ట్‌మెంట్ స్పందించింది. వీటిలో, 38.51 శాతంగా ఉన్న 109 కేసులు, ₹986.78 కోట్ల రెవెన్యూ ప్రభావం ఉన్న సరిపోలని, అసమానతలతో కూడిన స్పష్టమైన నియమపాలన లోపాలుగా రూపొందాయి. వడ్డీని తక్కువగా చెల్లించడం/అసలు చెల్లించకపోవడం, ఐటీసీలో అసమతుల్యత, సరిపోలని ఆర్‌సీఎం ఐటీసీని పొందడం, సరిపోలని ఐఎస్‌డీ క్రెడిట్ క్లెయిం, టర్నోవరును తప్పుగా ప్రకటించడం, తక్కువగా పన్ను చెల్లించడం వంటి వాటిలో సాపేక్షంగా అధిక సంఖ్యలో లోపాలను గుర్తించడమైంది. డేటా ఎంట్రీ తప్పుల వల్ల 41 కేసుల్లో (14.49 శాతం) అసమానతలు ఏర్పడగా, 101 కేసుల్లో (35.69 శాతం) డిపార్ట్‌మెంట్ ఇప్పటికే క్రియాశీలక చర్యలు చేపట్టింది/సరైన వివరణలు అందించారు.

జీఎస్‌టీ రిటర్న్ ల వివరణాత్మక ఆడిట్ లో కూడా చెప్పుకోదగ్గ నియమపాలన వ్యత్యాసాలను గుర్తించడమైంది. ప్రారంభంలో, లాభ నష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ/ట్రయల్ బ్యాలన్స్, ఆదాయ వ్యయ పద్దులపై వివరణలు, వాణిజ్య పద్దు, ఆస్తుల షెడ్యూల్, విదేశీ మారక ద్రవ్యం ఏదైనా ఉంటే వెల్లడించడం, రుణగ్రస్తులు-రుణదాతల లెడ్జర్ కాపీలు, ఎంచుకున్న రెండు నెలల అమ్మకపు ఇన్వాయిస్‌లు/కొనుగోలు ఇన్వాయిస్‌లు, సంబంధిత పక్షం/విశిష్ట పక్షం లావాదేవీలు, డైరక్టర్ నివేదిక, ఆడిటర్ నివేదిక మొదలైన వాటిని నమూనాగా ఎంచుకున్న 50 మంది పన్ను చెల్లింపుదారులకు గానూ, 47 కేసులలో అందజేయలేదు. దీని ఫలితంగా ఆడిట్ పరిధి గణనీయంగా పరిమితమైపోయింది. ఈ కేసులు, వాడుకున్న ఐటీసీ పన్ను చెల్లింపులలో గుర్తించిన అసమతుల్యతల కారణంగా ₹247.28 కోట్ల సంభావ్య ప్రమాదాన్ని సూచిస్తాయి.

పూర్తిగా లేదా పాక్షికంగా ఆడిట్ చేసిన 50 కేసులలో, ఆడిట్ ₹158.93 కోట్ల ఆదాయ ప్రభావం ఉన్న 141 అసమతుల్యతలతో కూడిన నియమపాలన లోపాలను గుర్తించింది. అర్హతలేని, నియమవిరుద్ధంగా ఐటీసీని వాడుకోవడం, వడ్డీ/జరిమానాను అసలు చెల్లించకపోవడం/తక్కువగా చెల్లించడం, ఆర్ సీఎం కింద పన్నును తప్పుగా చెల్లించడం, చెల్లించని పన్ను బాధ్యత, మొదలైనవి వాటికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.

నియమపాలన లోపాల గణనీయమైన రేటును పరిగణలోకి తీసుకుంటే, అవి కాలదోషం పట్టకముందే డిపార్ట్‌మెంట్ పరిష్కార చర్యలు చేపట్టాలి. వ్యవస్థాగత దృక్కోణంలో, డిపార్ట్‌మెంట్ రిటర్న్ దాఖలు, పన్ను చెల్లింపుదారుడు నియమాలను పాటించడం, పన్ను చెల్లింపులు, రిజిస్ట్రేషన్ల రద్దు, ఎగవేతదారుల నుండి రికవరీపై సమర్థవంతమైన పర్యవేక్షణను ఏర్పాటు చేయడానికి, నిర్వహించడానికి క్షేత్ర స్థాయి కార్యాలయాల్లో సంస్థాగత యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి. డిపార్ట్‌మెంట్ బ్యాక్-ఎండ్ అప్లికేషన్ లో ధ్రువీకరణ నియంత్రణలు, ఎంఐఎస్ విశేషతలను త్వరితగతిన అమలు చేయాలి. పన్ను చెల్లింపుదారుడు నియమాలను పాటించడాన్ని మెరుగు పరచడానికి, రిటర్న్ ల పరిశీలనను సులభతరం చేయడానికి జీఎస్‌టీ రిటర్నులలో అదనపు ధ్రువీకరణ నియంత్రణలను ప్రవేశపెట్టడాన్ని కూడా డిపార్ట్‌మెంట్ పరిగణించవచ్చు.

### 2.14.9 సిఫారసులు

1. ***పన్ను తక్కువగా చెల్లించినందుకు/అసలు పన్ను చెల్లించనందుకు జారీచేసిన షోకాజ్ నోటీసులలో ఎస్‌జీఎస్‌టీ/ సీజీఎస్‌టీ అంశాలతో పాటు ఐజీఎస్‌టీ అంశాన్ని కూడా చేపట్టాలి, చేర్చాలి.***
2. **తమ ప్రతిస్పందన తెలియజేయని *పరిమిత ఆడిట్‌లో సూచించిన అసమానతలు, వ్యత్యాసాలపై* డిపార్ట్‌మెంట్ అత్యవసరంగా చర్యలు చేపట్టి, ఫలితాలను ఆడిట్ కు తెలియజేయవచ్చు.**
3. ***డేటా ఎంట్రీ లోపాలను అరికట్టడానికి, పన్ను చెల్లింపుదారు నియమాలను పాటించడాన్ని మెరుగు పరచడానికి, మెరుగైన పరిశీలనను కల్పించడానికి* జీఎస్‌టీ రిటర్నులలో ధ్రువీకరణ నియంత్రణలను ప్రవేశపెట్టడాన్ని డిపార్ట్‌మెంట్ పరిగణించవచ్చు.**


4. *పన్ను చెల్లింపుదారులు సకాలంలో రిటర్నులను దాఖలు చేసేలా, ఆలస్యమైన చెల్లింపులకు జరిమానాలు/వడ్డీలను వసూలు చేసేలా కఠినమైన నియంత్రణలను ఏర్పాటు చేయాలి.*
5. డిపార్ట్‌మెంట్ ఈ నివేదికలో ప్రస్తావించిన అన్ని నియమపాలన వ్యత్యాస కేసులు కాలదోషం పట్టకముందే పరిష్కార చర్యలను ప్రారంభించవచ్చు. ఇవే వ్యత్యాశాలు ఉండే అవకాశాన్ని తోసి పుచ్చడం కోసం అన్ని ఇతర కేసులను సమీక్షించాలి.
6. *క్షేత్ర స్థాయి కార్యాలయాల్లో పర్యవేక్షణ యంత్రాంగాన్ని డిపార్ట్‌మెంట్ పటిష్టపరిచి, రిజిస్ట్రేషన్ రద్దు, షోకాజ్ నోటీసుల జారీ, రికవరీ ప్రక్రియలలో తగిన శ్రద్ధ వహించేలా చూసుకోవచ్చు.*

# రాష్ట్ర అబ్కారీ సుంకాలు

## 3.1 పన్నుల విధానం అమలు

మద్య నిషేధం మరియు అబ్కారీ (పీ&ఈ) శాఖను 'తెలంగాణ అబ్కారీ చట్టం, 1968, 'తెలంగాణ మద్య నిషేధ చట్టం, 1995', 'మాదక ద్రవ్యాలు మరియు సైకోట్రోపిక్ పదార్థాల చట్టం, 1985' (కేంద్ర ప్రభుత్వ చట్టం) లకు అనుగుణంగా నిర్వహిస్తారు. ఈ శాఖ తెలంగాణ రాష్ట్రంలోని మద్య నిషేధం మరియు అబ్కారీలకు సంబంధించిన విధానాలను రూపొందిస్తుంది. ఈ శాఖ అబ్కారీ ఆదాయాన్ని పరిరక్షించడం, సరిగా వసూలయ్యే విధంగా చూడడం చేస్తుంది. మద్యం ఉత్పత్తులు తీసుకోవడం, అలాగే అక్రమ మద్యం తీసుకోవడంవల్ల కలిగే దుష్ప్రభావాలపై తెలంగాణ ప్రజలకు అవగాహన కల్పించడం, మత్తు పదార్థాల వ్యసనం నుండి విముక్తి కలిగించే కేంద్రాల ఏర్పాటును ప్రోత్సహించడం కూడా చేస్తుంది. ప్రభుత్వ స్థాయిలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ శాఖ పరిపాలనాధికారిగా ఉంటారు. పన్నుల విధానం అమలు కోసం ఈ శాఖలో ఉన్న పర్యవేక్షణ వ్యవస్థను ఈ కింది పటంలో చూపడమైంది:

పటం 3.1: పర్యవేక్షణ వ్యవస్థ




## 3.2 రాబడుల ధోరణి

2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో రాష్ట్ర అబ్కారీ సుంకం ద్వారా వచ్చిన వాస్తవ రాబడులు, అదే కాలానికి చెందిన మొత్తం పన్ను వసూళ్ళు కింది పట్టికలో చూపడమైంది.

పట్టిక 3.1 రాష్ట్ర అబ్కారీ సుంకం ద్వారా రాబడులు

(₹కోట్లలో)

| సంవత్సరం | బడ్జెట్ అంచనాలు | వాస్తవ రాబడులు | వ్యత్యాసం అధికం (+)/లోటు (-) | వ్యత్యాసం శాతం | రాష్ట్రం మొత్తం పన్ను వసూళ్ళు | మొత్తం పన్ను వసూళ్ళలో వాస్తవ రాబడుల శాతం |
|---|---|---|---|---|---|---|
| 2017-18 | 9,000.00 | 9,421.33 | (+)421.33 | 4.68 | 56,519.82 | 16.67 |
| 2018-19 | 10,600.00 | 10,637.56 | (+)37.56 | 0.35 | 64,674.07 | 16.45 |
| 2019-20 | 10,901.00 | 11,991.58 | (+)1090.58 | 10.00 | 67,597.49 | 17.74 |
| 2020-21 | 16,000.00 | 14,369.84 | (-)1630.16 | (-)10.19 | 66,650.37 | 21.56 |
| 2021-22 | 17,000.00 | 17,482.19 | (+)482.19 | 2.84 | 91,271.38 | 19.15 |

*మూలం:* ఆర్థిక పద్దులు

పైన చూపిన పట్టిక ప్రకారం, గడిచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్ర మొత్తం పన్ను రాబడులు 61.49 శాతం పెరగగా, రాష్ట్ర అబ్కారీ సుంకం రాబడులలో 85.56 శాతం పెరుగుదల నమోదు అయ్యింది. అదే సమయంలో రాష్ట్రం మొత్తం పన్ను రాబడులలో అబ్కారీ సుంకం వాటా 16.67 శాతం నుండి 19.15 శాతానికి పెరిగింది.

## 3.3 వసూళ్ళ వ్యయం

2017-18 నుండి 2021-22 సంవత్సరాల మధ్య రాష్ట్ర అబ్కారీ శాఖ స్థూల వసూళ్ళు, వసూళ్ళ పై జరిగిన ఖర్చు, స్థూల వసూళ్ళలో ఖర్చు శాతం వివరాలు ఈ కింద చూపడమైంది:

పట్టిక 3.2 రాష్ట్ర అబ్కారీ సుంకం వసూళ్ళ వ్యయం

(₹కోట్లలో)

| రెవెన్యూ పద్దు | సంవత్సరం | స్థూల వసూళ్ళు | రెవెన్యూ వసూళ్ళపై జరిగిన ఖర్చు | స్థూల వసూళ్ళలో వసూళ్ళ వ్యయం శాతం |
|---|---|---|---|---|
| రాష్ట్ర అబ్కారీ | 2017-18 | 9,421.33 | 226.40 | 2.40 |
| | 2018-19 | 10,637.56 | 232.82 | 2.19 |
| | 2019-20 | 11,991.58 | 223.58 | 1.86 |
| | 2020-21 | 14,369.84 | 224.67 | 1.56 |
| | 2021-22 | 17,482.19 | 295.56 | 1.69 |

*మూలం:* ఆర్థిక పద్దులు

ఈ ఐదు సంవత్సరాల కాలంలో వసూళ్ళ వ్యయంలో హెచ్చు తగ్గులున్నప్పటికీ, ఒక్క 2021-22 సంవత్సరంలో తప్ప మిగతా సంవత్సరాలలో వసూళ్ళ వ్యయం శాతం తగ్గింది.

## 3.4 తనిఖీ ప్రభావం

గడచిన ఐదు సంవత్సరాలలో, పన్ను అసలు విధించకపోవడం/తక్కువగా విధించడం, అబ్కారీ పన్ను వసూలు చేయకపోవడం/తక్కువగా వసూలు చేయడం, పన్నులు ఆలస్యంగా చెల్లించినందుకు వడ్డీ విధించకపోవడం/తక్కువగా విధించడం వంటి ₹77 కోట్ల రెవెన్యూ ప్రభావం ఉన్న 179 కేసులను తనిఖీ నివేదికల ద్వారా ఆడిట్ తెలియజేసింది. వీటిలో ₹0.11 కోట్ల విలువగల 11 కేసులను డిపార్ట్‌మెంట్ అంగీకరించి వసూలు చేసింది.

పట్టిక 3.3 రాష్ట్ర అబ్కారీ సుంకం పై స్థానిక ఆడిట్ ప్రభావం

(₹కోట్లలో)

| సంవత్సరం | తనిఖీ చేసిన యూనిట్లు | గుర్తించిన మొత్తం | | అంగీకరించిన మొత్తం | | తిరిగి వసూలు చేసిన మొత్తం | |
|---|---|---|---|---|---|---|---|
| | | కేసుల సంఖ్య | మొత్తం | కేసుల సంఖ్య | మొత్తం | కేసుల సంఖ్య | మొత్తం |
| 2017-18 | 9 | 19 | 5.91 | - | - | - | - |
| 2018-19 | 39 | 87 | 23.38 | - | - | - | - |
| 2019-20 | 14 | 13 | 6.06 | 4 | 0.02 | 4 | 0.02 |
| 2020-21 | 16 | 27 | 39.34 | 3 | 0.01 | 3 | 0.01 |
| 2021-22 | 39 | 33 | 2.31 | 4 | 0.08 | 4 | 0.08 |
| మొత్తం | 117 | 179 | 77.00 | 11 | 0.11 | 11 | 0.11 |

2017-18 నుండి 2021-22 వ్యవధికి సంబంధించిన అభ్యంతరాల మొత్తం ₹77 కోట్లకు గాను ₹0.11 కోట్లు మాత్రమే వసూలు కావడం, డిపార్ట్‌మెంట్ ప్రతిస్పందన ప్రోత్సాహకరంగా లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 3.5 ఆడిట్ ఫలితాలు

సంవత్సరం 2021-22 లో, సంబంధిత చట్టాలు, నిబంధన గ్రంధాలు, కరదీపికలకు అనుగుణంగా రుసుములు విధించడం, వసూలు చేయడం, లెక్కల్లోకి తీసుకోవడం, ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడుతున్నట్లుగా రూఢీ చేసుకోవడం కోసం రాష్ట్ర అబ్కారీ వసూళ్ళకు సంబంధించి రాష్ట్రంలోని 96 అబ్కారీ కార్యాలయాలకుగానూ 39 కార్యాలయాలను (41 శాతం) మచ్చుకు తనిఖీ చేయడమైంది. వివిధ కారణాల వల్ల, చట్టాలు, నియమాల్లోని నిబంధనలను ఉల్లంఘించడం/పాటించకపోవడం వంటి 2.31 కోట్ల ప్రమేయమున్న 33 తనిఖీ పరిశీలనలను ఆడిట్ గుర్తించింది. వివరాలు ఈ కింది పట్టిక 3.4 లో చూపడమైంది:

**పట్టిక 3.4 పన్ను రాబడులపై అంశాల వారీగా ఆడిట్ పరిశీలనలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | ఆడిట్ పరిశీలన వర్గీకరణ | ఉల్లంఘనల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|
| 1 | అసలు విధించని లేదా తక్కువగా విధించిన అబ్కారీ పన్ను, పన్నుపై వడ్డీ | 7 | 0.47 |
| 2 | వడ్డీ విధించకపోవడం | 8 | 0.20 |
| 3 | కౌలు దస్తావేజులను రిజిష్టరు చేయకపోవడం వల్ల రెవెన్యూ నష్టం | 2 | 0.06 |
| 4 | అసలు విధించని లేదా తక్కువగా విధించిన అపరాధ రుసుము | 4 | 0.03 |
| 5 | ఆలస్యంగా చెల్లించిన లైసెన్సు రుసుముపై అపరాధ వడ్డీ విధించకపోవడం | 3 | 0.08 |
| 6 | ఇతర అవకతవకలు | 9 | 1.47 |
| | మొత్తం | 33 | 2.31 |

రాష్ట్ర అబ్కారీ కింద స్థూలంగా వర్గీకరించిన ఆరు రకాలైన ఆడిట్ పరిశీలనలు పైన వివరించిన విధంగా ఉన్నాయి. 2021-22 సంవత్సరంలో, డిపార్ట్‌మెంట్ నాలుగు కేసులలో ₹7.85 లక్షల మేర తక్కువగా లెక్కకట్టిన, ఇతర లోపాలను అంగీకరించింది. వీటిలో మూడు కేసులు మునుపటి సంవత్సరాలవి కాగా ఒక కేసు ప్రస్తుత సంవత్సరానికి సంబంధించినది. ప్రస్తుత సంవత్సరంలో ఈ ₹7.85 లక్షలు వసూలు చేసారు. అందువల్ల, చట్టం, నియమాల[1]లోని నిబంధనలకు అనుగుణంగా పన్నులు విధించినట్లుగా నిర్ధారించుకునేందుకు డిపార్ట్‌మెంటు అన్ని కార్యాలయాల తనిఖీ చేపట్టాలి.

జిల్లా మద్య నిషేధం మరియు అబ్కారీ అధికారులు (డీపీఈఓలు), డిస్టిలరీ అధికారులు కొన్ని కేసులలో చట్టాలు, నియమాల్లోని నిబంధనలను పాటించలేదు. ఫలితంగా, 64 కేసులలో ₹2.04 కోట్ల మేర పన్నులు తక్కువగా విధించడం లేదా అసలు విధించకపోవడం జరిగింది. వాటిని కింది పేరాలలో వివరించడమైంది.

## 3.6 డిస్టిలరీ ఎక్సైజ్ పన్ను ఆలస్యంగా చెల్లించినందుకు జరిమానా విధించలేదు/ తక్కువగా విధించారు

డిస్టిలరీలు కలిగిఉన్న ప్రతి లైసెన్సుదారుడు, నిర్దేశించిన[2] డిస్టిలరీ ఎక్సైజ్ పన్నును చెల్లించడం ద్వారా లైసెన్స్ సంవత్సరం ప్రారంభమవడానికి ముందు తన లైసెన్సును పునరుద్ధరించు కోవాలి. లైసెన్స్ సంవత్సరం ప్రారంభమవడానికి ముందు నిర్ణీత పన్ను చెల్లించడం ద్వారా పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేయడంలో

[1] తెలంగాణ అబ్కారీ చట్టం 1968 తో పాటు (1) తెలంగాణ ఆబ్కారీ (దుకాణాల ద్వారా అమ్మకానికై లై సెన్స్ మంజూరు మరియు లైసెన్స్ నిబంధనలు) నియమావళి, 2012. (2) తెలంగాణ అబ్కారీ (బార్ల ద్వారా అమ్మకానికై లైసెన్స్ మంజూరు మరియు లైసెన్స్ నిబంధనలు) నియమావళి, 2005. (3) తెలంగాణ అబ్కారీ (అంతర్గత అమ్మకాల కోసం లైసెన్స్ మంజూరు మరియు లైసెన్స్ నిబంధనలు) నియమావళి, 2005, ప్రభుత్వ ఉత్తర్వులు. (4) తెలంగాణ అబ్కారీ (ప్రభుత్వ బకాయిలపై వడ్డీ విధింపు) నియమావళి 1982.

[2] తెలంగాణ డిస్టిలరీ (బీరు, వైన్ కాక భారత దేశ తయారీ విదేశ మద్యం) నియమావళి, 2006 లోని సెక్షన్ 9(3) & (4).

లైసెన్సుదారు విఫలమైతే, అతను ఆలస్య రుసుముతో[3] ఎక్సైజ్ పన్ను చెల్లించాలి. డిస్టిలరీల వార్షిక ఎక్సైజ్ పన్నును, వాటి ఉత్పత్తి సామర్థ్యాల ఆధారంగా, నియమాల[4] కింద నిర్దేశించిన రేట్ల ప్రకారం నిర్ణయిస్తారు.

మేడ్చల్ లోని ఆర్ కే డిస్టలరీస్ రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2022 జనవరి), లైసెన్స్ సంవత్సరాలు 2017-18, 2018-19 లలో ఆలస్యంగా వార్షిక లైసెన్సు పన్ను చెల్లించినందుకు డిపార్ట్మెంటు ₹86.99 లక్షల జరిమానా విధించ లేదు లేదా తక్కువగా విధించారు. డిస్టలరీ అధికారి సమాధానం అందజేస్తామని తెలిపారు.

ఈ విషయన్ని 2022 అక్టోబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

## 3.7 బార్ పునరుద్ధరణ రుసుము, బార్ ఎక్సైజ్ పన్ను ఆలస్యంగా చెల్లించినందుకు జరిమానా విధించ లేదు / తక్కువగా విధించారు

బార్ లైసెన్స్ పునరుద్ధరణ కోసం, పునరుద్ధరణ రుసుము[5] రూపేణా ₹ఒక లక్ష[6] అసలు చలాను తో కూడిన దరఖాస్తును సమర్పించాలి. ఇంతేకాక, వార్షిక బార్ ఎక్సైజ్ పన్నును లైసెన్స్ వ్యవధి[7] మొదలవ్వడానికి ముందే ఒకే మొత్తంగా లేదా రెండు సమాన వాయిదాలలో[8] లేదా ఎప్పటికప్పుడు తెలియచేసిన పద్ధతిలో చెల్లించాలి.

మద్య నిషేధం మరియు ఎక్సైజ్ కమీషనరు, బార్ లైసెన్స్ పునరుద్ధరణ రుసుము ఆలస్యంగా[9] చెల్లించినందుకు ₹రెండు లక్షల జరిమానా విధించాలని ఉత్తర్వులు[10] జారీచేసారు. ఇంతేకాక, బార్ ఎక్సైజ్ పన్ను ఆలస్యంగా[11] చెల్లించిన ప్రతి 30 రోజులకు ₹ఒక లక్ష జరిమానాగా విధించాలి.

ఆరు జిల్లా మద్య నిషేదం మరియు ఎక్సైజ్ అధికారుల (డీపీఈఓ)[12] కార్యాలయాల్లోని రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2018 డిసెంబరు - 2022 మార్చి మధ్య), 46 బార్లు, ఫలహారశాలల లైసెన్సుదారులు 2017-18 నుండి 2019-20 లైసెన్సు సంవత్సరాలలో బార్ పునరుద్ధరణ రుసుము లేదా వార్షిక బార్ ఎక్సైజ్ పన్ను లేదా రెండూ ఆలస్యంగా చెల్లించినట్లు వెల్లడయ్యింది. ఐతే, సంబంధిత డీపీఈఓలు ₹71 లక్షల జరిమానాలు విధించలేదు లేదా తక్కువగా విధించారు.

హైదరాబాదు, శంషాబాదు, యాదాద్రి భువనగిరి డీపీఈఓలు, లైసెన్స్ దారుల నుండి జరిమానా వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిగిలిన డీపీఈఓలు సమాధానం తెలియజేస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని 2021 ఫిబ్రవరి, 2021 అక్టోబరు, 2022 అక్టోబరులలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

---

3 లైసెన్స్ సంవత్సరం ప్రారంభమైన తేది నుండి ఆరు నెలల లోపు — వార్షిక డిస్టిలరీ ఎక్సైజ్ పన్ను లో ఐదు శాతం,
లైసెన్స్ సంవత్సరం ప్రారంభమైన తేది నుండి ఆరు నెలల తర్వాత — వార్షిక డిస్టిలరీ ఎక్సైజ్ పన్ను లో 10 శాతం.

4 తెలంగాణ డిస్టిలరీ (బీరు, వైన్ కాక భారతదేశ తయారీ విదేశీ మద్యం) నియమావళి, 2006లోని నియమం 8 ప్రకారం
20 లక్షల ప్రూఫ్ లీటర్ల (పీఎల్ లు) వరకు — ₹40,00,000,
ప్రతి ఆదనపు ఒక లక్ష పీఎల్ కు లేదా అందులో భాగానికి — ₹2,00,000.

5. తెలంగాణ ఆబ్కారీ (బార్ల ద్వారా అమ్మకానికై లైసెన్స్ మంజూరు మరియు లైసెన్స్ నిబంధనలు) నియమావళి 2005 లోని నియమం 9ఎ(2).

6 జీ.ఓ.ఎంఎస్.నెం.38, రెవెన్యూ (ఎక్సైజ్- II) శాఖ, తేది 2016 ఫిబ్రవరి 26 ద్వారా బార్ లైసెన్స్ పునరుద్ధరణ రుసుము ₹10,000 నుండి ₹ఒక లక్షకు పెంచారు.

7 లైసెన్స్ వ్యవధి అంటే ఆ సంవత్సరం అక్టోబరు 1 తో మొదలై తర్వాత సంవత్సరం సెప్టెంబరు 30 తో అంతమయ్యే 12 నెలల కాలం.

8 తెలంగాణ ఆబ్కారీ (బార్ల ద్వారా అమ్మకానికై లైసెన్స్ మంజూరు మరియు లైసెన్స్ నిబంధనలు) నియమావళి 2005 లోని నియమం 10(3)(ఎ).

9 బార్ లైసెన్స్ పునరుద్ధరణ రుసుమును గడువు తేది అనగా లైసెన్స్ సంవత్సరం సెప్టెంబరు 30 తేదిన లేదా అంతకు ముందే చెల్లించాలి.

10 కమీషనరు లెటర్ నెం. 9/2017/సీపీఈ, తేది 2017 డిసెంబరు 18.

11 బార్ ఎక్సైజ్ పన్నును గడువు తేది అనగా లైసెన్స్ సంవత్సరం సెప్టెంబరు 30 తేది లేదా అంతకు ముందే చెల్లించాలి.

12 హైదరాబాదు, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, రాజన్న-సిరిసిల్లా, శంషాబాదు, యాదాద్రి భువనగిరి.

## 3.8 వార్షిక బార్ ఎక్సైజ్ పన్ను తక్కువగా విధించారు

తెలంగాణ ఎక్సైజ్ పన్ను చట్టం, 1968 లోని సెక్షన్ 28, తెలంగాణ ఎక్సైజ్ నియమావళి, 2005 లోని నియమం 10[13], ప్రభుత్వ ఉత్తర్వుల[14] ప్రకారం, బార్ల పై 2020-21 వ్యవధికి ₹ 40 లక్షల చొప్పున ఎక్సైజ్ పన్ను విధించాలి. ఆ తరువాత, మద్య నిషేదం మరియు ఎక్సైజ్ సంచాలకులు 2020-21 సంవత్సరానికి పన్ను రేట్లను తగ్గిస్తూ[15], వార్షిక ఎక్సైజ్ పన్నులో 50 శాతం మాత్రమే ఎక్సైజ్ పన్ను వసూలు చేయమని ఉత్తర్వులు జారీచేసారు. ఇంతేకాక ప్రభుత్వ ఉత్తర్వు[16] ప్రకారం, బార్లలో మద్యం సేవించేందుకు అందుబాటులో ఉన్న ప్రాంగణ విస్తీర్ణం ఆధారంగా వార్షిక ఎక్సైజ్ పన్నులో 10 శాతం చొప్పున 'అదనపు ఎక్సైజ్ పన్ను' విధించాలి.

జిల్లా మద్య నిషేధం మరియు ఎక్సైజ్ కార్యాలయం సికిందరాబాదు రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2022 ఫిబ్రవరి), రెండు కేసులలో (రెండు బార్లు) ₹24 లక్షల మేర 2020-21 సంవత్సరానికి వార్షిక బార్ ఎక్సైజ్ పన్ను తక్కువగా విధించారు.

సికిందరాబాదు డీపీఈఓ, మిగిలిన బార్ ఎక్సైజ్ పన్ను వసూలు చేస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని 2022 నవంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది సమాధానం అందలేదు.

## 3.9 ఎలైట్ బార్లపై వార్షిక ఎక్సైజ్ పన్ను, అదనపు ఎక్సైజ్ పన్ను తక్కువగా విధించారు

తెలంగాణ ఎక్సైజ్ పన్ను చట్టం, 1968 లోని సెక్షన్ 28, తెలంగాణ ఎక్సైజ్ నియమావళి, 2005 లోని నియమం 10[17] ప్రకారం, ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్దేశించిన రేట్ల[18] ప్రకారం, బార్లపై (ఎలైట్ బార్లు[19]) ఎక్సైజ్ పన్ను విధించాలి. ఆతరువాత, మద్య నిషేదం మరియు ఎక్సైజ్ సంచాలకులు, 2020-21 సంవత్సరానికి పన్ను రేట్లను తగ్గించి[20] వార్షిక ఎక్సైజ్ పన్నులో 50 శాతం మాత్రమే ఎక్సైజ్ పన్ను వసూలు చేయాలని ఉత్తర్వులు జారీచేసారు. ఇంతేకాక, ప్రభుత్వ ఉత్తర్వు[21] ప్రకారం, బార్‌లలో మద్యం సేవించేందుకు అందుబాటులో ఉన్న ప్రాంగణ విస్తీర్ణం ఆధారంగా వార్షిక ఎక్సైజ్ పన్నులో 10 శాతం చొప్పున 'అదనపు ఎక్సైజ్ పన్ను' విధించాలి.

రెండు జిల్లా మద్య నిషేధం మరియు ఎక్సైజ్ కార్యాలయ[22] రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2022 మార్చి), మూడు కేసుల్లో, ₹12 లక్షల మేర ఎక్సైజ్ పన్ను, 'అదనపు ఎక్సైజ్ పన్ను' తక్కువగా విధించినట్లుగా తెలిసింది.

ఖమ్మం జిల్లా మద్య నిషేదం మరియు ఎక్సైజ్ అధికారి (డీపీఈఓ), పన్ను వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహబూబాబాద్ డీపీఈఓ సమాధానం తెలియజేస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని 2022 అక్టోబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

---

13 బార్ల ద్వారా అమ్మకానికై లైసెన్స్ మంజూరు మరియు లైసెన్స్ నిబంధనల నియమావళి, 2005.
14 జీ.ఓ.ఎంఎస్.నెం.222 రెవెన్యూ (ఎక్సైజ్-II) శాఖ, తేది 2017 సెప్టెంబరు 27.
15 సర్క్యులర్ నెం.3168/2017/సీపీఈ/టీఎస్/ఎఫ్1, తేది 2021 మార్చి 18.
16 జీ.ఓ.ఎంఎస్.నెం.213, రెవెన్యూ (ఎక్సైజ్-II) శాఖ, తేది 2016 అక్టోబరు 1.
17 బార్ల ద్వారా అమ్మకానికై లైసెన్స్ మంజూరు మరియు లైసెన్స్ నిబంధనల నియమావళి, 2005.
18 జీ.ఓ.ఎంఎస్.నెం.222 రెవెన్యూ (ఎక్సైజ్-II) శాఖ, తేది, 2017 సెప్టెంబరు 27 ద్వారా వార్షిక బార్ ఎక్స్యైజ్ పన్ను, జీ.ఓ.ఎంఎస్.నెం.211, తేది 2016 అక్టోబరు 01 ద్వారా ఎలైట్ బార్లకు అదనపు ఎక్సైజ్ రుసుము లో 25 శాతం.
19 అందమైన అలంకరణ సామగ్రి, ఇంటీరియర్స్ తో కూడిన వ్యక్తిగత భోజన గదులు మొదలైనవి, వార్షిక ఎక్సైజ్ పన్నులో 25 శాతం అదనపు ఎక్సైజ్ పన్ను విధించిన బార్లు.
20 సర్క్యులర్ నెం.3168/2017/సీపీఈ/టీఎస్/ఎఫ్1, తేది 2021 మార్చి 18.
21 జీ.ఓ.ఎంఎస్.నెం.213, రెవెన్యూ (ఎక్సైజ్-II) శాఖ, తేది 2016 అక్టోబరు, 1.
22 ఖమ్మం, మహబూబాబాదు.

## 3.10 బార్ల ఎక్సైజ్ పన్ను ఆలస్యంగా చెల్లించినందుకు వడ్డీ విధించలేదు

బార్ల లైసెన్సుదారులు, తెలంగాణ ఎక్సైజ్ నియమావళిలో[23] నిర్దేశించిన తేదీన లేదా ఆలోపల ఎక్సైజ్ పన్ను చెల్లించాలి. గడువు తేదీల తరువాత చేసిన ఎక్సైజ్ పన్ను చెల్లింపును 'రెవెన్యూ బకాయిలు'గా పరిగణించి, అటువంటి రెవెన్యూ బకాయిల[24]పై సంవత్సరానికి 18 శాతం చొప్పున వడ్డీ విధించాలి.

జిల్లా మద్య నిషేద కార్యాలయం, శంషాబాద్ (డీపీఈఓ) రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2019 జనవరి-2020 నవంబరు మధ్య), 12 మంది లైసెన్స్‌దారులు 5 నుండి 123 రోజుల ఆలస్యంతో ఎక్సైజ్ పన్ను చెల్లించినట్లుగా తెలిసింది. ఆలస్యంగా పన్ను చెల్లించినందుకు (డీపీఈఓ) ₹10.44 లక్షల మేర వడ్డీ విధించలేదు.

శంషాబాద్ డీపీఈఓ, వడ్డీ వసూలు చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ విషయన్ని 2021 అక్టోబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

[23] తెలంగాణ అబ్కారీ (బార్ల ద్వారా అమ్మకానికై లైసెన్స్ మంజూరు మరియు లైసెన్స్ నిబంధనలు) నియమావళి, 2005 లోని నియమం 10.

[24] తెలంగాణ అబ్కారీ చట్టం, 1968 లోని సెక్షన్ 65, తెలంగాణ అబ్కారీ (ప్రభుత్వ బకాయిలపై వడ్డీ విధింపు) నియమావళి, 1982 లోని నియమం 3.

# అధ్యాయం IV

## స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు


పేజీలు 77 - 85

## 4.1 పన్నుల విధానం అమలు

రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖకు ముఖ్యంగా దస్తావేజులను రిజిస్ట్రేషన్ చేసే బాధ్యతను అప్పగించారు. ప్రజలు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించే వివిధ రకాలైన దస్తావేజులకు స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములను నిర్ధారించి వసూలు చేయడం ఈ శాఖ బాధ్యత. భారతీయ స్టాంపు (ఐఎస్) చట్టం, 1899; రిజిస్ట్రేషన్ చట్టం, 1908 వీటిని ఎప్పటికప్పుడు సవరించిన ప్రకారం, వీటి కింద చేసిన నియమాలను ఈ శాఖ అమలు చేస్తుంది.

కమీషనరు మరియు ఇన్స్పెక్టరు జనరల్ (సీఐజీఆర్ఎస్), రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు, రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై పూర్తి పర్యవేక్షణాధికారం కలిగి ఉంటారు. ప్రాంతాల వారీగా ఉప ఐజీలు వీరికి సహాయపడతారు. జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్) జిల్లా మొత్తానికి బాధ్యత వహిస్తారు. వీరి పర్యవేక్షణలో సంబంధిత జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్లు (ఎస్ఆర్) ఉంటారు. ఈ శాఖలోని ముఖ్యమైన అధికారుల వివరాలు ఈ పక్కపటం లో చూపడమైంది.

పటం-3.1: పర్యవేక్షణ వ్యవస్థ




## 4.2 రాబడుల ధోరణి

2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో స్టాంపు డ్యూటీ (ఎస్డీ), రిజిస్ట్రేషన్ ఫీజు (ఆర్ఎఫ్) ద్వారా వచ్చిన వాస్తవ రాబడులు, అదే కాలానికి చెందిన మొత్తం పన్ను వసూళ్ళు, కింది పట్టికలో చూపడమైనది.

**పట్టిక 4.1: స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు ద్వారా రాబడులు**

(₹కోట్లలో)

| సంవత్సరం | బడ్జెట్ అంచనాలు | వాస్తవ రాబడులు | వ్యత్యాసం అధికం (+) / లోటు (-) | వ్యత్యాసం శాతం | రాష్ట్ర మొత్తం పన్ను వసూళ్ళు | మొత్తం పన్ను వసూళ్ళలో వాస్తవ రాబడుల శాతం |
|---|---|---|---|---|---|---|
| 2017-18 | 3,000.00 | 4,202.46 | (+)1,202.46 | 40.08 | 56,519.82 | 7.44 |
| 2018-19 | 4,700.00 | 5,344.04 | (+)644.04 | 13.70 | 64,674.07 | 8.26 |
| 2019-20 | 6,146.00 | 6,671.05 | (+)525.05 | 8.54 | 67,597.49 | 9.87 |
| 2020-21 | 10,000.00 | 5,243.28 | (-)4,756.72 | (-)47.57 | 66,650.37 | 7.87 |
| 2021-22 | 12,500.00 | 12,372.73 | (-)127.27 | (-)1.02 | 91,271.38 | 13.56 |

*మూలం: ఆర్థిక పద్దులు*

పైన చూపిన దానిని బట్టి గడచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్ర మొత్తం పన్ను రాబడులు 61.49 శాతం పెరగగా, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు 194.42 శాతం పెరిగాయి. ప్రక్కసర్ రేట్ల పెరుగుదలతో పాటు సంవత్సరంలో రెండు సార్లు ఆస్తుల మార్కెట్ విలువలను సవరించడం వల్ల 2021-22 లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు ఆదాయాలలో భారీ పెరుగుదల ఉంది.

## 4.3 ఆడిట్ ప్రభావం

గడచిన ఐదు సంవత్సరాలలో ₹235.13 కోట్ల రెవెన్యూ ప్రభావం ఉన్న పత్రాల తప్పుడు వర్గీకరణ, విలువను తక్కువగా లెక్కించడం, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను తక్కువగా విధించడం వంటి 1,991 కేసులను ఆడిట్ గుర్తించింది. ఇందులో, ₹1.73 కోట్ల ప్రమేయమున్న 188 కేసులను డిపార్ట్‌మెంట్ / ప్రభుత్వం అంగీకరించి, 150 కేసులలో ₹1.38 కోట్లను తిరిగి వసూలు చేసింది. వివరాలు ఈ కింది పట్టిక లో చూపడమైంది:

**పట్టిక 4.2: స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల పై ఆడిట్ ప్రభావం**

(₹కోట్లలో)

| సంవత్సరం | తనిఖీ చేసిన యూనిట్లు | గుర్తించినవి | | అంగీకరించిన కేసులు | | తిరిగి వసూలు చేసిన కేసులు | |
|---|---|---|---|---|---|---|---|
| | | కేసుల సంఖ్య | మొత్తం | కేసుల సంఖ్య | మొత్తం | కేసుల సంఖ్య | మొత్తం |
| 2017-18 | 122 | 504 | 50.97 | 53 | 0.52 | 15 | 0.17 |
| 2018-19 | 91 | 464 | 46.73 | 42 | 0.16 | 42 | 0.16 |
| 2019-20 | 94 | 584 | 95.72 | 33 | 0.10 | 33 | 0.10 |
| 2020-21 | 35 | 250 | 34.42 | 27 | 0.07 | 27 | 0.07 |
| 2021-22 | 39 | 189 | 7.29 | 33 | 0.88 | 33 | 0.88 |
| మొత్తం | 381 | 1,991 | 235.13 | 188 | 1.73 | 150 | 1.38 |

## 4.4 అంతర్గత తనిఖీ పనితీరు

చట్టాలు, నియమాలు, శాఖాపరమైన ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నట్లుగా అంతర్గత తనిఖీ ఒక సహేతుకమైన హామీని అందిస్తుంది. అంతేకాక, అంతర్గత నియంత్రణ వ్యవస్థలో ఇది ఒక కీలకమైన అంశం. ఈ శాఖలో ఒక ప్రత్యేక అంతర్గత తనిఖీ విభాగం ఉంది. జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్) / (మార్కెట్ విలువ, ఆడిట్), సబ్ రిజిస్ట్రార్ (ఎస్ఆర్) / (మార్కెట్ విలువ, ఆడిట్) నేతృత్వంలోని బృందం, నెలవారీగా రూపొందించుకున్న ఆడిట్ కార్యక్రమాన్ని అనుసరించి ఎస్ఆర్ కార్యాలయాలను తనిఖీ చేస్తుంది. సంబంధిత ఉప ఇన్స్పెక్టర్ జనరల్ (డీఐజీ) ఆడిట్ ప్రగతిని పర్యవేక్షిస్తారు. డీఐజీ, డీఆర్‌లు జోన్/సబ్‌జోన్ వారిగా తనిఖీ నివేదికలను సమీక్షిస్తారు.

2021-22 లో డిపార్ట్‌మెంట్ 225 కార్యాలయాల తనిఖీ చేపట్టి 3,885 తనిఖీ పరిశీలనలను జారీచేసింది. ఇందులో 1,194 ఆడిట్ పరిశీలనలను పరిష్కరించింది. ఇంకా 2,691 ఆడిట్ పరిశీలనలు పరిష్కరించవలసి ఉంది.

## 4.5 ఆడిట్ ప్రక్రియ, ఆడిట్ ఫలితాలు

క్లయింట్ సర్వర్ ఆర్కిటెక్చర్ విధానంలో 'కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (కార్డ్)' అనే కంప్యూటరీకరించిన ఒక వ్యవస్థ ద్వారా రిజిస్ట్రేషన్ చేపడుతున్నారు.

సబ్ రిజిస్ట్రార్‌లు రిజిస్టరు చేసిన అన్ని డాక్యుమెంట్లను స్కాన్ చేసి కాలక్రమానుసారం కేంద్రీకృత సర్వర్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ డాక్యుమెంట్లకు సంబంధించి స్కాన్ చేసిన అన్ని ఇమేజ్ ఫైల్స్ ను కేంద్ర సర్వర్‌లో భద్రపరుస్తారు. ఆడిట్ బృందాలు నిర్దిష్ట తనిఖీలు చేపట్టడం కోసం డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించాలనే ఆడిట్ అభ్యర్థన మేరకు కమీషనరు మరియు ఇన్స్పెక్టరు జనరల్ (రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు) (సీఐజీఆర్ఎస్) డాక్యుమెంట్ల ఇమేజ్ ఫైల్స్ ఆడిట్ సిబ్బందికి అందుబాటులో ఉంచారు.

సంబంధిత చట్టాలు, నియమ నిబంధన గ్రంథాలు, కరదీపికలకు అనుగుణంగా స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు విధించడం, వసూలు చేయడం, లెక్కల్లోకి తీసుకోవడం, ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడుతున్నట్లుగా రూఢీ చేసుకోవడం కోసం స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము వసూళ్ళకు సంబంధించి రాష్ట్రంలోని 158 కార్యాలయాలకుగాను, 39 కార్యాలయాల్లోని (24.68 శాతం) సంబంధిత రికార్డులు, లావాదేవీల సమాచారాలను 2021-22 సంవత్సరంలో మచ్చుకు తనిఖీ చేయడమైంది. 189 కేసులలో ₹7.29 కోట్ల మేర డ్యూటీలు / రుసుములు వగైరా విధించకపోవడం లేదా తక్కువగా విధించడం వంటి వాటిని గుర్తించడమైంది. వివరాలు ఈ కింది పట్టికలో చూపడమైంది.

**పట్టిక 4.3: స్టాంపులు & రిజిస్ట్రేషన్ ఫీజుల వసూళ్ళపై అంశాల వారీగా ఆడిట్ పరిశీలనలు**

(₹కోట్లలో)

| క్రమ సంఖ్య | ఆడిట్ పరిశీలనల కేటగిరి | పరిశీలనల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|
| 1 | సుంకాలు తక్కువగా విధించడం/అసలు విధించకపోవడం | 145 | 5.01 |
| 2 | ఆస్తుల విలువ తక్కువగా లెక్కకట్టినవి | 10 | 0.43 |
| 3 | దస్తావేజుల తప్పుడు వర్గీకరణ | 30 | 1.80 |
| 4 | రెవెన్యూ నష్ట పోవడం | 3 | 0.01 |
| 5 | తప్పనిసరిగా రిజిస్టరు చేయవలసిన దస్తావేజులను రిజిస్టరు చేయకపోవడం | 1 | 0.04 |
| | మొత్తం | 189 | 7.29 |

తక్కువగా అంచనా వేసిన, ఇతర లోపాలకు సంబంధించి ₹0.88 కోట్ల ప్రమేయమున్న 33 కేసులను, డిపార్ట్మెంట్ 2021-22లో అంగీకరించి, ఆ మొత్తాన్ని వసూలు చేసింది. ఇందులో ₹0.02 కోట్ల ప్రమేయమున్న ఐదు కేసులు ప్రస్తుత సంవత్సరానివి కాగా మిగిలిన ₹0.86 కోట్ల ప్రమేయమున్న 28 కేసులు మునుపటి సంవత్సరాలకు సంబంధించినవి.

ఆడిట్ పరిశీలనలు స్థూలంగా ఐదు రకాలుగా ఉన్నాయి (పట్టిక 4.3). దిద్దుబాటు చర్య తీసుకోవడం కోసం సంబంధిత శాఖాధిపతికి / కార్యాలయానికి తెలియజేయడమైంది. ఇవే రకమైన అవకతవకలు, లోపాలు డిపార్ట్మెంట్లోని ఇతర కార్యాలయాల్లో ఉండి ఉండవచ్చు. మచ్చుకు తనిఖీలో అవి తెలియరాలేదు. అందువల్ల, చట్టాలు, నియమావళిలోని నిబంధనలకు అనుగుణంగా పన్నులు విధించినట్లుగా నిర్ధారించుకునేందుకు, డిపార్ట్మెంట్ అన్ని కార్యాలయాల తనిఖీ చేపట్టవలసి ఉంది.

రిజిస్ట్రేషన్ అధికారులు (ఆర్ఓ) చట్టాలు/నియమాల్లోని నిబంధనలను పాటించకపోవడంవల్ల, 128[1] కేసుల్లో ₹13.84 కోట్ల మేర స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము తక్కువ వసూలు చేసారు. ఆ కేసుల వివరాలను ఈ కింది పేరాల్లో పేర్కొనడమైంది.

## 4.6 పలుభిన్న అంశాలు కలిగి ఉన్న దస్తావేజులపై సుంకాలు విధించకపోవడం

భారతీయ స్టాంపు చట్టం, 1899 లోని సెక్షన్ 5 ప్రకారం, పలుభిన్న అంశాలు కలిగిఉన్న లేదా వాటికి సంబంధించిన ఏదైనా ఒక దస్తావేజుపై చట్ట ప్రకారం వేరు వేరు దస్తావేజులకు ఎంతైతే సుంకాలు విధిస్తారో వాటి సరాసరి మొత్తాన్ని ఆ దస్తావేజు సుంకంగా విధించాలి.

[1] 128 కేసులకు గాను, 49 కేసులు (₹2.18 కోట్ల) 2021-22 సంవత్సరానికి చెందినవి, కాగా 79 కేసులు (₹11.66 కోట్లు) 2021-22 సంవత్సరానికి ముందరవి.

2019 ఏప్రిల్ - 2022 ఆగస్టుల మధ్య రిజిస్టరైన డాక్యుమెంట్లను మచ్చుకు తనిఖీ చేయడమైంది. మూడు జిల్లా రిజిస్ట్రార్లు (డీఆర్‌లు)[2], ఏడు సబ్ రిజిస్ట్రార్ల (ఎస్ఆర్‌లు)[3] కార్యాలయాల్లో అమ్మకపు దస్తావేజు, బహుమతి దస్తావేజు, అమ్మకపు ఒప్పందంతో కూడిన సాధారణ పవరు పట్టా, అభివృద్ధితో కూడిన సాధారణ పవరు పట్టాలకు చెందిన రిజిస్టరైన 13 డాక్యుమెంట్లలో పలుభిన్న అంశాల[4]పై ₹8.89 కోట్ల మేర సుంకాలు విధించలేదని ఆడిట్ గమనించింది. వివరాలు ***అనుబంధం-4.1*** లో ఇవ్వడమైంది.

హైదరాబాదు (రెడ్ హిల్స్) జిల్లా రిజిస్ట్రారు, ఆజాంపుర సబ్ రిజిస్ట్రార్‌లు వారు విధించిన సుంకాలను సమర్థించుకుంటూ, ఎవరైనా వ్యక్తి ఏదైనా ఆస్తిని కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుని (సమ్మతించిన పార్టీ) ఎలాంటి దస్తావేజు రాసుకోకుండా అదే ఆస్తిని వేరే ఇతర వ్యక్తికి (కొనుగోలుదారు) అమ్మేందుకు మళ్ళీ ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు, కొనుగోలుదారుని ఉప-కొనుగోలుదారుగా పరిగణించాలి. ఆ ఒప్పందాన్ని అమ్మకందారుని నుండి కొనుగోలుదారునికి చెందిన ఒక లావాదేవీగా పరిగణించి రుసుము విధించాలని తెలిపారు.

సమ్మతించిన పార్టీకి అమ్మకందారునితో రిజిస్టరైన దస్తావేజు లేకపోవడం వల్ల కొనుగోలుదారు ఉపకొనుగోలుదారు కాదు. అందువల్ల, రిజిస్ట్రేషన్ అధికారుల సమాధానాలు అంగీకారయోగ్యంగా లేదు. ప్రస్తుత దస్తావేజులో కొలుగోలుదారు సమ్మతించిన పార్టీకి చెల్లింపుచేసారు. అందువల్ల ఇది పలుభిన్న అంశాలు కలిగిఉన్న దస్తావేజు. ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరి లో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

పలుభిన్న అంశాలు కలిగిఉన్న దస్తావేజులపై తక్కువ సుంకాలు విధించడంపై సీఏజీ తనిఖీ నివేదికల్లో పదే పదే ఎత్తి చూపడమైంది. పైన తెలిపిన 10 కార్యాలయాలకు గానూ, ఈ పరిశీలన, రంగారెడ్డి జిల్లా రిజస్ట్రారు, కుత్బుల్లాపూర్, శామీర్‌పేట[5] సబ్-రిజిస్ట్రారు కార్యాలయాల్లో రెండు సార్లు, హైదరాబాద్ (దక్షిణ-బంజారాహిల్స్)[6] జిల్లా రిజిస్ట్రారు, శంకరపల్లి[7] కార్యాలయాల్లో ఒకసారి పునరావృతం అయ్యాయి. తప్పుగా పన్ను విధించడం పునరావృతం కావడం అనేది, సరిపోయినంత అంతర్గత తనిఖీలు లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 4.7 వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చిన తర్వాత వాటిపై సుంకాలు, రిజిస్ట్రేషన్ రుసుములు తక్కువగా విధించడం

భారతీయ స్టాంపు చట్టం, 1899 లోని సెక్షను 27 ప్రకారం, ప్రతిఫలం, ఆస్తి మార్కెట్ విలువ, ఏదైనా దస్తావేజుపై సుంకం విధింపును ప్రభావితం చేసే అన్ని ఇతర వాస్తవాలు, పరిస్థితులను పూర్తిగా, నిజాయితీగా వెల్లడించాలి. దీనికి అనుగుణంగా రిజిస్టరు చేసే అధికారి లేదా రిజిస్ట్రేషన్ చట్టం, 1908 కింద నియమితుడైన/అధికారం కలిగిన ఎవరైనా ఇతర అధికారి, సంబంధిత ఆస్తిని తనిఖీ చేసి, స్థానికంగా విచారించి సంబంధిత రికార్డులను పరిశీలించి పైన తెలిపిన నిబంధనలను పాటించినట్లుగా సంతృప్తి చెందాలి. తెలంగాణ సవరించిన మార్కెట్ విలువ మార్గదర్శకాలు 1998 లో వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలుగా పనికి వచ్చే వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములకు (నివాసయోగ్య స్థలాలు మొదలైనవి) వివిధ మార్కెట్ రేట్లును, ఎకరం/చదరపు గజం రేటు ప్రాతిపదికన స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము లెక్కించడం, విధించడం కోసం నిర్దేశించారు.

---

2 హైదరాబాదు (రెడ్‌హిల్స్), హైదరాబాదు (దక్షిణం – బంజారాహిల్స్), రంగారెడ్డి

3 ఆజాంపురా, చేవెళ్ళ, కీసర, కుత్బుల్లాపూర్, షామీర్‌పేట, శంకరపల్లి, యాదగిరిగుట్ట.

4 నగదు దస్తావేజు, వాటాలు/హక్కుల విడుదల.

5 2019, 2021 తనిఖీ నివేదికలు.

6 2018 తనిఖీ నివేదిక.

7 2019 తనిఖీ నివేదిక.

రెండు[8] జిల్లా రిజిస్ట్రార్లు, 18[9] సబ్-రిజిస్ట్రారు కార్యాలయాల్లో రిజిస్టరైన దస్తావేజులను మచ్చుకు తనిఖీ (2019 ఏప్రిల్, 2021 జూలై మధ్య) చేసినపుడు, 44 దస్తావేజుల్లో, రెవెన్యూ అధికారులు వ్యవసాయేతర అవసరాల కోసం మార్చడానికి అప్పటికే అనుమతించిన భూములకు, రిజిస్ట్రేషన్ అధికారులు వ్యవసాయ భూములకు వర్తించే తక్కువ రేటును తీసుకున్నట్లుగా తెలిసింది. మార్పు చేసిన వాస్తవాన్ని దస్తావేజుకర్తలు దాచి పెట్టడం, ఇదే విషయాన్ని రిజిస్ట్రేషన్ అధికారులు పరిశీలించకపోవడం వల్ల ఆస్తుల విలువను ₹29.46 కోట్లకు బదులు ₹6.64 కోట్లుగా లెక్కించారు. దీని ఫలితంగా ఆస్తుల విలువను ₹22.82 కోట్ల తక్కువకు విలువకట్టారు. స్టాంపు డ్యూటి, రిజిస్ట్రేషన్ ఫీజులు ₹1.36 కోట్ల మేర తక్కువ విధించారు. వివరాలు ***అనుబంధం-4.2*** లో ఇవ్వడమైంది.

సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారుల నుండి మార్పిడి ఉత్తర్వులు అందకపోవడం వల్ల వ్యవసాయ రేట్లను తీసుకున్నట్లుగా పెద్దపల్లి, కీసర సబ్-రిజిస్ట్రార్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ అధికారులు ఇందులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా రెవెన్యూ అధికారుల నుండి ఆస్తులకు సంబంధించిన సంబంధిత రికార్డులు పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టకపోవడం వల్ల సమాధానం అంగీకారయోగ్యంగా లేదు. మిగిలిన సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లు సమాధానం అందజేస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని డిసెంబరు 2022లో ప్రభుత్వానికి తెలియజేయడమైంది, సమాధానం అందలేదు.

తప్పుగా వర్గీకరించిన ఫలితంగా తక్కువ సుంకాలు విధించడంపై మునుపటి సీఏజీ తనిఖీ నివేదికలలో పదే పదే ఎత్తి చూపడమైంది. పైన పేర్కొన్న 20 కార్యాలయాలకుగానూ ఈ పరిశీలన ఆరు సబ్-రిజిస్ట్రారు[10] కార్యాలయాల్లో పునరావృతమైంది. తప్పుగా సుంకాలు విధించడం పునరావృతం కావడం అనేది తగినన్ని అంతర్గత నియంత్రణలు లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 4.8 రిజిస్టరైన దస్తావేజులలో ఆస్తుల విలువను తక్కువగా లెక్కించడం/విధించడంవల్ల, సుంకాలు, రిజిస్ట్రేషన్ రుసుములు తక్కువగా విధించడం

భారతీయ స్టాంపు చట్టం, 1899 (చట్టం) లోని సెక్షన్ 3 ప్రకారం, భారతీయ స్టాంపు (తెలంగాణ సవరణ) చట్టం, 1922 కాలానుగుణంగా సవరించిన ప్రకారం, చట్టం లోని షెడ్యూల్-I ఎ లో పేర్కొన్న దస్తావేజులపై నిర్దేశించిన సుంకాలు[11] విధించాలి. ఇంతేకాక, దస్తావేజులో తెలిపిన ఈ సుంకాలను, ఆస్తుల మార్కెట్ విలువ మార్గదర్శకాల్లో[12] / కమీషనరు మరియు ఇన్స్పెక్టరు జనరల్ (రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు) జారీచేసిన వివరణల[13] ఆధారంగా ఆస్తుల విలువపై లెక్కిస్తారు.

రిజిస్టరైన దస్తావేజులను 2019 ఏప్రిల్ - 2021 సెప్టెంబరుల మధ్య మచ్చుకు తనిఖీ చేయడమైంది. ఇద్దరు జిల్లా రిజిస్ట్రార్లు (డీఆర్‌లు)[14], 10 మంది సబ్ రిజిస్ట్రార్ల (ఎస్ఆర్‌లు)[15] కు సంబంధించి 22 దస్తావేజుల్లో సుంకాలను ఈ కింది కారణాలవల్ల తక్కువకు లెక్కకట్టారు.

[8] మేడ్చల్-మల్కాజ్‌గిరి, నల్గొండ.
[9] సబ్ రిజిస్ట్రార్లు-అచ్చంపేట, భువనగిరి, దేవరకొండ, దుబ్బాక, ఫారూఖ్ నగర్, గంగాధర, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి, కీసర, మెదక్, నాగర్‌కర్నూల్, పరిగి, పెద్ద అంబర్‌పేట, పెద్దపల్లి, సదాశివపేట, శామీర్‌పేట, తుప్రాన్, యాదగిరిగుట్ట.
[10] భువనగిరి, దేవరకొండ, ఫారూఖ్‌నగర్, మెదక్ 2018 నివేదికలో ఉన్నాయి, కల్వకుర్తి, నాగర్‌కర్నూలు 2019 నివేదికలో ఉన్నాయి.
[11] (i) భారతీయ స్టాంపు చట్టం, 1899 షెడ్యూల్ I-ఎ లోని ఆర్టికల్ 16 ప్రకారం, అమ్మకపు ధ్రువపత్రంపై విధించదగిన సుంకాలు. ఐఎస్ చట్టం షెడ్యూల్ I-ఎ లోని ఆర్టికల్ 47-ఎ కింద అమ్మకపు దస్తావేజుకు విధించవలసిన సుంకాలు సమానం. (ii) ఆర్టికల్ 47-ఎ ప్రకారం, అమ్మకపు దస్తావేజుకు స్టాంపు డ్యూటి నాలుగు శాతం., బదిలీ సుంకంకు 1.5 శాతం., రిజిస్ట్రేషన్ రుసుము 0.5 శాతం విధించాలి. (iii) ఆర్టికల్ 41-బి ప్రకారం, భాగస్వామి/భాగస్వాములు తమ వాటాగా పెట్టిన స్థిరాస్తి, ఆ భాగస్వామ్య సంస్థ నుండి బయటకు వెళ్ళే సమయంలో సంస్థ దగ్గర ఉండిపోయినప్పుడు, సంస్థ వద్ద మిగిలి ఉన్న స్థిరాస్తి మార్కెట్ విలువ పై మూడు శాతం. స్టాంపు డ్యూటి విధించాలి. (iv) ఆర్టికల్ 6-బి ప్రకారం, అభివృద్ధి ఒప్పందంతో కూడిన సాధారణ పవరు పట్టాపై స్టాంపు డ్యూటి, మార్కెట్ విలువ పై లేదా అటువంటి ఆస్తిలో ప్రతిపాదించిన అభివృద్ధి అంచనా వ్యయం పై ఒక శాతం. విధించాలి. (v) ఆర్టికల్ 31(ఎ)(vi) ప్రకారం, ఐదు నుండి 10 సంవత్సరాల వ్యవధికి చెందిన కౌలు దస్తావేజుపై, కౌలు కింద ఉన్న ఆస్తి మార్కెట్ విలువపై రెండు శాతం. స్టాంపు డ్యూటి విధించాలి.
[12] తెలంగాణ సవరించిన మార్కెట్ విలువ మార్గదర్శకాల నియమావళి, 1998
[13] సీ&ఐజీ ఉత్తర్వులు నెం. ఎంవీ1/20363-ఎ/90, తేది 1990 ఆగస్టు 10.
[14] కరీంనగర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి.
[15] బాలానగర్, ఇబ్రహీంపట్నం, కూకట్‌పల్లి, మల్కాజ్‌గిరి, పెద్దపల్లి, సికింద్రాబాదు, శేరిలింగంపల్లి, షాద్‌నగర్, శామీర్ పేట, తాండూరు.

i. మార్కెట్ విలువ రేట్లను తప్పుగా తీసుకోవడం (17 కేసులు)
ii. నిర్మాణ వైశాల్యాన్ని తక్కువగా చూపడం (3 కేసులు)
iii. ఆస్తి మునపటి అధిక విలువను తీసుకోకపోవడం (1కేసు)
iv. అమ్మకందారు అందుకున్న ప్రతిఫలం మొత్తాన్ని తప్పుగా తీసుకోవడం (1 కేసు)

పైన వివరించిన విధంగా దస్తావేజులపై సుంకాలు తక్కువ లెక్కకట్టి విధించడం వల్ల ₹1.14 కోట్ల మేర సుంకాలు తక్కువ విధించారు. వివరాలు ***అనుబంధం-4.3*** లో ఉన్నాయి.

రిజిస్ట్రేషన్ అధికారులు అందరూ సమాధానం అందజేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

ఆస్తుల విలువను తక్కువకు లెక్కకట్టడం వల్ల సుంకాలు తక్కువ విధించడం పై మునుపటి సంవత్సరాల సీఏజీ తనిఖీ నివేదికలలో పదే పదే ఎత్తి చూపడమైంది. పైన పేర్కొన్న 12 కార్యాలయాలకు గాను, ఈ పరిశీలన మేడ్చల్-మల్కాజ్ గిరి, కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్లు, ఇబ్రహీంపట్నం[16], సికిందరాబాదు, శేరిలింగపల్లి[17], బాలానగర్[18] సబ్-రిజిస్ట్రారు కార్యాలయాల్లో పునారావృతమయ్యాయి. తప్పుగా పన్ను విధింపు పునరావృతం కావడం అనేది, తగినన్ని అంతర్గత నియంత్రణలు లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 4.9 అభివృద్ధి ఒప్పందంతో కూడిన సాధారణ పవరుపట్టా దస్తావేజులపై సుంకాలు తక్కువగా విధించడం

భారతీయ స్టాంపు చట్టం, షెడ్యూల్ I-ఎ లోని ఆర్టికల్ 6(బి), ప్రభుత్వ ఉత్తర్వు[19] ప్రకారం, అభివృద్ధి ఒప్పందంతో కూడిన సాధారణ పవరు పట్టా (డీజీపీఏ) గా రిజిస్టరైన దస్తావేజులకు స్థలం విలువ లేదా నిర్మాణం/ అభివృద్ధి చేయడం కోసం ప్రతిపాదించిన ఆస్తి అంచనా విలువ, రెండింటిలో ఏది ఎక్కువైతే దానిపై ఒక శాతం స్టాంపు డ్యూటీని విధిస్తారు. ఇంతేకాక, కమీషనరు మరియు ఇన్స్పెక్టరు జనరల్ సర్క్యులర్[20] ప్రకారం, ఒక నిర్దిష్ట ఆస్తికి సంబంధించి మునుపటి లావాదేవీలో ఒక (అధిక) విలువను తీసుకుంటే, అదే ఆస్తికి సంబంధించి భవిష్యత్ లావాదేవీల(లు) లో సుంకాలు విధించడం కోసం అదే విలువను తీసుకోవాలి.

డీజీపీఏ దస్తావేజులను 2019 జనవరి - 2020 డిసెంబరుల మధ్య మచ్చుకు తనిఖీ చేయడమైంది. రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రారు (డీఆర్), ఎల్‌బినగర్ సబ్-రిజిస్ట్రార్లకు సంబంధించి మూడు దస్తావేజుల్లో విధించవలసిన సుంకాన్ని ఈ కింద కారణాల వల్ల తక్కువ లెక్కకట్టారు.

i. నిర్మాణం కోసం ప్రతిపాదించిన మొత్తం ఖర్చును తప్పుగా తీసుకోవడం - (రెండు దస్తావేజులు)
ii. రిజిస్టరైన ఆస్తులకు మునుపటి అధిక విలువను పరిగణలోకి తీసుకోకపోవడం (ఒక దస్తావేజు)

రిజిస్టరైన డీజీపీఏలలో విధించవలసిన సుంకాలను తక్కువగా లెక్కకట్టిన ఫలితంగా ₹4.56 లక్షల మేర సుంకాలను తక్కువగా విధించారు. వివరాలు ***అనుబంధం 4.4*** లో వివరించడమైంది. రిజిస్ట్రేషన్ అధికారులందరూ సమాధానాలు అందజేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని 2023 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

[16] 2018 నివేదిక.
[17] 2019 నివేదిక.
[18] 2021 నివేదిక.
[19] జీ.ఓ.ఎంఎస్.నెం.581 రెవెన్యూ (రిజిస్ట్రేషన్-I) శాఖ, తేది 2012 నవంబరు 30.
[20] మెమో.నెం.ఎంవీ.1/20363-ఎ/90 తేది 1990 ఆగష్టు10.

డీజీపీఏల్లో సుంకాలు తక్కువగా విధించడంపై మునుపటి సంవత్సరాల సీఏజీ తనిఖీ నివేదికల్లో పదే పదే ఎత్తి చూపడమైంది. పైన తెలిపిన రెండు కార్యాలయాలకు గాను ఈ పరిశీలన రంగారెడ్డి[21]. జిల్లా రిజిస్ట్రారు కార్యాలయంలో పునరావృతమైంది. తప్పుగా సుంకాలు విధింపు పునరావృతం కావడం అనేది సరిపోయినన్ని అంతర్గత నియంత్రణలు లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 4.10 గ్రామీణ ఆస్తులకు సంబంధించి, మార్కెట్ విలువను తీసుకోకపోవడంవల్ల సుంకాలు తక్కువగా విధించడం

భారతీయ స్టాంపు చట్టం, 1899 లోని షెడ్యూల్ I-ఏ లో దస్తావేజుల వర్గీకరణ ఆధారంగా తీసుకోవలసిన సుంకాలు, రుసుములను పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల, కమీషనరు మరియు ఇన్స్పెక్టరు జనరల్ (సీఐజీ) ఉత్తర్వుల[22] ప్రకారం, గ్రామీణ ఆస్తుల వెలకట్టడం కోసం, ఆస్తి షెడ్యూల్‌లో చూపిన సర్వే నెంబరుకు రేటు అందుబాటులో లేకపోతే, సరిహద్దుల్లో చూపిన సర్వే నెంబర్లకు చెందిన ఫారం-IV[23] లోని రేట్లను వర్తింప చేయాలి.

రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రారు, ఆరు సబ్-రిజిస్ట్రారు కార్యాలయాల్లో[24], రిజిస్టరైన దస్తావేజులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2021 ఫిబ్రవరి - 2021 ఆగస్టు మధ్య). 27 దస్తావేజులకు సంబంధించి, ఆస్తి వెలకట్టడం కోసం ఆస్తి షెడ్యూల్‌లో చూపిన సర్వే నెంబర్లకు రేటు అందుబాటులో లేకపోవడం వల్ల, సరిహద్దుల్లో చూపిన సర్వే నెంబర్లకు చెందిన ఫారం-IV లోని రేట్లను తీసుకోలేదు. దీని ఫలితంగా ₹81.31 లక్షల మేర సుంకాలు, రుసుములను తక్కువ విధించారు. వివరాలు ***అనుబంధం 4.5*** లో వివరించడమైంది. రిజిస్ట్రేషన్ అధికారులందరు సమాధానం అందజేస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని 2022 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

గ్రామీణ ఆస్తులకు సంబంధించి మార్కెట్ విలువను తీసుకోకపోవడంవల్ల సుంకాలు తక్కువ విధించడంపై మునపటి సంవత్సరాల సీఏజీ నివేదికల్లో పదే పదే ఎత్తి చూపడమైంది. పైన తెలిపిన ఏడు కార్యాలయాలకు గాను ఈ పరిశీలన రంగారెడ్డి డీఆర్ (2019 నివేదిక), చేవెళ్ళ, యాదగిరిగుట్ట ఎస్ఆర్ (2021 నివేదిక) లలో పునరావృతమయ్యాయి. ఇది, సీఐజీ ఉత్తర్వులను అమలు చేయకపోవడం, తగినన్ని అంతర్గత నియంత్రణలు లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 4.11 'పారిపాసు' పద్ధతిలో రూపొందించిన దస్తావేజులపై రిజిస్ట్రేషన్ రుసుము తక్కువగా విధించడం

పారిపాసు, దీని అర్థం 'సమానంగా నిలవడం'. ఇది ఒక లాటిన్ పదం. పారిపాసు ఛార్జిలో ఋణం తీసుకున్న సంస్థ రద్దైనపుడు పూచీగా ఉంచిన ఆస్తులను ఋణదాతలకు వారు అందజేసిన ఋణం నిష్పత్తిలో పంచుతారు. ఒక పారిశ్రామిక సంస్థ / కంపెనీ, 'సాధారణ తనఖా', 'దస్తావేజుల డిపాజిట్‌పై తనఖా', 'స్థిరాస్తులపై తనఖా' ద్వారా తమ ఆస్తులను పారిపాసు పద్ధతిలో తనఖా పెట్టి ఒకటి కంటే ఎక్కువ ఆర్థిక సంస్థల నుండి తీసుకొన్న ఋణాలు పారిపాసు ఒప్పందాల కిందికి వస్తాయి.

[21] 2021 తనిఖీ నివేదిక.
[22] సర్క్యులర్ మెమో నెం.ఎంవీ 1/8483/2013-2, తేది 2013 అక్టోబరు 10.
[23] సర్వే నంబర్ల ప్రకారం గ్రామీణ ఆస్తుల విలువలను, సరిహద్దులలో ప్రస్తావించిన సర్వే నంబర్లకు గ్రామంలోని భూమి వర్గీకరణను తెలియజేసే రిజిస్టరు.
[24] చేవెళ్ళ, దేవరకొండ, గద్వాల, మహేశ్వరం, సదాశివపేట, యాదగిరిగుట్ట.

ప్రభుత్వం పారిపాసు పద్ధతిని అనుసరించి రూపొందించిన దస్తావేజుల ద్వారా తీసుకొన్న ఋణాలపై 0.5 శాతం రిజిస్ట్రేషన్ రుసుము విధించాలని ఉత్తర్వులు[25] జారీ చేసింది.

రెండు జిల్లా రిజిస్ట్రార్లు[26], మహేశ్వరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలలోని రిజిస్టరైన దస్తావేజులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2021 జూలై - 2021 ఆగస్టు మధ్య) నాలుగు దస్తావేజులకు సంబంధించి, తీసుకున్న ₹136.85 కోట్ల ఋణంపై రుసుము 0.5 శాతం చొప్పున కాకుండా రిజిస్ట్రేషన్ అధికారి ₹10,000 చొప్పున రిజిస్ట్రేషన్ రుసుము వసూలు చేసినట్లుగా తెలిసింది. దీని ఫలితంగా ₹68.03 లక్షల మేర రిజిస్ట్రేషన్ రుసుము తక్కువ విధించారు వివరాలు ***అనుబంధం 4.6*** లో చూపడమైంది. రిజిస్ట్రేషన్ అధికారులు సమాధానాలు అందిస్తామని తెలిపారు.

ఈ విషయాన్ని 2022 నవంబరులో, ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

## 4.12 దస్తావేజులను తప్పుగా వర్గీకరించడంవల్ల రుసుములు తక్కువగా విధించడం

భారతీయ స్టాంపు చట్టం, 1899 లోని షెడ్యూల్ I-ఎ ప్రకారం, దస్తావేజుల వర్గీకరణ ఆధారంగా డ్యూటీలు, రుసుముల రేట్లను పరిగణనలోకి తీసుకోవాలి. ఇంతేకాక, రిజిస్ట్రేషన్ కోసం దస్తావేజు సమర్పించినపుడు, వర్తించే రేట్ల ప్రకారం సుంకాలు, రుసుములు విధించడం కోసం దస్తావేజులోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడం ద్వారా దస్తావేజుల సరైన వర్గీకరణను సబ్-రిజిస్ట్రార్లు నిర్ధారించుకోవాలని రిజిస్ట్రేషన్, స్టాంపుల కమీషనరు మరియు ఇన్స్పెక్టరు జనరల్ ఆదేశాలు[27] జారీ చేశారు.

రెండు జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్)[28], మూడు సబ్ రిజిస్ట్రార్ (ఎస్ఆర్)[29] కార్యాలయాల్లో రిజిస్టరైన దస్తావేజులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2021 జూలై - 2021 సెప్టెంబరు మధ్య), 13 దస్తావేజులకు సంబంధించి దస్తావేజులను తప్పుగా వర్గీకరించడంవల్ల ₹26.50 లక్షల మేర సుంకాలు, రుసుములను తక్కువ విధించనట్లుగా తెలిసింది. వివరాలు ***అనుబంధం 4.7*** లో వివరించడమైంది.

రిజిస్ట్రేషన్ అధికారులందురూ సమాధానాలు సమర్పిస్తామని తెలిపారు. ఈ విషయాన్ని 2022 డిసెంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

తప్పు వర్గీకరణ ఫలితంగా సుంకాలు తక్కువగా విధించడంపై మునుపటి సంవత్సరాల సీఏజీ తనిఖీ నివేదికల్లో పదే పదే ఎత్తి చూపడమైంది. పైన పేర్కొన్న ఆరు కార్యాలయాలకు గాను ఈ పరిశీలన రెండు సార్లు రంగారెడ్డి[30]. (డీఆర్)లో, ఒకసారి ఎల్ బీ నగర్, మహేశ్వరం,[31] ఎస్ఆర్ లలో పునరావృతమయ్యాయి. తప్పుగా పన్ను విధించడం పునరావృతం కావడం అనేది తగినన్ని అంతర్గత నియంత్రణలు లేకపోవడాన్ని సూచిస్తుంది.

## 4.13 కౌలు దస్తావేజులపై రుసుములు తక్కువగా విధించడం

భారతీయ స్టాంపు చట్టం లోని షెడ్యూల్ I-ఎ ఆర్టికల్ 31(ఎ)(III), 2013 నవంబరు లో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల[32] ప్రకారం, ఐదు నుండి 10 సంవత్సరాలకు సంబంధించిన కౌలు దస్తావేజులపై, కౌలు వ్యవధి నగటు వార్షిక అద్దెలో రెండు శాతం చొప్పున స్టాంపు డ్యూటీ విధించాలి.

[25] జీ.ఓ.ఎంఎస్.నెం.463, రెవెన్యూ (రిజిస్ట్రేషన్-I) శాఖ, తేది 2013 ఆగస్టు 17.
[26] జిల్లా రిజిస్ట్రారు హైదరాబాదు (దక్షిణ-బంజారాహిల్స్), వరంగల్.
[27] మెమో నెం.ఎఫ్ఆర్ 1/1ఎ/4946/96, తేది 2000 అక్టోబరు 16.
[28] ఆదిలాబాదు, రంగారెడ్డి.
[29] గద్వాల, ఎల్ బి నగర్, మహేశ్వరం.
[30] 2018, 2021, నివేదికలు.
[31] 2019 నివేదిక.
[32] జీఓ ఎంఎస్.నెం. 588, రెవెన్యూ(రిజిస్ట్రేషన్-I)శాఖ, తేది 2013 డిసెంబరు 4.

రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టరైన దస్తావేజులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2020 నవంబరు), రెండు కౌలు దస్తావేజులకు సంబంధించి కౌలు వ్యవధి, నగటు వార్షిక అద్దె ప్రకారం విధించవలసిన సుంకాలను తప్పుగా లెక్కించారు. దీని ఫలితంగా ₹5.32 లక్షల మేర సుంకాలు, రుసుములను తక్కువ విధించారు. సమాధానం తెలియజేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

ఈ విషయాన్ని 2022 డిసెంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

# అధ్యాయం V

## మోటారు వాహనాలపై పన్నులు

పేజీలు 87 - 113

## 5.1 పన్నుల విధానం అమలు

రవాణా శాఖ, ప్రధానంగా వివిధ[1] చట్టాలు, నియమాల్లోని నిబంధనలను అమలు చేస్తూ, వాటిలోని నిబంధనల ప్రకారం పన్నులు, రుసుముల వసూలు, డ్రైవింగ్ లైసెన్సులు, రవాణా వాహనాలకు యోగ్యతా ధ్రువ పత్రాల జారీ, మోటారు వాహనాల రిజిస్ట్రేషన్, వాహనాలకు తాత్కాలిక, శాశ్వత పర్మిట్లు జారీ చేయడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తుంది. ప్రభుత్వ స్థాయిలో ముఖ్య కార్యదర్శి రవాణా శాఖకు అధిపతిగా వ్యవహరిస్తారు. ఈ శాఖలో పన్నులకు సంబంధించి పాలనా వ్యవహారాలను నిర్వర్తించేందుకు ఉన్న సంస్థాగత నిర్మాణం వివరాలను పక్కపటం లోచూపడమైంది.:

పటం - 5.1: పర్యవేక్షణ వ్యవస్థ




## 5.2 రాబడుల ధోరణి

2017-18 నుండి 2021-22 వరకు మోటారు వాహనాల పన్నుల ద్వారా బడ్జెట్ అంచనాలకు ప్రతిగా వాస్తవంగా వసూలైన ఆదాయం ఈ కింది పట్టికలో చూపడమైంది:

పట్టిక 5.1: మోటారు వాహనాల పన్ను రాబడులు

(₹కోట్లలో)

| సంవత్సరం | బడ్జెట్ అంచనాలు | వాస్తవంగా వసూలైన మొత్తం | వ్యత్యాసం అధికం(+) / లోటు (-) | వ్యత్యాసం శాతం | రాష్ట్ర మొత్తం పన్ను ఆదాయం | రాష్ట్ర మొత్తం పన్ను ఆదాయంలో వాస్తవంగా వసూలైన మొత్తం శాతం |
|---|---|---|---|---|---|---|
| 2017-18 | 3,000.00 | 3,589.48 | (+)589.48 | 19.65 | 56,519.82 | 6.35 |
| 2018-19 | 3,950.00 | 3,761.94 | (-)188.06 | (-)4.76 | 64,674.07 | 5.82 |
| 2019-20 | 3,714.00 | 3,934.75 | (+)220.75 | 5.94 | 67,597.49 | 5.82 |
| 2020-21 | 4,300.00 | 3,337.96 | (-)962.04 | (-)22.37 | 66,650.37 | 5.01 |
| 2021-22 | 5,000.00 | 4,380.61 | (-)619.39 | (-)12.39 | 91,271.38 | 4.80 |

*మూలం:* ఆర్థిక పద్దులు

పై పట్టికలో చూపిన దాని ప్రకారం, గడచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్ర మొత్తం పన్ను ఆదాయం 61.49 శాతం పెరగగా, మోటారు వాహనాలపై పన్నులు 22.04 శాతం పెరిగాయి. ఇదే కాలంలో, మొత్తం పన్ను ఆదాయంలో మోటారు వాహనాల పన్నుల వాటా 6.35 శాతం నుండి 4.80 శాతానికి తగ్గింది.

[1] తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రవాణాశాఖ, మోటారు వాహనాల చట్టం, 1988 (కేంద్ర ఎంవీ చట్టం), కేంద్ర మోటారు వాహనాల నియమావళి, 1989 (కేంద్ర ఎంవీ నియమాలు) తో పాటు, తెలంగాణ రాష్ట్రం వర్తింపచేసుకున్న (జీ.ఓ.ఎంఎస్.నెం.2 రవాణా, రోడ్లు, భవనాలు (టీఆర్-I) శాఖ తేది 2014 జూన్ 17) తెలంగాణ మోటారు వాహనాల పన్నుల చట్టం, 1963 (రాష్ట్ర ఎంవీ పన్నుల చట్టం), తెలంగాణ మోటారు వాహనాల పన్నుల నియమావళి, 1963 (రాష్ట్ర ఎంవీ పన్నుల నియమావళి), తెలంగాణ మోటారు వాహనాల నియమావళి, 1989 (రాష్ట్ర ఎంవీ నియమావళి) లకు అనుగుణంగా పనిచేస్తుంది.

## 5.3 వసూళ్ళ వ్యయం

2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో మోటారు వాహనాల పన్నుల స్థూల వసూళ్ళు, వసూళ్ళ కోసం చేసిన ఖర్చు, స్థూల వసూళ్ళలో ఖర్చు శాతం ఈ కింది పట్టికలో చూపడమైంది:

పట్టిక 5.2: మోటారు వాహనాల పన్నుల వసూళ్ళ వ్యయం

(₹కోట్లలో)

| రెవెన్యూ పద్దు | సంవత్సరం | స్థూల వసూళ్ళు | రెవెన్యూ వసూళ్ళపై చేసిన ఖర్చు | స్థూల వసూళ్ళలో వసూళ్ళ వ్యయం శాతం |
|---|---|---|---|---|
| మోటారు వాహనాల పన్నులు | 2017-18 | 3,589.48 | 76.10 | 2.12 |
| | 2018-19 | 3,761.94 | 79.38 | 2.11 |
| | 2019-20 | 3,934.75 | 129.33 | 3.29 |
| | 2020-21 | 3,337.96 | 86.44 | 2.59 |
| | 2021-22 | 4,380.61 | 109.01 | 2.49 |

*మూలం:* ఆర్థిక పద్దులు

2017-18 నుండి 2019-20 వరకు గల సంవత్సరాలలో డిపార్ట్మెంట్ వసూళ్ళ వ్యయం, స్థూల వసూళ్ళు పెరిగినప్పటికీ, 2020-21లో ఖర్చు, స్థూల వసూళ్ళలో స్వల్ప తగ్గుదల ఉంది. 2021-22 లో స్థూల వసూళ్ళు, వసూళ్ళ వ్యయం పెరిగినప్పటికీ, శాతం పరంగా చూసినపుడు వసూళ్ళ వ్యయంలో స్థూల వసూళ్ళు ముందు సంవత్సరంతో పోలిస్తే స్వల్ప తగ్గుదల ఉంది.

## 5.4 ఆడిట్ ప్రభావం

గడచిన ఐదు సంవత్సరాలలో మొత్తం ₹ 88.55 కోట్ల రెవెన్యూ ప్రభావం ఉన్న 433 కేసులలో సుంకాలు అసలు విధించకపోవడం / తక్కువగా విధించడం, బకాయిలు వసూలు చేయకపోవడం / తక్కువగా వసూలు చేయడం, వడ్డీ విధించకపోవడం/తక్కువగా విధించడం వంటి వాటిని గుర్తించడమైంది. వీటిలో నుండి డిపార్ట్మెంట్ 2017-18 లో ₹2.02 కోట్ల ప్రమేయమున్న ఆడిట్ పరిశీలనలను అంగీకరించింది. ఆ తరువాత, ఆడిట్ నివేదికలలో ఉన్న అంశాలపై డిపార్ట్మెంట్ నుండి సమాచారం లేదు. ఇంతేకాక, వారు అంగీకరించిన మొత్తాల వసూళ్ళ గురించి కూడా సమాచారం లేదు. ఇది ఆడిట్ పరిశీలనలపై ఉన్న పేలవమైన ప్రతిస్పందనను తెలియజేస్తుంది.

## 5.5 అంతర్గత తనిఖీ పనితీరు

చట్టాలు, నియమాలు, శాఖాపరమైన ఆదేశాలను సరిగ్గా అమలు చేస్తున్నట్లుగా అంతర్గత తనిఖీ ఒక సహేతుకమైన హామీని అందిస్తుంది. నియమాలు, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తున్నారా అనే దానిని తనిఖీ చేసేందుకు అవసరమైన అంతర్గత తనిఖీ వ్యవస్థను ఇంతవరకూ డిపార్ట్మెంట్లో ప్రవేశపెట్టలేదని ఆడిట్ గమనించింది.

## 5.6 ఆడిట్ ప్రక్రియ, ఆడిట్ ఫలితాలు

తెలంగాణ రవాణా శాఖలో డ్రైవింగ్ లైసెన్సుల జారీ, వాహనాల రిజిస్ట్రేషన్, రాబడుల వసూలు, పర్మిట్ల మంజూరు, మోటారు వాహనాల తనిఖీ వంటి ముఖ్యమైన విధులను 'రవాణా శాఖలో పౌరులకు స్నేహ పూర్వక సేవలు (సీఎఫ్ఎస్టీ)' అనే అప్లికేషన్లో కంప్యూటరీకరించారు. రవాణా కమీషనరు కార్యాలయంలో ఉన్న కేంద్ర సర్వర్లో సీఎఫ్ఎస్టీ సమాచారం ఉంటుంది. ప్రాంతీయ రవాణా కార్యాలయాల (ఆర్టీఏలు)ను తెలంగాణ స్టేట్ వైడ్ ఏరియా నెట్వర్క్ (టీఎస్డబ్లూఏఎన్) ద్వారా డేటా కేంద్రానికి (రవాణా కమీషనరు కార్యాలయంతో) కలిపారు. ప్రతి ఒక్క ప్రాంతీయ రవాణా కార్యాలయంలో కూడా ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.

2021-22 సంవత్సరంలో నమూనాగా తీసుకున్న తొమ్మిది కార్యాలయాల్లో, సీఎఫ్ఎస్‌టీలోని సమాచారాన్ని పరస్పర ప్రభావశీల సమాచార సంగ్రహణ మరియు విశ్లేషణ (ఐడీఈఏ), మైక్రోసాఫ్ట్-ఎక్సెల్ వంటి విశ్లేషణ ఉపకరణాలతో తనిఖీ బృందాలు డౌన్‌లోడ్ చేసి విశ్లేషించడం జరిగింది.

సంబంధిత చట్టాలు, నియమ నిబంధనల గ్రంథాలు, కరదీపికలకు అనుగుణంగా రుసుములు విధించడం, వసూలు చేయడం, లెక్కల్లోకి తీసుకోవడం, ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడుతున్నట్లుగా రూఢీ చేసుకోవడం కోసం 2021-22 లో రాష్ట్రంలో నమునాగా తీసుకున్న తొమ్మిది కార్యాలయాలల్లోని మోటారు వాహనాల పన్ను వసూళ్ళకు సంబంధించిన రికార్డులు, లావాదేవీల సమాచారాన్ని మచ్చుకు తనిఖీ చేయడమైంది. చట్టాలు, నియమాల్లోని నిబంధనలను అతిక్రమించడం/ పాటించకపోవడానికి సంబంధించి ₹10.40 కోట్ల ప్రమేయమున్న 49 కేసులను ఆడిట్ గుర్తించింది. వాటిని ఈకింది పట్టిక 5.3లో వర్గీకరించి చూపడమైంది:

**పట్టిక 5.3: రెవెన్యూ రాబడులపై కేటగిరిల వారిగా ఆడిట్ పరిశీలనలు**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య. | ఆడిట్ పరిశీలనల వర్గీకరణ | పరిశీలనల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|
| 1 | త్రైమాసిక పన్ను, జరిమానా విధించకపోవడం | 6 | 3.12 |
| 2 | చెల్లుబాటులో ఉన్న యోగ్యతా ధ్రువపత్రం లేకుండా వాహనాలు తిరగడం | 10 | 4.25 |
| 3 | చెల్లుబాటులో ఉన్న రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం లేకుండా వాహనాలు తిరగడం | 8 | 1.61 |
| 4 | గ్రీన్ ట్యాక్స్ వసూలు చేయకపోవడం | 9 | 0.95 |
| 5 | వాహనాల తనిఖీ నివేదికలను పరిష్కరించకపోవడం, ఫలితంగా కాంపౌండింగు రుసుము వసూలు చేయకపోవడం | 6 | 0.26 |
| 6 | తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ గుర్తు లేకుండా తిరుగుతున్న ఇతర రాష్ట్రాల వాహనాలు | 7 | 0.19 |
| 7. | రెండు, అంతకు మించి వ్యక్తిగత వాహనాలు కలిగి ఉన్న వ్యక్తులకు పన్ను తక్కువగా విధించడం. | 3 | 0.02 |
| | **మొత్తం** | 49 | 10.40 |

మచ్చుకు చేసిన తనిఖీలో ఆడిట్ దృష్టికి రాని ఇవే రకమైన అవకతవకలు, తప్పులు/లోపాలు ఇంకా ఉండి ఉండవచ్చు. అందువల్ల డిపార్ట్‌మెంట్ చట్టాలు/నియమాల్లోని నిబంధనలకు అనుగుణంగా పన్నులు విధించినట్లుగా నిర్ధారించుకొనేందుకు అన్ని లావాదేవీలను పరిశీలించవలసి ఉంది.


ముఖ్యమైన కేసుల్లో చట్టాలు, నియమాల్లోని నిబంధనలు పాటించకపోవడం గురించి ఈ కింది **'రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు'**పై చేపట్టిన నియమపాలన తనిఖీ పేరాలో చర్చించడమైంది.

## 5.7 'రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు (సీఎఫ్ఎస్‌టీ)'పై నియమపాలన తనిఖీ

### 5.7.1 పరిచయం

రవాణా శాఖ, రవాణా రహదారులు మరియు భవనాల ముఖ్య కార్యదర్శి మొత్తం పరిపాలనా నియంత్రణలో పనిచేస్తుంది. రవాణా కమీషనరు శాఖాధిపతిగా వ్యవహరిస్తారు. వీరికి ప్రధాన కార్యాలయం స్థాయిలో ఇద్దరు సంయుక్త రవాణా కమీషనర్లు, క్షేత్ర స్థాయిలో సంయుక్త కమీషనరు (హైదరాబాద్, సెంట్రల్ జోన్), ఉపరవాణా కమీషనర్లు, జిల్లా రవాణా అధికారులు, ప్రాంతీయ రవాణా అధికారులు, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు, సహాయ మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు సహాయపడతారు.

రవాణా శాఖ ఈ దిగువ తెలిపిన విధులను నిర్వర్తిస్తుంది:




### 5.7.2 నిర్వాహక ప్రక్రియ

రవాణా శాఖ, పైన తెలిపిన విధులను నిర్వర్తిచడంలో సహాయం కోసం భారీ స్థాయిలో ప్రజలను భాగస్వాములను చేస్తు 2000 మే లో రెండు అంచెల నిర్మాణంలో[2] 'రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు (సీఎఫ్ఎస్‌టీ)' అనే సాఫ్ట్‌వేర్ ను అమలులోకి తెచ్చింది. ఆ తరువాత 2013 ఏప్రిల్ నాటికి సీఎఫ్ఎస్‌టీని మూడు అంచెల[3] నిర్మాణ స్థాయికి అభివృద్ధి చేసింది. సీఎఫ్ఎస్‌టీ ద్వారా రవాణా శాఖలో సేవలు పొందడం కోసం ప్రజలు డిపార్ట్‌మెంట్ పోర్టల్ (https://transport.telangana.gov.in/) ద్వారా ఆన్‌లైన్ లో స్లాట్ బుక్ చేసుకుని అనువైన తేదిని ఎంచుకోవచ్చు. వారు ఆన్.లైన్ లో లేదా మీసేవా కార్యాలయంలో వారు కోరుకున్న సేవకు రుసుము చెల్లించవచ్చు. పౌరులు, టీ-ఆప్ ఫోలియో మొబైల్ ఆప్ ద్వారా కూడా రవాణా సేవలను పొందవచ్చు. ఇది 2020 జూలై 24న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక ఎం-గవర్నెన్స్ (మొబైల్ గవర్నన్స్). ఇందులో, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ సేవలను ప్రజలు పొందవచ్చు.

### 5.7.3 తనిఖీ లక్ష్యాలు

**'రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు (సీఎఫ్ఎస్‌టీ)'** తనిఖీ ఈ కింది వాటిని అంచనా వేయడం కోసం చేపట్టడమైంది:

1. లైసెన్సుల జారీ, వాహన రిజిస్ట్రేషన్లు, వాహనాల యోగ్యత మరియు పర్మిట్లుకు సంబంధించి మోటారు వాహనాల చట్టాల్లోని నిబంధనలను సీఎఫ్ఎస్‌టీ పాటిస్తుందా;
2. చట్టాలు, నియమాల్లోని నిబంధనలకు అనుగుణంగా సీఎఫ్ఎస్‌టీ ద్వారా పన్నులు, రుసుములు, వినియోగదారు ఛార్జీలు లెక్కించి, విధించి, వసూలు చేస్తున్నారా;
3. సీఎఫ్ఎస్‌టీ అమలులో, అంతర్గత నియంత్రణలు సరిపోయినంతగా, సమర్థవంతంగా ఉన్నాయా.

[2] సర్వర్ మరియు క్లయింట్ సిస్టమ్.
[3] క్లయింట్, అప్లికేషన్ సర్వర్ మరియు డేటా సర్వర్.

### 5.7.4 ఆడిట్ ప్రామాణికంగా తీసుకున్న అంశాలు

ఆడిట్ ఈ కింది వాటిని ప్రామాణికంగా తీసుకుంది:

i. మోటారు వాహనాల చట్టం, 1988[4] (ఎంవీ చట్టం)
ii. కేంద్ర మోటారు వాహనాల నియమావళి,1989 (సీఎంవీ నియమావళి).
iii. తెలంగాణ రాష్ట్ర మోటారు వాహనాల పన్నుల చట్టం, 1963 (టీఎస్ఎంవీటీ చట్టం)
iv. తెలంగాణ రాష్ట్ర మోటారు వాహనాల నియమావళి,1989
v. రవాణా శాఖ కాలక్రమానుసారం జారీచేసే సర్క్యులర్ ఉత్తర్వులు
vi. ఐటీ చట్టం 2000 (తాజా సవరణ)

### 5.7.5 ఆడిట్ విస్తృతి, పద్ధతి

కంప్యూటర్ సహాయత తనిఖీ పద్ధతులు (కాట్స్) సహాయంతో " రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు" పై సమగ్ర నియమపాలన తనిఖీ చేపట్టడమైంది. 2019 ఏప్రిల్ నుండి 2022 మార్చి కాలానికి చెందిన సీఎఫ్ఎస్టీ సమాచారాన్ని రవాణా కమీషనరు అందజేసారు. దీనిని సమాచార విశ్లేషణ ఉపకరణం (ఐడీఈఏ) ద్వారా 2022 జూన్, డిసెంబరుల మధ్య విశ్లేషించడమైంది. కంప్యూటర్ సహాయత ఆడిట్ పద్ధతుల సహాయంతో సమాచారాన్ని విశ్లేషించడంతో పాటు, నమూనాగా ఎంచుకున్న యూనిట్ కార్యలయాలు, రవాణా శాఖ కమీషనరు కార్యాలయాల్లోని రికార్డులను తనిఖీ చేయడం కూడా ఆడిట్ పద్ధతిలో చేర్చడమైంది. ఆడిట్ విస్తృతి, పద్ధతుల గురించి తెలియజేయడం కోసం రవాణా శాఖతో 2022 సెప్టెంబరు 26న ఒక ప్రారంభ సమావేశం నిర్వహించడమైంది. రవాణా శాఖలో ఉన్న 38 యూనిట్ కార్యాలయాలకు గానూ 10 కార్యాలయాలను[5] (25 శాతం) వర్గీకృత నమూనా పద్ధతి ఆధారంగా వివిధ ప్రమాణలను[6] ఉపయోగించి ఎన్నుకోవడమైంది. 2023 మే 17న జరిగిన ముగింపు సమావేశంలో ఆడిట్ లో కనుగొన్న విషయాలను డిపార్ట్‌మెంట్‌తో చర్చించడమైంది. డిపార్ట్‌మెంట్ సమాధానాలను (2023 మే) నివేదికలో పొందుపరచడమైంది.

## ఆడిట్ లో కనుగొన్న విషయాలు

### 5.7.6 సీఎఫ్ఎస్టీలో సేవలు అందించడం కోసం ఉన్న నిబంధన

సీఎఫ్ఎస్టీ ద్వారా డ్రైవింగ్ లైసెన్సుల జారీ, పునరుద్ధరణ, మోటారు వాహనాల రిజిస్ట్రేషన్, పర్మిట్ల[7] మంజూరు వంటి సేవలను మోటారు వాహనాల చట్టం, 1988, కేంద్ర మోటారు వాహనాల నియమానళి, 1989 ప్రకారం అందిస్తున్నారు. ఆడిట్ వ్యవధిలో జారీ చేసిన లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు, మంజూరు చేసిన పర్మిట్లకు సంబంధించిన లావాదేవీల సమాచారాన్ని ఈ కింది పట్టికలో చూపడమైంది:

[4] చివరిగా 2019లో సవరించారు.
[5] హైదరాబాదు కేంద్ర మండలం జేటీసీ, డీటీఓ; డీటీఓలు-ఆదిలాబాద్, హనుమకొండ, కామారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి.
[6] (i) మొత్తం ఆదాయం (ii) యూనిట్‌లో నమోదైన కొత్త వాహనాల సంఖ్య (iii) యూనిట్‌లోని చెక్ పోస్టుల సంఖ్య
[7] ఏదైనా బహిరంగ ప్రదేశంలో మోటారు వాహనాన్ని రవాణా వాహనంగా ఉపయోగించడానికి పర్మిట్. పర్మిట్ రకాలు- గూడ్స్ క్యారేజి పర్మిట్, స్టేజి క్యారేజి పర్మిట్, కాంట్రాక్ట్ క్యారేజి పర్మిట్, మోటారు క్యాబ్స్ పర్మిట్, లగ్జరీ టూరిస్ట్ క్యాబ్ పర్మిట్, విద్యా సంస్థల బస్సుల పర్మిట్, కౌంటర్ సిగ్నేచర్ పర్మిట్, తాత్కాలిక పర్మిట్ మొదలైనవి.

### పట్టిక 5.4: సీఎఫ్ఎస్టీ కింద అందజేసిన సేవల వివరాలు

(అంకెలలో)

| వివరాలు | 2019-20 | 2020-21 | 2021-22 | మొత్తం |
|---|---|---|---|---|
| డ్రైవింగ్ లైసెన్సులు (పునరుద్ధరణలు, ఇతరాలతో కలిపి) | 20,32,372 | 16,48,873 | 17,74,103 | 54,55,348 |
| రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు (పునరుద్ధరణలు, ఇతరాలతో కలిపి) | 24,95,318 | 20,18,101 | 20,69,973 | 65,83,392 |
| పర్మిట్లు (పునరుద్ధరణలు,ఇతరాలతో కలిపి) | 3,33,406 | 2,06,273 | 2,45,580 | 7,85,259 |

*మూలం: రవాణా శాఖ ఎంఐఎస్ నివేదికలు*

సీఎఫ్ఎస్టీ ద్వారా రవాణా శాఖ అందించిన సేవలపై ఆడిట్ ఫలితాలను ఈ కింది పేరాలలో చర్చించడమైంది.

#### *5.7.6.1 మోటారు వాహనాల డ్రైవర్లకు లైసెన్సుల జారీ*

మోటారు వాహనాల చట్టం 1988, ప్రకారం, ఏదైనా మోటారు వాహనాన్ని పబ్లిక్ రోడ్లపై నడపడానికి చెల్లుబాటులో ఉన్న డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ఎవరైనా వ్యక్తి మోటారు వాహనాన్ని నడపాలనుకుంటే మొదట లెర్నర్స్ లైసెన్స్ పోందాలి. తగిన తరగతికి చెందిన శాశ్వత లైసెన్సు[8]ను, సంబంధిత అధికారి నిర్వహించే డ్రైవింగ్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసిన తరువాత మంజూరు చేస్తారు. మోటారు వాహనాల చట్టం, 1988 లోని 3 నుండి 11 వరకు గల సెక్షన్లు, స్టేజి క్యారియర్ల[9]తో సహా మోటారు వాహనాల డ్రైవర్లు సమర్పించాల్సిన దరఖాస్తు, లైసెన్స్ జారీకి గల నిబంధనలు, అనుసరించాల్సిన విధానాలను తెలియజేస్తాయి. లెర్నర్స్ లైసెన్స్ జారీచేసిన కనీసం 30 రోజుల తరువాత శాశ్వత లైసెన్స్ జారీకోసం పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ పరీక్షలో వైఫల్యం చెందితే, తిరిగి పరీక్ష కోసం ఏడు రోజుల తరువాత మాత్రమే ధరఖాస్తు చేసుకోవచ్చు. అవసరమైన రుసుము వసూలు చేసిన తరువాత లైసెన్స్ గడువు తేది ముగిసిన[10] నాటి నుండి లైసెన్స్ పునరుద్ధరించడం కోసం చట్టం అనుమతిస్తుంది.

తనిఖీ చేపట్టిన కాలవ్యవధి 2019-20 నుండి 2021-22 ల మధ్య డిపార్ట్మెంట్ 14,44,223 లైసెన్సులు జారీచేసి 21,90,678 లైసెన్సులను పునరుద్ధరించింది.

లైసెన్సుల జారీకి సంబంధించిన సీఎఫ్ఎస్టీ సమాచారం, సంబంధిత దస్త్రాలను విశ్లేషించినపుడు లైసెన్సుల జారీ లేదా పునరుద్ధరణలో సమాచారాన్ని గ్రహించడం/ధ్రువీకరణ నియంత్రణలలో; అమల్లో ఉన్న చట్ట నిబంధనలు, నియమాలకు అనుగుణంగా లేకపోవడంలో ఉండే ప్రమాదాన్ని నివారించేందుకు, పత్ర సాక్ష్యాలను అప్ లోడ్ చేసే నిబంధనలలో ఈ క్రింది లోపాలు ఉన్నాయి.

i) వయస్సు, చిరునామా, మెడికల్ ఫిట్నెస్ సమాచారం వంటి వాటి సాక్ష్యం/రుజువులకు సంబంధించి స్కాన్ చేసిన ధ్రువపత్రాలను అప్లోడ్ చేసే ఏర్పాటు సీఎఫ్ఎస్టీలో అంతర్నిర్మితంగా లేదు. దరఖాస్తులు టీ-ఆప్[11] ద్వారా వచ్చినపుడు మాత్రమే ధ్రువపత్రాలు ఎలక్ట్రానిక్ ఫార్మాట్ లో గ్రహిస్తామని డిపార్ట్మెంట్ తెలిపింది. ఐతే,

[8] తల్లితండ్రులు/సంరక్షకుల అనుమతితో ఇంజన్ సామర్థ్యం 50 సీసీ మించని మోటారు సైకిళ్ళను నడపడం కోసం 16 ఏళ్ళు నిండిన తరువాత మాత్రమే ఎవరికైనా శాశ్వత లైసెన్స్ మంజూరు చేయవచ్చు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన తర్వాత, 50 సీసీ కంటే ఎక్కువ ఇంజన్ సామర్థ్యం కలిగిన మోటారు సైకిళ్ళు, తేలికపాటి మోటారు వాహనాలు; 20 సంవత్సాలు వయస్సు పూర్తయిన తర్వాత, రవాణా వాహనాలను నడపడానికి ఆమోదం తెలుపుతారు.

[9] ఎంవీ చట్టంలోని సెక్షన్ 2(40) ప్రకారం, డ్రైవర్‌ను మినహాయించి ఆరుగురు కంటే ఎక్కువ మంది ప్రయాణికులను తీసుకువెళ్ళడానికి నిర్మించిన లేదా రూపొందించిన మోటారు వాహనాన్ని 'స్టేజి క్యారేజ్' అంటారు. దీనిని అద్దెకు లేదా బహుమతి కోసం నడుపుతారు. మొత్తం ప్రయాణానికి లేదా ప్రయాణంలోని స్టేజీలకు వ్యక్తిగత ప్రయాణికులు వేరు వేరు ఛార్జీలు చెల్లిస్తారు.

[10] అసలు డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేసిన తేది నుండి 5 నుండి 20 సంవత్సరాల వరకు.

[11] తెలంగాణ ప్రభుత్వ పాలనా ప్రయత్నం, ఇక్కడ పౌరులు మొబైల్ యాప్ ద్వారా ప్రభుత్వ సేవలను పొందవచ్చు.

టీ-ఆఫ్ ద్వారా అతికొద్ది లావాదేవీలు (1.06 శాతం[12]) జరిగాయి. పెద్ద మొత్తంతో లావాదేవీలు మాన్యువల్ విధానంలో జరిగాయి. అందువల్ల వాటిని స్కాన్ చేసి అప్‌లోడ్ చేయవలసిన అవసరం ఉంది.

*సిఫారసు 1:*

***వయస్సు, చిరునామా మొదలైన వాటిని పరిశీలించడం కోసం లైసెన్స్ జారీచేసే సమయంలో స్కాన్ చేసిన పత్ర సాక్ష్యాలను సీఎఫ్ఎస్‌టీలో అప్‌లోడ్ చేసే సదుపాయం కల్పించవచ్చు.***

ఆర్టీఏ కార్యాలయంలో దరఖాస్తును మాన్యువల్‌గా సమర్పిస్తే పరిశీలన కోసం స్కాన్ చేసిన ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

ii) సీఎఫ్ఎస్‌టీ అప్లికేషన్‌లో గడువు ముగిసిన డ్రైవింగ్ లైసెన్సుల నివేదికలు రూపొందడం లేదు. పునరుద్ధరణ కోసం దరఖాస్తుదారుడు ముందుకు వచ్చినపుడు లేదా ఎన్ఫోర్స్ మెంట్ పరిశీలనల ద్వారా మాత్రమే లైసెన్సుల పునరుద్ధరణ చేస్తున్నారు. నివేదికలు లేకపోవడంవల్ల, చెల్లుబాటులో ఉన్న లైసెన్స్ కలిగి ఉండని డ్రైవర్లు నడుపుతున్న వాహనాల కేసులనే కాక, లైసెన్స్ పునురుద్ధరణ అవసరమైన డ్రైవర్ల నుండి పునరుద్ధరణ రుసుము రూపంలో ఆదాయ బకాయిలను క్షేత్ర/యూనిట్ స్థాయి కార్యాలయాలు పర్యవేక్షించ లేకపోతున్నాయి.

గడువు ముగిసిన డ్రైవింగ్ లైసెన్స్‌ల నివేదికలు రూపొందించడం పై ఆడిట్ సూచనలను సీఎఫ్ఎస్‌టీ అప్లికేషన్‌లో అమలు చేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

iii) 2019-20 నుండి 2021-22 ల మధ్య 787 కేసుల్లో, కారణం, నేర స్వభావం, సెక్షన్ వంటి ముఖ్యమైన వివరాలను గ్రహించకుండా తాత్కాలికంగా రద్దుచేసిన లైసెన్సులను నమోదు చేస్తున్నారు. ఇది డిపార్ట్‌మెంట్ సమీక్ష, ముల్యాంకనం కోసం అందుబాటులో ఉన్న సమాచారంలోని నిష్పాక్షికతపై ప్రభావం చూపుతుంది. లైసెన్స్‌లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నప్పుడు అన్ని వివరాలను గ్రహించడానికి సీఎఫ్ఎస్‌టీ అప్లికేషన్‌ను తగిన విధంగా సవరిస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

iv) మోటారు వాహన చట్టం[13] ప్రకారం, డ్రైవరు ఏదైనా నేరం[14] చేసినపుడు అతని డ్రైవింగ్ లైసెన్స్ ను పోలీసు అధికారి లేదా ప్రభుత్వం నుండి ఆధికారం పొందిన ఎవరైనా ఇతర వ్యక్తి జప్తు చేయాలి. వాహన తనిఖీ నివేదిక (వీసీఆర్) రూపంలో తన నివేదికలను, అనర్హత లేదా ఉపసంహరణ ఉత్తర్వులు[15] జారీచేయడం కోసం లైసెన్స్ ను అధికారులకు పంపాలి.

వీసీఆర్ నివేదికల సమాచారాన్ని (రవాణా శాఖ) విశ్లేషించినపుడు, మోటారు వాహనాల డ్రైవర్లు **5,641** నేరాలు[16] చేసినట్లుగా తెలిసింది. ఐతే, 288 కేసుల్లో డ్రైవర్ల లైసెన్సులను జప్తు చేసారు, ఇంతేకాక, 545 కేసుల్లో డ్రైవింగ్ లైసెన్సుల వివరాలు గ్రహించలేదని, సమాచారాన్ని బట్టి తెలిసింది. డ్రైవర్ల లైసెన్సు వివరాలను గ్రహించకపోవడంవల్ల లైసెన్స్‌దారులు చేసే రెండవ, తదుపరి నేరాల పర్యవేక్షణపై ప్రభావం చూపుతుంది.
డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు అందుబాటులో లేనపుడు ***'డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా / డ్రైవింగ్ లైసెన్స్ సమర్పించలేదు'***, అనే అపరాధాన్ని తమంతటతానే గ్రహించడం కోసం సీఎఫ్ఎస్‌టీలో ధ్రువీకరణ అమలుజేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఐతే, లైసెన్స్‌లను స్వాధీనం చేసుకోకపోవడంపై డిపార్ట్‌మెంట్ ఎటువంటి సమాచారం సమర్పించలేదు.

---

[12] ఆడిట్ వ్యవధిలో జారీచేసిన మొత్తం 54,55,348 లైసెన్స్‌లను గాను కేవలం 57,957 లావాదేవీలు మాత్రమే.
[13] ఎంవీ చట్టం, 1988 లోని సెక్షన్ 206 (4).
[14] ఎంవీటీ చట్టంలోని ఏదైనా సెక్షను 183,184, 185, 189, 190, 194సి, 194డి, లేదా 194ఈ కింద.
[15] ఎంవీటీ చట్టంలోని సెక్షన్ 19 కింద.
[16] సెక్షన్ 183-మితిమీరిన వేగంలో డ్రైవింగ్ చేయడం/సెక్షన్ 189-రేసింగ్, వేగం ట్రయల్స్ (94 కేసులు); సెక్షన్ 184-ప్రమాదకరంగా డ్రైవింగ్ చేయడం (2,619 కేసులు); సెక్షన్ 185-మద్యం సేవించి లేదా డ్రగ్స్ తీసుకుని డ్రైవింగ్ చేయడం (7 కేసులు); సెక్షన్ 190-అసురక్షిత స్థితిలో వాహనాన్ని ఉపయోగించడం (222 కేసులు); సెక్షన్ 194డి-శిరస్త్రాణం ధరించకపోవడం (2,699 కేసులు)

### 5.7.6.2 వాహనాల రిజిస్ట్రేషన్

ఎంవీ చట్టం 1988 లోని సెక్షన్ 39 ప్రకారం, మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా వాహనం రిజిస్టరు చేయకపోతే, ఏవ్యక్తీ ఏమోటారు వాహనాన్ని నడపకూడదు, ఏమోటారు వాహన యజమాని రిజిస్ట్రేషన్ గుర్తుతో లేని వాహనాన్ని నడపడానికి కారణం కాకూడదు లేదా అనుమతించ కూడదు. నిబంధనల[17] ప్రకారం, మోటారు వాహన యజమాని, వాహనాన్ని అందుకున్న తేది నుండి ఏడు రోజుల వ్యవధి లోపు ఏదైన రిజిస్ట్రేషన్ అధికారి లేదా మీసేవ కేంద్రంలో లేదా కొత్త మోటారు వాహనాలను అమ్మేందుకు రవాణా కమీషనరు గుర్తింపు పొందిన డీలరుకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి (ఫారం 20లో). అప్పుడు ఆ అధికారి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నియమాలకు అనుగుణంగా తాత్కాలిక ధ్రువపత్రం, తాత్కాలిక రిజిస్ట్రేషన్ గుర్తు జారీచేస్తారు. తాత్కాలిక రిజిస్ట్రేషన్ జారీ చేసిన తేది నుండి 30 రోజుల వ్యవధి లోపు ఫారం 23 లేదా 23ఎ లో శాశ్వత రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని జారిచేస్తారు.

కేంద్ర మోటారు వాహనాల నియమావళి, 1989 లోని నియమం 52(3) ప్రకారం, రవాణా వాహనం కాని ఒక మోటారు వాహనాన్ని, రిజిస్ట్రేషన్ ధ్రువపత్రంలో నమోదు చేసిన చెల్లుబాటు కాలం ముగిసిన తరువాత, చెల్లుబడి అయ్యే రిజిస్ట్రేషన్ కలిగి ఉన్నట్లుగా భావించరు. రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని పునరుద్ధరణ చేయనంత వరకు అటువంటి వాహనాన్ని పబ్లిక్ ప్రదేశంలో నడపకూడదు.

2019-20 నుండి 2021-22 మధ్యకాలంలో, 30,07,729 రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలను డిపార్ట్‌మెంట్ జారీ చేసింది. సీఎఫ్ఎస్‌టీ సమాచారం, వాహనాల సంబంధిత రిజిస్ట్రేషన్ దస్త్రాలను పరిశీలించినపుడు ఈ క్రింది విషయాలు తెలిసాయి.

i. 30 రోజుల అదనపు కాలం పూర్తైనా కూడా, తాత్కాలికంగా రిజిస్టరైన, 2,94,952 వాహనాలను సంబంధిత అధికార పరిధి కలిగిన డీటీఓ కార్యాలయంల్లో శాశ్వతంగా రిజిస్టరు చేయలేదు. మరింత విశ్లేషించినపుడు, 2023 మే నాటికి పైన రిజస్టరు చేయని వాహనాలకు సంబంధించి 83,709 వాహనాలకు మాత్రమే శాశ్వత రిజిస్ట్రేషన్ చేసారు. ఈ విధంగా మిగిలిన 2,11,243 వాహనాలు సంబంధిత అధికార పరిధిలోని కార్యాలయాల్లో శాశ్వతంగా (2023 మే) రిజస్టరు కాలేదు. వీటిలో రవాణా వాహనాలు 15,140 కాగా, 2,588 వాహనాలకు మినహాయింపును ఇచ్చారు. మిగిలిన 12,552 వాహనాలకు సంబంధించి, రిజిస్ట్రేషన్ చేయని ఫలితంగా త్రైమాసిక పన్ను[18] రూపంలో ₹5.45 కోట్ల మేర ఆదాయం కోల్పోవడం జరిగింది.

ii. ఇంతేకాక, 2019 ఏప్రిల్ నుండి 2022 మార్చిల మధ్య అమ్మిన 24,84,892 వాహనాలకు గాను, 9,47,204 వాహనాలకు సంబంధించి తాత్కాలిక రిజిస్ట్రేషన్‌కు శాశ్వత రిజిస్ట్రేషన్‌కు మధ్య 31 రోజుల నుండి 1,114 రోజుల సమయం గడిచిపోయినట్లుగా సమాచార విశ్లేషణలో తెలిసింది. శాశ్వత రిజిస్ట్రేషన్ జాప్యం కావడం వల్ల, 29,812 రవాణా వాహనాలకు సంబంధించి ₹2.63 కోట్ల మేర త్రైమాసిక పన్ను వసూలుపై ప్రభావం పడింది. ఇంతేకాక, పునరుద్ధరించవలసిన గడువు తేది తదనుగుణంగా పొడిగించడం వల్ల, ఆదాయంపై తదుపరి పర్యవసాన ప్రభానం పడుతుంది. వివరాలు దిగువ చూపడమైంది:

- శాశ్వత లైసెన్స్ ఆలస్యమైనన్ని రోజులు గ్రీన్ టాక్స్[19] వసూలు గడువు తేది కూడా పొడిగించబడుతుంది.
- యజమాని నివాసంలో మార్పు లేదా వాహనం యజమాని మారిన సందర్భంలో వాహనాన్ని వేరే రాష్ట్రానికి తరలించినపుడు వాహనం వయస్సును, తాత్కాలిక రిజిస్ట్రేషన్ తేది నుండి కాకుండా శాశ్వత

[17] ఎంవీ చట్టంలోని సెక్షన్ 43 ఇంకా టీఎస్ ఎంవీ నియమాళి లోని నియమం 84(1); సీఎంవీ నియమావళి లోని నియమాలు 47,48.
[18] స్థూల వాహనం బరువు, ఖాళీ వాహనం బరువు, సీట్ల సామర్థ్యం ఆధారంగా ప్రతి తరగతి రవాణా వాహనాలపై త్రైమాసిక పన్ను వసూలు చేస్తారు.
[19] రిజిస్ట్రేషన్ తేది నుండి వరుసగా ఏడు సంవత్సరాలు, 15 సంవత్సరాలు నిండిన రవాణా వాహనాలు, రవాణేతర వాహనాలపై గ్రీన్ టాక్స్ విధిస్తారు.

రిజిస్ట్రేషన్ తేది నుండి లెక్కించి లైఫ్ టాక్స్[20] వాపసు చేస్తారు. ఇది లైఫ్ టాక్స్ అధిక మొత్తం వాపసుకు దారితీస్తుంది.

రవాణా వాహనాలకు త్రైమాసిక పన్నును చివరిగా చెల్లించిన కాలం నుండి జరిమానాతో వసూలు చేస్తున్నట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఈ మేరకు వివరాలను ఆడిట్ కు అందించింది. ఐతే, డేటాను మరింత పరిశీలించినపుడు, పైన పేర్కొన్న ₹2.63 కోట్లకు గానూ ₹26.28 లక్షల త్రైమాసిక పన్ను బకాయిల చెల్లింపు వివరాలు సీఎఫ్ఎస్‌టీ డేటాలో కనపడటం లేదని ఆడిట్ గుర్తించింది.

iii. శాశ్వత రిజిస్ట్రేషన్, ఇతర వివరాలు సీఎఫ్ఎస్‌టీలో నిర్వహిస్తున్నారు. ఐతే, అవసరమైన అమ్మకపు ధ్రువపత్రం, అమలులో ఉన్న ఇన్సూరెన్స్ ధ్రువపత్రం, నివాస ధ్రువపత్రం, రహదారి యోగ్యత వంటి పత్రాలను మాన్యువల్ గా తనిఖీ చేస్తున్నారు. వీటిని సీఎఫ్ఎస్‌టీలో అప్ లోడ్ చేయడం లేదు. మాన్యువల్ రికార్డులు ధ్వంసం లేదా పోయే అవకాశముంది. ధ్రువపత్రాలను సీఎఫ్ఎస్‌టీలో అప్ లోడ్ చేసే పద్ధతి లేకపోవడం వల్ల, రికార్డులను తిరిగి పొందడం కష్టతరమౌతుంది.

iv. నమూనాగా తీసుకున్న 10 కార్యాలయాల్లో, 2022 మార్చి 31 నాటికి 79,953 రవాణేతర వాహనాల రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలను పునరుద్ధరించ లేదు. ఈ వాహనాలపై రిజిస్ట్రేషన్ ధ్రువపత్ర పునరుద్ధరణ రుసుము ₹7.07 కోట్లుగా లెక్కకట్టడమైంది. తనంతట తానే రిమైండర్/అప్రమత్తం చేసే పద్ధతి సీఎఫ్ఎస్‌టీలో లేదు.

> *సిఫారసు 2:*
>
> *రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం పునరుద్ధరణ కోసం వాహన యజమానులను ఆటోమేటిక్ గా గుర్తు/అప్రమత్తం చేసేందుకు సీఎఫ్ఎస్‌టీలో ఏర్పాటు చేయవచ్చు. అలాగే, అటువంటి వాహనాలను గుర్తించేందుకు డిపార్ట్‌మెంట్‌ను కూడా అప్రమత్తం చేయవచ్చు.*

డిపార్ట్‌మెంట్, ఆడిట్ పరిశీలన, సిఫారసులను అంగీకరిస్తూ, రిజిస్ట్రేషన్ గడువు ముగిసేలోపు వారి రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించడానికి వాహన యజమానులకు ఎస్ఎంఎస్ హెచ్చరికలు పంపుతున్నట్లు పేర్కొంది. వాహనాల రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల పునరుద్ధరణ కేసులు భారీ సంఖ్యలో పెండింగ్ లో ఉన్నందున, ఈ రిజిస్ట్రేషన్ల తాత్కాలిక రద్దు, రద్దు పరిగణలోకి తీసుకోవాలని ముగింపు సమావేశం సందర్భంగా ఆడిట్ సూచించింది. డిపార్ట్‌మెంట్ ఈ సూచనను ఆమోదించింది.

v. ఎంవీ చట్టంలోని సెక్షన్ **47** ను ఉల్లంఘిస్తూ, ఇతర రాష్ట్రాలకు చెందిన **6,376** వాహనాలు 12 నెలలుగా ఈ రాష్ట్రంలో ఉంటున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర (టీఎస్) రిజిస్ట్రేషన్ గుర్తును తిరిగి కేటాయించలేదని క్షేత్ర కార్యాయాల రికార్డులను బట్టి తెలిసింది. అటువంటి కేసులలో వాహన యజమానులను అప్రమత్తం చేయడం కోసం సీఎఫ్ఎస్.టీలో ఎటువంటి ఏర్పాటు చేయలేదు. తిరిగి కేటాయింపు రుసుముల రూపంలో ₹72.51 లక్షలు వసూలు కాలేదు.

> *సిఫారసు 3:*
>
> *రాష్ట్రంలో ఉండడం 12 నెలలు పూర్తైన తరువాత తిరిగి కేటాయింపు కోసం వాహన యజమానులను అప్రమత్తం చేసి రుసుముల చెల్లింపు కోసం డిమాండును పంపే ఏర్పాటు సీఎఫ్ఎస్‌టీలో చేయవచ్చు.*

డిపార్ట్‌మెంట్ పరిశీలన, సిఫారసులను ఆమోదించింది. నిర్ణీత వ్యవధికి మించి ఉన్న వాహనాలపై కేసులు పెడతామని, తిరిగి కేటయింపులను పూర్తిచేస్తామని హామి ఇచ్చారు.

[20] లైఫ్ టాక్స్ అనేది రవాణేతర వాహనాల రిజిస్ట్రేషన్ సమయంలో వసూలు చేసే మొత్తం పన్ను.

vi. సీఎంవీ నియమావళికి చేసిన సవరణ[21] ప్రకారం, 2015 అక్టోబరు 1న లేదా ఆ తరువాత తయారైన ప్రతి రవాణా వాహనానికి, తయారీదశలో లేదా డీలరు దగ్గర వేగ నియంత్రణ పరికరాన్ని (వేగం అదుపు చేసే సాధనం (ఎస్ఎల్డీ) లేదా వేగాన్ని అదుపులో ఉంచే ఏర్పాటు) వాహన తయారీదారు అమర్చాలి.

సమాచారాన్ని విశ్లేషించినపుడు, 2015 అక్టోబరు 1న లేదా ఆ తరువాత తయారైన 3,82,291 రవాణా వాహనాలకు గానూ 49,219 వాహనాల ఎస్ఎల్డీ క్రమ సంఖ్యను గ్రహించారు. అందువల్ల, 3,33,072 రవాణా వాహన యజమానులు వారి వాహనాలకు సంబంధించి వేగ నియంత్రణ నిబంధనను పాటించలేదు లేదా వేగం అదుపు చేసే సాధనం వివరాలు సిస్టమ్‌లో గ్రహించలేదు. అందువల్ల రహదారి భద్రతను ఉల్లంఘించి ఈ వాహనాలు తిరిగే ప్రమాదం ఉంది .

వేగ నియంత్రణ పరికరాలపై డేటాను గ్రహించే విషయాన్ని ఖచ్చితంగా పాటించాలని అన్ని జిల్లా రవాణా కార్యాలయాలు/ప్రాంతీయ రవాణా కార్యాలయాలు/యూనిట్ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది.

vii. అసంపూర్ణ సమాచారం, సమాచారంలో అసమానతలకు సంబంధించిన ఇతర కేసుల గురించి ఈ కింద చర్చించడమైంది:

ఎ). ఒక వాహనం ప్రత్యేక గుర్తింపుగా ఇంజను, ఛాసిస్ సంఖ్యలు ఉంటాయి. 1,603 కేసుల్లో[22], రెండు లేదా అంతకంటే ఎక్కువ వాహనాలకు ఒకే ఇంజను సంఖ్య లేదా ఛాసిస్ సంఖ్యను గ్రహించారు. ఇంజను, ఛాసిస్ సంఖ్యలలో నకలీ ఎంట్రీలను అరికట్టేందుకు అవసరమైన నియంత్రణలు సీఎఫ్ఎస్‌టీలో లేవు.

*సిఫారసు 4:*

*నకలీ ఎంట్రీలను నివారించడం, సమాచారంలోని సమగ్రతను నిర్ధారించుకునేందుకు, ఇంజను సంఖ్య, ఛాసిస్ సంఖ్యల ఎంట్రీలను ధ్రువీకరించుకోవాలి. దీనికోసం సీఎఫ్ఎస్‌టీలో తగినన్ని నియంత్రణలను ఏర్పాటు చేయవచ్చు.*

పై కేసులు పారంపర్య డేటాను సంబంధించినవి కాబట్టి, నకలీ ఛాసిస్/ఇంజన్ సంఖ్యలను నమోదు చేయకుండా బ్యాక్ లాగ్ డేటాను నమోదు చేయడానికి సీఎఫ్ఎస్‌టీలో నియంత్రణలు ఏర్పాటుచేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

బి) **7,909** కేసులలో, వాహనం అత్యధిక స్థూల బరువు లేదా బరువు నింపిన తరువాత వాహనం బరువు - ఖాళీ రవాణా వాహనం బరువు కన్నా ఎక్కువగా ఉన్నట్లుగా సీఎఫ్ఎస్‌టీ సమాచారాన్ని బట్టి తెలిసింది. ఇది సమాచారంలోని అసమానతలను సూచిస్తుంది. సరుకు రవాణా వాహనం, ట్రెయిలరు కలిగి ఉన్న వాహనం[23], విద్యాసంస్థల బస్సులు మొదలైన చాలా వాహనాల పన్ను, బరువు నింపిన/ఖాళీ వాహనం ఆధారంగా లెక్క కడతారు, అందువల్ల ఖచ్చితమైన పన్ను లెక్కంపు కోసం మానవ ప్రమేయం అవసరమవుతుంది.

*సిఫారసు 5:*

*చెల్లించవలసిన పన్ను లెక్కంపులో మానవప్రమేయానికి ఆస్కారం ఏర్పడడం వల్ల, వాహనం బరువు సమాచారం గ్రహించడంలో అసమానతలను నివారించడం కోసం సీఎఫ్ఎస్‌టీ వ్యవస్థను శక్తివంతం చేయవచ్చు.*

స్థూల వాహన బరువు కన్నా ఖాళీ వాహనం బరువు ఎక్కువగా ఉన్న కేసులను గ్రహించడాన్ని నిరోధించడానికి సీఎఫ్ఎస్‌టీలో తగిన నియంత్రణలను ఏర్పాటు చేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

---

21 జీ.ఓ.ఎంఎస్.నెం.50 రవాణా రహదారులు & భవనాలు (టీఆర్-1), తేది 2015 నవంబరు 9 ప్రకారం సీఎంవీ నియమావళిలోని నియమం 118.

22 333 కేసులు - అదే ఇంజన్ నెంబరు; 1270 కేసులు - అదే ఛాసిస్ నెంబరు.

23 ఆర్టిక్యులేటెడ్ వాహనం అంటే సెమీట్రైలర్ జతచేయబడిన మోటారు వాహనం.

సి) 21,764 కేసులలో, వాహనం తరగతికి సంబంధించిన సమాచారం విషయంలో తాత్కాలిక రిజిస్ట్రేషన్ సమయంలో డీలరు వద్ద గ్రహించిన సమాచారం, శాశ్వత రిజిస్ట్రేషన్ సమయంలో రవాణా కార్యాలయంలో గ్రహించిన సమాచారం ఒకేలా లేవు. వీటిలో 2901[24] వాహనాల పన్ను బాధ్యత, వాహనం తరగతి మారిపోవడం వల్ల, పన్ను విధించ దగిన స్థితి నుండి మినహాయింపుకు మారిపోయింది. ఇదే విధంగా, 869 వాహనాలలో, ఉపయోగించే ఇంధన తరగతికి సంబంధించిన సమాచారం కూడా ఒకే విధంగా లేదు. వాహన తరగతి సమాచారంలో అసమానతలు ఉంటే ప్రతి ఒక్క వాహన తరగతి పన్ను రేట్లు మారుతూ ఉండడం వల్ల పన్ను బాధ్యతను తప్పుగా లెక్కించేందుకు దారితీస్తుంది.

సిఫారసు *6:*

**రీకన్సిలియేషన్, సమీక్ష కోసం వాహనాల తరగతి, వాహనాలలో ఉపయోగించే ఇంధనాలకి సంబంధించిన సమాచారంలో అసమానతలు ఉంటే సీఎఫ్ఎస్టీలో అప్రమత్తం చేసే ఏర్పాటు చేయవచ్చు.**

2,901 వాహనాలను అధికారికంగా వాణిజ్య కేటగిరి నుండి మినహాయింపు కేటగిరికి (వ్యవసాయ ప్రయోజనం కోసం-ట్రాక్టర్ ట్రైలర్ లు) మార్చినట్లు డిపార్ట్‌మెంట్ స్పష్టం చేస్తూ, ఇంధనంలో మార్పును నియంత్రించడానికి సీఎఫ్ఎస్టీ అప్లికేషన్ లో నియంత్రణలు ఏర్పాటు చేస్తామని తెలిపింది.

డి) సీఎఫ్ఎస్టీలో ఏర్పాటు లేకపోవడంవల్ల, దిగుమతి చేసుకున్న వాహనాలకు సంబంధించి కస్టమ్స్ ఆమోదం వివరాలను గ్రహించడం లేదు/నిర్వహించడం లేదు. ఈ ఏర్పాటు లేకపోవడంవల్ల ఈ ప్రక్రియ మొత్తం రిజిస్ట్రేషన్ అధికారుల విచక్షణ పై ఆధారపడిఉంది. కస్టమ్స్ ఆమోదం లేకపోవడంవల్ల, జీవితపన్ను విధించడం కోసం దిగుమతి చేసుకున్న వాహనం వాస్తవ ధరను వర్తింప చేయకపోయే ప్రమాదం ఉందని పేర్కొనడం సముచితం.

సిఫారసు *7:*

**వాహనం రిజిస్ట్రేషన్ సమయంలో మానవ ప్రమేయాన్ని నివారించడానికి, ఇంకా సరైన మొత్తంలో పన్ను వసూలు చేయడానికి దిగుమతి చేసుకున్న వాహనాల కస్టమ్స్ ఆమోదం వివరాలను గ్రహించడానికి సీఎఫ్ఎస్టీలో తగిన నియంత్రణలతో ఏర్పాటు చేయవచ్చు.**

డిపార్ట్‌మెంట్ ఈ పరిశీలనను అంగీకరించి, దిగుమతి చేసుకున్న వాహనాల కస్టమ్స్ విడుదల వివరాలను గ్రహించడానికి సీఎఫ్ఎస్టీలో సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చింది.

### *5.7.6.3 యోగ్యతా ధ్రువపత్రాలు*

ఎంవీ చట్టం, 1988 లోని సెక్షన్ 56 ప్రకారం, యోగ్యతా ధ్రువపత్రం లేని రవాణా వాహనాన్ని ప్రామాణికంగా రిజిస్టరైన వాహనంగా పరిగణించరు. సీఎంవీ నియమావళి, 1989 లోని నియమం 62, 2021 ఏప్రిల్ 1 నుండి సవరించిన దాని ప్రకారం, రవాణా వాహనాలకు చెందిన యోగ్యతా ధ్రువపత్రం, వాహనం వయస్సు ఎనిమిది సంవత్సరాల కంటే తక్కువగా ఉంటే రెండు సంవత్సరాలు, ఎనిమిది సంవత్సరాల కన్నా ఎక్కువగా ఉన్నపుడు ఒక సంవత్సరం చెల్లుబాటు అవుతుంది. ఐతే, ముందు తెలిపిన నియమం ప్రకారం, కొత్త రవాణా వాహనం అయితే యోగ్యతా ధ్రువపత్రం వ్యవధి రెండేళ్లు. ఆ తర్వాత ప్రతి సంవత్సరం ధ్రువపత్రాన్ని పునరుద్ధరణ చేయాల్సి ఉంటుంది. సీఎంవీ నియమావళి లోని నియమం 81 లో యోగ్యతా ధ్రువపత్రం మంజూరు, పునరుద్ధరణ కోసం వాహనాన్ని తనిఖీ చేసేందుకు చెల్లించవలసిన రుసుమును నిర్దేశించారు.

2019 ఏప్రిల్ 1 నుండి 2022 మార్చి 31 మధ్య కాలంలో 10,55,156 యోగ్యతా ధ్రువపత్రాలను జారీచేసారు. ఇందులో 7,40,972 పునరుద్ధరణ కేసులు, 2,92,923 కేసులు కొత్తగా జారీ చేసినవి, నిలిపిఉంచినవి, రద్దు

---

[24] అద్దె మోటారు సైకిల్‌ను మోటారు సైకిల్‌గా మార్చినవి-2589; వాణిజ్య వినియోగ ట్రైలర్‌ను వ్యవసాయ ప్రయోజన ట్రైలర్‌గా మార్చినవి- 249; గూడ్స్ వాహనాలను ఇతర మినహాయింపు వాహనాలుగా మార్చినవి- 63

చేసినవి, ఉపసంహరించుకున్న ఇతర కేసులు ఉన్నాయి. యోగ్యతా ధ్రువపత్రాల సమాచారాన్ని విశ్లేషించినపుడు, సమాచారాన్ని అసంపూర్ణంగా గ్రహించడం, సరిపోయినన్ని ధ్రువీకరణ నియంత్రణలు లేనట్లుగా ఈ కింది పరిశీలనలను బట్టి తెలిసింది.

i. తనిఖీ అధికారి నియమం 62లో నిర్దేశించిన స్పార్క్ ప్లగ్, సేఫ్టీగ్లాస్, బ్రేక్ వ్యవస్థ, స్టీరింగ్ గేర్ వంటి వాటిపై పరీక్షలు నిర్వహించిన తరువాత మాత్రమే యోగ్యతా ధ్రువపత్రాన్ని పునరుద్ధరించాలి. సీఎంవీ నియమావళి లోని నియమం 62 కింద నిర్దేశించిన ఫార్మాట్ లో తనిఖీ అధికారులు నిర్వహించిన పరీక్షా ఫలితాలను గ్రహించేందుకు సీఎఫ్ఎస్టీ లో ఏర్పాటు లేదు. అవసరమైన ఫీల్డులు లేకపోవడం వల్ల, యోగ్యతా ధ్రువపత్రం జారీలో మోటారు వాహన ఇన్‌స్పెక్టర్ విచక్షణపై ఈ ప్రక్రియ పూర్తిగా ఆధారపడివలసి వస్తుంది.

*సిఫారసు 8:*

*యోగ్యతా ధ్రువపత్రం జారీలో మానవ ప్రమేయాన్ని నివారించడం కోసం తనిఖీ అధికారులు చేపట్టిన పరీక్షా ఫలితాలను నిర్దేశిత ఫార్మాట్ లో సీఎఫ్ఎస్టీలో గ్రహించేందుకు సదుపాయం కల్పించవచ్చు.*

సీఎంవీ నిబంధనల ప్రకారం నిర్దేశించిన ఫార్మట్లో లోతనిఖీ అధికారులు నిర్వహించే పరీక్ష ఫలితాలను గ్రహించేందుకు సీఎఫ్ఎస్టీలో సదుపాయం కల్పిస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

ii. **2019** ఏప్రిల్ 1, 2022 మార్చి 31ల మధ్య పునరుద్ధరించిన 7,40,972 యోగ్యతా ధ్రువపత్రాలకు గానూ 1,34,928[25] (18 శాతం) ధ్రువపత్రాలను నిర్దేశించిన ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం పునరుద్ధరించారు. డిపార్ట్‌మెంట్ ఈ పరిశీలనను అంగీకరించింది.

iii. 10,55,156 కేసులకు గానూ, 41,630 కేసుల్లో చెల్లుబాటులో ఉన్న రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం లేకుండా యోగ్యతా ధ్రువపత్రాన్ని జారీచేసారు. రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం చెల్లుబాటులో ఉన్న వాహనాలకు మాత్రమే యోగ్యతా ధ్రువపత్రం జారీ చేసేందుకు అవసరమైన నియంత్రణలు సీఎఫ్ఎస్టీలో లేకపోవడాన్ని ఇది సూచిస్తుంది.

చెల్లుబాటులో ఉన్న రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం లేకుండా వాహనాన్ని ఉపయోగించినందుకు ఈ వాహన యజమానులపై మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 192 ప్రకారం జరిమానా విధించే విధంగా డిపార్ట్‌మెంట్ చూడవచ్చు.

*సిఫారసు 9:*

*రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం చెల్లుబాటులో ఉన్న వాహనాలకు మాత్రమే యోగ్యతా ధ్రువపత్రం జారీచేసేందుకు సరిపోయినన్ని నియంత్రణలను సీఎఫ్ఎస్టీలో ఏర్పాటు చేయవచ్చు.*

డిపార్ట్‌మెంట్ ఈ సిఫారసును ముగింపు సమావేశంలో అంగీకరించింది.

iv. సమాచారాన్ని విశ్లేషించినపుడు, **2022** మార్చి 31 నాటికి 7,65,703 వాహనాలకు గానూ 1,34,717 వాహనాల యోగ్యతా ధ్రువపత్రం గడువు ముగిసినట్లుగా తెలిసింది. వీటిలో 98,085 వాహనాలు ఎనిమిదేళ్ల లోపు, 36,632 వాహనాలు ఎనిమిదేళ్లకు పైబడినవి. ఈ వాహనాలు తిరగడం వల్ల పునరుద్ధరణ రుసుము రూపంలో ఆదాయం కోల్పోవడమేకాక రహదారి భద్రతకు అపాయం ఏర్పడుతుంది. నమూనాగా తీసుకున్న 10 కార్యాలయాల్లో యోగ్యతా ధ్రువపత్రాల రికార్డులు, సమాచారాన్ని పరిశీలించినపుడు, ₹7.68 కోట్ల పునరుద్ధరణ రుసుము విలువ కలిగిన **93,834** రవాణా వాహనాల యోగ్యతా ధ్రువపత్రాల పునరుద్ధరణ చేయలేదని తెలిసింది.

[25] 2019 ఏప్రిల్ 1 నుండి 2021 మార్చి 31 మధ్య పునరుద్ధరించినవి-1,34,088; 2021 ఏప్రిల్ 1 నుండి 2022 మార్చి 31 మధ్య పునరుద్ధరించినవి 840 కేసులు.

యోగ్యతా ధ్రువపత్రం గడువు ముగిసే తేదీకి 15 రోజుల ముందు ఎస్ఎంఎస్ హెచ్చరికలు చేయడం, ఎన్ఫోర్స్ మెంట్ తనిఖీలో వాహనాలను జప్తు చేస్తున్నట్లు డిపార్ట్‌మెంట్ తెలిపినప్పటికీ, వాహనాల యోగ్యతా ధ్రువపత్రాల పునరుద్ధరణ కేసుల పెండింగ్ గణనీయంగా ఎక్కువగా ఉంది.

v. ప్రభుత్వ ఉత్తర్వుల[26] ప్రకారం, 2015 అక్టోబరు 1న లేదా అంతకు ముందు రిజిస్టరైన రవాణా వాహనాల వేగం అదుపులో ఉంచే ఏర్పాటు/వేగం అదుపుచేసే పరికరం (ఎస్ఎల్ డీ) అమర్చాలి/బిగించాలి. పాత వాహనాల విషయంలో తయారీ / మోడల్ తో కూడిన ఎస్ఎల్ డీ ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (యూఐఎన్) యోగ్యతా ధ్రువపత్రం జారీచేసే సమయంలో రాయాలి[27]. ఇంతేకాక, 2019 జూన్ లో రవాణా కమీషనరు, యోగ్యతా ధ్రువపత్రం ఆమోదించడానికి ముందే ఎస్ఎల్‌డీకి చెందిన యూఐఎన్‌ను గ్రహించాలని అదేశించారు. 1,84,062 రవాణా వాహనాల విషయంలో యోగ్యతా ధ్రువపత్రం జారీచేసే సమయంలో ఎస్ఎల్‌డీ సంఖ్యలు, మోడల్, తయరీదారు వివరాలు గ్రహించలేదని ఆడిట్ గమనించింది.

అన్ని జిల్లా రవాణా కార్యాలయాలు/ప్రాంతీయ రవాణా కార్యాలయాలు/యూనిట్ కార్యాలయాలకు వేగ నియంత్రణ పరికరాల సమాచారాన్ని గ్రహించడం, అవసరమైన డేటాను గ్రహించడం, దాని ప్రకారం సీఎఫ్ఎస్‌టీలో అప్‌లోడ్ చేయడాన్ని ఖచ్చితంగా పాటించేలా ఆదేశాలు జారీచేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది.

vi. సీఎంవీ నియమావళి ప్రకారం, ఆటోరిక్షాలకు సంబంధించి ఛార్జీల మీటరు సంఖ్య, ఛార్జీల మీటరు తయారీదారు వివరాలు గ్రహించేందుకు సీఎఫ్ఎస్‌టీలో ఒక ఏర్పాటు ఉండాలి. ఐతే ఆడిట్ ఈ కింది విషయాలను గమనించింది,

ఎ. ఆడిట్ వ్యవధిలో మొత్తం 1,94,411 యోగ్యతా ధ్రువపత్రాలను జారీచేసారు. ఆటోరిక్షాలకు 2019 నుండి 2022 మధ్య జారీచేసిన 1,40,975 ధ్రువపత్రాలకు (73 శాతం) సంబంధించి, సీఎఫ్ఎస్‌టీలో ఏర్పాటు ఉన్నప్పటికీ, ఈ వివరాలను గ్రహించలేదు.

బి. ఇంతేకాక, ఛార్జీల మీటరు సంఖ్యను గ్రహించి జారీచేసిన 53,436 యాగ్యతా ధ్రువపత్రాలకు గానూ, 52,322 (98 శాతం) లో ఛార్జీల మీటరు సంఖ్యలు ఒకే మాదిరిగా ఉన్నాయి. ఇది 1,114 వాహనాలలో మాత్రమే ఛార్జీల మీటరు సంఖ్యను సరిగా గ్రహించడాన్ని సూచిస్తుంది. ఆటోరిక్షాల్లో డూప్లికేట్ ఛార్జీల మీటర్లను తారుమారు చేసి ప్రయాణికులను మోసం చేసే ప్రమాదం కూడా ఉంది.

డిపార్ట్‌మెంట్ ఈ పరిశీలనను అంగీకరించింది. నకలీ ఎంట్రీలను నివారించడానికి ధ్రువీకరణ నియంత్రణతో పాటు సీఎఫ్ఎస్‌టీలో ఛార్జీల మీటరు తయారీదారు వివరాలను గ్రహించేందుకు సదుపాయం కల్పిస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

vii. యోగ్యతా పరీక్షల సమయంలో రెట్రో-ఐడీ[28], విడుదలయ్యే పొగ, వెలువడే వాయువు స్వభావం/పరిమాణాలను గ్రహించే ఏర్పాటు సీఎఫ్ఎస్‌టీలో లేదు. ఇది రహదారి భద్రతా చర్యలు, వాహన కాలుష్య నియంత్రణ సమర్థవంతంగా చేపట్టడంలో అత్యంత ఆవశ్యకం. పీయూసీ (కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ) పరీక్ష ప్రక్రియ స్వయంచాలకంగా నిర్వహిస్తున్నట్లు, అన్ని ఉద్గార విలువలు సెంట్రల్ సర్వర్ లో నమోదు అవుతాయని డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఐతే, యోగ్యతా ధ్రువపత్రం మంజూరు చేసే సమయంలో పీయూసీ వివరాలు నమోదు కాకపోవడంపై డిపార్ట్‌మెంట్ స్పష్టత ఇవ్వలేదు.

[26] రవాణా, రహదారుల& భవనాలు (టీఆర్-1) శాఖ జీ.ఓ.ఎంఎస్.నెం. 50, తేది 2015 నవంబరు 9.
[27] రవాణా, రహదారుల& భవనాలు (టీఆర్-1) శాఖ జీ.ఓ.ఆర్‌టీ.నెం. 6, తేది 2019 ఫిబ్రవరి 25.
[28] ఎలక్ట్రికల్ వాహనంగా మార్చిన వాహనాలలో ఉపయోగించే రెట్రో ఫిట్ మెంట్ కిట్ ఐడీ నెంబర్.

*సిఫారసు 10:*

***అర్హత ఉన్న వాహనాలకు ధ్రువపత్రాన్ని జారీచేసేందుకు చేపట్టే యోగ్యతా పరీక్షల సమయంలో సరైన ఛార్జీల మీటర్ల సంఖ్యలు/తయారీదారు వివరాలు, రెట్రో-ఐడీ, విడుదలయ్యే పొగ, వెలువడే వాయువు స్వభావం/పరిమాణాలు వంటి వాటిని సీఎఫ్ఎస్టీలో గ్రహించడం కోసం ఏర్పాటు చేయవచ్చు.***

### *5.7.6.4 చెల్లు బాటులో ఉన్న పర్మిట్లు లేకుండా రవాణా వాహనాలు తిరగడం*

మోటారు వాహనాల చట్టం, 1988 లోని సెక్షన్ 66 ప్రకారం, మోటారు వాహన యజమాని చెల్లుబాటులో ఉన్న పర్మిట్ లేకుండా వాహనాన్ని ఏ విధమైన బహిరంగ ప్రదేశంలో రవాణా వాహనంగా వాడకూడదు లేదా వాడేందుకు అనుమతించకూడదు. సెక్షన్ 81 ప్రకారం, సెక్షన్ 87 క్రింద జారీ చేసిన పర్మిట్ (తాత్కాలిక పర్మిట్ కాకుండా) లేదా సెక్షన్ 88 లోని సబ్ సెక్షన్ (8) క్రింద జారీ చేసిన ప్రత్యేక పర్మిట్, జారీ చేసిన లేదా పునరుద్ధరించిన తేది నుండి ఐదు సంవత్సరాలు వరకు అమలులో ఉంటుంది. తెలంగాణ మోటారు వాహనాల నియమావళి, 1989 లోని నియమం 195, ప్రభుత్వ ఉత్తర్వులలో[29], రవాణా వాహనాలకు చెందిన వివిధ క్యాటగిరీల పర్మిట్ల (తాత్కాలిక పర్మిట్లు కాకుండా) జారీకి లేదా పునరుద్ధరణకు చెల్లించవలసిన రుసుమును నిర్దేశించారు.

నమునాగా తీసుకున్న యూనిట్ కార్యాలయాలలోని సీఎఫ్ఎస్టీ పర్మిట్ సమాచారం, సీఎఫ్ఎస్టీ నుండి రూపొందించిన రిపోర్టులను విశ్లేషించినపుడు కాంట్రాక్టు వాహనాలు, విద్యా సంస్థల బస్సులు, సరుకు రవాణా వాహనాలు వంటి 17,675 రవాణా వాహనాలకు చెల్లుబాటులో ఉన్న పర్మిట్లు లేవు (గడువు ముగిసిన పర్మిట్లు). ఐతే, 9,413 రవాణా వాహనాలకు అసలు పర్మిట్లు లేవు. ఇంతేకాక, 13,880 కేసులకు (రవాణా వాహనాలు) సంబంధించి పన్ను చెల్లింపు రికార్డుల్లో, పన్ను నేటివరకు చెల్లుబాటులో ఉన్నట్లు ఆడిట్ గుర్తించింది. ఇది, వాహనాలు ఇంకా రహదారులపై తిరగడాన్ని తెలియజేస్తుంది. దీని ఫలితంగా రవాణా వాహనాల పర్మిట్ల జారీ/పునరుద్ధరణల రూపంలో ఆదాయం కోల్పోయారు.

పైన పేర్కొన్న వాహనాలకు పర్మిట్ల జారీ/పునరుద్ధరణ కోసం, చెల్లుబాటులో ఉన్న పర్మిట్లు లేకుండా రహదారులపై తిరుగుతున్న వాహనాలను కనుగొనేందుకు రూపొందించిన ఏర్పాటు, పర్మిట్లు జారీ చేసేందుకు / పునరుద్ధరించేందుకు, ఆ వాహనాల రహదారి యోగ్యతల పై డిపార్ట్ మెంట్ తీసుకున్న చర్యలను తెలిపే ఏ విధమైన రికార్డు ఆడిట్ కు దొరకలేదు.

వాహనాల యజమానులకు ఎస్ఎంఎస్ హెచ్చరికలు చేస్తున్నామని, పర్మిట్ లేకుండా తిరిగే వాహనాలను కార్యనిర్వాహక సిబ్బంది జప్తు చేస్తున్నారని డిపార్ట్మెంట్ తెలిపినప్పటికీ, పర్మిట్ల జారీ/పునరుద్ధరణ కేసులు పెద్దమొత్తంతో పెండింగ్ లో ఉన్నాయి.

చెల్లుబాటులో ఉన్న పర్మిట్లు లేకుండా వాహనాన్ని ఉపయోగించినందుకు ఈ వాహన యజమానులపై మెటారు వాహన చట్టంలోని సెక్షన్ 192 ఎ ప్రకారం జరిమానా విధించే విధంగా ప్రభుత్వం చూడవచ్చు.

### 5.7.7 పన్ను లెక్కింపు, వసూలు

పన్ను బకాయిలు, ఆలస్య చెల్లింపులకు జరిమానాలతోపాటు వాహనాల పన్ను డిమాండు వసూలు, నిలువ మొత్తాలను సీఎఫ్ఎస్టీ స్వయం చలితంగా లెక్కకడుతుంది. తనిఖీ చేపట్టిన వ్యవధిలో, వివిధరకాల పన్నులు, రుసుముల ద్వారా డిపార్ట్ మెంట్ వసూలు చేసిన ఆదాయ వివరాలను ఈ కింద పేర్కొనడమైంది.

[29] రవాణా, రహదారులు, భవనాలు (టీఆర్-1) శాఖ, జీ.ఓ.ఎంఎస్.నెం.334, 2008 నవంబరు 13 ప్రకారం.

పట్టిక 5.5: రవాణా డిపార్ట్‌మెంట్ ఆదాయ వనరులు

(₹ కోట్లలో)

| ఆదాయ వసూలు వనరులు | 2019-20* | 2020-21* | 2021-22# |
|---|---|---|---|
| వాహనాల జీవిత పన్ను | 2,388.36 | 2,166.29 | 2,909.23 |
| త్రైమాసిక పన్ను | 643.86 | 450.69 | 450.47 |
| వినియోగదారు ఛార్జీలు | 137.21 | 110.99 | 119.37 |
| రిజిస్ట్రేషన్ రుసుం | 470.07 | 356.51 | 421.25 |
| అపరాధ రుసుము | 246.80 | 218.78 | 64.94 |
| గ్రీన్ టాక్స్ | 5.26 | 4.87 | అందుబాటులో లేదు |
| ఇతరాలు[30] | 43.19 | 29.83 | అందుబాటులో లేదు |
| మొత్తం | **3,934.75** | **3,337.96** | **3,965.26** |

మూలం: *2019-20, 2020-21 సంవత్సరాల వాస్తవాలను 2021-22, 2022-23 బడ్జెట్ అంచనాల నుండి తీసుకోవడమైంది. (ఆర్థిక పద్దులు, ఉప-పద్దు వారీగా లెక్కలను చూపకపోవడం వల్ల)

# రవాణా శాఖ ఎంఐఎస్ నివేదికలు (2023-24 బడ్జెట్ అంచనాలు ఇంకా ప్రచురించవలసి ఉండడం వల్ల), ఐతే, ఆర్థిక పద్దుల ప్రకారం మొత్తం వసూళ్ళు ₹*4,380.61* కోట్లు.

నమూనాగా పరిశీలించిన కార్యాలయాల్లోని సమాచారాన్ని విశ్లేషించినపుడు, రికార్డులను తనిఖీ చేసినపుడు ఈ కింది వాటిని గమనించడమైంది:

### *5.7.7.1 తప్పుగా పన్ను నిర్ధారణ, లైఫ్ టాక్స్ తక్కువగా విధించడం*

టీఎస్ఎంవీటీ చట్టం 1963 లోని నిబంధనల[31] ప్రకారం, మోటారు వాహనం జీవిత కాలానికి, జీవితకాల పన్ను, ఏకమొత్తంగా ముందస్తుగా రిజిస్టరైన మోటారు వాహన యజమాని లేదా వేరే ఎవరైనా వ్యక్తి అధీనం లేదా నియంత్రణలో ఉంటుందో వారు చెల్లించాలి. ఇదే చట్టంలోని సెక్షన్ 3(2) ప్రకారం మూడవ షెడ్యూల్ లో పేర్కొన్న మోటారు సైకిళ్ళు, ఇతర వాహనాల ఖరీదు పై తొమ్మిది శాతం చొప్పున రిజిస్ట్రేషన్ సమయంలో లైఫ్ టాక్స్ చెల్లించవలసి ఉంటుంది. చట్టంలోని ఆరవ షెడ్యూల్ లో పేర్కొన్న మూడు లేదా నాలుగు చక్రాల వాహనాల విషయంలో 12 శాతం, ఏడవ షెడ్యూల్ లో పేర్కొన్న రవాణేతర వాహనాలపై 14 శాతం లైఫ్ టాక్స్ చెల్లించవలసి ఉంటుంది.

2019-20 నుండి 2021-22 మధ్యకాలంలో అధీకృత డీలర్ల వద్ద తాత్కాలికంగా రిజిస్టర్ చేసిన కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ డేటాను, వాహన తరగతితో (మోటారు సైకిల్, మోటారు కార్లు) విశ్లేషించినపుడు ఈ కింది విషయాలు తెలిసాయి:

i. అధీకృత డీలర్ల వద్ద తాత్కాలికంగా రిజిస్టరైన 2,147 వాహనాలకు సంబంధించి ₹42.44 కోట్ల ఇన్వాయిస్ మొత్తం (మోటారు సైకిళ్ళు ₹10.90 కోట్లు, మోటారు కార్లు ₹31.54 కోట్లు) పై ₹4.77 కోట్ల (మోటారు సైకిళ్ళ ₹0.98 కోట్ల మోటారు కార్లు ₹3.79 కోట్లు) లైఫ్ టాక్స్ వసూలు చేయలేదు, వీటి యజమాని తరహాను[32] "వ్యక్తిగత" గా చూపారు. లైఫ్ టాక్స్ మినహాయింపు ఉన్న దివ్యాంగుల పేరుపై ఈ వాహనాలు రిజిస్టరై ఉండవచ్చని డిపార్ట్‌మెంట్ తెలిపింది. వాహనాలను ఆడాప్టెడ్ వాహనాలకు బదులు మోటారు కారు/మోటారు సైకిల్ గా రిజిస్టరు చేయడంవల్ల, దివ్యాంగులకు ఈ వాహనాలపై మినహాయింపును డేటా సూచించకపోవడంవల్ల సమాధానం అంగీకారయోగ్యంగా లేదు. రిజిస్టరైన యజమానుల అంగ వైకల్యం స్థితి కారణాంగా లైఫ్ టాక్స్ మినహాయింపు పొందిన కేసులలో, తనిఖీ కోసం వివరాలను (ప్రభుత్వ వైద్య

[30] టీఎస్ ఆర్ టీసీ మొదలైన వాటి నుండి డ్రైవింగ్ లైసెన్సు రుసుము, పర్మిట్ రుసుము, మోటారు వాహన పన్ను.

[31] టీఎస్ఎంవీటీ చట్టం 1963 లోని సెక్షన్ 4(ఎఎ), సెక్షన్ 3 లోని సబ్-సెక్షన్ (2) లోని రెండవ నిబంధన కింద పన్ను విధించడం.

[32] సీఎఫ్ఎస్టీలో, వాహనం యజమాని 'ప్రభుత్వం', 'దౌత్య పరమైన' మొదలైన వాటిని పన్ను నుండి మినహాయించారు. యజమాని 'వ్యక్తిగత', 'కంపెనీ' మొదలైన వాటికి పన్ను మినహాయింపు ఉండదు.

అధికారులు జారీ చేసిన ధ్రువపత్రాల వంటివి) సీఎఫ్ఎస్టీ గ్రహించడం లేదు, అంగవైకల్య స్థితిని ధ్రువీకరించడం లేదు.

> *సిఫారసు 11:*
>
> *లైఫ్ టాక్స్ మినహాయింపుల క్లెయింలలోని ఖచ్చితత్వాన్ని నిర్ధారించుకొనేందుకు ప్రభుత్వ వైద్య అధికారులు జారీచేసిన అంగవైకల్య ధ్రువపత్రాలను సీఎఫ్ఎస్టీ లో గ్రహించేందుకు ఏర్పాటు చేయవచ్చు.*

దివ్యాంగుల వాహనాలకు జీవితకాల పన్ను మినహాయింపును ఇచ్చేందుకు సమర్పించే అంగవైకల్య ధ్రువపత్రాన్ని సీఎఫ్ఎస్టీ గ్రహించేందుకు ఏర్పాటు చేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

ii. టీఎస్ఎంవీటీ లోని నిబంధనల[33] ప్రకారం, సీటింగ్ సామర్థ్యం మొత్తం 10 వరకు ఉండి, వ్యక్తిగతంగా ఉపయోగిస్తున్న రెండవ, తదుపరి వాహనాలకు సంబంధించి వాహన విలువపై 14 శాతం (ద్విచక్ర వాహనాలపై తొమ్మిది శాతం నుండి, నాలుగు చక్రాల వాహనాలపై 12 శాతం నుండి పెంచారు) చొప్పున లైఫ్ టాక్స్ చెల్లించాలి. నమూనాగా తీసుకున్న 10 కార్యాలయాలలోని లైఫ్ టాక్స్ చెల్లింపు రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు, నిర్దేశించిన 14 శాతం చొప్పున కాకుండా తక్కువ రేటున రెండవ, తదుపరి వ్యక్తిగత వాహనాలకు లైఫ్ టాక్స్ వసూలు చేసారు. దీని ఫలితంగా 160 కేసుల్లో ₹19.94 లక్షల మేర లైఫ్ టాక్స్ తక్కువ విధించారు.

అసంపూర్ణంగా సమాచారాన్ని గ్రహించడం, అసమర్థ ధ్రువీకరణ నియంత్రణల ఫలితంగా తప్పుగా లెక్క కట్టడం, తక్కువ లైఫ్ టాక్స్ విధించడం జరిగింది. దీనివల్ల, వ్యాపార నియమాల అమలు, ఎంవీటీ చట్టంలోని నిబంధనలను అమలు చేయడంలో లోపాలు ఉన్నట్లుగా పైన పేర్కొన్న వాటినిబట్టి తెలుస్తుంది. జీవిత పన్ను వసూలు చేసేందుకు చర్యలు చేపడతామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

### *5.7.7.2* త్రైమాసిక పన్ను డిమాండును లేవనెత్తకపోవడం - ₹7.78 కోట్లు

టీఎస్ఎంవీటీ చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం, త్రైమాసికం, అర్థ సంవత్సరం లేదా సంవత్సరం ప్రారంభమైన నెల రోజుల లోపుల మూడు నెలలు లోగా, ఆరు నెలలు లేదా ఏడాదికి పన్ను[34] ముందుగా చెల్లించాలి. చట్టంలోని సెక్షన్ 6, టీఎస్ఎంవీటీ నియమావళిలోని నియమం 13(1) ప్రకారం, గుర్తించిన కేసులకు, త్రైమాసికం ప్రారంభమైన నాటి నుండి రెండు నెలలు లోపు పన్ను చెల్లింపులో జాప్యం జరిగినపుడు త్రైమాసిక పన్ను డిమాండుకు సరిసమానంగా, రెండు నెలలు దాటి జాప్యం జరిగినపుడు త్రైమాసిక పన్నుకు రెండు రెట్లు జరిమానా విధించాలి.

i. నమూనాగా తీసుకున్న 10 కార్యాలయాల్లోని రవాణా వాహనాల పన్ను చెల్లింపు రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు, 3,223 రవాణా వాహనాలకు చెందిన త్రైమాసిక పన్ను వసూళ్ళను సరిచూసినపుడు, పన్ను చెల్లించనందుకు వాహన యజమానులకు నోటీసులు జారీ చేయలేదని ఆడిట్ గుర్తించింది. మచ్చుకు తనిఖీ చేసిన ఈ వాహనాలకు సంబంధించి 2018 నుండి 2022 సంవత్సరాలలో ₹7.78 కోట్ల త్రైమాసిక పన్ను, జరిమానా బకాయిలు ఉన్నాయి.

దీనిని బట్టి, డిమాండు లేవనెత్తడంలో అధికారుల వైఫల్యం వల్ల పన్ను వసూళ్ళ బకాయిలు పెండింగ్ లో ఉన్నట్లుగా తెలుస్తుంది. ఇంతేకాక, పన్ను బకాయిల కోసం వాహన యజమానులకు నోటీసులు తనంతట తానే జారీ చేసే ఏర్పాటును సీఎఫ్ఎస్టీలో చేయలేదు.

[33] చట్టం 11/2010, 2010 ఫిబ్రవరి 2 నుండి అమల్లోకి వచ్చింది.
[34] రవాణా వాహనానికి చెందిన ప్రతి యజమాని టీఎస్ఎంవీటీ చట్టం లోని సెక్షన్ 3 కింద పన్ను చెల్లించవలసి ఉంటుంది.

*సిఫారసు 12:*

***త్రైమాసిక పన్ను బకాయిల కేసుల్లో నోటీసులు జారీచేయడం కోసం తనంతట తానే అప్రమత్తం చేసే ఏర్పాటు సీఎఫ్ఎస్‌టీలో చేయవచ్చు.***

ప్రతి త్రైమాసికం పూర్తైన తర్వాత ఎగవేతదారునికి షోకాజ్ నోటీసును జారీచేసే సదుపాయం సీఎఫ్ఎస్‌టీలో ఉందని డిపార్ట్‌మెంట్ తెలిపింది. అదనపు కాలం తర్వాత ప్రతి త్రైమాసిక పన్ను ఎగవేతదారులకు ఎస్ఎంఎస్ హెచ్చరికలు పంపుతున్నట్లు తెలిపారు. త్రైమాసిక పన్ను చెల్లించవలసి ఉన్నప్పుడు షోకాజ్ నోటిసులు స్వయంచాలకంగా రూపొందకపోవడం, షోకాజ్ నోటీసుల సంఖ్య తక్కువగా ఉన్నందున సమాధానం అంగీకారయోగ్యంగా లేదు. ఉదాహరణకు, జేటీసీ హైదరాబాద్ సెంట్రల్ జోన్‌కు సంబంధించి 19,473 వాహనాలకు గాను 696 షోకాజ్ నోటీసులు మాత్రమే జారీ చేసారు.

ii. ప్రభుత్వ ఉత్తర్వు[35] ప్రకారం, సొంత జిల్లా ఇంకా ఏదైన ఒక పక్క జిల్లాలో తిరుగుతున్న కాంట్రాక్ట్ వాహనానికి సంబంధించి త్రైమాసిక పన్ను, డ్రైవర్ కాక ప్రతి ఒక్క ప్రయాణికుడికి **₹ 1,207.50** చెల్లించాలి.

కాంట్రాక్ట్ వాహన పర్మిట్లు, డిమాండు, వసూలు, నిల్వ మొత్తం సమాచారాన్ని విశ్లేషించినపుడు, 14 నుండి 61 మంది ప్రయాణికుల సీటింగ్ సామర్థ్యమున్న 1,092 వాహనాలకు సంబంధించి ₹9.77 కోట్ల త్రైమాసిక పన్ను డిమాండు తక్కువగా విధించినట్లు తెలిసింది.

పన్ను వ్యత్యాసాన్ని వసూలు చేసినట్లుగా డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఐతే, డిపార్ట్‌మెంట్ అందించిన సీఎఫ్ఎస్‌టీ డేటాను పరిశీలించినపుడు, పన్ను వ్యత్యాసాన్ని వసూలు చేయలేదని ఆడిట్ గమనించింది.

### *5.7.7.3 ద్వైపాక్షిక పన్ను చెల్లించలేదు - ₹ 1.16 కోట్లు*

అంతర్రాష్ట్ర సరుకు రవాణా వాహనాల రాకపోకలను, ఎంవీ చట్టంలోని నిబంధనలు వాటిని అనుసరించి రూపొందించిన నియమాల కింద, పొరుగు రాష్ట్రాలతో చేసుకున్న ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం క్రమబద్ధీకరిస్తారు. ఎంవీ చట్టం లోని సెక్షన్ 88 ప్రకారం, ఏదైనా ఒక రాష్ట్రం/ప్రాంతంలోని రాష్ట్ర రవాణా అధికారులు/ప్రాంతీయ రవాణా అధికారులు జారీచేసిన పర్మిట్లు, ఏ ఇతర రాష్ట్రం/ప్రాంతంలో ఆ రాష్ట్ర రవాణా అధికారులు/ప్రాంతీయ రవాణా అధికారులు కౌంటరు సంతకం చేస్తే తప్ప చెల్లవు.

ప్రభుత్వ ఉత్తర్వుల[36] ప్రకారం, కౌంటరు సంతకం పర్మిట్లను అంగీకరించె మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో రిజిస్టరైన ప్రతి రవాణా వాహనంపై సంవత్సరానికి **₹5,000** ద్వైపాక్షిక పన్ను విధించాలి. పన్నును ప్రతి సంవత్సరం ముందస్తుగా ఏప్రిల్ పదిహేను కన్నా ముందే ఏకమొత్తంగా చెల్లించాలి. అలా చెల్లించకపోతే, అలా చెల్లించని ప్రతి నెలకు ₹100 చొప్పున అదనపు మొత్తాన్ని జరిమానా రూపంలో విధిస్తారు.

2019-2022 వ్యవధికి చెందిన సీఎఫ్ఎస్‌టీ ద్వైపాక్షిక పన్ను సమాచారాన్ని విశ్లేషించినపుడు 1,145 వాహనాలకు సంబంధించి కౌంటర్ సంతకం పర్మిట్ల చెల్లుబాటు గడువు ముగిసిపోయింది. ఐతే, కౌంటరు సంతకం పర్మిట్ల పునరుద్ధరణ కోసం ఈ వాహనాలపై ద్వైపాక్షిక పన్ను, జరిమానాలు చెల్లించలేదు. వాహనాల అంతర్రాష్ట్ర కదలికల పర్యవేక్షణ సరిపోయినంత లేని కారణంగా ₹1.16 కోట్ల ద్వైపాక్షిక పన్ను, జరిమానా వసూలు కాలేదు.

*సిఫారసు 13:*

***కౌంటరు సంతకం పర్మిట్ల గడువు ముగిసిపోయిన కేసుల్లో, వాహనాల అంతర్రాష్ట్ర కదలికలను, ద్వైపాక్షిక పన్ను, జరిమానాల వసూలు కోసం అప్రమత్తం చేసే ఏర్పాటు సీఎఫ్ఎస్‌టీలో చేయవచ్చు.***

[35] జీ.ఓ.ఎంఎస్.నెం.68 రవాణా, రహదారుల& భవనాలు (టీఆర్-1) శాఖ, 2006 ఏప్రిల్ 13.
[36] జీ.ఓ.ఎంఎస్.నెం.362, రవాణా రహదారుల & భవనాలు (టీఆర్- II) శాఖ, 2008 డిసెంబరు 16.

కౌంటర్ సంతకం పర్మిట్ ల గడువు మగిసిన కేసులను పర్యవేక్షించడానికి, ద్వైపాక్షిక పన్ను, జరిమానా వసూలు చేయడానికి సీఎఫ్ఎస్టీ అప్లికేషన్ లో తగిన సదుపాయం కల్పిస్తామని డిపార్ట్మెంట్ తెలిపింది.

### *5.7.7.4* గ్రీన్ టాక్స్ వసూలు చేయకపోవడం - ₹ *1.66* కోట్లు

2006 నవంబరులో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల[37] ప్రకారం, రిజిస్ట్రేషన్ తేది నుండి ఏడు సంవత్సరాలు నిండిన రవాణా వాహనాలు, 15 సంవత్సరాలు నిండిన రవాణేతర వాహనాలపై గ్రీన్ టాక్స్ అని పిలిచే అదనపు పన్ను విధించాలి.

2018-19 నుండి 2021-22 సంవత్సరాలకు సంబంధించి నమూనాగా తీసుకున్న 10 కార్యాలయాలకు చెందిన సీఎఫ్ఎస్టీలోని గ్రీన్ టాక్స్ డేటాను పరిశీలించినపుడు, 16,405 రవాణేతర వాహనాలు 51,917 రవాణా వాహనాలపై ₹1.66 గ్రీన్ టాక్స్ విధించ లేదని తెలిసింది. గ్రీన్ టాక్స్ చెల్లించకపోవడంపై సీఎఫ్ఎస్టీ నివేదికలు తయారు చేస్తున్నప్పటికీ, వాహన యజమానులను స్వయంచలితంగా అప్రమత్తం చేసే ఏర్పాటు ఇందులో లేదు.

*సిఫారసు 14:*

*గ్రీన్ టాక్స్ చెల్లింపు కోసం వాహన యజమానులకు నోటీసులు జారీచేయడం ద్వారా అప్రమత్తం (మెయిల్/ఎస్ఎంఎస్) చేసే ఏర్పాటు సీఎఫ్ఎస్టీలో చేయవచ్చు. హెచ్చరికలు/రిమైండర్లు పంపడం కోసం వాహన యజమానులందరి ఫోన్ నెంబర్లు/మెయిల్ ఐడీలను గ్రహించడం/నవీకరించే విధంగా చూసుకోవచ్చు. ఇంతేకాక, వాహనాల తనిఖీ సమయంలో గ్రీన్ టాక్స్ వసుళ్ళ పై ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందికి లక్ష్యాలను నిర్దేశించవచ్చు.*

గ్రీన్ టాక్స్ ఎగవేతదారులకు ఎస్ఎంఎస్ హెచ్చరికలు పంపడానికి, షోకాజ్ నోటీసులు రూపొందించడానికి సీఎఫ్ఎస్టీలో సదుపాయం కల్పిస్తామని డిపార్ట్మెంట్ తెలిపింది. రవాణా వాహనాలకు ఇతర పన్ను చెల్లింపులు చేస్తున్నప్పుడు గ్రీన్ టాక్స్ వసూలు చేయడానికి ఇప్పటికే సీఎఫ్ఎస్టీలో నియంత్రణలు ఉన్నట్లుగా తెలిపారు. ఐతే, 2019-22 లో 19,931 కేసుల్లో వాహన యజమానులు వాహన పన్ను చెల్లింపులు జరిగినప్పటికీ, ఈ వాహనాలపై గ్రీన్ టాక్స్ వసూలు చేయక పోవడాన్ని బట్టి తగిన నియంత్రణ లేదని ఆడిట్ గుర్తించింది.

### *5.7.7.5 టీఎస్ఆర్టీసీ నుండి మోటారు వాహన పన్ను వసూలు - ₹692.58 కోట్లు*

టీఎస్ఎంవీటీ చట్టం, 1963 లోని సెక్షన్ 6-ఎ, ప్రభుత్వ ఉత్తర్వుల[38] ప్రకారం, ప్రతి వాహన యజమాని (రిజిస్టరైన) తన స్వాధీనం లేదా నియంత్రణలో 2000 వాహనాల కన్నా ఎక్కువ మోటారు వాహనాలు అద్దెకు లేదా ప్రతిఫలం నడిపేందుకు, స్వంతంగా లేదా కలిగి ఉన్నప్పుడు, అన్ని వాహనాలకు సంబంధించి వాహన రాకపోకల స్థూల సంపాద[39]నపై గ్రామీణ ప్రాంతాలలో ఏడు శాతం, పట్టణ సర్వీసులకు ఐదు శాతం చొప్పున పన్ను చెల్లించాలి.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ప్రకటించిన వాహన రాకపోకల స్థూల సంపాదనపై, పన్నును అంచనా వేయడం కోసం, సీఎఫ్ఎస్టీలో ఎటువంటి ఏర్పాటు లేదని ఆడిట్ గమనించింది. రికార్డుల్లోని ఫారం 5లో తాత్కాలికంగా పేర్కొన్న వాహన రాకపోకల స్థూల సంపాదన ఆధారంగా 2019-20 నుండి 2021-22 సంవత్సరాలలో టీఎస్ఆర్టీసీ నుండి రావలసిన పన్ను బకాయిలను ఈ కింద చూపడమైంది.

[37] జీ.ఓ.ఎంఎస్.నెం.238, టీఆర్. టీఆర్ & బీ(టీఆర్-1) శాఖ, 2006 నవంబరు 23.
[38] జీ.ఓ.ఎంఎస్.నెం.118 టీఆర్&బీ (టీఆర్-II) శాఖ, 2005 జూన్ 7.
[39] స్థూల ట్రాఫిక్ ఆదాయాలు అంటే, సామాను ఛార్జీలతో సహా ఛార్జీలు, సరుకు రవాణా సుంకం, అన్ని మోటారు వాహనాలకు సంబంధించి రిజిస్టరైన యజమాని ద్వారా లేదా వారి తరఫున ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అద్దె లేదా ప్రతిఫలం రూపంలో సేకరించిన నగదు మొత్తం.

పట్టిక 5.6: వాహన రాకపోకల పై స్థూల సంపాదనలు, లెక్కకట్టిన ఎంవీ పన్ను

(₹కోట్లలో)

| సంవత్సరం | వాహన రాకపోకలపై స్థూల సంపాదన | ఎంవీ పన్ను బకాయి |
|---|---|---|
| 2019-20 | 4,405.48 | 282.92 |
| 2020-21 | 4,042.34 | 260.66 |
| 2021-22 | 2,239.55 | 149.00 |
| మొత్తం | **10,687.37** | **692.58** |

ఐతే, పైన పేర్కొన్న కాలానికి టీఎస్ఆర్టీసీ ద్వారా పన్ను చెల్లింపుల వివరాలు అందుబాటులో లేవు. ₹692.58 కోట్ల బకాయిలను, వసూలు చేసేందుకు రవాణా శాఖ ఎటువంటి తీవ్రమైన ప్రయత్నాలు చేయకపోవడాన్ని ఇది సూచిస్తుంది.

*సిఫారసు 15:*

*పన్ను బకాయిలను సమర్థవంతంగా పర్యవేక్షించడం కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రకటించే వాహన రాకపోకల స్థూల సంపాదన పై పన్నును లెక్కించేందుకు సీఎఫ్ఎస్టీలో ఏర్పాటు చేయవచ్చు. టీఎస్ఆర్టీసీ నుండి పన్ను బకాయిలు వసూలు చేసేందుకు సత్వర చర్య చేపట్టవచ్చు.*

ఈ విషయాన్ని టీఎస్ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకు వెళతామని, సీఎఫ్ఎస్టీలో ఏర్పాటు చేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

### *5.7.7.6* అధిక బరువు నేరాలపై వాహన తనిఖీ నివేదికలు

తెలంగాణ ఎంవీటీ నియమావళి, 1989 లోని నియమం 217 కింద, రవాణా అధికారులకు ఎంవీ చట్టం, 1988 లోని సెక్షన్ 113(3) కింద ప్రభుత్వం నిర్దేశించిన రుసుము వసూలు చేసి నేరాలను కాంపౌండ్ చేసే అధికారం ఉంటుంది. ఇంతేకాక, రవాణా కమిషనరు జారీ చేసిన ఉత్తర్వుల[40] ప్రకారం వాహన తనిఖీ నివేదికలు[41] (వీసీఆర్) తయారుచేసే తనిఖీ అధికారి వారి సంబంధిత కార్యాలయంలో అదే రోజు లేదా తరువాత పని దినంలో సీఎఫ్ఎస్టీ సాఫ్ట్ వేర్ లోని ప్రొఫార్మాలో వివరాలు నమోదు చేయాలి.

తనిఖీ వ్యవధిలో, డిపార్ట్‌మెంట్ 2,43,775 వీసీఆర్ లను జారీచేసింది. 2019-22 సంవత్సరాలలో వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించిన వివిధ రకాలైన వాహనాలపై నమోదు చేసిన అధిక బరువు నేరాలపై వీసీఆర్‌ల సమాచారాన్ని విశ్లేషించినపుడు ఈ కింది విషయాలు తెలిసాయి:

7,660 అధిక బరువు కేసులకు గాను 7,658 (99.9 శాతం) కేసులలో వాహనాల మొత్తం బరువు, 1,103 కేసులలో వాహనం మోసుకెళ్ళే అదనపు బరువులను "లోపాలు" గా చూపారు. 2,352 కేసుల్లో ధర్మకాంట (వేబ్రిడ్జ్) పేరు, తూకం రసీదు తేదిలను "శూన్యం" గా చూపారు. సమాచారాన్ని అసంపూర్ణంగా గ్రహించడాన్ని ఇది సూచిస్తుంది. 306 కేసుల్లో వాహనం ఛాసిస్ నెంబరు గ్రహించలేదు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందినవి 302 (98.6 శాతం) ఉన్నాయి. 252 కేసుల్లో, స్థూల వాహనం బరువు, రిజిస్ట్రేషన్ వివరాలతో సరిపోలడం లేదు. వాహనం స్థూల బరువు కన్నా ఎక్కువగా ఉన్న అదనపు బరువుపై విధించిన కాంపౌండింగ్ రుసుము తప్పుగా ఉన్నట్లు, ఇది కాంపౌండింగ్ రుసుము ఎక్కువ లేదా తక్కువ విధింపుకు దారితీసినట్లుగా సూచిస్తుంది.

తనిఖీ ఆధికారి మాన్యువల్‌గా ఎంపిక చేయడంవల్ల అవకతవకలు జరిగాయని, ఓవర్ లోడింగ్ నేరాన్ని గ్రహించడంలో తగిన నియంత్రణలు ఉండేలా చూస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

[40] సర్క్యులర్ నెం.0168/డీటీసీ/(ఐటీ)/2013, 2013 జూన్ 14.

[41] వాహన తనిఖీ నివేదిక అనేది వాహన యజమాని/డ్రైవర్ చేసిన నేరం(ల) రికార్డు. దీనిని వాహన తనిఖీ సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు జారీచేస్తారు.

136 కేసుల్లో, 'అధిక బరువు' నేరాల కింద నమోదు చేసి సీఎఫ్ఎస్టీ లో గ్రహించిన వాటికి సంబంధించి, నియమం 217 కింది సంబంధిత పర్మిట్ ఉల్లంఘన రుసుములను విధించలేదు. దీని ఫలితంగా ₹12.44 లక్షల అపరాధ రుసుం తక్కువ విధించారు.

| |
|---|
| *సిఫారసు 16:* |
| *వాహన తనిఖీ నివేదికల సమాచారంలోని అసమానతలను, తప్పుగా అపరాధ రుసుము విధింపును నివారించడం కోసం సీఎఫ్ఎస్టీలోని ధ్రువీకరణ నియంత్రణలను పటిష్ఠపరచవచ్చు.* |

డిపార్ట్మెంట్ ఈ సిఫారసును అంగీకరించింది. 'అధిక బరువు' నేరం కింద నమోదు చేసిన కేసుల కోసం పర్మిట్ ఉల్లంఘన వివరాలను గ్రహించడానికి సీఎఫ్ఎస్టీలో తగిన నియంత్రణలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### *5.7.7.7* హెచ్ఎస్ఆర్పీ పై రాయల్టీ/వినియోగ రుసుములు వసూలు చేయకపోవడం - ₹*39.10* లక్షలు

ప్రభుత్వం 2013 ఏప్రిల్ లో జారీచేసిన ఉత్తర్వుల[42] ప్రకారం ప్రతి తరగతికి చెందిన వాహనం హై సెక్యూరిటీ నెంబరు ప్లేట్ల (హెచ్ఎస్ఆర్ పీ) విలువపై 30 శాతం రాయల్టీని విధించాలి. అందుకున్న రాయల్టీని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, రవాణా శాఖలు సమానంగా పంచుకోవాలి. ఆ తరువాత, ప్రభుత్వం[43] నిర్దేశించిన రేట్ల ప్రకారం హెచ్ఎస్ఆర్పీల అమ్మకం, వాహనాలకు బిగించడం కోసం లింక్ ఆటోటెక్ ప్రైవేట్ లిమిటెడ్కు కాంట్రాక్ట్ను ఇచ్చారు. ఆ ప్రకారం, ప్రతి నెలా కాంట్రాక్టర్ వసూలు చేసిన హెచ్ఎస్ఆర్పీ మొత్తంలో 30 శాతం చొప్పున రాయల్టీని (తరువాత దీనిని వినియోగ ఛార్జీలుగా పిలుస్తున్నారు) టీఎస్ఆర్టీసీకి పంపాలి. ఇందులో 50 శాతం రవాణా శాఖ తనవాటాగా పొందుతుంది.

హెచ్ఎస్ఆర్పీ రికార్డుల ప్రకారం, 2022 జూలై నాటికి, 2019 ఏప్రిల్ నుండి 2022 జూలై వ్యవధికి సంబంధించి టీఎస్ఆర్టీసీకి వినియోగ ఛార్జీల రూపంలో లింక్ ఆటోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ₹78.20 లక్షలు రావలసిఉంది. ఇందులో రవాణా శాఖ వాటా ₹39.10 లక్షలు (₹78.20 లక్షలలో 50 శాతం).

ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరక్టర్ ను సంప్రదించామని, సమాధానం కోసం ఎదురు చూస్తున్నట్లుగా డిపార్ట్మెంట్ తెలిపింది. అలాగే, వినియోగ ఛార్జీల చెల్లింపుకోసం సీఎఫ్ఎస్టీలో ఒక ఏర్పాటు చేస్తామని తెలిపింది.

### *5.7.7.8* వాపసులు

టీఎస్ఎంవీటీ చట్టం, 1963 లోని సెక్షన్ 4(1)(బిబి) ప్రకారం, మొత్తం పన్ను చెల్లించినపుడు, యాజమాన్య బదిలీ లేదా చిరునామా మార్పు కారణంగా ఇతర రాష్ట్రానికి మారిన కేసులో పన్ను వాపసును అనుమతిస్తారు. ఇంతేకాక, ప్రభుత్వ ఉత్తర్వుల[44] ప్రకారం, చట్టంలోని నిబంధనల కింద వాహనాలకు మొత్తం పన్ను లేదా జీవితకాలం పన్ను చెల్లించినపుడు, అదే తరగతి చెందిన కొత్త వాహనానికి వర్తించే పన్నులో ఎనిమిది శాతం ప్రతి ఆర్థిక సంవత్సరానికి లేదా వాహనం రాష్ట్రంలో ఉన్న వ్యవధి ప్రకారం మినహాయించిన తరువాత ఉన్న పన్ను మొత్తాన్ని వాపసుగా లైసెన్సింగ్ అధికారి చెల్లించాలి. మచ్చుకు తనిఖీ చేసిన కార్యాలయాల్లోని రికార్డులను పరిశీలించినపుడు ఈ కింది విషయాలు తెలిసాయి:

**i.** జేటీసీ, ఖైరతాబాద్ లో, మరమ్మత్తులు చేయలేని విధంగా ప్రమాదంలో దెబ్బతిన్న రెండు వాహనాలకు సంబంధించి, పైన తెలిపిన ఉత్తర్వులను ఉదహరిస్తూ ₹3.24 లక్షలను వాపసు చేసారు. వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి:

---
[42] మెమో నెం.15496/టీఆర్.1/2001, 2013 ఏప్రిల్ 22 ప్రకారం.
[43] జీ.ఓ.ఎంఎస్.నెం 110 రవాణా, రహదారులు & భవనాలు (టీఆర్-I) శాఖ, తేది 2013 డిసెంబరు 2.
[44] జీ.ఓ.ఎంఎస్.నెం.441, (టీఆర్-II), తేది1987 ఏప్రిల్ 28.

పట్టిక 5.7: దెబ్బతిన్న వాహనాలకు వాపసులు

| క్రమ సంఖ్య | వాహనం సంఖ్య | రిజిస్ట్రేషన్ /తాత్కాలిక రిజిస్ట్రేషన్ తేది | ప్రమాదం రిజిస్ట్రేషన్ రద్దు చేసిన తేది | చెల్లించిన లైఫ్ టాక్స్ మొత్తం | వాపసు చేసిన లైఫ్ టాక్స్ మొత్తం | టీబీఆర్ నెం/తేది |
|---|---|---|---|---|---|---|
| 1 | టీఎస్09 ఈపీ9720 | 10.10.2016 | 10.10.2017 | 1,73,460 | 1,45,700 | 2019000007 02.05.2019 |
| 2 | టీఎస్09బీకేటీఆర్7585 | 17.02.2018 | 06.03.2018 | 1,78,640 | 1,78,640 | 2019000002 30.04.2019 |

ఐతే, చట్టంలోని నిబంధనలు లేదా ప్రభుత్వ ఉత్తర్యులలో మరమ్మత్తులకు వీలులేని విధంగా దెబ్బతిన్న వాహనాలపై చెల్లించిన మొత్తం పన్ను వాపసుకు అవకాశం లేదు. ఐతే, మోటారుకార్లను అద్దెకార్లుగా మార్చిన వాటికి సంబంధించి యాజమాన్య బదిలీ లేదా చిరునామా మార్పు కారణంగా ఇతర రాష్ట్రానికి మోటారు వాహనాలు మారినప్పుడు మాత్రమే ఇది వర్తిస్తుంది. అమలులో ఉన్న నిబంధనలను ఉల్లంఘిస్తూ అర్హత లేని కేసుల్లో వాపసులను మంజూరు చేయడాన్ని ఇది సూచిస్తుంది.

**ii.** వాపసు దస్త్రాలను మచ్చుకు తనిఖీ చేసినపుడు, అదే తరగతికి చెందిన కొత్త వాహనానికి వర్తించే పన్నులో ఎనిమిది శాతం ప్రతి ఆర్థిక సంవత్సరం లేదా వాహనం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వ్యవధి ప్రకారం మినహాయించాలనే నిబంధనను కూడా వర్తింప చేయలేదని కూడా తెలిపింది. దీని ఫలితంగా తొమ్మిది వాహనాలపై ₹1.87 లక్షల మొత్తాన్ని ఎక్కువ వాపసు చేసారు.

అన్ని వాపసు కేసులను మాన్యువల్‌గానే పరిష్కరిస్తున్నారు. దీనివల్ల లెక్కింపు దోషాలకు అవకాశమేర్పడుతుంది. వీటిని సీఎఫ్ఎస్‌టీ ఆటోమేషన్ ద్వారా నివారించవచ్చు.

లోపాలను నివారించడానికి లైఫ్ టాక్స్ వాపసు విధానాన్ని సీఎఫ్ఎస్‌టీ ఆటోమేట్ చేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

*సిఫారసు 17:*

*వాపసు క్లెయింల ఖచ్చితమైన లెక్కింపును నిర్ధారించుకోవడం కోసం వాపసు కేసులను ఆన్‌లైన్‌లో రూపొందించేందుకు సీఎఫ్ఎస్‌టీలో ఏర్పాటు చేయవచ్చు.*

### *5.7.7.9 పోలీసు శాఖతో సీఎఫ్ఎస్.టీ ఏకీకరణ వాలినంతగా లేకపోవడం*

మోటారు వాహనాల చట్టం, 1988 లోని సెక్షన్ 200, 2011 ఆగస్టులో జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్యుల[45] ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖలో యూనిఫార్మ్ లో ఉన్న అధికారులు, మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీలలో ప్రత్యేకంగా ఉన్న ట్రాఫిక్ పోలీసు స్టేషన్లకు చెందిన పోలీసు ఇన్స్పెక్టర్లు, పోలీసు సబ్-ఇన్స్పెక్టర్లు (ట్రాఫిక్), ఇతర ప్రాంతాలలోని పోలీసు ఇన్స్పెక్టర్లుకు ఎంవీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింది నేరాలకు జరిమానా విధించేందుకు అధికారమిచ్చారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 86, 200 కింద పోలీసు అధికారులు వసూలు చేసిన జరిమానా మొత్తాన్ని చలాను రూపంలో పద్దు **"0041** వాహనాలపై పన్నులు; (101) మోటారు వాహనాల చట్టం కింద ఆదాయాలు-భారత మోటారు వాహనాల చట్టం కింద ఆదాయాలు-ఎస్‌ఎచ్(03)-జరిమానా రుసుము**"** కు ఖజానాలో జమ చేయాలి.

పోలీసు అధికారులు నమోదు చేసిన నేరాలు, వసూలు చేసిన జరిమానా రుసుముల వివరాలు సీఎఫ్ఎస్‌టీలో అందుబాటులో లేవని ఆడిట్ గమనించింది. పోలీసు శాఖ వసూలు చేసిన వాటిని నేరుగా ప్రభుత్వ పద్దుకు (రవాణా శాఖ) జమచేస్తున్నట్లుగా డిపార్టమెంట్ తెలిపింది.

[45] జీ.ఓ.ఎంఎస్.నెం.108 రవాణా, రహదారులు & భవనాలు (టీఆర్.I) శాఖ, తేది 2011 ఆగష్టు 18.

వాహనాలు, లైసెన్స్‌దారులపై పోలీసు శాఖ నమోదు చేసిన నేరాల వివరాలు అందుబాటులో లేకపోవడంవల్ల, లైసెన్స్ కలిగి ఉన్నవారిపై జరిమానా పాయింట్లను విధించేందుకు, వాహనదారు చేసే అనేక నేరాలను రవాణా శాఖ పర్యవేక్షించ లేకపోతుంది. ఇంతేకాక పోలీసు శాఖ వసులు చేయవలసిన, వసూలు చేసిన, జమ చేసిన జరిమానా రుసుములను రవాణా శాఖ గుర్తించలేకపోయింది.

*సిఫారసు 18:*

***వాహనాలకు సంబంధించిన అనేక నేరాలు, ఆదాయం వసూళ్ళపై నియంత్రణ కోసం పోలీసు అధికారులు నమోదు చేసే నేరాలు, వసూలు చేసిన జరిమానా రుసుముల వివరాలను గ్రహించడం/పొందడంలో పోలీసు శాఖతో తగినంత సమన్వయం కోసం సీఎఫ్ఎస్ టీలో ఏర్పాటు చేయవచ్చు.***

ఈ విషయాన్ని పోలీసు శాఖ దృష్టికి తీసుకుని వెళతామని, జరిమానా రుసుము వసూళ్ళుతో పాటు వారు నమోదు చేసిన కేసుల వివరాలను సేకరించేందుకు సీఎఫ్ఎస్‌టీలో సదుపాయం కల్పిస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

### *5.7.7.10* సీఎఫ్ఎస్‌టీలో ఉన్న పన్ను బకాయి జాబితాలు, వసులు చేయవలసిన పన్ను బకాయిల నివేదికలు సరిపోలకపోవడం

టీఎస్ ఎంవీటీ చట్టం, 1963 లోని సెక్షన్ 3 కింద ప్రభుత్వం సమయానుసారం జారీచేసే నోటిఫికేషన్ల ప్రకారం, రవాణా వాహనాలపై సీట్ల సామర్థ్యం/బరువు నింపిన/ఖాళీగా ఉన్నదాని ఆధారంగా అందులో పేర్కొన్న రేట్ల ప్రకారం పన్ను విధించాలి.

నమూనాగా తీసుకున్న యూనిట్ కార్యాలయాల తనిఖీ, సీఎఫ్ఎస్‌టీ పోర్టల్ లోని 2022 మార్చి 31 తో అంతమయ్యే అన్ని త్రైమాసికాలకు సంబంధించి పన్నులు చెల్లించని వాహనాల జాబితా, సంబంధిత కార్యాలయానికి చెందిన డీసీబీ నివేదికలను పరిశీలించినపుడు, త్రైమాసిక పన్ను చెల్లింపు బకాయిలు ఉన్న వాహనాల సంఖ్యల మధ్య వ్యత్యాసం ఉన్నట్లుగా తెలిసింది. ఐదు యూనిట్ కార్యాలయాల్లో[46], 2022 మార్చి 31 తో ముగిసే సంవత్సరం డీసీబీ నివేదికలలో 'డిమాండు వసూలు చేయని' వాహనాల సంఖ్యను 67,946 గా చూపగా, 'చెల్లించని పన్ను' నివేదికలో వాహనాల సంఖ్యను 85,267 గా చూపారు. దీని ఫలితంగా 17,321 వాహనాల విషయంలో వసూలు చేయవలసిన బకాయిల డిమాండును తక్కువగా చూపారు. ఇదేవిధంగా, మరో ఐదు యూనిట్ కార్యాలయాల్లో[47], 2022 మార్చి 31 తో ముగిసే సంవత్సరం డిమాండు, వసూలు, నిల్వ మొత్తం నివేదికలలో 'డిమాండు వసూలు చేయని' వాహనాల సంఖ్యను 83,607 గా చూపారు. ఐతే, 'చెల్లించని పన్ను' నివేదికలో వాహనాల సంఖ్యను 45,246 గా చూపారు. దీని ఫలితంగా, 38,361 వాహనాల విషయంలో వసూలు చేయవలసిన బకాయిల డిమాండును ఎక్కువగా చూపారు. ఈ విషయాన్ని రవాణా కమీషనరు దృష్టికి తీసుకొనివెళతామని అన్ని యూనిట్ కార్యాలయాలు తెలిపాయి.

గుర్తించిన అన్ని యూనిట్ కార్యాలయాలతో ఈ విషయం చర్చించి, సరైన డీసీబీని గుర్తించడానికి డీసీబీ, చెల్లించని రిపోర్టులను రీకన్సైల్ చేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

*సిఫారసు 19:*

***నివేదిక ఒకే విధంగా ఉండడం కోసం, డిపార్టమెంట్ సీఎఫ్ఎస్‌టీలోని డిమాండు, వసూలు, నిల్వ మొత్తాలను, చెల్లించని పన్ను నివేదికలతో రీకన్సైలేషన్ చేపట్టవచ్చు.***

[46] హైదరాబాదు కేంద్ర మండలం జేటీసీ, డీటీఓ, డీటీఓ ఆదిలాబాద్, హనుమకొండ, మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి.

[47] డీటీఓ కరీంనగర్, కామారెడ్డి, నిజామాబాద్, వనపర్తి, వికారాబాద్.

### 5.7.8 అంతర్గత నియంత్రణలు

#### *5.7.8.1 నగదు పుస్తకం నిర్వహించకపోవడం*

తెలంగాణ ఖజానా నియమావళి-10 లోని ఉప నియమం 3 ప్రకారం, ప్రతి డీడీవో ఫారం నెం.5 లో నగదు పుస్తకం నిర్వహించాలి. నగదు పుస్తకం సమర్పించమని కోరినప్పుడు, అన్ని లావాదేవీలను బ్యాంకు ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు, సీఎఫ్ఎస్‌టీ ప్రతి రోజు నగదు పుస్తకం నివేదికలు తయారు చేస్తున్నట్లు నమూనాగా తీసుకున్న అన్ని యూనిట్ కార్యాలయాలు తెలిపాయి. ఐతే, నగదు పుస్తకాన్ని మాన్యువల్‌గా నిర్వహించడం లేదని తెలిపారు. సీఎఫ్ఎస్‌టీ తయారుచేసే నివేదికలు నిర్దేశించిన నమూనాలో లేకపోవడం వల్ల సమాధానం అంగీకారయోగ్యంగా లేదు. జమలు, ప్రారంభ నిల్వ, ముగింపు నిల్వ వివరాలు సీఎఫ్ఎస్‌టీలో ఉన్న నగదు పుస్తకంలో అందుబాటులో లేవు. అందుకున్న అన్ని నగదు, డిమాండు డ్రాఫ్ట్ ల వివరాలు వాటి జమలు నగదు పుస్తకంలో నమోదు చేయాలి. ఈ వివరాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ పద్దుల్లోకి నగదు, డిమాండు డ్రాఫ్ట్ లను తీసుకున్నట్లుగా డిపార్ట్‌మెంట్ పర్యవేక్షించలేకపోతుంది. ఫారమ్ నెం.5 ప్రకారం సీఎఫ్ఎస్‌టీలో తగిన విధంగా నివేదికలు రూపొందిస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

#### *5.7.8.2 రీకన్సైలేషన్ అంశాలు*

పౌరులకు సేవలు అందించడం కోసం, ఆర్‌టీఏ అధికారులు, నగదు/డిమాండు డ్రాఫ్ట్‌ల రూపంలో రుసుములు, పన్నులు, సేవా రుసుములు అందుకోవడం కోసం మీసేవా[48] కేంద్రాల సదుపాయం కల్పించారు. ప్రభుత్వ ఖాతాలో జమచేయడం కోసం మీసేవా కేంద్రాలు వసూలు చేసిన మొత్తాలను వెంటనే అంటే నాలుగు నుండి ఆరు రోజుల్లో సంబంధిత ఆర్‌టీఏకు పంపాలి. జిల్లాల్లోని నమూనాగా తీసుకున్న యూనిట్ కార్యాలయాల లోకల్ ఆడిట్ లో ఈ కింది విషయాలు తెలిసాయి:

#### ఎ. *మీసేవ ద్వారా ఆలస్యంగా జమ చేయడం*

'డిమాండు డ్రాఫ్ట్ ల ఎంట్రి రిపోర్టును[49]' తనిఖీ చేసినపుడు, మీసేవ అధికారులు చెల్లింపుదారుల నుండి వసూలు చేసిన ఆదాయాన్ని సంబంధిత ఆర్ టీఏకు వెంటనే జమ చేయడం లేదని తెలిసింది. రెండు వారాల నుండి మూడు నెలల ఆలస్యంతో లావాదేవీల మొత్తాలను ఒకేసారి జమచేస్తున్నారు. 2019 ఏప్రిల్ నుండి 2022 మార్చి మధ్య కాలంలో 1,980 కేసుల్లో ₹194.54 కోట్ల మొత్తం జమచేయడంలో మీసేవ ఆలస్యం చేసింది. ఈ విషయాన్ని మీసేవ దృష్టికి తీసుకువచ్చి, మీసేవ వసూళ్ళ చెల్లింపుల్లో జాప్యం నివారిస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

#### బి. *మీసేవ రీకన్సైలేషన్*

i. మీసేవ రీకన్సైలేషన్‌పై నివేదికలను సీఎఫ్ఎస్‌టీలో తయారు చేసే ఏర్పాటు ఉన్నప్పటికీ, నమూనాగా తీసుకున్న యూనిట్ కార్యాలయాల్లో (జేటీసీ, సెంట్రల్ జోన్ లో తప్పించి) నివేదికలు తయారు చేయడం లేదు. ఐతే రవాణా కమీషనరు నుండి పొందిన సూక్ష్మ సమాచారాన్ని విశ్లేషించినపుడు, మీసేవ కౌంటర్లలో వసూలు చేసినవాటికి, ప్రభుత్వ ఖాతాలో జమచేయడం కోసం సంబంధిత డిటీఓ కార్యాలయాలకు సమర్పించిన డిమాండు డ్రాఫ్ట్ ల మధ్య వ్యత్యాసం ఉన్నట్లుగా తెలిపింది.

ii. జేటీసీ, హైదరాబాదు సెంట్రల్ జోన్ కార్యాలయాన్ని తనిఖీ చేసినపుడు, ఈ కింది విషయాలు తెలిసాయి.

   i. మొత్తం రాష్ట్ర ఆన్ లైన్ వసూళ్ళు, జంట నగరాల్లోని (మొత్తం ఐదు జోన్లతో సహా) కార్యాలయాలు, రంగారెడ్డి జిల్లా, వికారాబాద్, పరిగిలలో ఉన్న జిల్లా/యూనిట్ కార్యాలయాల మీసేవ వసూళ్ళను సైబర్ ట్రెజరీలో జమ చేస్తున్నారు.

---

[48] మీసేవను గతంలో ఈ సేవ అని పిలిచేవారు, తెలంగాణ రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించి ప్రభుత్వ సేవలను అందించడానికి చేసిన ఒక మంచి పాలనా కార్యక్రమం.

[49] మీసేవ అధికారులు సంబంధిత జిల్లా రవాణా కార్యాలయానికి సమర్పించిన డిమాండ్ డ్రాఫ్ట్ లపై సీఎఫ్ఎస్‌టీ రూపొందించిన నివేదిక.

ii. 2019-20, 2020-21 సంవత్సరాల రీకన్సైలేషన్ నివేదికలను మాత్రమే తయారు చేసారు. 2021-22 నివేదికలు సీఎఫ్ఎస్‌టీలో అందుబాటులో లేవు.

iii. 2019-20, 2020-21 మీసేవ రీకన్సైలేషన్ నివేదిక ప్రకారం, ₹33.60 లక్షలు, 1,061 లావాదేవీలకు సంబంధించి డిపార్ట్‌మెంట్, మీసేవ అంకెలమధ్య వ్యత్యాసం ఉంది.

iii. ఈఎస్ డీ(మీసేవ) నివేదికలు, సైబర్ ట్రెజరీ అంకెల్లో చూపిన వసూళ్ళ మధ్య ఉన్న వ్యత్యాసాలను గుర్తించేందుకు సీఎఫ్ఎస్‌టీలో సరిచూసేందుకు ఉన్న ఏర్పాటు, గుర్తించిన వ్యత్యాసానికి సంబంధించిన రీకన్సైలేషన్ వివరాలు ఇంకా సమర్పించలేదు.

ఈ విషయాన్ని మీసేవతో సంప్రదించి సకాలంలో రీకన్సైలేషన్ చేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

### సి. *డీడీ చెల్లింపులను రీకన్సైలేషన్ చేయలేదు*

తెలంగాణ ఆర్థిక నియమావళి (సంపుటం I) లోని ఆర్టికల్ **9** ప్రకారం, తప్పు వర్గీకరణ, అవాస్తవిక చలాన్లు ఏవైనా ఉంటే వాటిని గుర్తించడం కోసం ప్రతి నెలా డిపార్టమెంట్ వసూళ్ళను ట్రెజరీ వసూళ్ళతో సరిచూసుకోవాలి. రీకన్సైలేషన్ ధ్రువపత్రాన్ని ట్రెజరీ ఆధికారి నుండి పొందాలి. డిమాండు డ్రాఫ్ట్ ల ద్వారా జమచేసిన రుసుములు, పన్నుల చెల్లింపులకు సంబంధించి అన్ని చలాన్లను ఏకీకృత చలాన్ల రిజిస్టరులో నమోదు చేసి దాని నుండి ప్రతి నెల రీకన్సైలేషన్ చేపట్టాలి.

రవాణా కమీషనరు కార్యాలయం, నమూనాగా తీసుకున్న యూనిట్ కార్యాలయాల్లోని సమాచారం, రికార్డులను తనిఖీ చేసినపుడు, డీడీల ద్వారా వసూలు చేసిన మొత్తాల రీకన్సైలేషన్ ను ట్రెజరీ అంకెలతో జరపలేదని తెలిసింది. ఫలితంగాపైన తెలిపిన నిబంధనలను పాటించడం లేదు.

*సిఫారసు 20:*

***మీసేవ సంస్థ, వసూళ్ళను కాలానుగుణంగా ప్రభుత్వ ఖాతాలో జమచేయడాన్ని నిర్ధారించుకునేందుకు గట్టి చర్యలు చేపట్టడంతో పాటు లెక్కల రీకన్సైలేషన్ చేయవచ్చు.***

డిపార్ట్‌మెంట్ ఈ పరిశీలనను అంగీకరించి, ప్రభుత్వ ఖాతాలోకి వసూళ్ళ చెల్లింపులు జరిగేలా చర్యలు చేపట్టి రీకన్సైలేషన్ చేస్తామని తెలిపింది.

### *5.7.8.3 తగినన్ని డ్రైవింగ్ ట్రాక్ మౌలిక సదుపాయాలు లేకపోవడం*

కేంద్ర మోటారు వాహనాల నియమావళి 1989 లోని నియమం 15 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అధికారం పొందిన లైసెన్స్ జారీచేసే ఆధికారి లేదా అటువంటి ఇతర వ్యక్తి, సెక్షన్ 9 లోని సబ్-సెక్షన్(3) లో తెలిపిన విధంగా దరఖాస్తులో కోరిన రకం వాహనంలో డ్రైవింగ్ సామర్థ్య పరీక్ష నిర్వహించాలి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం (మునుపటి) 2008, 2012 సంవత్సరాల మధ్య శాస్త్రీయ పద్దతిలో డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ లతో కూడిన కార్యాలయ భవనాల నిర్మాణం కోసం నిధులను అందించారు.

ఐతే, డ్రైవింగ్ ట్రాక్ లేఅవుట్ లను రూపొందించడం లేదా అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం వద్ద ఎటువంటి విధానం లేదా మార్గదర్శకాలు లేవు. డ్రైవింగ్ టెస్ట్ ల నిర్వహణ కోసం డ్రైవింగ్ ట్రాక్ లేఅవుట్ కు[50] సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు, రవాణా కమీషనరు సర్క్యులర్ ఉత్తర్వుల ద్వారా నిర్దేశించిన ప్రమాణాలు/ప్రత్యేక లక్షణాలు అందుబాటులో లేవు. సీఎఫ్ఎస్‌టీ కూడా డ్రైవింగ్ ట్రాక్‌ల వివరాలు, ప్రత్యేక లక్షణాల డేటాబేస్ ను నిర్వహించడం లేదు. డ్రైవింగ్ సామర్థ్య పరీక్ష నిర్వహించడం కోసం రాష్ట్రంలో డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ లను అభివృద్ధి చేయడం కోసం ఒకే విధమైన పద్దతిని పాటించడం లేదు. ఉదాహరణకు, హైదరాబాద్‌లో, ఆ చుట్టు పక్కల ఉన్న యూనిట్

[50] "8" మరియు "H" ట్రాక్‌ల ప్రత్యేక లక్షణాలతో పాటు పొడవు/వెడల్పు/ధోరణి/ఎత్తులతో కూడిన రహదారి లక్షణాలు.

కార్యాలయలల్లో (డీటీఓ హైదరాబాద్ సెంట్రల్ జోన్, డీటీఓ రంగారెడ్డి) డ్రైవింగ్ ట్రాక్ లను కంకర రోడ్లపై వేసారు. ఐతే, ఇతర జిల్లా కార్యాలయాలల్లో (డీటీఓ కామారెడ్డి, వికారాబాద్, వనపర్తి) ట్రాక్ లను కంకర కాని వేరే రోడ్లపై వేసారు. డీటీఓ, కరీంనగర్‌లో కంకర రోడ్డు ట్రాక్ వేసినప్పటికి దానిని ఉపయోగించడం లేదు. డ్రైవింగ్ పరీక్షలను పక్కనే ఉన్న కంకర కాని రోడ్డుపై నిర్వహిస్తున్నారు.

అన్ని యూనిట్ కార్యాలయాలలో సరైన, ఒకే విధమైన డ్రైవింగ్ ట్రాక్ లు లేకపోవడంవల్ల దరఖాస్తుదారుని డ్రైవింగ్ సామర్థ్యాన్ని తప్పుగా అంచనావేయడం, రహదారి భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. తగినన్ని డ్రైవింగ్ ట్రాక్ మౌలిక సదుపాయాలు లేని జిల్లా రవాణా కార్యాలయాలు/ప్రాంతీయ రవాణా కార్యాలయాలు/యూనిట్ కార్యాలయాలలొ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ లను ఏర్పాటు చేయడానికి, వాటిని ఒకే విధంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఐతే, డ్రైవింగ్ ట్రాక్ లేఅవుట్ ను వేయడానికి లేదా అభివృద్ధి చేయడానికి ఎలాంటి పాలసీ లేదా మార్గదర్శకాలను డిపార్ట్‌మెంట్ సమర్పించలేదు.

### *5.7.8.4 డ్రైవింగ్ స్కూళ్ళ సమాచారాన్ని నిర్వహించకపోవడం*

ఎంవీ చట్టం లోని సెక్షన్ 12 ప్రకారం, మోటారు వాహనాలను నడపడం, వాటికి సంబంధించిన విషయాలపై శిక్షణ ఇవ్వడం కోసం ఏర్పాటు చేసే స్కూళ్ళు లేదా సంస్థల (ఏ పేరుతో పిలిచినా) కు రాష్ట్ర ప్రభుత్వాలు లైసెన్సులు జారీచేయడం, నియంత్రించడం కోసం కేంద్ర ప్రభుత్వం నియమాలు రూపొందించ వచ్చు. సీఎంవీ నియమావళిలోని 24 నుండి 28 వరకు గల నియమాలలో డ్రైవింగ్ స్కూళ్ళ ఏర్పాటు, మంజూరు, పునరుద్ధరణ, లైసెన్స్ చెల్లుబాటు కాలం, సస్పెన్షన్, డ్రైవింగ్ లైసెన్స్ దారుడు గమనించవలసిన షరతులను నిర్దేశించారు.

డ్రైవింగ్ స్కుళ్ళ డేటాబేస్ ను సీఎఫ్ఎస్‌టీలో నిర్వహించడంలేదని ఆడిట్ గుర్తించింది. యూనిట్ కార్యాలయాల్లో, లైసెన్స్ మంజూరు, పునరుద్ధరణ, చెల్లుబాటు వ్యవధులకు చెందిన ప్రక్రియ/డాక్యుమెంటేషన్ అంతా మాన్యువల్ గానే నిర్వహిస్తున్నారు. ప్రయివేటు డ్రైవింగ్ స్కూళ్ళను పర్యవేక్షించడం కోసం మోడ్యూల్ ను అభివృద్ధి చేస్తామని డిపార్ట్‌మెంట్ తెలిపింది.

### 5.7.9 సారాంశం

2000 సంవత్సరంలో రవాణాశాఖలో పౌరులకు స్నేహపూర్వరక సేవల (సీఎఫ్ఎస్‌టీ) ను (2013లో స్థాయిని పెంచారు) పూర్తి స్థాయి కంప్యూటరీకరణ ద్వారా ప్రధానంగా సేవలు పొందడం కోసం, పౌరులకు ఆన్ లైన్ సౌలభ్యాన్ని కల్పించడం, డిపార్ట్‌మెంట్ అందించే సేవలలో సమర్థతను, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడం వంటి లక్ష్యాలతో ప్రారంభించారు.

సీఎఫ్ఎస్‌టీ తనిఖీలో, సమాచారాన్ని గ్రహించడంలో లోపాలు, సరిపోని నియంత్రణలు, రవాణాశాఖ అందించే సేవలకు సంబంధించి వ్యవస్థలో అంతర్నిర్మిత నిబంధనలు లేవని తెలిసింది. ఫలితంగా, లైఫ్ టాక్స్, త్రైమాసిక పన్ను తప్పు లెక్కింపులు, వాపసులు, వాహన యజమానులు ద్వైపాక్షిక పన్ను గ్రీన్ టాక్స్ చెల్లించకపోవడం, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రావాణా సంస్థ స్థూల ట్రాఫిక్ ఆదాయాలపై పన్ను చెల్లించకపోవడంవల్ల ఆదాయంపై ప్రభావం ఏర్పడింది, వాహనాల యోగ్యతా ధ్రువపత్రాలను పునరుద్ధరణ చేయకపోవడం, రవాణా వాహనాల వేగాన్ని పరిమితం చేసే పరికరాలను ఏర్పాటు చేయకపోవడం వంటి సంఘటనలను కూడా గుర్తించడమైంది. ఇవి మోటారు వాహన ఇన్‌స్పెక్టర్లు సమర్థవంతంగా పర్యవేక్షించకపోవడం, రహదారి భద్రతకు సంబంధించి మోటారు వాహనాల చట్టంలోని నిబంధనలను పాటించక పోవడాన్ని సూచిస్తాయి. రవాణేతర వాహనాల రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాల పునరుద్ధరణ సకాలంలో జరగలేదు. వాహన కాలుష్యానికి సంబంధించిన క్లిష్టమైన వివరాలను గ్రహించకుండానే వాహనాలకు ఫిట్ నెస్ ను మంజూరు చేసారు. సమాచారం గ్రహించడం, నియంత్రణలలో ఉన్నమొత్తం లోపాలు, మోటారు వాహనాల చట్టం, నియమావళిలోని నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడం, పాటించడం కోసం సీఎఫ్ఎస్‌టీలో అంతర్నిర్మిత నిబంధనలు లేకపోవడాన్ని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

ఆదాయంలో ఎక్కువ భాగం ఆన్‌లైన్‌లో మీసేవ ద్వారా వసూలౌతున్నప్పటికీ, యూనిట్ కార్యాలయాలలో రికన్సిలేషన్ నివేదికలు రూపొందకపోవడం, మీసేవ వసూళ్ళు, డిపార్ట్‌మెంట్ చెల్లింపుల మధ్య వ్యత్యాసాలు ఉండడంవల్ల, వసూళ్ళ రీకన్సిలేషన్ సమర్థవంతంగా లేదు. మీసేవా ఏజన్సీ, డిపార్ట్‌మెంట్‌ల మధ్య రెవెన్యూ వసూళ్ళను సకాలంలో రీకన్సిలేషన్ చేయకపోవడం వల్ల ఆర్థిక అవకతవకలు జరిగే ప్రమాదం ఉంది.

### 5.7.10 *సిఫారసులు*

- *వయస్సు, చిరునామా మొదలైన వాటిని పరిశీలించడం కోసం లైసెన్స్ జారీచేసే సమయంలో స్కాన్ చేసిన పత్ర సాక్ష్యాలను సీఎఫ్ఎస్‌టీలో అప్‌లోడ్ చేసే సదుపాయం కల్పించవచ్చు.*
- *రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం పునరుద్ధరణ కోసం వాహన యజమానులను ఆటోమేటిక్‌గా గుర్తు/అప్రమత్తం చేసేందుకు సీఎఫ్ఎస్‌టీలో ఏర్పాటు చేయవచ్చు. అలాగే, అటువంటి వాహనాలను గుర్తించేందుకు డిపార్ట్‌మెంట్‌ను కూడా అప్రమత్తం చేయవచ్చు.*
- *రాష్ట్రంలో ఉండడం 12 నెలలు పూర్తైన తరువాత తిరిగి కేటాయింపు కోసం వాహన యజమానులను అప్రమత్తం చేసి రుసుముల చెల్లింపు కోసం డిమాండును పంపే ఏర్పాటు సీఎఫ్ఎస్‌టీలో చేయవచ్చు.*
- *నకలీ ఎంట్రీలను నివారించడం, సమాచారంలోని సమగ్రతను నిర్ధారించుకునేందుకు, ఇంజను సంఖ్య, ఛాసిస్ సంఖ్యల ఎంట్రీలను ధ్రువీకరించుకోవాలి. దీనికోసం సీఎఫ్ఎస్‌టీలో తగినన్ని నియంత్రణలను ఏర్పాటు చేయవచ్చు.*
- *చెల్లించవలసిన పన్ను లెక్కింపులో మానవప్రమేయానికి ఆస్కారం ఏర్పడడం వల్ల, వాహనం బరువు సమాచారం గ్రహించడంలో అసమానతలను నివారించడం కోసం సీఎఫ్ఎస్‌టీ వ్యవస్థను శక్తివంతం చేయవచ్చు.*
- *రీకన్సిలియేషన్, సమీక్ష కోసం వాహనాల తరగతి, వాహనాలలో ఉపయోగించే ఇంధనాలకి సంబంధించిన సమాచారంలో అసమానతలు ఉంటే సీఎఫ్ఎస్‌టీలో అప్రమత్తం చేసే ఏర్పాటు చేయవచ్చు.*
- *వాహనం రిజిస్ట్రేషన్ సమయంలో మానవ ప్రమేయాన్ని నివారించడానికి, ఇంకా సరైన మొత్తంలో పన్ను వసూలు చేయడానికి దిగుమతి చేసుకున్న వాహనాల కస్టమ్స్ ఆమోదం వివరాలను గ్రహించడానికి సీఎఫ్ఎస్‌టీలో తగిన నియంత్రణలతో ఏర్పాటు చేయవచ్చు.*
- *యోగ్యతా ధ్రువపత్రం జారీలో మానవ ప్రమేయాన్ని నివారించడం కోసం తనిఖీ అధికారులు చేపట్టిన పరీక్షా ఫలితాలను నిర్దేశిత ఫార్మాట్ లో సీఎఫ్ఎస్‌టీలో గ్రహించేందుకు సదుపాయం కల్పించవచ్చు.*
- *రిజిస్ట్రేషన్ ధ్రువపత్రం చెల్లుబాటులో ఉన్న వాహనాలకు మాత్రమే యోగ్యతా ధ్రువపత్రం జారీచేసేందుకు సరిపోయినన్ని నియంత్రణలను సీఎఫ్ఎస్‌టీలో ఏర్పాటు చేయవచ్చు.*
- *అర్హత ఉన్న వాహనానికి ధృవపత్రాన్ని జారీ చేసేందుకు చేపట్టే యోగ్యతా పరీక్షల సమయంలో సరైన ఛార్జీల మీటర్ల సంఖ్యలు/తయారీదారు వివరాలు, రెట్రో-ఐడీ, విడుదలయ్యే పొగ, వెలువడే వాయువు స్వభావం/పరిమాణాలు వంటి వాటిని సీఎఫ్ఎస్‌టీలో గ్రహించడం కోసం ఏర్పాటు చేయవచ్చు*
- *లైఫ్ టాక్స్ మినహాయింపుల క్లెయింలలోని ఖచ్చితత్వాన్ని నిర్ధారించుకొనేందుకు ప్రభుత్వ వైద్య అధికారులు జారీచేసిన అంగవైకల్య ధ్రువపత్రాలను సీఎఫ్ఎస్‌టీ లో గ్రహించేందుకు ఏర్పటు చేయవచ్చు.*
- *త్రైమాసిక పన్ను బకాయిల కేసుల్లో నోటీసులు జారీచేయడం కోసం తనంతట తానే అప్రమత్తం చేసే ఏర్పాటు సీఎఫ్ఎస్‌టీలో చేయవచ్చు.*

- కౌంటరు సంతకం పర్మిట్ల గడువు ముగిసిపోయిన కేసుల్లో, వాహనాల అంతర్రాష్ట్ర కదలికలను, ద్వైపాక్షిక పన్ను, జరిమానాల వసూలు కోసం అప్రమత్తం చేసే ఏర్పాటు సీఎఫ్ఎస్టీలో చేయవచ్చు.
- గ్రీన్ టాక్స్ చెల్లింపు కోసం వాహన యజమానులకు నోటీసులు జారీచేయడం ద్వారా అప్రమత్తం (మెయిల్/ఎస్ఎంఎస్) చేసే ఏర్పాటు సీఎఫ్ఎస్టీలో చేయవచ్చు. హెచ్చరికలు/రిమైండర్ లు పంపడం కోసం వాహన యజమానులందరి ఫోన్ నెంబర్లు/మెయిల్ ఐడీలను గ్రహించడం/సవీకరించే విధంగా చూసుకోవచ్చు. ఇంతేకాక, వాహనాల తనిఖీ సమయంలో గ్రీన్ టాక్స్ వసూళ్ళ పై ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందికి లక్ష్యాలను నిర్దేశించవచ్చు.
- పన్ను బకాయిలను సమర్థవంతంగా పర్యవేక్షించడం కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రకటించే వాహన రాకపోకల స్థూల సంపాదన పై పన్నును లెక్కించేందుకు సీఎఫ్ఎస్టీలో ఏర్పాటు చేయవచ్చు. టీఎస్ఆర్టీసీ నుండి పన్ను బకాయిలు వసూలు చేసేందుకు సత్వర చర్య చేపట్టవచ్చు.
- వాహన తనిఖీ నివేదికల సమాచారంలోని అసమానతలను, తప్పుగా అపరాధ రుసుము విధింపును నివారించడం కోసం సీఎఫ్ఎస్టీలోని ధ్రువీకరణ నియంత్రణలను పటిష్టపరచవచ్చు.
- వాపసు క్లెయింల ఖచ్చితమైన లెక్కింపును నిర్ధారించుకోవడం కోసం వాపసు కేసులను ఆన్లైన్లో రూపొందించేందుకు సీఎఫ్ఎస్టీలో ఏర్పాటు చేయవచ్చు.
- వాహనాలకు సంబంధించిన అనేక నేరాలు, ఆదాయం వసూళ్ళపై నియంత్రణ కోసం పోలీసు అధికారులు నమోదు చేసే నేరాలు, వసూలు చేసిన జరిమానా రుసుముల వివరాలను గ్రహించడం/పొందడంలో పోలీసు శాఖతో తగినంత సమన్వయం కోసం సీఎఫ్ఎస్టీలో ఏర్పాటు చేయవచ్చు.
- నివేదిక ఒకే విధంగా ఉండడం కోసం, డిపార్ట్మెంట్ సీఎఫ్ఎస్టీలోని డిమాండు, వసూలు, నిల్వ మొత్తం, చెల్లించని పన్ను నివేదికల రీకన్సిలేషన్ చేపట్టవచ్చు.
- మీసేవ సంస్థ, వసూళ్ళను కాలానుగుణంగా ప్రభుత్వ ఖాతాలో జమచేయడాన్ని నిర్ధారించుకునేందుకు గట్టి చర్యలు చేపట్టడంతో పాటు లెక్కల రీకన్సిలేషన్ చేయవచ్చు.

# అధ్యాయం VI


## భూమి శిస్తు

పేజీలు 115 - 119

## 6.1 పన్నుల విధానం అమలు

రెవెన్యూ శాఖ పాలనా వ్యవహారాలు, ముఖ్య కార్యదర్శి (రెవెన్యూ) ఆధ్వర్యంలో జరుగుతాయి. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) రెవెన్యూ బోర్డు స్థాయీ ఉత్తర్వులు (బీఎస్‌వో), తెలంగాణ నీటి పన్ను చట్టం 1988, తెలంగాణ నీటి పారుదల, వినియోగం, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి చట్టం, 1984, తెలంగాణ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర అవసరాలకు మార్పిడి) చట్టం, 2006, (నాలా), వీటిని అనుసరించి జారీ చేసిన ఉత్తర్వుల అమలుకు భూ పరిపాలనా ప్రధాన కమీషనరు (సీసీఎల్ఏ) బాధ్యత వహిస్తారు. 33 జిల్లాలకు చెందిన కలెక్టర్లు, జిల్లా స్థాయిలో భూమి శిస్తు పాలనకు బాధ్యత వహిస్తారు. ఈ శాఖలో భూపరిపాలనా వ్యవహారాలను నిర్వర్తించే ముఖ్యమైన అధికారుల వివరాలను ఈ కింది పటంలో చూపడమైంది.

పటం - 6.1: పర్యవేక్షణ వ్యవస్థ




## 6.2 రాబడుల ధోరణి

2017-18 నుండి 2021-22 వరకు భూమి శిస్తు బడ్జెట్ అంచనాలకు ప్రతిగా వసూలైన వాస్తవ రాబడుల, వివరాలు కింది పట్టికలో చూపడమైంది.

పట్టిక 6.1: భూమి శిస్తు నుండి రాబడులు

(₹కోట్లలో)

| సంవత్సరం | బడ్జెట్ అంచనాలు | వాస్తవ రాబడులు | వ్యత్యాసం అధికం (+) / లోటు (-) | వ్యత్యాసం శాతం |
|---|---|---|---|---|
| 2017-18 | 152.00 | 110.93 | (-) 41.07 | (-)27.02 |
| 2018-19 | 134.38 | 136.22 | (+) 1.84 | 1.37 |
| 2019-20 | 141.19 | 201.16 | (+) 59.97 | 42.47 |
| 2020-21 | 181.36 | 53.22 | (-)128.14 | (-)70.66 |
| 2021-22 | 165.03 | 0.90[1] | (-)164.13 | (-)99.45 |

మూలం: ఆర్థిక పద్దులు

[1] ఆర్థిక పద్దుల ప్రకారం 2021-22 సంవత్సరానికి వాస్తవ రాబడులు ₹0.90 కోట్లు. ఐతే, ధరణి (ఒక ఏకీకృత భూమి రికార్డుల నిర్వహణ వ్యవస్థ) పోర్టల్‌ను ప్రవేశపెట్టిన (2020 నవంబరు) తరువాత, నాలా వసూళ్ళను పద్దు 0030-02-103-01 (దస్తావేజులపై స్టాంపు డ్యూటీ) కింద నమోదు చేస్తున్నట్లుగా 2023 ఫిబ్రవరిలో డిపార్ట్‌మెంట్ తెలిపింది. ప్రత్యేకంగా నాలా కింద జమ చేసిన వాటి వివరాలును ఆడిట్ కోరినప్పటికీ డిపార్ట్‌మెంట్ సమర్పించ లేదు.

పైన చూపిన విధంగా, 2017-18, 2018-19 సంవత్సరాలలో వ్యత్యాసం శాతం తగ్గినా, 2019-20 నుండి 2021-22 సంవత్సరాలలో బడ్జెట్ అంచనాలు మరియు వాస్తవ రాబడుల మధ్య భారీ అంతరం వల్ల వ్యత్యాసం ఇంకా పెరిగింది. ఐతే ముందు పేజీలోని ఫుట్‌నోట్ లో చూపిన కారణల వల్ల గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో వాస్తవ రాబడులలో భారీ తగ్గుదల కనిపించింది.

## 6.3 తనిఖీ ప్రభావం

గడచిన ఐదు సంవత్సరాలలో, 329 యూనిట్ కార్యాలయాలలో, ₹138.93 కోట్ల రెవెన్యూ ప్రభావం ఉన్న క్రమబద్ధీకరణ రుసుము అసలు విధించకపోవడం / తక్కువగా విధించడం, క్రమబద్ధీకరణ రుసుము అసలు వసూలు కాకపోవడం, తక్కువగా వసూలవడం, మార్పిడి పన్ను అసలు వసూలు చేయకపోవడం, తక్కువగా వసూలు చేయడం వడ్డీ అసలు విధించకపోవడం, తక్కువగా విధించడం వంటి వాటిని తనిఖీ నివేదికల ద్వారా ఆడిట్ తెలియజేసింది. వీటిలో, 2017-18లో ₹117.40 కోట్లు, 2019-21 లో ₹0.09 కోట్ల విలువ కలిగిన అభ్యంతరాలను డిపార్ట్‌మెంట్ అంగీకరించింది.

## 6.4 ఆడిట్ ఫలితాలు

సంబంధిత చట్టాలు, నియమ నిబంధనల గ్రంథాలు, కరదీపికలకు అనుగుణంగా ఫీజులు విధించడం, వసూలు చేయడం, లెక్కల్లోకి తీసుకున్నట్లుగా రూఢీ చేసుకోవడం, ప్రభుత్వ ప్రయోజనాలు కాపాడుతున్నట్లుగా రూఢీ చేసుకోవడం కోసం 2021-22లో, 24 రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, (68 రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలకు గాను), 52 తహశీల్దారు కార్యాలయాల్లో (585 తహశీల్దారు కార్యాలయాలకు గాను) సంబంధిత రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడం ద్వారా భూమి శిస్తు రాబడుల తనిఖీ నిర్వహించడమైంది.

వివిధ కారణాలవల్ల చట్టాలు, నియమాల్లోని నిబంధనలను అతిక్రమించడం, పాటించకపోవడానికి సంబంధించి ₹1.97 కోట్ల ప్రభావం ఉన్న 94 కేసులను ఆడిట్ గుర్తించింది. వివరాలు పట్టిక 6.2 లో చూపడమైంది.

**పట్టిక 6.2: రెవెన్యూ రాబడులపై ఆడిట్ పరిశీలనల వర్గీకరణ**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య. | ఆడిట్ పరిశీలనల వర్గీకరణ | ఆడిట్ పరిశీలనల సంఖ్య | మొత్తము |
|---|---|---|---|
| 1 | మార్పిడి పన్ను/జరిమానా తక్కువగా విధించడం, అసలు విధించకపోవడం | 33 | 0.41 |
| 2 | పట్టణ భూ పరిమితి/ప్రభుత్వ భూములపై క్రమ బద్ధీకరణ ఫీజు తక్కువగా విధించడం/తప్పుగా మినహాయించడం | 14 | 1.04 |
| 3 | డాక్యుమెంట్లులో పరివర్తన ఛార్జీలు తక్కువగా వసూలు చేయడం/అసలు వసూలు చేయకపోవడం. | 38 | 0.47 |
| 4 | సాధారణ పవరు పట్టా, బహుమతి, అమ్మకం దస్తావేజులపై సుంకాలు/ఫీజులు తక్కువగా విధించడం | 6 | 0.03 |
| 5 | ఇతరాలు | 3 | 0.02 |
| | **మొత్తం** | **94** | **1.97** |

ఈ సంవత్సరము భూమి శిస్తు కింద ఆడిట్ పరిశీలనలు స్థూలంగా ఐదు రకాలుగా ఉన్నాయి. ఇవే రకమైన అవకతవకలు, తప్పులు / లోపాలు మచ్చుకు తనిఖీ చేయని ఇతర కార్యాలయాల్లోనూ ఉండవచ్చు. అందువల్ల చట్టాలు, నియమాల్లోని నిబంధనలకు అనుగుణంగా పన్నులు విధించి వసూలు చేసారని నిర్ధారించుకొనేందుకు అన్ని కార్యాలయాల తనిఖీని డిపార్ట్‌మెంట్ చేపట్టవలసి ఉంది.

చట్టాలు, నియమాల్లోని నిబంధనలను పాటించకపోవడానికి సంబంధించి ₹3.42 కోట్ల విలువ ఉన్న 25 కేసులను[2], తదుపరి పేరాల్లో చర్చించడమైంది.

## 6.5 నివాస యూనిట్లతో కూడిన ప్రభుత్వ భూమి పై క్రమబద్ధీకరణ రుసుము తక్కువగా విధించడం

అభ్యంతరం లేని ప్రభుత్వ భూములను / మిగులు భూములను బదిలీ చేసే ఉద్దేశంతో (పట్టణ భూ పరిమితి చట్టం కింద), భూమి ఆక్రమణలో ఉన్న వారికి నివాస గృహాలు, శాశ్వత నిర్మాణాలను అందించడం కోసం, చెల్లింపు పద్ధతిలో 'క్రమబద్ధీకరణ' పథకాన్ని ప్రవేశపెట్టారు[3].

చెల్లించవలసిన క్రమబద్ధీకరణ రుసుముల రేట్లను (i) భూమి స్వాధీన స్వభావం (నివాస లేక నివాసేతర) (ii) ఆక్రమణదారుల అధీనంలో ఉన్న భూమి విస్తీర్ణం[4] ఆధారంగా నిర్ణయించారు.

భూమి శిస్తు రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2020 డిసెంబరు – 2022 మార్చి మధ్య), ఐదు తహశీల్దారు కార్యాలయాలకు చెందిన 16 కేసులలో[5] భూమి స్వాధీన స్వభావాన్ని వర్గీకరించడం, భూమి మార్కెట్ విలువను తప్పుగా తీసుకోవడంవల్ల, క్రమబద్ధీకరణ రుసుమును తక్కువగా విధించినట్లుగా తెలిసింది.

దీని ఫలితంగా ₹3.22 కోట్ల[6] మేర క్రమబద్ధీకరణ రుసుము తక్కువగా విధించారు. సమాధానం అందచేస్తామని తహశీల్దారులు తెలిపారు.

ఈ విషయాన్ని 2022 డిసెంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది; సమాధానం అందలేదు.

---

2 25 కేసులకు గానూ, 2021-22 సంవత్సరానికి సంబంధించి 16 కేసులు (0.74 కోట్లు), 2021-22 కన్నా ముందరివి తొమ్మిది కేసులు (2.68 కోట్లు)

3 జీ.ఓ.ఎంఎస్.నెం.59 రెవెన్యూ (అసైన్‌మెంట్-I) శాఖ, తేది:2014 డిసెంబరు 30, జీ.ఓ.ఎంఎస్.నెం.12 రెవెన్యూ (అసైన్ మెంట్-1) శాఖ, తేది: 2015 జనవరి 30.

4

| విస్తీర్ణం | చదరపు గజానికి ₹ |
|---|---|
| 250 చ.గ వరకు | 2014 జూన్ 02 నాటి ప్రాథమిక విలువలో 25 శాతం. |
| 500 చ.గ వరకు | 2014 జూన్ 02 నాటి ప్రాథమిక విలువలో 50 శాతం. |
| 500 చ.గపైన | 2014 జూన్ 02 నాటి ప్రాథమిక విలువలో 75 శాతం. |
| నివాసేతర ఆస్తులు | విస్తీర్ణంతో సంబంధం లేకుండా 2014 జూన్ 02 నాటి ప్రాథమిక విలువ |

5 స్వాధీనం తప్పుడు వర్గీకరణ – నివాసం లేదా వాణిజ్య - ఎనిమిది కేసులు; మార్కెట్ విలువను తప్పుగా తీసుకోవడం – ఎనిమిది కేసులు.

6 అంబరుపేట, గోల్కొండ, కరీంనగర్, నాంపల్లి, షేక్‌పేట.

## 6.6 పట్టణ భూపరిమితి భూముల క్రమబద్ధీకరణపై క్రమబద్ధీకరణ రుసుమును తక్కువగా వసూలు చేయడం

పట్టణ భూపరిమితి (యూఎల్సీ) చట్టం[7] కింద ప్రభుత్వం వద్ద ఉన్న అదనపు భూములను, ఆ భూములు ఆక్రమించిన వారికి చెల్లింపు పద్ధతిలో క్రమబద్ధీకరించడం కోసం ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది[8]. ఆక్రమణదారుల వద్ద ఉన్న భూమి విస్తీర్ణం ఆధారంగా, చెల్లించవలసిన క్రమబద్ధీకరణ రుసుము రేటు[9] ఉంటుంది. ఈ క్రమబద్ధీకరణ రుసుమును మూడు వాయిదాలలో[10] చెల్లించాలి. నోటీసు అందుకొన్న తేదినుండి మూడు నెలలో చెల్లించినపుడు, ఐదు శాతం రాయితీ లభిస్తుంది.

ఆల్వాల్ తహశీల్దారు కార్యాలయం భూమి శిస్తు రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు (2021 సెప్టెంబరు), ఏడు కేసుల్లో ఆక్రమణదారుల వద్ద ఉన్న భూమి విస్తీర్ణంపై రాయితీని తప్పుగా అనుమతించడంవల్ల వల్ల, రేట్లని తప్పుగా వర్తింప చేయడంవల్ల, క్రమబద్ధీకరణ రుసుమును తక్కువగా విధించినట్లుగా గుర్తించడమైంది.

దీని ఫలితంగా ₹14.72 లక్షల క్రమబద్ధీకరణ రుసుము తక్కువగా వసూలుచేసారు.

ఈ విషయాన్ని 2022 డిసెంబరులో ప్రభుత్వానికి తెలియజేయడమైంది. సమాధానం అందలేదు.

## 6.7 మార్పిడి చేసినట్లుగా భావించిన వ్యవసాయ భూమి పై జరిమానా విధించకపోవడం

తెలంగాణ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పిడి) చట్టం (నాలా చట్టం), 2006 ప్రకారం వ్యవసాయ భూములను వ్యవసాయేతర ప్రయోజనాల కోసం, సంబంధిత అధికారి[11] ఆమోదంతో, మార్పిడి పన్ను చెల్లించిన తరువాత మార్పిడి చేయవచ్చు.

ఇంతేకాక చట్టంలోని సెక్షను, 6(1), (2) ప్రకారం, అనుమతి లేకుండా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాల కోసం ఉపయోగించినపుడు, దానిని మార్పిడి చేసిన భూమిగా భావించి, మార్పిడి పన్నుకు అదనంగా మార్పిడి పన్నులో 50 శాతం జరిమానాగా విధించాలి.

రెండు తహశీల్దారు కార్యాలయాలలోని[12] భూమి శిస్తు రికార్డులను మచ్చుకు తనిఖీ చేయడమైంది (2021 ఫిబ్రవరి-2021 సెప్టెంబరు మధ్య). రెండు కేసులలో మార్పిడి చేసినట్లుగా భావించిన భూమిపై మొత్తం ₹5.47 లక్షల జరిమానా విధించలేదు.

---

7 పట్టణ భూ (పరిమితి, నియంత్రణ) చట్టం, 1976 లోని సెక్షన్ 10(6).

8 జీ.ఓ.ఎంఎస్.నెం.92 రెవెన్యూ (యూఎల్ సీ) శాఖ, తేది:2016 మే 26.

9 250 చ.గ వరకు — స్వాధీనంలో ఉన్నప్పుడు 2016 మే 26 నాటి భూమి ప్రాథమిక విలువలో 25 శాతం,
500 చ.గ వరకు — స్వాధీనంలో ఉన్నప్పుడు 2016 మే 26 నాటి భూమి ప్రాథమిక విలువలో 50 శాతం,
500 చ.గ లకు మించి — స్వాధీనంలో ఉన్నప్పుడు 2016 మే 26 నాటి భూమి ప్రాథమిక విలువలో 75 శాతం,
నోటిఫై చేసిన మురికివాడలలో 125 చ.గ. వరకు ఉన్నప్పుడు: భూమి ప్రాథమిక విలువలో 10 శాతం.

10 డిమాండు నోటిసు జారీచేసిన తేది నుండి 40 శాతం మొదటి నెలలో, 30 శాతం నాలుగు నెలల్లోపు, మిగిలిన 30శాతం ఏడునెలల్లోపు.

11 రెవెన్యూ డివిజినల్ అధికారి లేదా దీని కోసం ప్రభుత్వం నోటిఫై చేసిన ఎవరైనా ఇతర అధికారి.

12 ఆల్వాల్, మేడిపల్లి.

మేడిపల్లి తహశీల్దారు మార్పిడి వస్నును ధరణి పోర్టల్ అంచనా ప్రకారం లెక్కించినట్లుగా తెలిపారు. ధరణి పోర్టల్‌లో మార్పిడి రుసుము మాత్రమే లెక్కించడంవల్ల సమాధానం అంగీకారయోగ్యంగా లేదు. నాలా చట్టం కింద విధించాల్సిన జరిమానాను విడిగా విధించాల్సిఉంది.

ఈ విషయాన్ని, 2022 డిసెంబరు లో ప్రభుత్వానికి తెలియ చేయడమైంది. సమాధానం అందలేదు.

(పి. మాధవి)
అకౌంటెంట్ జనరల్ ( ఆడిట్ )
తెలంగాణ

హైదరాబాదు
తేది **03 May 2024**

ధ్రువీకరించడమైంది

(గిరీశ్ చంద్ర ముర్ము)
*భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్*

కొత్త ఢిల్లీ
తేది **06 May 2024**

# అనుబంధం, పొడి అక్షరాల వివరణ

పేజీలు 121-140

**అనుబంధం 1.1**
**(పేరా 1.2, పేజీ 1)**
**ఆడిటీ సంస్థల వివరాలు**

| క్రమ సంఖ్య | డిపార్ట్‌మెంట్ పేరు | ఆదాయ స్వభావం | డిపార్ట్‌మెంట్ లక్ష్యాలు / కార్యకలాపాలు |
|---|---|---|---|
| 1. | రెవెన్యూ | వాణిజ్య పన్నులు | ఈ శాఖ తెలంగాణ వ్యాట్ చట్టం, 2005; సీఎస్‌టీ చట్టం, 1956; తెలంగాణ వినోదపు పన్ను చట్టం 1939; తెలంగాణ వృత్తులు, వ్యాపారాలు, ప్రత్యేక వృత్తులు, ఉద్యోగాలపై పన్ను చట్టం 1987లను అమలు చేస్తూ వస్తు సేవలపై ఆదాయాన్ని వసూలు చేస్తుంది. 2017 జూలై 01 తేది నుండి వస్తు సేవల పన్ను చట్టం ప్రవేశ పెట్టిన తరువాత, డిపార్ట్‌మెంట్, తెలంగాణ వస్తు సేవల పన్ను చట్టం, 2017ని అమలు చేస్తూ ఈ చట్టం కింద ఆదాయాన్ని వసూలు చేస్తుంది. |
| | | రాష్ట్ర అబ్కారీ | మద్య నిషేధం మరియు అబ్కారీ శాఖను 'తెలంగాణ అబ్కారీ చట్టం, 1968,' 'తెలంగాణ మద్య నిషేధ చట్టం, 1995', 'మాదకద్రవ్యాలు మరియు సైకోట్రోపిక్ పదార్థాల చట్టం, 1985' (కేంద్ర ప్రభుత్వ చట్టం)లకు అనుగుణంగా నిర్వహిస్తారు. |
| | | భూమి శిస్తు | ఈ శాఖ, రెవెన్యూ బోర్డు స్థాయీ ఉత్తర్వులు (బీఎస్‌ఓ); తెలంగాణ నీటి పన్ను చట్టం, 1988; తెలంగాణ నీటి పారుదల, వినియోగం, ఆయకట్టు ప్రాంత అభివృద్ధి చట్టం, 1984; తెలంగాణ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర అవసరాలకు మార్పిడి) చట్టం, 2006 (నాలా); వీటిని అనుసరించి జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేస్తుంది. |
| | | స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము | స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములను నిర్ధారించి, వసూలు చేయడం ఈ శాఖ బాధ్యత. భారతీయ స్టాంపు (ఐఎస్) చట్టం, 1899; రిజిస్ట్రేషన్ చట్టం, 1908లను, వీటిని ఎప్పటికప్పుడు సవరించిన ప్రకారం అమలు చేస్తుంది. |
| 2. | రవాణా | మోటారు వాహనాలపై పన్నులు | ఈ శాఖ, ప్రధానంగా వివిధ మోటారు వాహనాల చట్టాలు, నియమాల్లోని నిబంధనలను అమలు చేస్తూ, వాటిలోని నిబంధనల ప్రకారం పన్నులు, రుసుముల వసూలు, డ్రైవింగ్ లైసెన్సులు, రవాణా వాహనాలకు యోగ్యతా పత్రాల జారీ, మోటారు వాహనాల రిజిస్ట్రేషన్, వాహనాలకు తాత్కాలిక, శాశ్వత పర్మిట్లు జారీ చేయడం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తుంది. |

**అనుబంధం 1.2**

**(పేరా 1.5.1 పేజీ 5)**

**గత తనిఖీ నివేదికలపై స్పందన**

(₹కోట్లలో)

| క్రమ సంఖ్య | డిపార్ట్మెంట్ పేరు | ఆదాయ స్వభావం | పరిష్కరించవలసిన ఇన్స్పెక్షన్ రిపోర్టుల సంఖ్య | పరిష్కరించిన ఆడిట్ పరిశీలనల సంఖ్య | పరిశీలనల నగదు విలువ |
|---|---|---|---|---|---|
| 1. | రెవెన్యూ | వాణిజ్య పన్నులు | 414 | 6,143 | 3,478.81 |
| | | రాష్ట్ర ఆబ్కారీ | 121 | 667 | 61.66 |
| | | భూమి శిస్తు | 368 | 2,922 | 746.66 |
| | | స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు | 583 | 3,921 | 529.33 |
| 2. | రవాణా | మోటారు వాహనాల పై పన్నులు | 97 | 1,219 | 120.99 |
| | | **మొత్తం** | **1,583** | **14,882** | **4,937.45** |

*మూలం: తెలంగాణ మహాగణకుల (తనిఖీ) కార్యాలయం రికార్డులు*

## అనుబంధం 2.1(ఎ)
## (పేరా 2.14.4 పేజి 32)
## వివరణాత్మక తనిఖీ కోసం ఎంపిక చేసిన 50 మంది పన్ను చెల్లింపుదారుల జాబితా

| క్రమ సంఖ్య | డివిజన్ | సర్కిల్ | జీఎస్‌టీఐఎన్ | పన్ను చెల్లింపుదారుని పేరు |
|---|---|---|---|---|
| 1 | అబిడ్స్ | అబిడ్స్ ఎస్‌టీయూ-1 | 3XXXXXXXXXXXXXజెడ్ | ఐవిఆర్‌సిఎల్ లిమిటెడ్ |
| 2 | అబిడ్స్ | అబిడ్స్ ఎస్‌టీయూ -1 | 3XXXXXXXXXXXXXయు | ఆంధ్రా బ్యాంకు |
| 3 | అబిడ్స్ | అబిడ్స్ ఎస్‌టీయూ -2 | 3XXXXXXXXXXXXXఎం | భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ |
| 4 | అబిడ్స్ | అబిడ్స్ ఎస్‌టీయూ -2 | 3XXXXXXXXXXXXXయు | టాటా టెలీ సర్వీసెస్ లిమిటెడ్ |
| 5 | అబిడ్స్ | నారాయణగూడ-ఎంజే మార్కెట్ | 3XXXXXXXXXXXXXఎస్ | స్కైకామ్ ఎలక్ట్రానిక్స్ ఇండియాప్రయివేటు లిమిటెడ్ |
| 6 | అబిడ్స్ | నారాయణగూడ-ఎంజే మార్కెట్ | 3XXXXXXXXXXXXX4 | తెలుగు అకాడమి ట్రేడ్ |
| 7 | అబిడ్స్ | నారాయణగూడ-ఎంజే మార్కెట్ | 3XXXXXXXXXXXXXఐ | పద్మావతి జ్యువెల్స్ |
| 8 | అబిడ్స్ | నారాయణగూడ-ఎంజే మార్కెట్ | 3XXXXXXXXXXXXX5 | అబ్దుల్ సత్తార్ కాసిమ్ |
| 9 | బేగంపేట | బేగంపేట | 3XXXXXXXXXXXXXక్యు | వజ్రం కన్‌స్ట్రక్షన్స్ ప్రయివేటు లిమిటెడ్ |
| 10 | బేగంపేట | బేగంపేట | 3XXXXXXXXXXXXXహెచ్ | యూపిఎస్ ఎస్‌సిఎస్ (ఇండియా) ప్రయివేటు లిమిటెడ్ |
| 11 | బేగంపేట | బేగంపేట | 3XXXXXXXXXXXXX5 | విస్సెన్ టెక్నాలజి ప్రయివేటు లిమిటెడ్ |
| 12 | బేగంపేట | బేగంపేట | 3XXXXXXXXXXXXXఆర్ | ఇన్సైట్ అవుట్‌రీచ్ ప్రయివేటు లిమిటెడ్ |
| 13 | బేగంపేట | బేగంపేట ఎస్‌టీయూ -1 | 3XXXXXXXXXXXXXఎల్ | కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ లిమిటెడ్ |
| 14 | బేగంపేట | బేగంపేట ఎస్‌టీయూ -2 | 3XXXXXXXXXXXXX0 | జిఎస్‌కె ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ |
| 15 | బేగంపేట | బేగంపేట ఎస్‌టీయూ -2 | 3XXXXXXXXXXXXXయు | జీటీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ |
| 16 | బేగంపేట | బేగంపేట ఎస్‌టీయూ -2 | 3XXXXXXXXXXXXXపి | మహీంద్ర లాజిస్టిక్స్ లిమిటెడ్ |
| 17 | సికిందరాబాదు | ముషీరాబాదు | 3XXXXXXXXXXXXX వై | భాగ్యనగర్ గ్యాస్ ఏజన్సీస్ |
| 18 | సికిందరాబాదు | ముషీరాబాదు | 3XXXXXXXXXXXXXడి | సురేష్ యార్డ్స్ |
| 19 | సికిందరాబాదు | ముషీరాబాదు | 3XXXXXXXXXXXXXక్యు | జే బీ కెమికల్స్ & ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ |
| 20 | సికిందరాబాదు | సికిందరాబాదు ఎస్‌టీయూ-1 | 3XXXXXXXXXXXXXఎస్ | సునీల్ కుమార్ ముత్యాల |
| 21 | సికిందరాబాదు | సికిందరాబాదు ఎస్‌టీయూ-1 | 3XXXXXXXXXXXXX9 | బజాజ్ ఎలక్ట్రికల్స్ |

| క్రమ సంఖ్య | డివిజన్ | సర్కిల్ | జీఎస్‌టీఐఎన్ | పన్ను చెల్లింపుదారుని పేరు |
|---|---|---|---|---|
| 22 | సికిందరాబాదు | సికిందరాబాదు ఎస్‌టీయూ-1 | 3XXXXXXXXXXXXXసి | ఫైజర్ లిమిటెడ్ |
| 23 | సికిందరాబాదు | సికిందరాబాదు ఎస్‌టీయూ-1 | 3XXXXXXXXXXXXXటి | స్వామి సన్స్ ఏజన్సీస్ ప్రయివేటు లిమిటెడ్ |
| 24 | సికిందరాబాదు | సికిందరాబాదు ఎస్‌టీయూ-1 | 3XXXXXXXXXXXXXటి | స్వామి యార్డ్స్, ట్రేడ్ |
| 25 | హైదరాబాదు గ్రామీణ | హైదరాబాదు గ్రామీణ ఎస్‌టీయూ -2 | 3XXXXXXXXXXXXXక్యు | టాటా కమ్యూనికేషన్స్ లిమిటెడ్ |
| 26 | హైదరాబాదు గ్రామీణ | హైదరాబాదు గ్రామీణ ఎస్‌టీయూ -2 | 3XXXXXXXXXXXXXడబ్ల్యు | అవంతి వేర్‌హౌసింగ్ సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ |
| 27 | హైదరాబాదు గ్రామీణ | హైదరాబాదు గ్రామీణ ఎస్‌టీయూ -2 | 3XXXXXXXXXXXXXఇ | మైత్రా ఎనర్జీ (ఇండియా) ప్రయివేటు లిమిటెడ్ |
| 28 | హైదరాబాదు గ్రామీణ | హైదరాబాదు గ్రామీణ ఎస్‌టీయూ -2 | 3XXXXXXXXXXXXXకె | చోళమండలం జనరల్ ఇన్సూరెన్స్ కంపెని లిమిటెడ్ |
| 29 | హైదరాబాదు గ్రామీణ | హైదరాబాదు గ్రామీణ ఎస్‌టీయూ -3 | 3XXXXXXXXXXXXX1 | క్లౌడ్4సి సర్వీసెస్ ప్రయివేటు లిమిటెడ్ |
| 30 | హైదరాబాదు గ్రామీణ | హైదరాబాదు గ్రామీణ ఎస్‌టీయూ -3 | 3XXXXXXXXXXXXXఎస్ | ప్రోక్టర్ అండ్ గాంబుల్ హోమ్ ప్రొడక్ట్స్ ప్రయివేటు లిమిటెడ్. |
| 31 | హైదరాబాదు గ్రామీణ | హైదరాబాదు గ్రామీణ ఎస్‌టీయూ -3 | 3XXXXXXXXXXXXX5 | రవగో షా పాలీమర్స్ ప్రయివేటు లిమిటెడ్ |
| 32 | హైదరాబాదు గ్రామీణ | మాదాపూర్ - III | 3XXXXXXXXXXXXXZజెడ్ | రిమిని స్ట్రీట్ ఇండియా ఆపరేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ |
| 33 | హైదరాబాదు గ్రామీణ | మాదాపూర్ - III | 3XXXXXXXXXXXXX1 | కార్తికేయ ట్రేడింగ్ అండ్ మైనింగ్ కంపెని |
| 34 | హైదరాబాదు గ్రామీణ | మాదాపూర్ -III | 3XXXXXXXXXXXXXఎన్ | మధుసూదన్ రెడ్డి |
| 35 | హైదరాబాదు గ్రామీణ | మాదాపూర్ -III | 3XXXXXXXXXXXXXకె | జెమోసో టెక్నాలజీస్ ప్రయివేటు లిమిటెడ్ |
| 36 | పంజాగుట్ట | జూబ్లిహిల్స్ - I | 3XXXXXXXXXXXXXఒ | ఇన్రిథమ్ ఎనర్జీ ప్రయివేటు లిమిటెడ్ |
| 37 | పంజాగుట్ట | జూబ్లిహిల్స్ - I | 3XXXXXXXXXXXXXఎఫ్ | కల్యాణ్ రామ్ నందమూరి |
| 38 | పంజాగుట్ట | జూబ్లిహిల్స్ - I | 3XXXXXXXXXXXXX3 | హెల్త్‌నెట్ గ్లోబల్ లిమిటెడ్ |
| 39 | పంజాగుట్ట | జూబ్లిహిల్స్ - I | 3XXXXXXXXXXXXX7 | స్వాజిత్ మూవీస్ ప్రయివేటు లిమిటెడ్ |
| 40 | పంజాగుట్ట | జూబ్లిహిల్స్ – II | 3XXXXXXXXXXXXXవి | ఇండియన్ ఇమ్యునలాజికల్స్ లిమిటెడ్ |
| 41 | పంజాగుట్ట | జూబ్లిహిల్స్ - II | 3XXXXXXXXXXXXX4 | తెలంగాణ పబ్లికేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ |

| క్రమ సంఖ్య | డివిజన్ | సర్కిల్ | జీఎస్‌టీఐఎన్ | పన్ను చెల్లింపుదారుని పేరు |
|---|---|---|---|---|
| 42 | పంజాగుట్ట | జూబ్లిహిల్స్ - II | 3XXXXXXXXXXXXXఎఫ్ | ప్రైడ్ పాయింట్ కన్‌స్ట్రక్షన్స్ ప్రయివేటు లిమిటెడ్ |
| 43 | పంజాగుట్ట | పంజాగుట్ట ఎస్‌టీయూ - 1 | 3XXXXXXXXXXXXXఎ | లలితా జ్యువెలరీ మార్ట్ ప్రయివేటు లిమిటెడ్ |
| 44 | పంజాగుట్ట | పంజాగుట్ట ఎస్‌టీయూ - 1 | 3XXXXXXXXXXXXXఎఫ్ | ఎన్ఏసీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ |
| 45 | పంజాగుట్ట | పంజాగుట్ట ఎస్‌టీయూ - 1 | 3XXXXXXXXXXXXXటి | మైహోమ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రయివేటు లిమిటెడ్ |
| 46 | పంజాగుట్ట | పంజాగుట్ట ఎస్‌టీయూ - 1 | 3XXXXXXXXXXXXXఎల్ | సుశీ ఇన్‌ఫ్రా & మైనింగ్ లిమిటెడ్ |
| 47 | పంజాగుట్ట | పంజాగుట్ట ఎస్‌టీయూ - 1 | 3XXXXXXXXXXXXX3 | బీకెమ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రయివేటు లిమిటెడ్ |
| 48 | పంజాగుట్ట | పంజాగుట్ట ఎస్‌టీయూ - 2 | 3XXXXXXXXXXXXXజి | వివిన్ డ్రగ్స్ & ఫార్మాస్యూటికల్స్ ప్రయివేటు లిమిటెడ్ |
| 49 | పంజాగుట్ట | పంజాగుట్ట ఎస్‌టీయూ - 2 | 3XXXXXXXXXXXXXపి | ఐబీఎం ఇండియా ప్రయివేటు లిమిటెడ్ |
| 50 | పంజాగుట్ట | పంజాగుట్ట ఎస్‌టీయూ - 2 | 3XXXXXXXXXXXXX0 | సిగ్నోడ్ ఇండియా లిమిటెడ్ |

## అనుబంధం 2.1(బి)
## (పేరా 2.14.4 పేజీ 32)
## పరిమిత ఆడిట్ నమూనా (407 కేసులు)

| క్రమ సంఖ్య. | పరిమిత ఆడిట్ వ్యత్యాసం | ఏక్యూలు జారీచేసిన నమూనా మొత్తం |
|---|---|---|
| 1 | అధికంగా వాడుకున్న ఐటీసీ | 50 |
| 2 | ఆర్‌సీఎంపై ఆధికంగా వాడుకున్న ఐటీసీ | 50 |
| 3 | చెల్లింపు లేకుండా రివర్స్ ఛార్జ్ మెకానిజం (ఆర్‌సీఎం) కింద ఐటీసీని పొందడం -(ఆర్‌సీఎం నిష్పత్తి). | 15 |
| 4 | ఐఎస్‌డీ గ్రహీతలు-గ్రహీతలు నియమవిరుద్ధంగా పొందడం | 25 |
| 5 | ఐఎస్‌డీ రద్దు చేయడం-తక్కువగా లేదా అసలు రద్దు చేయకపోవడం | 3 |
| 6 | ఆర్థిక నివేదికల (ఆర్9సీ_12ఎఫ్)కి సంబంధించిన రీకన్సైల్ చేయని ఐటీసీ | 25 |
| 7 | ఆర్థిక నివేదికల (ఆర్ 9సీ_14టీ)కి సంబంధించిన రీకన్సైల్ చేయని ఐటీసీ | 25 |
| 8 | ఆర్థిక నివేదికల (ఆర్ 9సీ_5ఆర్)కి సంబంధించి రీకన్సైల్ చేయని టర్నోవరు | 50 |
| 9 | ఆర్థిక నివేదికల (ఆర్ 9సీ_7జీ)కి సంబంధించి రీకన్సైల్ చేయని టర్నోవరు | 29 |
| 10 | ఆర్థిక నివేదికల (ఆర్ 9సీ_9ఆర్)కి సంబంధించి చెల్లించని బాధ్యత | 50 |
| 11 | అదనపు బాధ్యత (తక్కువగా ప్రకటించడం) | 25 |
| 12 | కాంపోజిషన్ లెవీని పొందుతున్న ఇ-కామర్స్ సరఫరాదారులు | 10 |
| 13 | 3బిని దాఖలు చేయకపోవడం – పన్ను చెల్లించనప్పటికీ ఐటీసీని అనుమతించడం | 25 |
| 14 | వడ్డీని తక్కువగా చెల్లించడం | 25 |
| | మొత్తం | 407 |

## అనుబంధం -2.1(సి)
## (పేరా 2.14.4 పేజీ 32)
## సర్కిల్ ఆడిట్ కోసం 15 సర్కిళ్ళ జాబితా

| క్రమ సంఖ్య. | డివిజన్ | సర్కిల్ |
|---|---|---|
| 1 | అబిడ్స్ డివిజన్ | అబిడ్స్ ఎస్‌టీయూ-1 |
| 2 | అబిడ్స్ డివిజన్ | అబిడ్స్ ఎస్‌టీయూ-2 |
| 3 | అబిడ్స్ డివిజన్ | నారాయణగూడ-ఎంజే మార్కెట్ |
| 4 | బేగంపేట డివిజన్ | బేగంపేట |
| 5 | బేగంపేట డివిజన్ | బేగంపేట ఎస్‌టీయూ -1 |
| 6 | బేగంపేట డివిజన్ | బేగంపేట ఎస్‌టీయూ -2 |
| 7 | సికిందరాబాదు డివిజన్ | ముషీరాబాదు |
| 8 | సికిందరాబాదు డివిజన్ | సికిందరాబాదు ఎస్‌టీయూ-1 |
| 9 | హైదరాబాదు గ్రామీణ డివిజన్ | హైదరాబాదు గ్రామీణ ఎస్‌టీయూ-2 |
| 10 | హైదరాబాదు గ్రామీణ డివిజన్ | హైదరాబాదు గ్రామీణ ఎస్‌టీయూ-3 |
| 11 | హైదరాబాదు గ్రామీణ డివిజన్ | మాదాపూర్ -III |
| 12 | పంజాగుట్ట డివిజన్ | జూబ్లిహిల్స్ - I |
| 13 | పంజాగుట్ట డివిజన్ | జూబ్లిహిల్స్ - II |
| 14 | పంజాగుట్ట డివిజన్ | పంజాగుట్ట ఎస్‌టీయూ - 1 |
| 15 | పంజాగుట్ట డివిజన్ | పంజాగుట్ట ఎస్‌టీయూ - 2 |

## అనుబంధం -2.2

### (పేరా 2.14.6.8 (ఎ), పేజీ 44)

### డిపార్ట్‌మెంట్ నుండి వచ్చిన ప్రతిస్పందనల మేరకు ప్రతి పరిమిత ఆడిట్ ప్రమాణాల క్రింద నియమపాలన వ్యత్యాసాల పట్టిక

| ఆడిట్ ప్రమాణం | సమాధానం అందిన కేసులు | | ఆడిట్ అంగీకరించిన డిపార్ట్‌మెంట్ సమాధానం | | | | | | నియమపాలన వ్యత్యాసాలు: ఇంకా చర్యలు ప్రారంభించని కేసులతో సహా డిపార్ట్‌మెంట్ అంగీకరించినవి | | | | | | | | ఆడిట్ కు ఆమోదయోగ్యం కాని డిపార్ట్‌మెంట్ సమాధానం (నిరాకరించినవి) | | మొత్తం = (నిలువు వరుస లు 10 నుండి 19 వరకు) | | తగిన పత్ర సాక్ష్యాలతో అందించని డిపార్ట్‌మెంట్ సమాధానాలు | | ఆడిట్ ప్రశ్నలను పరిశీలిస్తున్నట్లు గా డిపార్ట్‌మెంట్ పేర్కొన్నవి | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | డేటా ఎంట్రీలో తప్పులు | | ప్రశ్నకు ముందే చర్య తీసుకున్నవి | | ఇతర సరైన వివరణలు | | తిరిగి వసూలుచేసినవి | | ఎస్‌సీఎన్ జారీ చేసినవి | | ఎఎస్ఎంటీ 10 | | పన్ను చెల్లింపుదారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నవి | | | | | | | | | |
| | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం |
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** | **9** | **10** | **11** | **12** | **13** | **14** | **15** | **16** | **17** | **18** | **19** | **20** | **21** | **22** | **23** | **24** | **25** |
| జీఎస్‌టీఆర్ 2ఎ, జీఎస్‌టీఆర్ 3బి మధ్య ఐటీసీతో అసమతుల్యత | 39 | 216.74 | 5 | 23.55 | 0 | 0 | 9 | 55.76 | **0** | 0 | 11 | 73.50 | 0 | 0 | 8 | 41.99 | 0 | 0 | 19 | 115.49 | 6 | 21.94 | 0 | 0 |
| ఆర్ సీఎంపై ఐటీసీ అసమతుల్యత | 30 | 34.34 | 9 | 6.90 | 0 | 0 | 0 | 0 | **0** | 0 | 11 | 15.85 | 5 | 8.99 | 2 | 1.14 | 1 | 0.38 | 19 | 26.36 | 1 | 0.26 | 1 | 0.82 |
| పన్ను చెల్లించకుండా ఆర్ సీఎంపై ఐటీసీ అసమతుల్యత | 11 | 1.97 | 5 | 0.89 | 0 | 0 | 0 | 0 | **0** | 0 | 3 | 0.54 | 0 | 0 | 1 | 0.17 | 0 | 0.00 | 4 | 0.72 | 1 | 0.18 | 1 | 0.18 |
| వార్షిక రిటర్న్, ఆర్థిక నివేదికల మధ్య టర్నోవరులో అసమతుల్యత (ఫారమ్ 9సిలోని పట్టిక 5ఆర్) | 36 | 2812.56 | 2 | 36.82 | 0 | 0 | 21 | 1857.05 | **0** | 0 | 3 | 46.33 | 0 | 0 | 2 | 381.57 | 1 | 212.97 | 6 | 640.87 | 7 | 277.82 | 0 | 0.00 |
| వార్షిక రిటర్న్, ఆర్థిక నివేదికల (ఫారమ్ 9సి లోని పట్టిక 7జి) మధ్య పన్ను విధించదగిన టర్నోవరులో | 21 | 381.84 | 2 | 27.90 | 0 | 0 | 12 | 267.03 | **0** | 0 | 2 | 23.71 | 0 | 0 | 1 | 9.67 | 0 | 0.00 | 3 | 33.38 | 4 | 53.54 | 0 | 0.00 |

| | | | | | | | | | నియమపాలన వ్యత్యాసాలు | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆడిట్ ప్రమాణం | సమాధానం అందిన కేసులు | | ఆడిట్ అంగీకరించిన డిపార్ట్‌మెంట్ సమాధానం | | | | | | ఇంకా చర్యలు ప్రారంభించని కేసులతో సహా డిపార్ట్‌మెంట్ అంగీకరించినవి | | | | | | | | ఆడిట్ కు ఆమోదయోగ్యం కాని డిపార్ట్‌మెంట్ సమాధానం (నిరాకరించినవి) | | మొత్తం = ( నిలువు వరుస లు 10 నుండి 19 వరకు) | | తగిన పత్ర సాక్ష్యాలతో అందించని డిపార్ట్‌మెంట్ సమాధానాలు | | ఆడిట్ ప్రశ్నలను పరిశీలిస్తున్నట్లు గా డిపార్ట్‌మెంట్ పేర్కొన్నవి | |
| | | | డేటా ఎంట్రీలో తప్పులు | | ప్రశ్నకు ముందే చర్య తీసుకున్నవి | | ఇతర సరైన వివరణలు | | తిరిగి వసూలుచేసినవి | | ఎస్‌సీఎన్ జారీ చేసినవి | | ఎఎస్ఎంటీ 10 | | పన్ను చెల్లింపుదారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నవి | | | | | | | | | |
| | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం |
| అసమతుల్యత | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| పద్దుల పుస్తకాలు, వార్షిక రిటర్నుల మధ్య చెల్లించిన పన్నులో అసమతుల్యత (ఫారమ్ -9సీ లోని పట్టిక 9ఆర్) | 30 | 1003.47 | 6 | 958.14 | 7 | 13.38 | 9 | 12.08 | **1** | 0.41 | 1 | 0.61 | 0 | 0 | 2 | 1.04 | 2 | 11.84 | 6 | 13.90 | 2 | 5.97 | 0 | 0.00 |
| వార్షిక రిటర్న్, ఆర్థిక నివేదికల మధ్య వాడుకున్న ఐటీసీలో అసమతుల్యత (ఫారమ్ 9సిలోని పట్టిక 12ఎఫ్) | 18 | 7540.10 | 3 | 7479.71 | 1 | 2.98 | 10 | 46.43 | **0** | 0 | 1 | 2.88 | 0 | 0 | 1 | 2.28 | 1 | 2.57 | 3 | 7.73 | 1 | 3.25 | 0 | 0.00 |
| వార్షిక రిటర్నులో ప్రకటించిన ఐటీసీకి ఆర్థిక నివేదికల్లోని ఖర్చుల మధ్య రికన్సైలేషన్ (ఫారం 9సి లోని పట్టిక 14టి) | 18 | 825.88 | 0 | 0.00 | 1 | 28.35 | 13 | 670.67 | **0** | 0 | 1 | 41.68 | 0 | 0 | 1 | 49.23 | 0 | 0.00 | 2 | 90.91 | 2 | 35.95 | 0 | 0.00 |
| జీఎస్‌టీఆర్ 3బి దాఖలు చేయలేదు కానీ జీఎస్‌టీఆర్ 1 లేదా జీఎస్‌టీఆర్ 2ఎ అందుబాటులో ఉన్న కేసులు | 20 | 1.05 | 0 | 0.00 | 3 | 0.73 | 0 | 0 | **0** | 0 | 7 | 0.29 | 5 | 0.13 | 3 | 0.30 | 1 | 0.17 | 16 | 0.89 | 1 | 0.12 | 0 | 0.00 |
| చెల్లించని పన్ను బాధ్యత- | 17 | 129.30 | 2 | 17.53 | 2 | 34.07 | 3 | 12.75 | **0** | 0 | 1 | 11.48 | 0 | 0 | 3 | 9.83 | 5 | 26.42 | 9 | 47.74 | 1 | 17.22 | 0 | 0.00 |

| ఆడిట్ ప్రమాణం | సమాధానం అందిన కేసులు | | ఆడిట్ అంగీకరించిన డిపార్ట్‌మెంట్ సమాధానం: డేటా ఎంట్రీలో తప్పులు | | ఆడిట్ అంగీకరించిన డిపార్ట్‌మెంట్ సమాధానం: ప్రశ్నకు ముందే చర్య తీసుకున్నవి | | ఆడిట్ అంగీకరించిన డిపార్ట్‌మెంట్ సమాధానం: ఇతర సరైన వివరణలు | | నియమపాలన వ్యత్యాసాలు: ఇంకా చర్యలు ప్రారంభించని కేసులతో సహా డిపార్ట్‌మెంట్ అంగీకరించినవి: తిరిగి వసూలుచేసినవి | | ఎస్‌సీఎన్ జారీ చేసినవి | | ఎఎస్‌ఎంటీ 10 | | పన్ను చెల్లింపుదారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నవి | | ఆడిట్ కు ఆమోదయోగ్యం కాని డిపార్ట్‌మెంట్ సమాధానం (నిరాకరించినవి) | | మొత్తం = ( నిలువు వరుస లు 10 నుండి 19 వరకు) | | తగిన పత్ర సాక్ష్యాలతో అందించని డిపార్ట్‌మెంట్ సమాధానాలు | | ఆడిట్ ప్రశ్నలను పరిశీలిస్తున్నట్లు గా డిపార్ట్‌మెంట్ పేర్కొన్నవి | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం |
| జీఎస్‌టీఆర్ -1 బాధ్యత, జీఎస్‌టీఆర్ -9/ జీఎస్‌టీఆర్ -3బి చెల్లింపులతో పోల్చడం | | | | | | | | | | | | | | | | | | | | | | | | |
| వడ్డీ తక్కువగా చెల్లించడం | 18 | 5.83 | 0 | 0.00 | 0 | 0 | 3 | 1.05 | **4** | 1.13 | 7 | 2.19 | 0 | 0 | 3 | 0.86 | 0 | 0.00 | 14 | 4.18 | 1 | 0.25 | 0 | 0.00 |
| ఈ-కామర్స్ సౌకర్యాన్ని కూడా వాడుకున్న కాంపోజిషన్ పన్ను చెల్లింపుదారులు | 8 | -- | 0 | -- | 0 | -- | 6 | -- | **0** | -- | 1 | 0.00 | 1 | -- | 0 | 0.00 | 0 | 0.00 | 2 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 |
| ఐఎస్‌డీ క్రెడిట్ లో అసమతుల్యత | 16 | 14.36 | 7 | 5.22 | 0 | 0 | 1 | 0.84 | **0** | 0 | 0 | 0.00 | 1 | 0.29 | 3 | 1.41 | 1 | 2.91 | 5 | 4.61 | 3 | 3.69 | 0 | 0.00 |
| ఐఎస్‌డీ క్రెడిట్‌ను తక్కువగా రివర్స్ చేయడం | 1 | 0.00 | 0 | 0.00 | 0 | 0 | 0 | 0 | **1** | 0 | 0 | 0.00 | 0 | 0 | 0 | 0.00 | 0 | 0.00 | 1 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 |
| మొత్తం | **283** | **12967.43** | **41** | **8556.64** | **14** | **79.51** | **87** | **2923.66** | **6**[1] | **1.54** | **49**[2] | **219.07** | **12** | **9.41** | **30** | **499.49** | **12** | **257.27** | **109** | **986.78** | **30** | **420.18** | **2** | **1.01** |

[1] ₹41.48 లక్షల పన్ను అసమతుల్యంగా చెల్లింపు చేసిన ఒక కేసు, ₹112.65 లక్షల వడ్డీ తక్కువగా చెల్లింపు చేసిన నాలుగు కేసులు, ఐఎస్‌డీ క్రెడిట్‌ను తక్కువగా రద్దుచేసిన ఒక కేసు ఉన్నాయి.

[2] టర్నోవర్లలో అసమతుల్యత/ఐటీసీ క్లెయిం/పన్ను చెల్లింపులకు సంబంధించి ₹ 73.54 కోట్ల విలువకలిగిన ఏడు కేసులు ఉన్నాయి.

## అనుబంధం 4.1

(పేరా 4.6, పేజీ 80)

### పలుభిన్న అంశాలు కలిగి ఉన్న దస్తావేజులపై సుంకాలు విధించకపోవడం

(₹లక్షల్లో)

| క్రమ సంఖ్య | రిజిస్ట్రేషన్ అధికారి | కేసుల సంఖ్య | వేరు వేరు అంశాలు/లావాదేవీల వివరాలు | తక్కువగా విధించిన మొత్తం | వివరాలు |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1 | డీఆర్ రంగారెడ్డి | 1 | బహుమతి దస్తావేజులో చెల్లింపు | 0.85 | లీజు దస్తావేజులో భాగంగా పొందిన సెక్యూరిటీ డిపాజిట్ తో పాటు లీజుకు తీసుకున్న ఆస్తిని తల్లి తన కుమారునికి బహుమతిగా ఇచ్చింది. ఇది సెక్యూరిటీ డిపాజిట్ దస్తావేజులకు సంబంధించిన భిన్నఅంశం. |
| 2 | డీఆర్, హైదరాబాద్ (రెడ్ హిల్స్) | 1 | అమ్మకపు దస్తావేజులో నగదు చెల్లింపు | 615.93 | సమ్మతించిన పార్టీకి అమ్మకపు మొత్తంలో నగదు బదిలీ. |
| 3 | డీఆర్, హైదరాబాద్ (దక్షిణ/బంజారా హిల్స్) | 1 | డీజీపీఏ దస్తావేజులో నగదు చెల్లింపు | 3.00 | డీజీపీఏలో అద్దె బకాయిలకు బదులుగా భూ యజమానులకు కేటాయించిన అదనపు నిర్మాణ స్థలానికి నగదు చెల్లింపు. |
| 4 | ఎస్ఆర్, కుత్బుల్లాపూర్ | 3 | అమ్మకపు దస్తావేజులో నగదు చెల్లింపు | 225.77 | అమ్మగా వచ్చిన ఆదాయం. i.) అర్హతకు మించి చెల్లింపు (ii)అర్హత లేని సభ్యులకు నగదు చెల్లింపు. |
| 5 | ఎస్ఆర్, శంకరపల్లి | 1 | అమ్మకపు దస్తావేజు, విభజన దస్తావేజులో విడుదల | 1.00 | విభజన దస్తావేజులో ఆస్తి పంపిణీ సమానంగా లేనపుడు విడుదలగా పరిగణించాలి. |
| 6 | ఎస్ఆర్, యాదగిరిగుట్ట | 2 | విభజన లో విడుదల, అమ్మకపు దస్తావేజులో నగదు చెల్లింపు | 2.57 | తల్లి తన కుమార్తె తో పాటు తన కుమారుల కోసం తమ వాటాను ₹ ఒక లక్ష కోసం వదులుకున్నారు. ఇది విభజన దస్తావేజులో విడుదలకు సంబంధించిన ప్రత్యేక అంశం. అర్హత లేని సభ్యులు స్వీకరించిన విక్రయ ఆదాయం నగదు చెల్లింపు కిందకు వస్తుంది. |
| 7 | ఎస్ఆర్, ఆజాంపుర | 1 | అమ్మకపు దస్తావేజులో నగదు బదిలి. | 29.04 | సమ్మతించిన పార్టీకి అమ్మకపు మొత్తంలో నగదు బదిలీ. |

| క్రమ సంఖ్య | రిజిస్ట్రేషన్ అధికారి | కేసుల సంఖ్య | వేరు వేరు అంశాలు/లావాదేవీల వివరాలు | తక్కువగా విధించిన మొత్తం | వివరాలు |
|---|---|---|---|---|---|
| 8 | ఎస్ఆర్, చేవెళ్ళ | 1 | ఏజీపీఏ దస్తావేజులో నగదు చెల్లింపు | 6.91 | ఏజీపీఏలో, భూమిలో కొంత భాగాన్ని 4 నుండి 7 వరకుగల కొనుగోలుదారులకు కేటాయించారు. అయితే ఆ మొత్తాన్ని 4 నుండి 7 వరకుగల కొనుగోలుదారులు కాక 1 నుండి 3 వరకు గల కొనుగోలుదారులు చెల్లించారు. ఇది బదిలీకి సంబంధించిన భిన్న అంశం. |
| 9 | ఎస్ఆర్, కీసర | 1 | అమ్మకపు దస్తావేజులో విడుదల | 1.15 | ముగ్గురు వ్యక్తులు ఉమ్మడిగా కొనుగోలు చేసిన ఆస్తిని అందులో ఇద్దరికి విక్రయించారు. ఐతే, తనవాటాను విడుదల చేసిన మూడవ వ్యక్తి, ఆస్తి మార్కెట్ విలువకంటే తక్కువ మొత్తాన్ని తీసుకున్నాడు, ఇది అమ్మకపు దస్తావేజులో విడుదలకు సంబంధించిన భిన్న అంశం. |
| 10 | ఎస్ఆర్, శామీర్‌పేట | 1 | అమ్మకపు దస్తావేజులో నగదు బదిలీ | 2.38 | అర్హతలేని సభ్యులు స్వీకరించిన అమ్మకపు మొత్తం నగదు చెల్లింపు కిందకు వస్తుంది. |
| | మొత్తం | 13 | | 888.60 | |

## అనుబంధం -4.2
(పేరా 4.7, పేజీ 81)

### వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చిన తర్వాత వాటిపై సుంకాలు, రిజిస్ట్రేషన్ రుసుములు తక్కువగా విధించడం

(₹లక్షల్లో)

| క్రమ సంఖ్య. | రిజిస్ట్రేషన్ అధికారి | కేసుల సంఖ్య | రిజిస్ట్రేషన్ అధికారి తీసుకున్న విలువ | మార్పు చేసిన దానిపై తీసుకోవలసిన విలువ | విధించవలసిన సుంకాలు, రుసుములు | విధించిన సుంకాలు, రుసుములు | తక్కువగా విధించిన సుంకాలు |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| 1 | డీఆర్, నల్గొండ | 1 | 18.30 | 77.50 | 4.65 | 1.69 | 2.96 |
| 2 | డీఆర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి | 1 | 7.88 | 33.60 | 2.01 | 0.47 | 1.54 |
| 3 | ఎస్ఆర్, కల్వకుర్తి | 1 | 9.82 | 79.25 | 4.76 | 0.59 | 4.17 |
| 4 | ఎస్ఆర్, నాగర్ కర్నూలు | 3 | 12.77 | 151.73 | 9.10 | 0.76 | 8.34 |
| 5 | ఎస్ఆర్, మెదక్ | 5 | 84.46 | 656.36 | 39.38 | 5.08 | 34.30 |
| 6 | ఎస్ఆర్, పెద్ద అంబరుపేట | 1 | 18.30 | 73.81 | 4.43 | 1.10 | 3.33 |
| 7 | ఎస్ఆర్, పరిగి | 1 | 1.58 | 30.49 | 1.83 | 0.10 | 1.73 |
| 8 | ఎస్ఆర్, అచ్చంపేట | 2 | 1.50 | 43.56 | 2.61 | 0.09 | 2.52 |
| 9 | ఎస్ఆర్, పెద్దపల్లి | 1 | 6.00 | 72.60 | 4.36 | 0.36 | 4.00 |
| 10 | ఎస్ఆర్, దేవరకొండ | 1 | 5.70 | 52.25 | 3.13 | 0.34 | 2.79 |
| 11 | ఎస్ఆర్, కీసర | 4 | 85.96 | 125.76 | 6.98 | 4.75 | 2.23 |
| 12 | ఎస్ఆర్, యాదగిరిగుట్ట | 4 | 35.55 | 97.83 | 5.71 | 2.11 | 3.60 |
| 13 | ఎస్ఆర్, భువనగిరి | 1 | 17.19 | 34.37 | 2.06 | 1.03 | 1.03 |
| 14 | ఎస్ఆర్, దుబ్బాక | 1 | 9.77 | 68.42 | 4.11 | 0.59 | 3.52 |
| 15 | ఎస్ఆర్, శామీర్‌పేట | 3 | 180.00 | 321.42 | 18.32 | 10.02 | 8.30 |
| 16 | ఎస్ఆర్, గంగాధర | 1 | 8.85 | 42.83 | 2.57 | 0.53 | 2.04 |
| 17 | ఎస్ఆర్, ఇబ్రహీంపట్నం | 5 | 70.01 | 134.76 | 8.08 | 4.20 | 3.88 |
| 18 | ఎస్ఆర్, ఫారూక్ నగర్ | 4 | 31.43 | 354.89 | 21.29 | 1.88 | 19.41 |
| 19 | ఎస్ఆర్, తూప్రాన్ | 2 | 20.50 | 186.03 | 11.16 | 1.23 | 9.93 |
| 20 | ఎస్ఆర్, సదాశివపేట | 2 | 38.82 | 308.85 | 18.53 | 2.33 | 16.20 |
| | మొత్తం | 44 | 664.39 | 2946.31 | 175.07 | 39.25 | 135.82 |

## అనుబంధం -4.3

(పేరా 4.8, పేజీ 82)

**రిజిస్టరైన దస్తావేజులలో ఆస్తుల విలువను తక్కువగా లెక్కించడంవల్ల/ విధించడంవల్ల, సుంకాలు, రిజిస్ట్రేషన్ రుసుములు తక్కువగా విధించడం**

(₹లక్షల్లో)

| క్రమ సంఖ్య | రిజిస్ట్రేషన్ అధికారి | కేసుల సంఖ్య | తక్కువ విధించడానికి గల కారణాలు | విధించ వలసిన సుంకాలు, రుసుములు | విధించిన సుంకాలు రుసుములు | తక్కువగా విధించిన సుంకాలు/ రుసుములు |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1 | డీఆర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి | 1 | జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న ఆస్తులకు మార్కెట్ విలువ రేటును గ్రహించకపోవడం | 10.77 | 7.43 | 3.34 |
| 2 | డీఆర్, కరీంనగర్ | 1 | అమ్మకపు దస్తావేజులో బిల్ట్అప్ ఏరియాను చూపకపోవడం. | 8.50 | 0 | 8.50 |
| 3 | ఎస్ఆర్, కూకట్ పల్లి | 5 | i). పూర్తయిన అపార్ట్‌మెంట్‌లకు అసంపూర్తిగా ఉన్న అపార్ట్‌మెంట్ రేటును గ్రహించడం.<br>ii) మార్కెట్ విలువకు బదులు అందుకున్న మొత్తం విలువపై సుంకాలు విధించారు. | 10.77 | 7.51 | 3.26 |
| 4 | ఎస్ఆర్, శేరిలింగంపల్లి | 3 | డీజీపీఏ దస్తావేజులో బిల్ట్అప్ ఏరియాను చూపకపోవడం. | 88.13 | 34.06 | 54.07 |
| 5 | ఎస్ఆర్, షాద్‌నగర్ | 2 | జెడ్‌పీ రోడ్ ను ఆనుకుని ఉన్న ఆస్తులకు మార్కెట్ విలువ రేటును తీసుకోకపోవడం | 4.01 | 1.47 | 2.54 |
| 6 | ఎస్ఆర్, సికిందరాబాద్ | 2 | చదరపు గజం రేటును తప్పుగా తీసుకోవడం. | 20.40 | 14.76 | 5.64 |
| 7 | ఎస్ఆర్, బాలానగర్ | 1 | విక్రయదారు అందుకున్న ప్రతిఫలం మొత్తాన్ని తప్పుగా తీసుకోవడం. | 8.48 | 7.20 | 1.28 |
| 8 | ఎస్ఆర్, శామీర్‌పేట | 1 | అమ్మకపు దస్తావేజులో ఏసీసీ షెడ్ విషయాన్ని దాచడం. | 2.50 | 0.90 | 1.60 |
| 9 | ఎస్ఆర్, పెద్దపల్లి | 2 | i) చదరపు గజం రేటును తప్పుగా తీసుకోవడం.<br>ii)మార్కెట్ విలువకు బదులు ప్రతిఫలం విలువను తీసుకోవడం. | 17.23 | 7.46 | 9.77 |
| 10 | ఎస్ఆర్, మల్కాజ్‌గిరి | 2 | i) ఆస్తి చదరపు గజం రేటుకు బదులు వేలం రేటును గ్రహించడం.<br>ii) అమ్మకపు దస్తావేజులో నిర్మాణం వైశాల్యాన్ని దాచడం. | 81.71 | 62.12 | 19.59 |
| 11 | ఎస్ఆర్, తాండూరు | 1 | పట్టణ ప్రాంత మార్కెట్ విలువకు బదులు గ్రామీణ విలువను తీసుకోవడం | 16.53 | 15.94 | 0.59 |
| 12 | ఎస్ఆర్, ఇబ్రహీంపట్నం | 1 | ఆస్తి మునుపటి అధిక విలువను గ్రహించకపోవడం | 5.54 | 1.40 | 4.14 |
| | మొత్తం | 22 | | 274.57 | 160.25 | 114.32 |

## అనుబంధం -4.4

(పేరా 4.9, పేజీ 82)

### అభివృద్ధి ఒప్పందంతో కూడిన సాధారణ పవరుపట్టా దస్తావేజులపై సుంకాలు తక్కువగా విధించడం

(₹లక్షల్లో)

| క్రమ సంఖ్య | రిజిస్ట్రేషన్ అధికారి | కేసుల సంఖ్య | విధించవలసిన సుంకాలు, రుసుములు | విధించిన సుంకాలు, రుసుములు | తక్కువగా విధించిన సుంకాలు, రుసుములు | వివరాలు |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1 | డీఆర్, రంగారెడ్డి | 2 | 198.06 | 134.30 | 63.76 | 1.సుంకాలు విధించడం కోసం మునాపటి అధిక విలువను కాక ప్రతిపాదించిన నిర్మాణ విస్తీర్ణ విలువను పరిగణలోకి తీసుకున్నారు.<br>2.నిర్మించిన విస్తీర్ణాన్ని కాక భూమి విలువను పరిగణించారు. |
| 2 | ఎస్ఆర్, ఎల్.బి.నగర్ | 1 | 0.80 | 0 | 0.80 | అభివృద్ధి ప్రణాళిక ప్రకారం సౌకర్యాల కోసం చెల్లించిన మొత్తాన్ని పరిగణలోకి తీసుకోలేదు. |
| | మొత్తం | 3 | 198.86 | 134.30 | 64.56 | |

## అనుబంధం-4.5

(పేరా 4.10, పేజీ 83)

### గ్రామీణ ఆస్తులకు సంబంధించి, మార్కెట్ విలువను తీసుకోకపోవడంవల్ల సుంకాలు తక్కువగా విధించడం

(₹లక్షల్లో)

| క్రమ సంఖ్య | రిజిస్ట్రేషన్ అధికారి | కేసుల సంఖ్య | దస్తావేజులో చూపిన ఆస్తి విలువ | వాస్తవంగా లెక్కకట్ట వలసిన ఆస్తి విలువ | విధించ వలసిన సుంకాల మొత్తం | వాస్తవంగా విధించిన సుంకాలు | తక్కువగా విధించిన సుంకాలు | వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 1 | డీఆర్, రంగారెడ్డి | 10 | 1,174.52 | 2076.25 | 124.58 | 70.48 | 54.10 | ఫారమ్-IV ప్రకారం అధిక విలువ కలిగిన ఆస్తులు చుట్టూ ఉన్నాయి. అందువల్ల, విధించవలసిన విలువను లెక్కించడానికి ఈ అధిక విలువలను వర్తింపచేయాలి. |
| 2 | ఎస్ఆర్, చేవెళ్ళ | 7 | 168.95 | 249.90 | 14.99 | 7.18 | 7.81 | ఫారమ్-IV ప్రకారం అధిక విలువ కలిగిన ఆస్తులు చుట్టూ ఉన్నాయి. అందువల్ల, విధించవలసిన విలువను లెక్కించడానికి ఈ అధిక విలువలను వర్తింపచేయాలి. |
| 3 | ఎస్ఆర్, మహేశ్వరం | 5 | 79.77 | 319.10 | 16.86 | 4.22 | 12.64 | ఫారమ్-IV ప్రకారం అధిక విలువ కలిగిన ఆస్తులు చుట్టూ ఉన్నాయి. అందువల్ల, విధించవలసిన విలువను లెక్కించడానికి ఈ అధిక విలువలను వర్తింపచేయాలి. |
| 4 | ఎస్ఆర్, దేవరకొండ | 2 | 25.40 | 70.42 | 3.70 | 1.29 | 2.41 | ఫారమ్-IV ప్రకారం అధిక విలువ కలిగిన ఆస్తులు చుట్టూ ఉన్నాయి. అందువల్ల, విధించవలసిన విలువను లెక్కించడానికి ఈ అధిక విలువలను వర్తింపచేయాలి. |
| 5 | ఎస్ఆర్, గద్వాల | 1 | 8.00 | 50.50 | 3.03 | 0.48 | 2.55 | ఫారమ్-IV ప్రకారం అధిక విలువ కలిగిన సర్వే.నెం.281 లో ఉన్న భూమి, ఆస్తి తూర్పు వైపు సరి హద్దు చుట్టూ ఉంది. అందువల్ల, విధించవలసిన విలువను లెక్కించడానికి అధిక విలువను వర్తింపచేయాలి. |
| 6 | ఎస్ఆర్, సదాశివపేట | 1 | 21.00 | 90.00 | 1.35 | 0.32 | 1.03 | ఫారమ్-IV ప్రకారం అధిక విలువ కలిగిన సర్వే.నెం.774 లో ఉన్న భూమి, ఆస్తి పడమర వైపు సరిహద్దు చుట్టూ ఉంది. అందువల్ల, విధించవలసిన విలువను లెక్కించడానికి అధిక విలువను వర్తింపచేయాలి. |
| 7 | ఎస్ఆర్, యాదగిరి గుట్ట | 1 | 12.90 | 25.80 | 1.55 | 0.78 | 0.77 | ఫారమ్-IV ప్రకారం అధిక విలువ కలిగిన సర్వే.నెం.1045 లో ఉన్న భూమి, ఆస్తి ఉత్తరం వైపు సరిహద్దు చుట్టూ ఉంది. అందువల్ల, విధించవలసిన విలువను లెక్కించడానికి అధిక విలువను వర్తింపచేయాలి. |
| | మొత్తం | 27 | 1,490.54 | 2,881.97 | 166.06 | 84.75 | 81.31 | |

## అనుబంధం -4.6

## (పేరా 4.11, పేజి 84)

## 'పారిపాసు' దస్తావేజులపై రిజిస్ట్రేషన్ రుసుము తక్కువగా విధించడం

| క్రమ సంఖ్య | రిజిస్ట్రేషన్ అధికారి | కేసుల సంఖ్య | నిర్ణీతకాల అప్పు మొత్తం (₹కోట్లలో) | వసూలు చేయవలసిన రిజిస్ట్రేషన్ రుసుం (₹లక్షల్లో) | చెల్లించిన రిజిస్ట్రేషన్ రుసుము (₹లక్షల్లో) | తక్కువగా విధించిన రిజిస్ట్రేషన్ రుసుం (₹లక్షల్లో) |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1 | డీఆర్, హైదరాబాద్ (దక్షిణ బంజారా హిల్స్) | 1 | 57.50 | 28.75 | 0.10 | 28.65 |
| 2 | డీఆర్, వరంగల్ | 1 | 36.55 | 18.28 | 0.10 | 18.18 |
| 3 | ఎస్ఆర్, మహేశ్వరం | 2 | 42.80 | 21.40 | 0.20 | 21.20 |
| | **మొత్తం** | **4** | **136.85** | **68.43** | **0.40** | **68.03** |

## అనుబంధం -4.7
## (పేరా 4.12, పేజి 84)
## దస్తావేజుల తప్పుడు వర్గీకరణవల్ల రుసుములు తక్కువగా విధించడం

(₹లక్షల్లో)

| క్రమ సంఖ్య | రిజిస్ట్రేషన్ అధికారి | కేసుల సంఖ్య | లావాదేవీల వివరాలు | రిజిస్ట్రరు చేసిన దస్తావేజు రకం | రిజిస్ట్రరు చేయవలసిన దస్తావేజు రకం | తప్పుగా వర్గీకరించడంవల్ల తక్కువగా విధించిన సుంకాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | డీఆర్, రంగారెడ్డి | 4 | మేనల్లుడు/మేనకోడలుకు ఇచ్చిన బహుమతి | బహుమతి దస్తావేజు | ఇతరుల పేరుపై బహుమతి దస్తావేజు | 10.61 |
| 2 | డీఆర్, ఆదిలాబాద్ | 1 | సోదరుని కుమారునికి ఇచ్చిన బహుమతి | బహుమతి దస్తావేజు | ఇతరుల పేరుపై బహుమతి దస్తావేజు | 1.22 |
| 3 | ఎస్ఆర్, మహేశ్వరం | 5 | మేనల్లుడు/మేనకోడలుకు ఇచ్చిన బహుమతి | బహుమతి దస్తావేజు | ఇతరుల పేరుపై బహుమతి దస్తావేజు | 11.18 |
| 4 | ఎస్ఆర్, గద్వాల | 2 | మేనల్లుడుకు ఇచ్చిన బహుమతి | బహుమతి దస్తావేజు | ఇతరుల పేరుపై బహుమతి దస్తావేజు | 2.38 |
| 5 | ఎస్ఆర్, ఎల్‌బినగర్ | 1 | మేనకోడలకి ఇచ్చిన బహుమతి | బహుమతి దస్తావేజు | ఇతరుల పేరుపై బహుమతి దస్తావేజు | 1.11 |
| | **మొత్తం** | 13 | | | | **26.50** |

## పొడి అక్షరాల వివరణ

| | | |
|---|---|---|
| ఏఏ | : | పన్ను మదింపు అధికారి |
| ఏఏఆర్ | : | సరాసరి వార్షిక అద్దె |
| ఏసీ (ఎస్‌టీ) | : | సహాయక కమీషనరు (రాష్ట్ర పన్ను) |
| ఏజీపీఏ | : | అమ్మకపు ఒప్పందంతో కూడిన సాధారణ పవరు పట్టా |
| బీఎస్ఓ | : | రెవెన్యూ బోర్డు స్థాయీ ఉత్తర్వులు |
| సీఏఏటీఎస్ | : | కంప్యూటర్ అసిస్టెట్ ఆడిట్ టెక్నిక్స్ |
| సీ&ఏజీ | : | భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ |
| సీఏఆర్డీ | : | కంప్యూటర్ సహాయంతో రిజిస్ట్రేషన్ శాఖ పరిపాలన |
| సీబీఐసీ | : | పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ కేంద్ర మండలి |
| సీసీఎల్ఏ | : | భూ పరిపాలనా ప్రధాన కమీషనరు |
| సెన్ వ్యాట్ | : | కేంద్ర విలువ ఆధారిత పన్ను |
| సీఎఫ్ఎస్‌టీ | : | రవాణా శాఖలో పౌరులకు స్నేహపూర్వక సేవలు |
| సీజీఎస్‌టీ | : | కేంద్ర వస్తు సేవల పన్ను |
| సీఐజీఆర్ఎస్ | : | రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల ఇన్స్పెక్టర్ జనరల్ |
| సీఎంవీ నియమావళి | : | కేంద్ర మోటారు వాహనాల నియమావళి, 1989 |
| కోవిడ్ | : | కరోనా వైరస్ వ్యాధి |
| సీఎస్‌టీ | : | కేంద్ర వాణిజ్య పన్ను |
| డీసీ (ఎస్‌టీ) | : | ఉప కమీషనరు (అమ్మకపు పన్ను) |
| డీజీఏఆర్ఎం | : | డైరక్టర్ జనరల్ ఆఫ్ అనలటిక్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ |
| డీజీపీఏ | : | అభివృద్ధి ఒప్పందంతో కూడిన సాధారణ పవరు పట్టా |
| డీఐజీ | : | ఉప ఇన్స్పెక్టర్ జనరల్ |
| డీఎంయు | : | ఋణ నిర్వహణ విభాగం |
| డీపీఓలు | : | జిల్లా మద్యనిషేధం మరియు అబ్కారీ అధికారులు |
| డీఆర్ | : | జిల్లా రిజిస్ట్రారు |
| డీటీఓలు | : | జిల్లా రవాణా అధికారులు |
| ఈసీఎల్ | : | ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జరు |
| ఈఎన్ | : | వివరణాత్మక నివేదిక |

| | | |
|---|---|---|
| జీఓ | : | ప్రభుత్వ ఉత్తర్వు |
| జీఎస్టీ | : | వస్తు సేవల పన్ను |
| జీఎస్టీసీ | : | వస్తు సేవల పన్ను మండలి |
| జీఎస్టీఐఎన్ | : | వస్తు సేవల పన్ను సూచిక సంఖ్య |
| జీఎస్టీఆర్ | : | వస్తు సేవల పన్ను రిటర్ను |
| హెచ్ఎండీఏ | : | హైదరాబాదు మహా పట్టణ అభివృద్ధి సంస్థ |
| హెచ్ఎస్ఆర్పీ | : | అధిక భద్రత కలిగిన నెంబరు ప్లేట్లు |
| ఐడీఈఏ | : | ఇంటరేక్టివ్ డేటా ఎక్స్ట్రాక్షన్ అండ్ ఎనాలిసిస్ |
| ఐజీఎస్టీ | : | ఏకీకృత వస్తు సేవల పన్ను |
| ఐఆర్ | : | తనిఖీ నివేదిక |
| ఐఏస్ చట్టం | : | భారతీయ స్టాంపు చట్టం |
| ఐఎస్డీ | : | ఇన్పుట్ సర్వీసు పంపిణీదారు |
| ఐటీ | : | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ |
| ఐటీ చట్టం | : | ఆదాయ పన్ను చట్టం |
| ఐటీసీ | : | ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ |
| జేసీ (ఎన్టీ) | : | సంయుక్త కమీషనరు (అమ్మకపు పన్ను) |
| ఎంవీ | : | మార్కెట్ విలువ |
| ఎంవీ చట్టం | : | మోటారు వాహనాల చట్టం, 1988 |
| ఎం గవర్నెన్స్ | : | మొబైల్ గవర్నెన్స్ |
| నాలా | : | తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ భూమి (వ్యవసాయేతర అవసరాల కోసం మార్పిడి) చట్టం, 2006 |
| పీ&ఎల్ ఖాతా | : | లాభ నష్టాల ఖాతా |
| పీఏసీ | : | ప్రజా పద్దుల సంఘం |
| పీయూసీ | : | కాలుష్యం నియంత్రణలో ఉండడం |
| ఆర్సీఎం | : | రివర్స్ ఛార్జి మెకానిజమ్ |
| ఆర్ఎఫ్ | : | రిజిస్ట్రేషన్ ఫీజు |
| ఆర్టీఏలు | : | ప్రాంతీయ రవాణా అధికారులు |
| ఎస్సీఎన్ | : | షోకాజ్ నోటీసు |
| ఎస్డీ | : | స్టాంపు రుసుము |

| | | |
|---|---|---|
| ఎస్‌డీడీ | : | సిస్టమ్ రూపరచన పత్రం |
| ఎస్‌డీఆర్‌ఎఫ్ | : | స్టాంపు రుసుము, రిజిస్ట్రేషన్ ఫీజు |
| ఎస్‌జీఎస్‌టీ | : | రాష్ట్ర వస్తు సేవల పన్ను |
| ఎస్‌ఎల్‌ఏ | : | సేవ స్థాయి ఒప్పందం |
| ఎస్‌ఎల్‌డీ | : | వేగ నియంత్రణ పరికరం |
| ఎస్‌ఓపీ | : | స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసీజర్ |
| ఎస్‌ఆర్ | : | సబ్ రిజిస్ట్రారు |
| ఎస్‌ఆర్‌ఎస్ | : | సిస్టమ్‌కు అవసరమైన వివరణలు |
| ఎస్‌ఎస్‌సీఎ | : | ప్రత్యేక నియమపాలన తనిఖీ |
| ఎస్‌టీ | : | రాష్ట్ర పన్ను |
| ఎస్‌టీయూ | : | కీలకమైన పన్ను చెల్లింపుదారు యూనిట్ |
| టీసీ | : | రవాణా కమీషనరు |
| టీడీ | : | బదిలీ సుంకం |
| టీడీఎస్ | : | మూలం వద్ద పన్ను తగ్గింపు |
| టీఎస్ | : | తెలంగాణ రాష్ట్రం |
| టీఎస్‌జీఎస్‌టీ | : | తెలంగాణ రాష్ట్ర వస్తు సేవల పన్ను |
| టీఎస్ ఎంవీటీ చట్టం | : | తెలంగాణ రాష్ట్ర మోటారు వాహనాల చట్టం, 1963 |
| టీఎస్‌ఆర్టీసీ | : | తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ |
| టీఎస్ ట్రాన్స్‌కో | : | తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు సరఫరా సంస్థ |
| టీఎస్‌టీఎస్‌ఎల్ | : | తెలంగాణ రాష్ట్ర సాంకేతిక సేవల సంస్థ |
| టీఎస్ వ్యాట్ | : | తెలంగాణ రాష్ట్ర విలువ ఆధారిత పన్ను |
| టీఎస్ వ్యాన్ | : | తెలంగాణ రాష్ట్ర వైడ్ ఏరియా నెట్‌వర్క్ |
| యూఐఎన్ | : | ప్రత్యేక గుర్తింపు సంఖ్య |
| యూఎల్‌సీ | : | పట్టణ భూ పరిమితి |
| వ్యాట్ | : | విలువ ఆధారిత పన్ను |
| వ్యాటిస్ | : | విలువ ఆధారిత పన్ను సమాచార వ్యవస్థ |
| వీసీఆర్‌లు | : | వాహన తనిఖీ నివేదికలు |

© భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్

www.cag.gov.in

© భారత కంప్ట్రోలర్ మరియు

ఆడిటర్ జనరల్

**https://cag.gov.in**

**https://cag.gov.in/ag/telangana**